Dwaraka

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+4+16 వెల: ₹5.00

సంపుటి: 10
సంచిక: 286

శనివారం 6-1-2018

SIMULTANEOUSLY PRINTED AT KADAPA | VIJAYAWADA | HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



'ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరి గొంతు వినడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉండాలి'

Dwaraka



వజ్రాభరణాల ధరలు ఎలా నిర్ణయిస్తారు? అవగాహన.. తప్పక అవసరం!

వజ్రాభరణాలు అంటే వ్యాపారులు నిర్ణయించే ధరకే కొనాలని లేదు.
వివరాలను విచారించి తెలుసుకుని నగలు కొంటే, మీరు పెద్ద మొత్తంలో నగదు ఆదా చేయొచ్చు.

ఇదిగో, ఓ సులభమైన దారి.

ఒక క్యారెట్ ధర ఎక్కడ అతి తక్కువగా ఉంటుందోనని చూసుకోండి. Cut, clarity, colour వంటివి చాలా ముఖ్యం. కానీ అందుకని దుకాణదారులు నిర్ణయించే ధరకే కొనాలని లేదు. అది మీ డబ్బు! కింద పేర్కొన్న పట్టిక ఆధారంగా వజ్రాభరణాలు కొని లబ్ధి పొందండి.

వజ్రపు వ్యాసం (సెంట్లలో)	సాధారణంగా మార్కెట్‌లో వజ్రాల ధర (ఒక క్యారెట్‌కు)	వజ్రాల న్యాయమైన ధర (ఒక క్యారెట్‌కు)
0 నుంచి 0.0749	రూ.67000 నుంచి 76000	రూ.46000
0.0750 నుంచి 0.1349	రూ.76000 నుంచి 85000	రూ.66500
0.1350 నుంచి 0.1749	రూ.98500 నుంచి 105000	రూ.83000
0.1750 నుంచి 0.2249	రూ.108500 నుంచి 112000	రూ.94000

ధరలు సర్వదేశ ఎగుమతి దిగుమతులకు తగినట్లు నిర్ణయించబడతాయి.

మీరు విచారించాల్సిన ఇతర విషయాలు

- V.A. గ్రాముకు రూ.975కే లభిస్తోందా?
- కొన్న ధరకే విక్రయించవచ్చా? ఉదాహరణకు క్యారెట్‌కు రూ.46000కు కొంటే, ఎక్స్ఛేంజ్ చేసుకునేటప్పుడు అదే రూ.46000కు మార్చుకోవచ్చా?
- VVS Clarity మరియు E-F Colour Grade ఉందా?
- మీరు కొనే వజ్రాభరణానికి కొన్ని షోరూంలలో వారే తయారు చేసే 'In-house Certificate' కాకుండా అంతర్జాతీయ స్థాయి సర్టిఫికెట్ ఇస్తున్నారా?

ఏ నగల కొనుగోలు పథకంలో మీ నగదుకు అధిక లాభం లభిస్తోంది?

కష్టపడి సంపాదించిన నగదును ప్రతినెలా నగల కొనుగోలు పథకంలో వేసేటప్పుడు అధిక ఆదాయం లభించాలి.

రెండు విషయాలు ముఖ్యం!

1. తొలినెల వాయిదా ఉచితంగా లభిస్తోందా?
2. పథకం చివర్లో తరుగు లేకుండా నగలు కొనే సౌలభ్యం ఉందా?

ఎవరు చెప్పినా వినకండి. నేను చెప్పిన మాటలు కూడా! నగ అయినా సరే, చిట్ అయినా సరే..
మీరు క్షుణ్ణంగా విచారించి ఎక్కడ కొంటే మంచిది అని నిర్ణయించుకోండి. ఎందుకంటే అది మీరు శ్రమకోర్చి సంపాదించిన డబ్బు!

లలితా జ్యూవెల్లరి మార్ట్ ప్రై. లిమిటెడ్

వైజాగ్ : 29-1-75/1, ఆర్‌టీసీ బస్టాండ్, ద్వారకా నగర్. ఫోన్: 0891 - 6600001.

తిరుపతి : 481/482, రెడ్డి అండ్ రెడ్డి కాలనీ, మాస్క్ రోడ్డు. (V.V. మహల్ రోడ్డు). ఫోన్: 0877 - 666 0505 / 0606 / 7888.

హైదరాబాద్ : 6-3-883, SBR సౌక్, రాజీవ్‌గాంధి విగ్రహం ఎదురుగా, సోమాజిగూడ సర్కిల్. ఫోన్: 040 - 6748 6677.

చెన్నై • మదురై • తిరుచ్చి • పుదుచ్చేరి • కుంభకోణం • బెంగళూరు • రామనాథపురం • కోయంబత్తూరు www.lalithaajewellery.com

శనివారం 6-1-2018

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+4+16 వెల: ₹ 5.00

సంపుటి: 10
సంచిక: 286

SIMULTANEOUSLY PRINTED AT KADAPA | VIJAYAWADA | HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



'నేను కలలుగన్న మరో ప్రపంచానికి మహిళలే మూలస్తంభాలు'



మిలటరీ సాయం నిలిపేస్తున్నాం!

పాక్‌కు అమెరికా అల్టిమేటం.. రూ.12 వేల కోట్ల సాయానికి రెడ్‌సిగ్నల్ -5లో



పడగొట్టినా.. తడబాటే

దక్షిణాఫ్రికా 286 ఆలౌట్.. 28కే మూడు వికెట్లు కోల్పోయిన భారత్ -స్పోర్ట్స్‌లో

'టెట్'.. ఇక్కట్లు!

అర్హత నిబంధనలపై అభ్యర్థుల్లో ఆందోళన

- ఫీజు చెల్లించేందుకు 13తో ముగియనున్న గడువు
- సెలవుల్లో ఉన్నతాధికారులు
- జన్మభూమిలో మంత్రి గంటా
- అవకాశాలు కోల్పోతున్నామని నిరుద్యోగుల ఆవేదన

2 లో

అమెరికాపై సైక్లోన్ 'బాంబ్'

- డజను మందికి పైగా మృతి!
- ఉత్తర, దక్షిణ కరోలినా, న్యూయార్క్‌లలో ప్రభావం

5 లో

ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం

అధికారంలోకి రాగానే చేస్తామని ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ హామీ

- వైద్యం ఖర్చు రూ.వెయ్యి దాటితే ఆరోగ్యశ్రీ వర్తింపు
- ప్రాజెక్టులన్నీ పూర్తిచేస్తామని సదుం సభలో పునరుద్ఘాటన

6 లో



శుక్రవారం చిత్తూరు జిల్లా సదుం సభకు హాజరైన భారీ జన సందోహాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తున్న ప్రతిపక్ష నేత వైఎస్ జగన్

తోలుతీస్తా.. ఖబడ్దార్!

ఎన్నికల హామీని నెరవేర్చాలన్న మత్స్యకారులకు సీఎం బెదిరింపులు



మత్స్యకారులపై రుసరుసలాడుతున్న సీఎం చంద్రబాబు

వెంటనే దీక్షలు విరమించకపోతే మీ ప్రాంతాల్లో రోడ్లు కూడా వేయను

- తమాషా చేస్తున్నారా.. టెంట్లు ఎత్తివేయండంటూ హుకుం
- మత్స్యకారుల నుంచి వినతిపత్రం స్వీకరించేందుకు నిరాకరణ
- టెంట్లు ఎత్తివేయించాకే కనిపించాలంటూ ఎమ్మెల్యే వాసుపల్లికి ఆదేశం

- వివరాలు 8లో

ట్రాన్స్‌ట్రాయ్ యంత్రాలు సీజ్

దేనా బ్యాంక్‌కు రూ.120 కోట్లు ఎగ్గొట్టిన యాజమాన్యం

- ఎన్ని నోటీసులు ఇచ్చినా స్పందించని వైనం
- కోర్టు అనుమతితో చర్యలు ప్రారంభించిన దేనా బ్యాంకు
- 'ముఖ్య'నేత ఆదేశాలతో రంగంలోకి దిగిన సీఎంవో
- ట్రాన్స్‌ట్రాయ్ యంత్రాలు సీజ్ చేయొద్దని హెచ్చరికలు
- పోలవరం ప్రాంతం నుంచి వెనుతిరిగిన బ్యాంకు సిబ్బంది

2 లో



సీజ్ చేసినట్లుగా మిషనరీపై రాస్తున్న బ్యాంకు సిబ్బంది

రాజధాని రైతులకు ఊరట

- పరిహారం చెల్లింపు ఉత్తర్వులు ఇవ్వొద్దంటూ సీఆర్‌డీఏకు హైకోర్టు ఆదేశం
- భూసేకరణ విషయంలో అధికారులు చట్టవిరుద్ధంగా వ్యవహరించారు
- హైకోర్టును ఆశ్రయించిన నవులూరు, కురగల్లు రైతులు

సాక్షి, హైదరాబాద్: గుంటూరు జిల్లా మంగళగిరి మండలం నవులూరు, కురగల్లు 1, 2 గ్రామ పరిధిలో చేపట్టిన భూసేకరణకుగాను దాదాపు 500 మంది రైతులకు చెల్లించాల్సిన పరిహారానికి సంబంధించిన ఉత్తర్వులను విడుదల చేయవద్దని ఉమ్మడి హైకోర్టు శుక్రవారం సీఆర్‌డీఏ అధికారులను

మిగతా 7వ పేజీలో ▶

Dwaraka

కాపు కార్పొరేషన్‌లో రగడ!

- కార్యాలయంలోనే చైర్మన్ రామానుజయను నిలదీసిన ఎన్‌జీఓలు
- కుట్టు శిక్షణ చెల్లింపుల్లో భారీగా కోతే కారణం
- నంద్యాల ఉప ఎన్నిక ఖర్చు రాబట్టుకునేందుకేనా?


సాక్షి, అమరావతి: కాపు కార్పొరేషన్ కార్యాలయంలో నాన్ గవర్నమెంటల్ ఆర్గనైజేషన్స్ (స్వచ్ఛంద సేవా సంస్థలు)కు కార్పొరేషన్ చైర్మన్ రామానుజయకు మధ్య గురువారం రాత్రి కార్పొరేషన్ కార్యాలయంలో వాగ్వాదం జరిగింది. తమకు చెల్లించాల్సిన మొత్తాన్ని తగ్గించే అధికారం మీకెవరిచ్చారని ఎన్‌జీఓలు చైర్మన్‌ను నిలదీశారు. దీంతో ఆయన వారికి సమాధానం చెప్పకుండా కార్యాలయం నుంచి వెళ్ళిపోయారు. 4 రోజులుగా ఈ వ్యవహారం కార్పొరేషన్ కార్యాలయంలో రగులుతోంది. కాపు కార్పొరేషన్ ద్వారా కుట్టు శిక్షణ ఇప్పించేందుకు 2017 జనవరిలో రాష్ట్రంలోని 23 ఎన్‌జీవోలతో ఒప్పందం జరిగింది. ఒప్పందం ప్రకారం ఒక్కో ఎన్‌జీవో ఏడాదిలో వెయ్యిమంది మహిళలకు శిక్షణ ఇవ్వాలి. శిక్షణలో భాగంగా ఒక్కో మహిళకు రూ.12వేలు కార్పొరేషన్ కేటాయించాల్సి ఉంది. ఇందులో మిషన్ కొనుగోలుకు రూ.5వేలు, శిక్షణ ఇప్పించిన ఎన్‌జీవోకు రూ.5వేలు, శిక్షణ పొందిన మహిళకు స్టైఫండ్ కింద రూ. 2వేలు ఇవ్వాల్సి ఉంటుంది. అయితే, రెండు వేలు తగ్గించి ఒక్కో మహిళ శిక్షణకు రూ.10వేలు మాత్రమే ఇస్తామని గురువారం చైర్మన్ తెగేసి చెప్పడం వివాదానికి దారితీసింది. కాగా, నంద్యాల ఉప ఎన్నిక సందర్భంలో అక్కడి మహిళలకు రామానుజయ 3000 కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఈ ఏడాది జనవరి 5తో ఆయన పదవీ కాలం ముగుస్తుండడంతో ఈ మొత్తాన్ని రాబట్టుకునేందుకే ఒక్కో ఎన్‌జీవోకు ఏడాదికి రూ.20లక్షలు ఆపేస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు.. ఈ పంచాయతీ బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి బి.ఉదయలక్ష్మి వద్దకు చేరింది. ఈ పథకాన్ని ఇంతటితో రద్దు చేయాలని ఆమె ఆదేశించినట్లు సమాచారం.

సమీకృత బీఈడీ కన్వీనర్‌గా వెంకటరావు


వెంకటరావును అభినందిస్తున్న వీసీ

ఏయూ క్యాంపస్ (విశాఖ తూర్పు): రాష్ట్రంలో ప్రారంభించనున్న సమీకృత బీఈడీ కోర్సుల ప్రవేశ పరీక్ష (సెట్) కన్వీనర్‌గా ఏయూ విద్యా విభాగం ఆచార్యులు నిమ్మ వెంకటరావు నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ఉన్నత విద్యా మండలి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే రీజనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఆచార్యులు బి.ఎస్ పాండా, ఆప్లు ఆచార్యులు సుధాకర్, వైవీ సిద్ధార్థ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ భువనేశ్వర లక్ష్మిలను సభ్యులుగా, ఏపీఎస్‌సీహెచ్‌ఈ అకడమిక్ సెల్ లెక్చరర్ బి.ఎస్ సెలీనాను మెంబర్ సెక్రటరీగా నియమించింది. వెంకటరావు నియామకం పట్ల ఏయూ వీసీ జి.నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు.

‘టెట్’.. ఇక్కట్లు!



- అర్హత నిబంధనలపై అభ్యర్థుల్లో ఆందోళన
- ఫీజు చెల్లించేందుకు 13తో ముగియనున్న గడువు
- సెలవుల్లో ఉన్నతాధికారులు
- జన్మభూమి కార్యక్రమంలో మంత్రి గంటా

సాక్షి, అమరావతి

రాష్ట్రంలో మూడేళ్ల తరువాత ఉపాధ్యాయ నియామకాలకు సంబంధించి టెట్, డీఎస్సీ అర్హత నిబంధనలు పలువురు అభ్యర్థులకు శాపంగా మారుతున్నాయి. శాస్త్రీయ విధానాన్ని అనుసరించకుండా హడావుడిగా తీసుకుంటున్న నిర్ణయాలతో వేలాది మంది అభ్యర్థులు ఉపాధ్యాయ అర్హత పరీక్షకు అవకాశాన్ని కోల్పోతున్నారు. టెట్ దరఖాస్తు ఫీజు చెల్లింపు గడువు ఈనెల 13వ తేదీతో ముగియనుండడంతో అభ్యర్థుల్లో ఆందోళన నెలకొంది. 2014లో టెట్, డీఎస్సీ కలిపి ‘టెర్ట్’ కింద నిర్వహించగా ప్రస్తుతం విడివిడిగా రాయాల్సి ఉంటుంది. ఈసారి వీటి అర్హతల విషయంలో గందరగోళం నెలకొంది.

అర్హత లేకుంటే బీఎడ్‌కు ఎందుకు అనుమతించారు?

గణితం చదివిన ఇంజనీరింగ్ పట్టభద్రులకు 2015 నోటిఫికేషన్‌లో గణితం మెథడాలజీతో బీఈడీలో ప్రవేశాలు కల్పించారు. అయితే బీఈడీ పూర్తిచేసిన అనంతరం వారికి టెట్ రాసేందుకు అవకాశం ఇవ్వడం లేదు. బీటెక్‌ను పరిగణనలోకి తీసుకోకుండా కేవలం బీఏ, బీకాం, బీఎస్సీ అభ్యర్థులు మాత్రమే అర్హులని జీవో 91 ద్వారా టెట్ నోటిఫికేషన్ విడుదల చేశారు. దీనిపై బీఎడ్ గణితం చదివిన ఇంజనీరింగ్ అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. టెట్‌కు ఇంజనీరింగ్ విద్యార్థులకు అర్హత లేనప్పుడు బీఈడీలో ఎందుకు ప్రవేశాలు కల్పించారని ప్రశ్నిస్తున్నారు. ప్రైవేట్ స్కూళ్లలో బోధించేందుకు కూడా టెట్‌లో అర్హత సాధించిన బీఈడీ అభ్యర్థులను మాత్రమే తీసుకోవాలని విద్యాహక్కు చట్టం చెబుతోంది. ఈ నేపథ్యంలో కనీసం ప్రైవేట్ స్కూళ్లలో చేరేందుకైనా తమను టెట్ రాసేందుకు అనుమతించాలని బీఈడీ చేసిన బీటెక్ పట్టభద్రులు అభ్యర్థిస్తున్నారు.

ఏడేళ్లు చెల్లుతుందన్నా అవకాశం ఏది?

2014లో నిర్వహించిన ‘టెర్ట్’ స్కోర్ ఏడాది మాత్రమే చెల్లుతుందని తొలుత పేర్కొన్నారు. అయితే అనంతరం నిబంధనలు, అభ్యర్థుల విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకొని 7 ఏళ్ల చెల్లుబాటు అవుతుందన్నారు. అయితే ఈమేరకు వివరాలు సమర్పించేందుకు టెట్ ఆన్‌లైన్ దరఖాస్తులో అవకాశం కల్పించలేదని అభ్యర్థులు వాపోతున్నారు. టెట్ ఇతర అర్హతల విషయంలోనూ సందిగ్ధం నెలకొంది. 2010 జూలై తర్వాత డిగ్రీ పూర్తి చేసిన ఎస్సీ ఎస్టీ బీసీ అభ్యర్థులకు 45 శాతం మార్కులు, జనరల్ అభ్యర్థులకు 50 శాతం మార్కులు ఉండాలనే నిబంధన విధించారు. అయితే బీఈడీకి మాత్రం దీన్ని పాటించకపోవటంతో ఆందోళన వ్యక్తమవుతోంది.

తెలంగాణలో మాదిరిగా అవకాశమివ్వండి

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2011, 2012లో నిర్వహించిన టెట్‌కు డిగ్రీలో 40 శాతం మార్కులను అర్హతగా పేర్కొన్నారు. అనంతరం 2014లో టెట్, డీఎస్సీ కలిపి టెర్ట్‌గా నిర్వహించడంతో ఇబ్బందులు ఎదురు కాలేదు. తాజాగా తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన ఉపాధ్యాయ నియామకాల్లోనూ డిగ్రీలో 40 శాతం మార్కులుంటే చాలని అవకాశం కల్పించింది. ఏపీలోనూ టెట్‌కు సంబంధించి ఉత్తర్వులను సవరించి న్యాయం చేయాలని విద్యార్థులు వేడుకొంటున్నారు.

దీర్ఘకాలిక సెలవులో ఉన్నతాధికారులు

విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి ఆదిత్యనాథ్ దాస్, పాఠశాల విద్యాశాఖ కమిషనర్ సంధ్యారాణి ఒకవైపు దీర్ఘకాలిక సెలవులో ఉన్నారు. మరోవైపు మంత్రి గంటా శ్రీనివాసరావు, ఇతర అధికారులు జన్మభూమి–మాఊరు కార్యక్రమంలో నిమగ్నం కావటంతో సమస్య ఎవరికి చెప్పుకోవాలని అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ట్రాన్స్‌ట్రాయ్ యంత్రాలు సీజ్

దేనా బ్యాంక్‌కు రూ.120 కోట్లు ఎగ్గొట్టిన ట్రాన్స్‌ట్రాయ్

సాక్షి, అమరావతి/పోలవరం రూరల్: కోట్లాది రూపాయల రుణం తీసుకొని, తిరిగి చెల్లించకుండా మొండికేయడంతోపాటు నోటీసులు ఇచ్చినా స్పందించని పోలవరం ప్రాజెక్టు నిర్మాణ సంస్థ ట్రాన్స్‌ట్రాయ్‌పై దేనా బ్యాంకు అధికారులు శుక్రవారం చర్యలు ప్రారంభించారు. నిర్మాణ సంస్థకు చెందిన మూడు యంత్రాలను సీజ్ చేశారు. ఈ నేపథ్యంలో ‘ముఖ్య’నేత ఆదేశాలతో ముఖ్యమంత్రి కార్యాలయ(సీఎంవో) అధికారులు రంగంలోకి దిగి, ట్రాన్స్‌ట్రాయ్‌పై చర్యలు తీసుకోకుండా బ్యాంకు అధికారులను అడ్డుకోవడం గమనార్హం. ట్రాన్స్‌ట్రాయ్‌లో ‘ముఖ్య’నేతకు అనధికారికంగా భాగస్వామ్యం ఉండడం వల్లే ఆ సంస్థపై ఈగ కూడా వాలకుండా చూస్తున్నారనే ఆరోపణలు టీడీపీ వర్గాల నుంచే వినిపిస్తున్నాయి.

కోర్టు అనుమతితోనే చర్యలు

హైదరాబాద్‌లోని దేనా బ్యాంకులో ట్రాన్స్‌ట్రాయ్ తన ఆస్తులను తనఖా(మార్ట్‌గేజ్) పెట్టి 2015లో రూ.87 కోట్ల రుణం తీసుకుంది. అసలు, వడ్డీతో కలిపి గత నవంబర్ నాటికి అది రూ.120 కోట్లకు చేరింది. రుణం చెల్లించాలని ట్రాన్స్‌ట్రాయ్‌కు నోటీసులు జారీ చేశామని, అయినా స్పందన లేకపోవడంతో కోర్టును ఆశ్రయించామని దేనా బ్యాంకు అధికారులు తెలిపారు. కోర్టు అనుమతితో ట్రాన్స్‌ట్రాయ్ వాహనాలు, యంత్రాలను సీజ్ చేసేందుకు బ్యాంకు సిబ్బంది శుక్రవారం పోలవరం ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతానికి చేరుకున్నారు. మూడు తవ్వకం యంత్రాలను సీజ్ చేశారు. ఆ మేరకు యంత్రాలపై నోటీసులు అంటించారు. ట్రాన్స్‌ట్రాయ్ సంస్థకు చెందిన జీఎం ప్రకాశ్‌రావు అక్కడికి చేరుకున్నారు. 64 యంత్రాలు, వాహనాలను సీజ్ చేసేందుకు అనుమతి ఉందని బ్యాంకు అధికారులు తెలిపారు. సెక్షన్ 14 సర్‌ప్లస్ యాక్ట్ ప్రకారం కోర్టు అనుమతితో ట్రాన్స్‌ట్రాయ్‌పై చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.


ట్రాన్స్‌ట్రాయ్ సంస్థకు చెందిన యంత్రాలను సీజ్ చేసేందుకు వచ్చిన బ్యాంకు అధికారులతో మాట్లాడుతున్న ఆర్డీవో

రంగంలోకి దిగిన సీఎంవో

ట్రాన్స్‌ట్రాయ్ యంత్రాలు, వాహనాలను దేనా బ్యాంకు అధికారులు సీజ్ చేస్తున్నారన్న సమాచారం అందుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు తన కార్యాలయ అధికారులను రంగంలోకి దించారు. టీడీపీ ఎంపీ రాయపాటి సాంబశివరావు సంస్థపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా బ్యాంకు అధికారులను అడ్డుకోవాలంటూ పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ కాటంనేని భాస్కర్‌పై సీఎంవో ఉన్నతాధికారి తీవ్రస్థాయిలో ఒత్తిడి తెచ్చారు. దాంతో కలెక్టర్ జంగారెడ్డిగూడెం ఆర్డీవో కె.మోహనకుమార్, ప్రాజెక్టు ఈఈ కె.సుధాకర్‌లను హుటాహుటిన పోలవరం ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతం వద్దకు పంపారు. ప్రభుత్వ అనుమతి తీసుకోకుండా యంత్రాలను ఎలా సీజ్ చేస్తారంటూ దేనా బ్యాంకు అధికారులను ఆర్డీవో మోహన్‌కుమార్ ప్రశ్నించారు. కోర్టు ఆదేశాల మేరకే యంత్రాలను సీజ్ చేస్తున్నామని బ్యాంకు అధికారులు స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్‌తో ఒకసారి మాట్లాడాలని ఆర్డీవో సూచించారు. ఇంతలోనే జలవనరుల శాఖ ఈఈ సుధాకర్ అక్కడికి చేరుకున్నారు. ట్రాన్స్‌ట్రాయ్ సంస్థకు వాహనాల కొనుగోలు కోసం మొబిలైజేషన్ అడ్వాన్స్ కింద రూ.360 కోట్లు ఇచ్చామని, ఆ యంత్రాలను ఎలా సీజ్ చేస్తారని ప్రశ్నించారు. దాంతో బ్యాంకు సిబ్బంది, జలవనరుల శాఖ అధికారుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. సీఎంవో ఉన్నతాధికారి ఒకరు తీవ్రంగా హెచ్చరించడంతో చివరకు చేసేది లేక బ్యాంకు సిబ్బంది వెనుతిరిగి వెళ్లిపోయారు.

ట్రాన్స్‌ట్రాయ్‌పై దివాలా పిటిషన్లు

ఆర్థికంగా పీకల్లోతు సంక్షోభంలో కూరుకుపోయి పోలవరం ప్రాజెక్టు పనులు పూర్తి చేసే సామర్థ్యం లేని ట్రాన్స్‌ట్రాయ్‌పై వేటు వేయకుండా సీఎం చంద్రబాబు కాపాడుతూ వస్తున్నారు. బ్యాంకుల నుంచి రూ.వందల కోట్ల రుణాలు తీసుకొని, తిరిగి చెల్లించకుండా బురిడీ కొట్టించిన ట్రాన్స్‌ట్రాయ్ తరఫున రాష్ట్ర ప్రభుత్వం పూచీకత్తు(లెటర్ ఆఫ్ కంఫర్ట్) ఇవ్వాలని నవంబర్ 1న మంత్రివర్గ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పట్టుబట్టి తీర్మానం చేయించడం గమనార్హం. తీసుకున్న రుణం చెల్లించకపోవడంతో 8 బ్యాంకులు ఇప్పటికే ఎన్‌సీఎల్‌టీ(నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్)లో ట్రాన్స్‌ట్రాయ్‌పై దివాలా పిటిషన్లు దాఖలు చేశాయి. తమ వద్ద రుణంగా తీసుకున్న రూ.725 కోట్లు తిరిగి చెల్లించడం లేదంటూ ట్రాన్స్‌ట్రాయ్‌పై గత నెల 29న ఎన్‌సీఎల్‌టీలో కెనరా బ్యాంకు దివాలా పిటిషన్ దాఖలు చేసింది.

8 నుంచి 17 వరకు హైకోర్టుకు సంక్రాంతి సెలవులు

సాక్షి, హైదరాబాద్: ఉమ్మడి హైకోర్టుకు ఈనెల 8 నుంచి 17వ తేదీ వరకు సంక్రాంతి సెలవులు ప్రకటించారు. 18వ తేదీన తిరిగి పూర్తి స్థాయి కార్యకలాపాలు ప్రారంభమవుతాయి. ఈ సెలవుల్లో అత్యవసర కేసులను విచారించే నిమిత్తం వెకేషన్ బెంచ్‌లను ఏర్పాటు చేశారు. న్యాయమూర్తులు జస్టిస్ ఎస్.వి.భట్, జస్టిస్ ఉప్మాక దుర్గాప్రసాదరావులతో కూడిన ధర్మాసనం కేసులను విచారిస్తుంది. సింగిల్ జడ్జిగా జస్టిస్ ఎ.రామలింగేశ్వరరావు.. కేసులను విచారిస్తారు. అత్యవసర కేసులను దాఖలు చేయాలనుకునే వారు ఈనెల 9న పిటిషన్లు వేయాల్సి ఉంటుంది. వీటిని 11న న్యాయమూర్తులు విచారిస్తారని రిజిస్ట్రార్ జనరల్ సీహెచ్ మానవేంద్రనాథ్ రాయ్ ఓ ప్రకటనలో తెలిపారు.

నేడు అల్పపీడనం!

సాక్షి, విశాఖపట్నం: ఆగ్నేయ బంగాళాఖాతానికి ఆనుకుని దక్షిణ అండమాన్ సముద్రంలో అల్పపీడన ద్రోణి కొనసాగుతోంది. దీనికి అనుబంధంగా 3.1 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. ఇది మరింత బలపడి శనివారానికి ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనంగా మారనుందని భారత వాతావరణ విభాగం(ఐఎండీ) శుక్రవారం రాత్రి నివేదికలో తెలిపింది. ఇది బలపడుతుందా? లేదా? అనేదానిపై మరో రెండ్రోజుల్లో స్పష్టత వస్తుందని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. మరోవైపు నైరుతి బంగాళాఖాతంలో మరో ద్రోణి కొనసాగుతోంది. ఇది సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ఆవరించి ఉంది. ఇదిలా ఉండగా రాష్ట్రంపైకి ఉత్తర, ఈశాన్య గాలులు వీస్తున్నాయి. ఉత్తరాది నుంచి వీస్తున్న చల్లని పొడిగాలులను ఇవి మోసుకుని వస్తుండడంతో చలి మళ్లీ పెరుగుతోంది. ఫలితంగా రాష్ట్రంలో కనిష్ట(రాత్రి) ఉష్ణోగ్రతలు క్షీణిస్తున్నాయి. ఇవి సాధారణంకంటే 2 నుంచి 5 డిగ్రీలు తక్కువగా నమోదవుతున్నాయి.

పోలవరం అక్రమాలు నిరూపిస్తా

- నాసిరకంగా కాంక్రీట్ పనులు: మాజీ ఎంపీ ఉండవల్లి
- ప్రాజెక్టు వివరాలు పెట్టిన వెబ్‌సైట్ పేరేమిటో చంద్రబాబు చెప్పాలి

సాక్షి, రాజమహేంద్రవరం: పోలవరం ప్రాజెక్టు పనుల్లో నాణ్యత, బిల్లుల చెల్లింపుపై అనుమానాలను నివృత్తి చేయాలని మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్ రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. పనులు చేయకుండానే బిల్లులు చేసుకున్నారని, వర్క్ ఆర్డర్‌తో అధికారిని పంపిస్తే ఈ విషయం నిరూపిస్తాననిమరోసారి సవాల్ చేశారు. కాంక్రీటు పనుల్లో నాణ్యత లోపిస్తోందని ఆరోపించారు. శుక్రవారం రాజమహేంద్రవరంలో ఆయన విలేకరులతో మాట్లాడారు.

తేడా వస్తే గోదావరి జిల్లాలు మిగలవు...

‘పోలవరంలో 902 కొండను తక్కువగా తవ్వి కాంక్రీటు పనులు, మట్టి పనుల్లో అధికంగా బిల్లులు చేసుకున్నారు. కాంట్రాక్టర్ ట్రాన్స్‌ట్రాయ్, పోలవరం ప్రాజెక్టు అథారిటీ(పీపీఏ) కేంద్ర మంత్రి గడ్కారీకి ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ల ఆధారంగానే నేను మాట్లాడుతున్నా.



ఐస్ చిల్లింగ్ మిషన్ లేకుండానే ఇప్పటి వరకు పనులు చేశారు. ఏదైనా తేడా వస్తే ఉభయ గోదావరి జిల్లాలు మిగలవు. రిబోర్ట్ హైడ్రాలిక్ పరీక్ష చేస్తే కాంక్రీటు పనుల నాణ్యత తెలుస్తుంది. అందుకు అవసరమైన యంత్ర సామగ్రిని మేమే తెచ్చుకుంటాం. ప్రభుత్వం ఓ అధికారిని పంపిస్తే చాలు.

ఆ వెబ్‌సైట్ ఎక్కడ?

పోలవరం బిల్లుల చెల్లింపులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లెక్కలు భిన్నంగా ఉన్నాయి. కేంద్రం బిల్లులు చెల్లించటం లేదని సీఎం చంద్రబాబు తన మంత్రులతో మాట్లాడిస్తారు. బీజేపీ వాళ్లు చేసిన దానికంటే ఎక్కువ ఇచ్చామంటారు. ప్రాజెక్టుపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేస్తే అన్ని వివరాలు వెబ్‌సైట్‌లో పెట్టామని చెబుతున్నారు. ఆ వెబ్‌సైట్ ఏమిటో కనపించడంలేదు. వెబ్‌సైట్ పేరు ఏమిటో సీఎం చెప్పాలి. దేశంలో ఏ సీఎం ఇవ్వనన్ని శ్వేత పత్రాలు చంద్రబాబు ఇచ్చారు. పోలవరంపై ఇవ్వడానికి అభ్యంతరమేంటి? వైఎస్ రాజశేఖరరెడ్డి పేరు ప్రస్తావించకుండా శ్వేతపత్రం ఇవ్వలేమంటే మీరు అధికారంలోకి వచ్చిన 2014 నుంచైనా ఇవ్వండి. ఓటుకు కోట్లు కేసు నుంచి బయటపడేందుకు ఏపీకి ప్రత్యేక హోదాను తాకట్టు పెట్టారన్న అనుమానాలను నమ్మేలా వ్యవహరించొద్దు.

శత్రువులుగా భావిస్తే తప్పు

సీఎం చంద్రబాబుకు వ్యతిరేకంగా ఎవరు మాట్లాడినా శత్రువులుగా భావిస్తే నష్టం తప్పదు. నిన్న జన్మభూమి కార్యక్రమంలో కడప ఎంపీ మాట్లాడుతుండగా మైక్ లాక్కున్నారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో సీఎం చంద్రబాబు.. నేను ఇచ్చా, నేను చేశా అంటున్నారే కానీ ప్రభుత్వం అని చెప్పడంలేదు. ఎంపీ మాట్లాడిన దాంట్లో ఏం తప్పు ఉంది? ప్రజలు ఎన్నుకున్న ఎంపీని ఓ పార్టీ వ్యక్తిగా చూడడం తప్పు. వైఎస్ హయాంలో పోలవరం ప్రాజెక్టును వ్యతిరేకించిన వారి ఇంటికి ఓ కమిటీని పంపి అనుమానాలు తీర్చాకే పనులు మొదలు పెట్టార’ని ఉండవల్లి పేర్కొన్నారు. సమావేశంలో అల్లు బాబి, దేశాయ్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

‘కటాఫ్’ నిర్ణయాధికారం ఏపీపీఎస్సీదే

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసేందుకు నిర్వహిస్తున్న పోటీ పరీక్షల్లో కటాఫ్ మార్కులపై ఇకపై ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(ఏపీపీఎస్సీ) నిర్ణయం తీసుకోనుంది. ఈ మేరకు ఏపీపీఎస్సీకే బాధ్యతలు అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీపీఎస్సీ నిర్వహిస్తున్న పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థుల సంఖ్య 25 వేలకు మించి ఉంటే స్క్రీనింగ్ టెస్టు నిర్వహించాలని ప్రభుత్వం ఇంతకు ముందు ఆదేశించింది. స్క్రీనింగ్ టెస్టు ద్వారా ఒక్కో పోస్టుకు 50 మంది చొప్పున(1:50 నిష్పత్తి) మెయిన్ పరీక్షకు అభ్యర్థులను ఎంపిక చేయాలని నిబంధన విధించింది. ప్రస్తుతం ఈ విధానమే అమలవుతోంది. మెయిన్స్‌ను కంప్యూటర్ ఆధారితంగా నిర్వహిస్తుండడంతో అభ్యర్థుల సంఖ్యకు అనుగుణంగా పరీక్ష కేంద్రాలు దొరక్కపోవడం వంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. 1:50 నిష్పత్తి ప్రకారం ఎంపిక చేసినప్పుడు కొన్ని సందర్భాల్లో రిజర్వ్‌డ్ పోస్టులకు అభ్యర్థులు లభించడం లేదు. ఈ సమస్యలను పరిష్కరించడానికి స్క్రీనింగ్ టెస్టు ద్వారా మెయిన్స్‌కు కేటగిరీల వారీగా అభ్యర్థులను ఎంపిక చేయడానికి కటాఫ్ కింద కనీస అర్హత మార్కులను నిర్ణయించుకొనే అధికారాన్ని ఏపీపీఎస్సీకి అప్పగిస్తూ తాజాగా ఉత్తర్వులిచ్చింది. దీంతో ఇకపై ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగుల కేటగిరీలకు కటాఫ్ కింద కనీస అర్హత మార్కులు నిర్ణయించి, మెయిన్స్‌కు అభ్యర్థులను ఎంపిక చేయనున్నారు. ఆయా పోస్టులకు పోటీ పడే అభ్యర్థుల సంఖ్య, స్క్రీనింగ్ టెస్టులో అర్హత సాధించిన వారి సంఖ్యను అనుసరించి ఆయా కేటగిరీల వారీగా కటాఫ్‌కు కనీస అర్హత మార్కులను నిర్ణయించే అధికారం ఈ జీఓ ద్వారా ఏపీపీఎస్సీకి సంక్రమించనుంది. రిజర్వ్‌డ్ కేటగిరీల పోస్టులకు అభ్యర్థులను మెయిన్స్‌కు ఎంపిక చేసే అవకాశం దీనివల్ల దక్కుతుంది.

మహిళా రిజర్వేషన్ల సంగతేంటి?

రిజర్వేషన్ల వారీగా కటాఫ్ మార్కుల నిర్ణయాన్ని ఏపీపీఎస్సీకి అప్పగించిన ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ల సంగతిని మాత్రం విస్మరించింది. ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు 33.33 శాతం రిజర్వేషన్లు అమలవుతున్న సంగతి తెలిసిందే.


ఇక్కడ జైల్లో ఎవరికీ నిద్రపట్టకుండా తబలా వాయిస్తున్నాడ్సార్

సిలికా భూములకు ఎసరు!

- నెల్లూరు జిల్లాలో ఇంటర్నేషనల్ లెదర్ కాంప్లెక్స్
- కొత్తపట్నంలో 537.88 ఎకరాల భూసేకరణ పూర్తి
- శంకుస్థాపనకు మొదలైన సన్నాహాలు
- తీవ్రంగా వ్యతిరేకిస్తున్న స్థానికులు
- కాలుష్య కారక పరిశ్రమ వద్దంటూ 42 గ్రామ పంచాయతీల తీర్మానం
- విలువైన భూములు ప్రైవేట్ పరం చేసేందుకు ప్రభుత్వ పెద్దల ఎత్తుగడ



కృష్ణపట్నం ఇంటర్నేషనల్ లెదర్ పార్కు కేటాయించిన భూముల్లో సహజసిద్ధంగా ఉన్న సొన కాలువలు

సాక్షి ప్రతినిధి, నెల్లూరు: తోళ్ల శుద్ధి కర్మాగారం ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం ప్రకటించగానే స్థానికులు తీవ్రంగా వ్యతిరేకించారు. తమ ప్రాంతంలో కాలుష్య కారక పరిశ్రమ వద్దంటూ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు 42 గ్రామ పంచాయతీలు తీర్మానం సైతం చేశాయి. దీంతో ప్రభుత్వ పెద్దలు వ్యూహం మార్చారు. తోళ్ల శుద్ధి కర్మాగారం పేరును 'కృష్ణపట్నం ఇంటర్నేషనల్ లెదర్ కాంప్లెక్స్'గా మార్చేశారు. ఇందుకోసం ప్రభుత్వం ఇప్పటికే 537.88 ఎకరాల భూములను సేకరించింది. కాంప్లెక్స్ శంకుస్థాపనకు సన్నాహాలు మొదలయ్యాయి. దీంతో తీర ప్రాంత గ్రామాల్లో కలకలం రేగుతోంది. అత్యంత విలువైన సిలికా ఖనిజం నిక్షిప్తమైన భూములను పరిశ్రమల పేరుతో ప్రైవేట్ సంస్థలకు కట్టబెట్టడానికి ప్రభుత్వ పెద్దలు కుట్ర పన్నినట్లు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

ముక్తకంఠంతో తిరస్కరించిన ప్రజలు

నెల్లూరు జిల్లా కోట మండలం కొత్తపట్నం గ్రామంలో 2011లో తోళ్ల పరిశ్రమ ఏర్పాటుకు బీజం పడింది. రాష్ట్ర ప్రభుత్వ సంస్థలైన నెడ్క్యాప్, లిడ్క్యాప్, కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖలు సంయుక్తంగా దీనికి శ్రీకారం చుట్టాయి. ఇందుకోసం 2012లో కొత్తపట్నంలో 537.88 ఎకరాల ప్రభుత్వ భూములను సేకరించడానికి నోటిఫికేషన్ జారీ చేశారు. ఆ భూములను 120 ఏళ్లుగా పలు కుటుంబాలు తరతరాలుగా సాగు చేసుకుంటున్నాయి. 2012, 2013లో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించగా స్థానికులు ముక్తకంఠంతో తోళ్ల శుద్ధి పరిశ్రమను తిరస్కరించారు. ప్రజలంతా ఒప్పుకున్నారంటూ అధికారులు రికార్డుల్లో నమోదు చేసి, భూసేకరణను పూర్తి చేశారు.

షూ మేకింగ్ యూనిట్‌గా ప్రచారం

రాజకీయ పార్టీల నేతలు, ప్రజలు 2013లో ప్రజా పోరాట కమిటీని ఏర్పాటు చేసుకొని, తోళ్ల శుద్ధి పరిశ్రమకు పరిశ్రమకు వ్యతిరేకంగా ఉద్యమం నడిపారు. 42 గ్రామ పంచాయతీలు తీర్మానం చేసి, అప్పటి కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు సమర్పించాయి. దీనిపై ఆమె ఒక కమిటీని నియమించారు. ఈ కమిటీ క్షేత్రస్థాయిలో పర్యటించింది. అక్కడ తోళ్ల శుద్ధి పరిశ్రమ ఏర్పాటుకు పరిస్థితులు అనుకూలంగా లేవని నివేదిక ఇచ్చింది. దీంతో ఆ కర్మాగారం ఏర్పాటు ప్రతిపాదనను పక్కనపెట్టారు. దీనిస్థానంలో మళ్లీ 'కృష్ణపట్నం ఇంటర్నేషనల్ లెదర్ కాంప్లెక్స్'ను తెరపైకి తెచ్చారు. దీన్ని షూ మేకింగ్ యూనిట్ అని ప్రచారం చేశారు. ఇప్పటివరకు సేకరించిన భూమిని ప్రభుత్వ అధికారులు ఏపీఐఐసీకి అప్పగించారు.

రూ.12 కోట్లతో డీపీఆర్

సేకరించిన భూములను ఏ కంపెనీకి ఇస్తున్నారు? ఇప్పటివరకు ఎవరైనా దరఖాస్తు చేశారా? అనే వివరాలు నెడ్క్యాప్, లిడ్క్యాప్ తోపాటు ఏపీఐఐసీకి సైతం తెలియకపోవడం గమనార్హం. పరిశ్రమకు సంబంధించి ఇప్పటిదాకా రూ.12 కోట్లు ఖర్చు పెట్టి సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)ను సిద్ధం చేశారు. లెదర్ కాంప్లెక్స్ కోసం నిత్యం రెండు లక్షల లీటర్ల సముద్ర జలాలను తీసుకోనున్నారు. వ్యర్థ జలాలను తిరిగి సముద్రంలోకి విడుదల చేస్తారు. దీనివల్ల తీరప్రాంతంలో చేపల ఉత్పత్తి తగ్గిపోతుందని స్థానిక మత్స్యకారులు ఆందోళన చెందుతున్నారు. ఇక్కడ 10 వేల మత్స్యకార కుటుంబాలు సముద్రంలో చేపల వేటపై ఆధారపడి జీవిస్తున్నాయి.



కృష్ణపట్నం ఇంటర్నేషనల్ లెదర్ పార్కుకు కేటాయించిన భూముల్లో ఆపారంగా ఉన్న సిలికా

ప్రజలకు అనారోగ్యం ముప్పు



"పరిశ్రమలు విడుదల చేసే విషపూరిత జలాలు సముద్రం అంచునే ఉంటాయి. ఆటుపోట్లు వచ్చినప్పుడు ఈ నీరు పులికాట్ సరస్సులోకి చేరుతుంది. దీనివల్ల పక్షులు, ఇతర జీవజాలం మృతి చెందే ప్రమాదం ఉంది. చుట్టుపక్కల 15 కిలోమీటర్ల పరిధిలోని గ్రామాలపై దీని ప్రభావం ఉండడం వల్ల ప్రజలు అనారోగ్యం బారిన పడతారు. గతంలో తమిళనాడులో ఇదే పరిశ్రమను అక్కడి ప్రజలు అడ్డుకున్నారు. ఇక్కడ కూడా ప్రజలంతా పెద్ద ఎత్తున ఉద్యమించాలి"

– గరిక ఈశ్వరయ్య, పర్యావరణవేత్త, కామెల్ సంస్థ నిర్వాహకుడు

అడ్డుకుంటాం...



"తోళ్ల పరిశ్రమను ప్రజలు వ్యతిరేకిస్తుండగా, అధికారులు, పాలకులు పట్టించుకోకపోవడం దారుణం. ప్రజామోదం లేని పరిశ్రమను తిరస్కరిస్తాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చి, కాలుష్య కారక కర్మాగారాన్ని అడ్డుకుంటాం"

– పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డి, అధ్యక్షుడు, తోళ్ల పరిశ్రమ వ్యతిరేక పోరాట సమితి

ఎర్రచందనాన్ని కాపాడాల్సింది రాష్ట్రాలే

అక్రమ రవాణా మా దృష్టికి రాలేదు: కేంద్రం

సాక్షి, న్యూఢిల్లీ: ఎర్రచందనం అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసి చెట్లను పరిరక్షించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలదే అని కేంద్రం స్పష్టం చేసింది.

పెద్ద ఎత్తున ఎర్రచందనం అక్రమ రవాణా జరుగుతున్నట్లు తమ దృష్టికి రాలేదని, పలు రాష్ట్రాల్లో కొన్ని ఘటనలు చోటుచేసుకున్నా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటున్నాయని కేంద్ర మంత్రి మహేష్‌శర్మ తెలిపారు. వైఎస్సార్ సీపీ ఎంపీ మేకపాటి రాజమోహన్ రెడ్డి అడిగిన ప్రశ్నకు శుక్రవారం ఆయన లోక్‌సభలో లిఖితపూర్వంగా సమాధానం ఇచ్చారు. కర్ణాటక, తమిళనాడులో 8,200 చ.కి.మీ పరిధిలో ఎర్రచందనం చెట్లు విస్తరించి ఉంటే ఏపీలోని అనంతపురం, చిత్తూరు, కడప, అరకులోయ, పాడేరు ప్రాంతాల్లో 200 చ.కి.మీ పరిధిలో విస్తరించి ఉన్నాయని తెలిపారు. కేంద్ర ప్రాయోజిక పథకాల కింద రాష్ట్రాల ఫ్లెక్సీ ఫండ్ పరిధిని 10 శాతం నుంచి 25 శాతానికి పెంచినట్టు ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి రాధాకృష్ణన్ సమాధానం ఇచ్చారు. సమస్యల పరిష్కానికి జీఎస్టీ కౌన్సిల్ చర్యలు తీసుకుంటోందని, చిరు వ్యాపారుల ఇబ్బందులపై కౌన్సిల్ ప్రత్యేక దృష్టిసారించిందని ఎంపీ మిథున్ రెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి అరుణ్ జైట్లీ సమాధానం ఇచ్చారు.

రుణమాఫీకి నిధులివ్వలేదు..

రాష్ట్రాల్లో రైతు రుణాల మాఫీకి కేంద్రం తరపున ఎలాంటి నిధులు ఇవ్వలేదని కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ తెలిపారు. ప్రభుత్వాల ఆర్థిక వ్యవస్థ, బ్యాంకింగ్ వ్యవస్థపై పెనుభారాన్ని కలిగించే రుణమాఫీ లాంటి హామీల వల్ల కలిగే హానిపై కేంద్ర ఎన్నికల సంఘానికి ఆర్బీఐ మాజీ గవర్నర్ లేఖ రాసిన మాట వాస్తవమేనని టీడీపీ ఎంపీలు కే.నారాయణ, జేసీ దివాకర్‌రెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి అరుణ్ జైట్లీ సమాధానం ఇచ్చారు. ప్రకృతి విపత్తులు, తుఫానుల వల్ల వ్యవసాయరంగంలో తీవ్ర నష్టం వాటిల్లినప్పుడు రుణ చెల్లింపులకు సంబంధించి ఆర్బీఐ పలు మార్గదర్శకాలు సూచించిందన్నారు.

ఇసుక కోసం 'తమ్ముళ్ల' వార్

- ఒక వర్గంపై మరో వర్గం దాడి
- తీవ్రంగా గాయపడిన ట్రాక్టర్ యజమాని
- హత్యాయత్నం కేసు నమోదు



గాయపడిన బెస్త కృష్ణుడు

వెల్దుర్తి: డిప్యూటీ సీఎం కేఈ కృష్ణమూర్తి ప్రాతినిధ్యం వహిస్తున్న కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గంలో టీడీపీ వర్గీయుల మధ్య ఇసుక కోసం ఆధిపత్యపోరు తారస్థాయికి చేరి శుక్రవారం పరస్పరం దాడులు చేసుకున్నారు. పత్తికొండ నియోజకవర్గంలోని వెల్దుర్తి మండలంలో నార్లాపురం, బొమ్మిరెడ్డిపల్లె మధ్య వంకలో అనధికారిక రీచ్‌లో టీడీపీ కార్యకర్తలు భారీగా ఇసుక దోపిడీకి పాల్పడుతున్నారు. ఈ ప్రాంతంలో ఇసుకను తామే తవ్వుకోవాలని ఎంపీపీ శైలజ బావ రామాంజనేయులు కుమారుడు గిరి, మరో ముగ్గురు కలిసి శుక్రవారం మాజీ ఎంపీపీ ఎల్ఈ జ్ఞానేశ్వర్‌గౌడ్ అనుచరుడు, ట్రాక్టర్ యజమాని అయిన బెస్త కృష్ణుడు అలియాస్ ఏసీఎం కిట్టుపై ఇనుపరాడ్లు, కొడవళ్లు, కట్టెలతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. అతను వారి నుంచి తప్పించుకుని వెంటనే వెల్దుర్తి పోలీస్‌స్టేషన్‌ను ఆశ్రయించాడు. పోలీసుల సూచన మేరకు అతన్ని మాజీ ఎంపీపీ ఎల్ఈ జ్ఞానేశ్వర్‌గౌడ్ తన వాహనంలో కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. బెస్త కృష్ణుడు మాట్లాడుతూ తాను మండలంలోని మరుగుదొడ్ల నిర్మాణాలకు ఇసుకను నార్లాపురం వంక నుంచి సరఫరా చేస్తున్నట్లు చెప్పాడు. శుక్రవారం తన రెండు ట్రాక్టర్లు ఆ ప్రాంతంలో ఇసుకను తీసుకురావడానికి వెళ్లగా గిరి, మరి కొందరు అడ్డుకున్నారని తెలిపాడు. ఇది తెలిసి తాను ఆ ప్రాంతానికి బైక్‌పై వెళ్లానని, ఈ ప్రాంతం తమదంటూ గిరితో పాటు మరో ముగ్గురు తనపై దాడి చేశారని వివరించాడు. బెస్త కృష్ణుడు ఫిర్యాదు మేరకు బొమ్మిరెడ్డిపల్లెకు చెందిన గిరి, గొల్లనాగరాజు, కోదండ, మరి కొందరిపై హత్యాయత్నం కేసు నమోదు చేసినట్లు వెల్దుర్తి ఎస్ఐ ఖాజావలి తెలిపారు.

గజల్ శ్రీనివాస్ బెయిల్ పిటిషన్ కొట్టివేత

నాంపల్లి కోర్టు తీర్పు



సాక్షి, హైదరాబాద్: లైంగిక వేధింపుల కేసులో అరెస్టయిన గజల్ శ్రీనివాస్‌కు నాంపల్లి కోర్టులో చుక్కెదురైంది. బెయిల్ కోసం ఆయన దాఖలు చేసుకున్న పిటిషన్‌ను శుక్రవారం నాంపల్లి కోర్టు కొట్టి వేసింది. బెయిల్ అభ్యర్థనపై ఇరుపక్షాల వాదనలు పూర్తయ్యాక కోర్టు ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. లైంగిక వేధింపుల కేసులో గజల్ శ్రీనివాస్‌ను పంజాగుట్ట పోలీసులు ఈ నెల 2న అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఆయనపై 354, 354 ఏ, 509 సెక్షన్లు నమోదు చేశారు. తొలుత శ్రీనివాస్ తరపు న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ.. ఈ కేసులో 354 సెక్షన్ వర్తించదు కాబట్టి శ్రీనివాస్‌కు బెయిల్ మంజూరు చేయాలని కోరారు. ఆ సెక్షనే వర్తించనప్పుడు జైల్లో పెట్టకూడదని, నిర్దోషిగా బయటకు వచ్చాక జైల్లో ఉన్న కాలానికి ఎవరు బాధ్యులవుతారని ప్రశ్నించారు. దీనిపై కౌంటర్ పిటిషన్ దాఖలు చేయాలని పోలీసులను కోర్టు ఆదేశించింది. శ్రీనివాస్ పలుకుబడి ఉన్న వ్యక్తి అని, బెయిల్ ఇస్తే సాక్ష్యాలు తారుమారు చేయగలరని ప్రభుత్వం కౌంటర్ వాదన చేసింది. పైగా ఈ కేసులో కీలక వ్యక్తి పార్వతి పరారీలో ఉన్నందున ఆమె పోలీసులకు చిక్కే వరకు బెయిల్ ఇవ్వరాదని వాదించింది. దీంతో శ్రీనివాస్ బెయిల్ దరఖాస్తును కొట్టివేస్తున్నట్లు కోర్టు తీర్పునిచ్చింది. ఈ సందర్భంగా పోలీసులపై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. కోర్టు అనుమతి లేకుండా సీడీలను ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ(ఎఫ్ఎస్ఎల్)కు ఎలా పంపిస్తారని న్యాయమూర్తి ప్రశ్నించారు. రెండో నిందితురాలు పార్వతీ ప్రస్తుతం పరారీలో ఉన్నారని పోలీసులు చెప్పడంతో.. ఆమె మీడియాతో మాట్లాడినట్లుగా వార్తలు వస్తున్నాయని చెప్పారు. కాగా ప్రస్తుతం గజల్ శ్రీనివాస్ చంచల్‌గూడ జైల్లో రిమాండ్‌లో ఉన్నారు.

మార్వాడీలకు పరిశుభ్రతంటే తెలియదు

శాసనమండలి చైర్మన్ ఫరూక్



నంద్యాల అర్బన్: 'మార్వాడీలకు పరిశుభ్రతంటే తెలియదు. ఇళ్లలోని చెత్తా చెదారాన్ని తెచ్చి మురుగు కాలువల్లో వేస్తూ అపరిశుభ్రతకు కారణం అవుతున్నారు' అని శాసనమండలి చైర్మన్ ఎన్ఎండీ ఫరూక్ వ్యాఖ్యానించారు. కాలువలు చెత్తతో నిండిపోయి.. మురుగునీరు రోడ్లపైకి వస్తోందని, ఇందుకు కారణమైన మార్వాడీలపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. కర్నూలు జిల్లా నంద్యాలలోని 9వ వార్డులో జరిగిన 'జన్మభూమి–మాఊరు' కార్యక్రమంలో గురువారం ఆయన మాట్లాడారు. పట్టణ పరిశుభ్రతకు మున్సిపల్ అధికారులు చేస్తున్న ప్రయత్నాలకు కొందరు విఘాతం కలిగిస్తున్నారని మండిపడ్డారు. ముఖ్యంగా బైర్మల్ వీధిలోని తన ఇంటి పరిసరాల్లో ఉంటున్న మార్వాడీలు చెత్తంతా తెచ్చి మురుగు కాలువల్లో వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అపరిశుభ్రతకు కారణమవుతున్న మార్వాడీలపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

హైకోర్టులో కౌంటరు దాఖలుకు మల్లగుల్లాలు

ఫుడ్ కంట్రోల్ అధికారుల్లో గందరగోళం

సాక్షి, అమరావతి: తెలుగు రాష్ట్రాల్లో విచ్చలవిడిగా జరుగుతున్న ఆహార పదార్థాల కల్తీని అరికట్టడానికి తీసుకున్న చర్యలపై ఉమ్మడి హైకోర్టు నివేదిక కోరిన నేపథ్యంలో కౌంటర్ దాఖలుకు అధికారులు మల్లగుల్లాలు పడుతున్నారు. హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రమేశ్ రంగనాథన్, జస్టిస్ జి.శ్యాంప్రసాద్‌లతో కూడిన ధర్మాసనం చెప్పిన దాంట్లో నిజమున్నందున కౌంటరులో ఏమని పొందుపర్చాలన్న దానిపై వారు తర్జనభర్జన పడుతున్నారు. ప్రజలు తీసుకుంటున్న ప్రతీ ఆహార పదార్థమూ కల్తీగా మారిందని.. దీనివల్ల అందరూ నష్టపోతున్నారని, దీనికి మీరేం చర్యలు తీసుకున్నారో నెల రోజుల్లోగా నివేదిక ఇవ్వాలని గత నెల 19న ధర్మాసనం కోరింది. ఆ గడువు సమీపిస్తుండడంతో ఆరోగ్య శాఖ, ఫుడ్ కంట్రోల్ అధికారులు రెండ్రోజుల క్రితం సమావేశమయ్యారు. రాష్ట్రంలో ఆహారం కల్తీ కావడంలేదని చెప్పే పరిస్థితి లేదని.. గుంటూరు, విజయవాడ నగరాలు కల్తీలకు నిలయాలుగా మారాయని వారు చర్చించుకున్నట్లు తెలిసింది. అలాగే, సిబ్బంది కొరతపై కూడా సమాధానం చెప్పే పరిస్థితి లేదని, అలా చెబితే ఎందుకు నియమించుకోవడం లేదన్న ప్రశ్న ఉత్పన్నమవుతుందని అధికారులు అభిప్రాయపడ్డారు.

సాక్షి
శనివారం, జనవరి, 6

'శీతాకాల' పార్లమెంటు

సాధారణంగా నవంబర్ మధ్యలో ప్రారంభమై దాదాపు నెల రోజులపాటు జరిగే పార్లమెంటు శీతాకాల సమావేశాలు ఈసారి డిసెంబర్ 15న ప్రారంభమై సెలవులన్నీ పోగా మొత్తం 13 రోజులపాటు కొనసాగి శుక్రవారం నిరవధిక వాయిదా పడ్డాయి. వెంటవెంటనే మూడుసార్లు తలాక్ చెప్పడాన్ని నేరంగా పరిగణించే కీలకమైన బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలుపగా, రాజ్యసభలో మాత్రం దానికి చుక్కెదురైంది. పార్లమెంటు సమావేశాలు ప్రారంభమైనప్పుడల్లా ప్రధాని ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం జరగడం... దేశం ఎదుర్కొంటున్న సమస్యలపై క్షుణ్ణంగా చర్చించి, వాటి పరిష్కారానికి సమష్టిగా పనిచేయాలని అధికార, విపక్ష సభ్యులు ఏకాభిప్రాయానికి రావడం రివాజు. ఆ తర్వాత ఏదో ఒక సమస్య ముంచుకొచ్చి పెద్ద రగడ జరగడం, వాదోపవాదాలతో సభలు దద్దరిల్లడం కూడా మామూలే. ప్రతిపక్షాలు ప్రతిష్టకు పోయే సమస్య ఏర్పడితే చెప్పనవసరమే లేదు...రోజుల తరబడి నిరవధికంగా సభలు వాయిదాలతో గడిచిపోతాయి. ఈసారి సమావేశాలు ఆలస్యంగా ప్రారంభం కావడానికి ఎన్డీయే ప్రభుత్వం ఢిల్లీ వాతావరణాన్ని కారణంగా చెప్పినా, గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ప్రధానితో సహా అధికార పక్ష నేతలందరూ తలమునకలై ఉండటం వల్లనే ఇలా జరిగిందని కాంగ్రెస్ ఆరోపించింది.

గుజరాత్ ఎన్నికల ప్రచారంలో మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్‌పై ప్రధాని నరేంద్ర మోదీ చేసిన 'దేశద్రోహం' ఆరోపణలు ఈసారి సమావేశాలను తుడిచిపెట్టేస్తాయన్న అనుమానాలు అందరిలో తలెత్తాయి. సమావేశాల తొలిరోజునే ఆ వివాదం ఉభయసభలనూ కుదిపేసింది. ఒక వారమంతా ఒడిదుడుకుల్లోనే గడిచిపోయింది. మన్మోహన్ పాకిస్తాన్‌తో కలిసి కుట్ర చేసినట్టు ఆధారాలుంటే అవి బయటపెట్టాలని కాంగ్రెస్ సవాల్ చేసింది. మోదీ క్షమాపణ చెబితే తప్ప శాంతించబోమని హెచ్చరించింది. ప్రధానిని మీరు దూషించలేదా అంటూ బీజేపీ ఎదురుదాడికి దిగింది. బహుశా తలాక్ బిల్లు వంటి కీలకమైన బిల్లును లోక్‌సభలో ఈ సమావేశాల సమయంలోనే ఆమోదింపజేసుకోవాలన్న సంకల్పం బీజేపీకి లేకపోయి ఉంటే ఈ వివాదం అవిచ్ఛిన్నంగా కొనసాగి ఉండేది. కానీ రెండు ప్రధాన పార్టీలూ తెరవెనక ఎడతెరిపి లేకుండా పరస్పరం చర్చించుకున్నాయి. వివాదంపై ఉభయ సభల్లో తమ తమ పార్టీల తరఫున చెప్పదల్చుకున్నదేమిటన్న అంశాలకు సంబంధించిన ముసాయిదాను ఒకరికొకరు అందజేసుకున్నారు. వాటిపై మళ్లీ అభ్యంతరాలు, నచ్చజెప్పుకోవడం వగైరాలు పూర్తయి చివరకు అవగాహన కుదిరాక ప్రభుత్వ పక్షం తరఫున కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ, కాంగ్రెస్ తరఫున రాజ్యసభలో గులాం నబీ ఆజాద్ ప్రకటనలు చేశాక వివాదం సమసిపోయింది.

అధికార, ప్రతిపక్షాల మధ్య సామరస్యత ఏర్పడి సభలు సజావుగా సాగడం హర్షించదగిందే. కానీ అందుకు అయిదారు రోజులు పట్టడం విచారకరం. మొత్తంగా ఈ వివాదం వల్ల వరసగా రెండు వారాలపాటు ఉభయ సభలూ సక్రమంగా జరగలేదు. ఏదోవిధంగా ఇదంతా సమసిందని అందరూ ఊపిరిపీల్చుకునేలోగా కేంద్ర మంత్రి అనంత్‌కుమార్ హెగ్డే లౌకికవాదంపై ఒక కుల సంఘం సభలో చేసిన వ్యాఖ్యలు రోజంతా లోక్‌సభనూ, రాజ్యసభనూ కుదిపేశాయి. చివరకు తన మాటల్ని వెనక్కు తీసుకుంటున్నట్టు హెగ్డే చెప్పడంతో పరిస్థితి ఉపశమించింది. మహారాష్ట్రలో ఏటా దళితులు జరుపుకునే భీమా–కోరెగావ్ విజయోత్సవ సభల సందర్భంగా ఘర్షణలు తలెత్తడం, అవి రాష్ట్రమంతా వ్యాపించడం కూడా సమావేశాలపై ప్రభావం చూపింది. పలుమార్లు రెండు సభలూ వాయిదా పడ్డాయి. వర్షాకాల సమావేశాలకూ, శీతాకాల సమావేశాలకూ మధ్య దేశవ్యాప్తంగా ఎందరో రైతులు రుణభారంతో ఆత్మహత్యలు చేసుకున్నారు. అయినా ఎప్పటిలాగే వ్యవసాయ రంగంలో నెలకొన్న సంక్షోభం ఈసారి పార్లమెంట్‌లో చర్చకు రాలేదు. మొత్తంగా సమావేశాల కాలంలో లోక్‌సభ 91.58 శాతం, రాజ్యసభ మాత్రం 56.29 శాతం పనిచేసిందని ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. సమావేశాలు సక్రమంగా సాగితే మొదటగా పేరొచ్చేది పాలకపక్షానికే. సమస్యలొచ్చినప్పుడు విపక్షాలతో చర్చించడం, వారి వాదనల్లోని సహేతుకతను గుర్తించి తమవైపుగా సరిదిద్దుకోవాల్సినవి ఉంటే ఆ పని చేయడం, లేనట్టయితే విపక్షాల డిమాండు సరికాదని ఓపిగ్గా నచ్చజెప్పడం ప్రభుత్వ పక్షం బాధ్యత. ప్రజాస్వామ్యంలో భిన్నాభిప్రాయానికి చోటివ్వాలన్న మౌలికాంశాన్ని పాలకులు గుర్తిస్తే ఏదీ సమస్యగా మారదు. పార్లమెంటు వాయిదాలతో పొద్దుపుచ్చుతుంటే మొదటగా అప్రదిష్ట కలిగేది ప్రభుత్వానికే.

ముమ్మారు తలాక్‌ను నేరంగా పరిగణిస్తూ రూపొందించిన బిల్లుకు లోక్‌సభలో సులభంగా ఆమోదం లభించినా రాజ్యసభలో అది సాధ్యపడదని ఎన్డీయే ప్రభుత్వానికి తెలుసు. వెంటవెంటనే మూడుసార్లు తలాక్ చెప్పిన భర్తను అరెస్టు చేయాలన్న నిబంధన వల్ల దంపతుల మధ్య సామరస్యత కుదిరే అవకాశాలు సన్నగిల్లుతాయని, ఇది అంతిమంగా బాధిత మహిళనే నష్టపరుస్తుందని ఆ పార్టీలు హెచ్చరించాయి. బిల్లుకు కాంగ్రెస్ సవరణలు ప్రతిపాదించినా వాటిపై పట్టుబట్టలేదు గనుక మూజువాణి ఓటుతో అది ఆమోదం పొందింది. అయితే రాజ్యసభలో విపక్షాలదే పైచేయి. సహజంగానే అక్కడ అవరోధాలు ఎదురయ్యాయి. ఈ నెల 29 నుంచి పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు ప్రారంభమవుతాయని శీతాకాల సమావేశాల ముగింపు రోజునే ప్రకటించారు. కనుక ఇప్పుడు తలాక్ బిల్లు ఆమోదం కోసం ఆలోగా ఉభయ సభల సంయుక్త సమావేశం నిర్వహిస్తారా లేక బడ్జెట్ సమావేశాలు ముగిశాక దాని సంగతి ఆలోచిస్తారా అన్నది చూడాలి. తలాక్‌పై చట్టం తీసుకొచ్చి వచ్చే ఎన్నికల్లో దాన్ని ప్రధాన ప్రచారాస్త్రం చేసుకోవాలన్న ఆలోచన ఎన్డీయే ప్రభుత్వానికి ఉన్నట్టుంది. మొత్తానికి పార్లమెంటు వంటి అత్యున్నత చట్టసభ బలప్రదర్శనకు వేదిక కాకూడదన్న అవగాహన ఇరు పక్షాలకూ ఉండాలి. అప్పుడే పార్లమెంటు సమావేశాలు అర్థవంతంగా సాగుతాయి. అవి ఫలప్రదమవుతాయి.



"రాజ్యాంగపు ఆత్మకు పార్లమెంట్ దేహం వంటిది. అక్కడ జరిగే ప్రతి ప్రతిష్టంభనా రాజ్యాంగ ఉల్లంఘనగానే భావించాలి."

– జాన్ పైన్
బ్రిటిష్ పార్లమెంట్ సభ్యుడు

గ్రహం అనుగ్రహం

శ్రీ హేవిళంబి నామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంత ఋతువు, పుష్య మాసం, తిథి బ.పంచమి రా.11.01 వరకు, తదుపరి షష్ఠి నక్షత్రం మఖ ఉ.7.54 వరకు, తదుపరి పుబ్బ, వర్జ్యం ప.3.56 నుంచి 5.09 వరకు, దుర్ముహూర్తం ఉ.6.33 నుంచి 8.01 వరకు అమృతఘడియలు ఉ.5.34 నుంచి7.05 వరకు.

సూర్యోదయం : 6.36
సూర్యాస్తమయం : 5.35
రాహుకాలం: ఉ.9.00 నుంచి 10.30 వరకు
యమగండం: ప.1.30 నుంచి 3.00 వరకు

నమాజ్ వేళలు



ఫజర్ : 5.31
జొహర్ : 12.22
అసర్ : 4.20
మగ్రీబ్ : 5.56
ఇషా : 7.13

దళిత రాజకీయాలే కీలకమా?



శేఖర్ గుప్తా

మైనారిటీలు, దళితులు, ఆదివాసుల నుంచి ఏ ఒక్కరూ నేడు కేంద్రంలో కీలక మంత్రులుగా లేదా జమ్మూకశ్మీర్, ఈశాన్య రాష్ట్రాలలో మినహా మరెక్కడా సీఎంలుగా లేరు. ఈ పరిస్థితే మెవానీకి అవకాశాన్ని కల్పిస్తోంది. బీజేపీ ఈ ముప్పును లెక్కచేయడం లేదు. దేన్నయినా జయించగల సమున్నత శక్తినని అది భావిస్తోంది. దళిత ఐక్యత వల్ల కలిగే ముప్పును మొగ్గలోనే తుంచేయగలనని అది భావిస్తోంది. కాబట్టే దళితుల ఆందోళనల పట్ల అతిగా ప్రతిస్పందిస్తోంది. భీమా–కొరెగాం ఉదంతం వాటిలో తాజాది.

దళితులు మన జాతీయ రాజకీయాలను నిర్ణయాత్మకంగా ప్రభావితం చేసే శక్తిగా ఆవిర్భవించనున్నారా? దళిత ఆత్మవిశ్వాసంగా ఇటీవల అభివర్ణిస్తున్నది కేవలం సామాజిక–రాజకీయపరమైనదేనా లేక జోరుగా సాగనున్న ఈ ఎన్నికల ఏడాదిలో వర్తమాన రాజకీయాల ధోరణిని బద్దలుకొట్టే శక్తి దానికి ఉన్నదా? ఉన్నట్టయితే, ఆ రాకెట్‌లో మే 2019 వరకు సరిపడేటంత ఇంధనం ఉన్నదా? లేక అంతకంటే ముందుగానే కొడిగట్టిపోతుందా? ఈ ప్రశ్నల పరంపరను మరో రెండు ప్రశ్నలతో ముగిద్దాం. ఈ నూతన అంశం జిగ్నేశ్ మెవానీ రూపంలో వ్యక్తమౌతోందా? రాజకీయ పరిభాషలో ఆయన సరికొత్త కాన్షీరాం కానున్నారా? లేక మహేంద్రసింగ్ తికాయత్ లేదా రిటైర్డ్ కల్నల్ కిశోరీసింగ్ బైంస్లాల వంటి వారు మాత్రమేనా? నేను చెప్పదలుచుకున్న అంశమైతే ఇదే.. కాన్షీరాం దేశ ప్రధాన భూభాగంలోని రాజకీయాలను ప్రగాఢంగా ప్రభావితం చేశారు. మిగతా ఇద్దరికీ వివిధ సమయాల్లో జాట్లు, గుజ్జర్ల మద్దతున్నా క్రమంగా తెరమరుగయ్యారు.

దళిత ఓటర్లను సంఘటితం చేయగలరా?

దేశ ఓటర్లలో దాదాపు 16.6 శాతం ఉండే దళితులు నిజానికి ముస్లింల కంటే మరింత శక్తివంతమైన ఓటు బ్యాంకు. కేరళ, తమిళనాడు వంటి కొన్ని రాష్ట్రాల్లో తప్పితే 1989కి ముందు కాంగ్రెస్ దళితులంతా తమ ఓటర్లేనని భావించగలిగేది. 1989 నుంచి కాంగ్రెస్ వెనుకబడిన కులాలు, ముస్లింలతో పాటూ దళితుల ఓట్లను కోల్పోవడం మొదలైంది. ముస్లింలకు భిన్నంగా దళితులు ఎన్నడూ వ్యూహాత్మకంగా లేదా ఒక పార్టీని ఎన్నుకోవాలి లేదా మరో పార్టీని అధికారానికి దూరంగా ఉంచాలి అనే ఏకైక లక్ష్యంతో ఎన్నడూ ఓటు చేయలేదు. ఉత్తరప్రదేశ్, బిహార్ సహా చాలా కీలక రాష్ట్రాల్లో దళితుల ఓట్లు కాంగ్రెసేతర పార్టీలకు వెళ్లాయి. బీజేపీకి అది ఉపయోగపడింది. దళితులలో కొందరు నరేంద్ర మోదీ పట్లా, ఇటీవలి కాలంలో ఆ పార్టీ పట్ల కూడా ఆకర్షితులయ్యారు. కాంగ్రెస్ ఓటు బ్యాంకు తదుపరి దశలో... జాతీయ రాజకీయాల్లో ఏమంత ప్రాధాన్యం లేనంతగా దళితుల ఓట్లు చీలిపోయాయి. మరోవిధంగా కూడా ముస్లింలకంటే దళితులు విభిన్నమైన ఓటర్లు. దళితుల ఓట్లు వివిధ రాష్ట్రాల్లో బాగా చెల్లా చెదురుగా ఉన్నాయి. కాబట్టి ముస్లింల వలే చాలా రాష్ట్రాల్లో ఎన్నికల ఫలితాలను తలకిందులు చేయగల శక్తిని కోల్పోయారు. ఉత్తరప్రదేశ్ ఒక్కటే ఇందుకు మినహాయింపు. దళిత ఓటర్లు అత్యధికంగా ఉన్నది పంజాబ్‌లో (32%). కానీ వారిలో చాలా మంది సిక్కులు. ఆ రాష్ట్రంలో ఓటర్లు కులం ప్రాతిపదికపై సమీకృతం కారు. కానీ పెద్ద సంఖ్యలో ఎవరి ఓట్లయినా ఒక పక్షంవైపు మొగ్గితే బలాబలాలు తారుమారు అవుతాయి. అందువల్ల మనం ముందు వేసిన ప్రశ్నల సారం ఒక్కటే.. దళిత ఆత్మవిశ్వాసానికి ప్రాతినిధ్యం వహిస్తూ, వారికి నాయకత్వం వహిస్తున్న మెవానీ దళిత ఓట్లను అలా సంఘటితం చేయగలరా? ఆ పని చేయగలిగితే అది ప్రస్తుత రాజకీయాల ధోరణిని భగ్నం చేయగలుగుతుంది.

మెవానీ దళిత నేతగా ఆవిర్భవించినా ఆయన చాలా రాష్ట్రాలకు విస్తరించిన జనాకర్షణశక్తిగల నేత కూడా కావాల్సి ఉంటుంది. దళితులను అందరినీ సమీకరించగలిగిన ఒక నేత అవసరం. 1970ల మధ్య వరకు జగ్జీవన్‌రాం కాంగ్రెస్‌కు అలాంటి నేతగా ఉండేవారు. ఆ తర్వాత మరో దళిత నేతకు అలాంటి సాధికారతను కల్పించడంలో కాంగ్రెస్ విఫలమైంది. దాదాపు 8 శాతం ఓటర్లుగా ఉన్న ఆదివాసులకు చెందిన అలాంటి జాతీయ స్థాయి నేత ఏ పార్టీకీ, ప్రత్యేకించి కాంగ్రెస్‌కు (పీఏ సంగ్మా తర్వాత) లేరు. ఈ విషయంలో బీజేపీ పరిస్థితి మరీ అధ్వానం. దళితుడైన రామ్‌నాథ్ కోవింద్ రాష్ట్రపతిగా ఉన్నా అది లెక్కలోకి రాదు.

జాతిహితం



జిగ్నేశ్ మెవానీ

దళిత ఐక్యతకు అందివచ్చిన అవకాశం

మైనారిటీలు, దళితులు, ఆదివాసులలో ఎవరూ కేంద్రంలో కీలక మంత్రులుగా లేదా జమ్మూకశ్మీర్, ఈశాన్యాలను మినహా రాష్ట్ర ముఖ్యమంత్రులుగా లేని ఆసక్తికరమైన పరిస్థితి నేడుంది. సరిగ్గా ఇదే జిగ్నేశ్ మెవానీకి అవకాశాన్ని కల్పిస్తోంది. ఈ ముప్పును లెక్కచేయనంతటి రాజకీయ చతురత మోదీ–షాల బీజేపీకి ఉంది. దేన్నయినా జయించేయగల సమున్నత శక్తిననే ఆలోచనా ధోరణి దానిది. కాబట్టి తలెత్తగల ఆ ముప్పుతో తలపడి సాధ్యమైనంత త్వరగా, మొగ్గలోనే తుంచేయాలని ఆ పార్టీ భావిస్తుంది. క్షేత్రస్థాయిలో దళితులు కార్యాచరణకు దిగడం పట్ల వారు అతిగా ప్రతిస్పందించడంలో అదే వ్యక్తమౌతోంది. భీమా–కొరెగాం ఉదంతం వాటిలో తాజాది.

ఉనాలో గోరక్షకులు దళితులపై సాగించిన అత్యాచారం నేపథ్యంలో మెవానీ నేతగా ముందుకు వచ్చారు. తొలుత ఆయనను గుజరాత్‌కే పరిమితమైన స్థానిక నేతగానే చూశారు. రాజకీయంగా పెద్దగా లెక్కలోకి తీసుకోవాల్సిన వాడిగా చూడలేదు. ఆయన రాజకీయాల్లో మొదట్లో సాంప్రదాయకమైన ఎన్నికల రాజకీయాలను మెచ్చని జేఎన్‌యూ తరహా భావజాలం కనిపించింది. అదికాస్తా ఆయన ఎన్నికల బరిలోకి దిగాలని, అది కూడా బూర్జువా జాతీయ పార్టీ కాంగ్రెస్‌తో కూటమి కట్టాలని నిర్ణయించుకోవడంతోనే అది ఒక్కసారిగా పూర్తిగా మారిపోయింది. ఆయన ప్రస్తుతం గుజరాత్‌లోని ఒక ఎంఎల్ఏ మాత్రమే. అయినా అంతకంటే చాలా ఎక్కువగానే లెక్కలోకి వస్తారు. ఇతర రాష్ట్రాలలోని దళితులకు తన సందేశాన్ని వినిపించే అవకాశాన్ని కూడా అది ఆయనకు కల్పిస్తుంది. ఈ వారంలో ఆయన మహారాష్ట్రలో చేసినది సరిగ్గా అదే.

మెవానీలో చాలా బలమైన అంశాలు చాలానే ఉన్నాయి. యవ్వనం, అద్భుత వాక్పటిమ, సామాజిక మాధ్యమాలను ఉపయోగించగల శక్తిసామర్థ్యాలు, రాజకీయ, భావజాలపరమైన పట్టువిడుపుల గుణం ఆయనకున్నాయి. అంతేకాదు, ఇప్పటికి ఏకైక శత్రువు బీజేపీ మాత్రమేనంటూ దానిపైకే గురిపెట్టి... మిగతా వారందరితోనూ కలవగల దృష్టి కేంద్రీకరణ కూడా ఉంది. పైగా ఆయన దళితులలోని ప్రధానమైన ఒక ఉపకులానికి చెందినవారు. ఆయన వచ్చింది చిన్న రాష్ట్రం నుంచి, అయితే ఆయనకు ముందు కాన్షీరాం కూడా ఆయనలాగే ఒక చిన్న రాష్ట్రం నుంచి వచ్చి జాతీయస్థాయిలో అత్యంత ప్రబలమైన రాజకీయ ధోరణిని నిర్మించారు. అది ఆయనకు అనుకూలంగా పనిచేసే మరో బలీయమైన అంశం అవుతుంది.

పంజాబీ అయిన కాన్షీరాం కూడా సాంప్రదాయకంగా చెప్పుకోదగినది కాని ప్రాంతం నుంచి రంగం మీదకు వచ్చారు. డీఆర్‌డీఓలో సైంటిస్టుగా పనిచేస్తూ, అంబేడ్కర్ రచనలతో ప్రభావితుడై ఆయన షెడ్యూల్డ్ కులాలు, వెనుకబడిన కులాలు, మైనారిటీ ఉద్యోగుల జాతీయ స్థాయి సంఘాన్ని (బీఏఎంసీఈఎఫ్) నిర్మించడంతో ప్రారంభించారు. అప్పటివరకు దళితులు అనే పదం పెద్దగా వాడుకలో లేదు. మొదట్లో ఆయన పతాకశీర్షికలకు ఎక్కాలని తాపత్రయపడేవారిలా కనిపించారు. 1980ల చివరి కాలం అస్థిరమైనది, కాంగ్రెస్ క్షీణిస్తూ పలు వేర్పాటువాద ఉద్యమాలు పుట్టుకొచ్చాయి.

కాన్షీరాం చూపిన రాజకీయ చతురత ఉందా?

సిక్కు వేర్పాటువాద నేతలు సహా రకరకాల గ్రూపులను ఆయన ఒక్క చోటికి చేర్చి భారీగా ప్రజలను సమీకరించారు. అయినా ఆయనను పెద్దగా లెక్క చేయలేదు. త్వరలోనే ఆయన తన శక్తిని పెంచుకుని, వారందరినీ వదిలించేసుకున్నారు. తన రాజకీయాలు వృద్ధి చెందాలంటే మెవానీ కూడా ఉమర్ ఖలీద్‌ను విడిచిపెట్టాలి. దేశ ప్రధాన భూభాగంలో వేళ్లానుకోనిదే జాతీయవాదాన్ని లేదా మతాన్ని ఢీకొంటూ దళిత రాజకీయాలను నిర్మించలేమని కాన్షీరాం 30 ఏళ్ల క్రితమే కనిపెట్టారు. దాన్ని మెవానీ గుర్తించాలి. అయితే, కాన్షీరాంగానీ, మాయావతిగానీ హిందూయిజాన్ని తిరస్కరించలేదు లేదా బౌద్ధాన్ని స్వీకరించలేదు. ''మన పోరాటం హిందూ దేవతలతో కాదు మనువాదులతో'' అనే వారాయన. ఇక బుద్ధుడంటారా? మను వాదులు మూడు కోట్ల దేవతల్లో ఒకడిని చేసేస్తారు అంటుండేవారు. ఆయన రాజకీయాల్లోకి ప్రముఖంగా ముందుకు వచ్చినది 1988లో. బోఫోర్స్ కుంభకోణం విషయంలో రాజీవ్‌ను తప్పు పడుతూ వీపీ సింగ్ ఆయన మంత్రివర్గం నుంచి రాజీనామా చేశారు. అదేసమయానికి అమితాబ్ బచ్చన్ రాజీనామా చేయడంతో అలహాబాద్ పార్లమెంటు స్థానానికి ఉపఎన్నిక అవసరమైంది. వీపీ సింగ్‌కు, కాంగ్రెస్ అభ్యర్థి, లాల్‌బహదూర్ శాస్త్రి కుమారుడు సునీల్ శాస్త్రికి మధ్యనే పోటీ జరుగుతున్నదని మేం అంతా అనుకున్నాం. కొన్ని రోజుల ప్రచారం జరిగే సరికే కాన్షీరాం నిర్ణయాత్మక శక్తిగా ముందుకు వచ్చారు. అప్పుడే మేం మొదటిసారిగా సూటిగా సరళంగా దళిత రాజకీయాలను విన్నాం : ''40 ఏళ్లుగా మనం జంతువుల్లా బతికాం. మనుషులుగా బతకాల్సిన సమయం వచ్చింది.'' ఆయన ఎన్నికల ప్రచారంలో, ఆ తర్వాత రూపకల్పన చేసిన రాజకీయాల్లో మూడు అంశాలు కొట్టవచ్చిట్టు కనిపించేవి.

ఒకటి, అస్పష్టంగానైనా వేర్పాటువాది అనిపించిన వారెవరైనా వారిని ఆయన దూరంగా ఉంచేవారు. రెండు, తన కుటుంబ జాతీయవాద, సైనిక వారసత్వాన్ని పదే పదే ఏకరువు పెడుతుండేవారు. అంతేకాదు, తన ప్రచారాన్ని కూడా సైనిక పద్ధతుల్లోనే నిర్వహించేవారు: ప్రింటింగ్ బ్రిగేడ్, పాంప్లెట్ బ్రిగేడ్, దళిత బస్తీల్లో డబ్బాలు పట్టుకుని చందాలు సేకరించే బిచ్చగాళ్ల బ్రిగేడ్లను నిర్మించేవారు. వాళ్లిచ్చే డబ్బు ఎంత అని కాదు. ''ఒక పారిశుద్ధ్య కార్మికుడు ఒకసారి ఒక రూపాయి ఇచ్చాడంటే, కాంగ్రెస్ వెయ్యి రూపాయలిచ్చినా దానికి ఓటు వేయడు'' అనేవారు. ఇక మూడవది, అతి ముఖ్యమైనది. ఆయన తన శిబిరాన్ని సువిశాలంగా మార్చారు. బహుజన సమాజ్ అనే నిర్వచనంతో ఇతర వర్గాలన్నిటినీ ఆకర్షించడానికి ప్రయత్నించారు. అలాగే ఆయన ఓట్లు మావి, అధికారం మీదా/ ఇక చెల్లదు, ఇక చెల్లదు అనే నినాదాన్ని తయారుచేశారు. తర్వాతి కాలంలో అధికారంలోకి రావడానికి ముస్లింలను, కొన్ని ఉన్నత కులాలను కూడా కలుపుకుపోవాలని ఆయన, మాయావతి గుర్తించారు.


అదే వారిని అధికారంలోకి తెచ్చింది. ఓడినా మాయావతిని ఇంకా ప్రబల శక్తిగా నిలిపింది. దళిత కౌటిల్యునిగా కాన్షీరాం తన మేధస్సుతో మాయావతిని తన చంద్రగుప్తునిగా తయారుచేశారు. మెవానీకి అలాంటి నైపుణ్యం, ప్రతిభ, తదేక దృష్టి ఉన్నాయా? చెప్పడం కష్టమే. కానీ, బీజేపీ, హిందూ ఉన్నత వర్గాలకు చెందిన మితవాదశక్తులూ ఆయన గురించి ఆందోళన చెందడమే ఆ విషయాన్ని విశదం చేస్తుంది.

వ్యాసకర్త దప్రింట్ ఛైర్మన్, ఎడిటర్–ఇన్–చీఫ్
Twitter@ShekarGupta

రైతు కన్నీటిపై పూతమందు!

రైతు జీవనం తీవ్రమైన సంక్షోభంలో కూరుకుపోవడానికి పంట ధరలు తగ్గిపోవడం మాత్రమే కారణం కాదు. సంస్థాగత మార్పులు మొత్తంగా వ్యవసాయాన్ని దెబ్బతీస్తున్నాయి. రైతు గాయాలకు అప్పుడప్పుడు కాస్త టించర్ అయోడిన్ పూసి వదిలేసినంత మాత్రాన వ్యవసాయ సంక్షోభం పరిష్కారం కాదు.

విశ్లేషణ



దేవిందర్‌శర్మ

యావద్దేశం ఆత్రుతతో ఎదురుచూసిన గుజరాత్ ఎన్నికల్లో బీజేపీ అంచనా వేసినదానికంటే తక్కువ ఫలితాలు సాధించడానికి నిరంతర వ్యవసాయ సంక్షోభం నుంచి తలెత్తిన రైతుల ఆగ్రహావేశాలే కారణమని చెబుతున్నారు. కానీ దీని ప్రాధాన్యతను తగ్గించి చూపాలని బీజేపీ నాయకత్వం ప్రయత్నిస్తున్నప్పటికీ, గ్రామీణ గుజరాత్ ప్రదర్శించిన ఈ తిరస్కార వైఖరి ఇప్పటికీ తగ్గని ఇండియా–భారత్ విభజనను ముందుపీటికి తీసుకొచ్చి దేశవ్యాప్తంగా ఎన్నికల సరళిని వేడెక్కించగలదు.

వచ్చే ఏడు జరగనున్న పార్లమెంట్ ఎన్నికలకు ముందు మరొక 8 రాష్ట్రాల శాసనసభలకు ఎన్నికలు జరగనున్నాయి. వీటిలో గ్రామీణ ఓటర్ల వాటా చాలా ఎక్కువగా ఉంటున్న మధ్యప్రదేశ్, రాజస్తాన్, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్ వంటి రాష్ట్రాలు ఉన్నాయి. ఇవి రైతుల నిరసనలను తీవ్రస్థాయిలో చవిచూస్తున్న రాష్ట్రాలు. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌లలో రైతులు పట్టణ ప్రాంతాలకు కూరగాయలు, పాల సరఫరాను నిలిపివేసి మరీ చేసిన నిరసన చివరకు పోలీసు కాల్పులకు దారితీసి అయిదుగురు రైతుల మరణాలకు కారణమైంది.

గుజరాత్‌లో ఇప్పుడు జరిగింది రేపు దేశవ్యాప్తంగా కూడా జరగవచ్చు. నిజానికి గ్రామీణ దుస్థితి దేశంలోని ఇతర ప్రాంతాల్లో మరింత స్పష్టమై రైతుల ఆత్మహత్యలను పెంచుతోంది. మహారాష్ట్ర ఆరునెలల క్రితం రైతు రుణమాఫీ ప్రకటించినప్పటికీ ఆ ఒక్క రాష్ట్రంలోనే 1,497 మంది రైతులు ఆత్మహత్యల పాలపడ్డారు. వరుసగా రెండేళ్ల కరువు రావడానికి పెద్ద నోట్ల రద్దు తోడై, రైతుల ఆదాయాలు దారుణంగా పడిపోయాయి. ఉత్పత్తి ఖర్చులు పెరుగుతుండగా, రైతులు తగిన ధర పొందలేక తమ పంటలను రోడ్లపై పారవేస్తున్నారు.

గుజరాత్‌లో కూడా, క్వింటాల్ వేరుశనగకు ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర రూ. 4,450లను పొందలేకపోగా, తమ పంటను రూ. 2,750లకే అమ్ముకోగలుగుతున్నారు. పత్తి ధర కొన్నేళ్లకు ముందు క్వింటాలుకు రూ. 6,000 ధర పలుకగా ఇప్పుడు రూ. 4,400కు పడిపోయింది. ఎన్నికలకు కాస్త ముందుగా ప్రభుత్వం క్వింటాలు పత్తికి రూ.500, వేరుశనగకు రూ. 50ల బోనస్‌ను ప్రకటించింది. ఎన్నికల సందర్భంగా తమను ప్రలోభ పెట్టడానికే దీన్ని ఎర వేసినట్లు రైతులు అర్థం చేసుకుంటారు.

ఇది పాలకవర్గాలు ప్రదర్శించే ఒకరకమైన ప్రోత్సాహకరమైన ధోరణి. దేశంలోని రైతులు పాలన పట్ల అసంతృప్తిని ఓట్ల రూపంలో వ్యక్తపర్చినప్పుడు మాత్రమే దేశంలోని లోతట్టు ప్రాంతంలో ఏదో ఘోరమైన తప్పు జరిగిపోతోందని పాలకవర్గ శ్రేష్టులు అర్థం చేసుకుంటున్నారు. దానికి అనుగుణంగా పూతమందు పూస్తున్నట్లు ఏదో ఒక ఉపశమన చర్యకు పూనుకుంటున్నారు. ఎన్నికలు ముగియగానే ఆ పూత మందు చర్చలు కూడా నిలిపివేస్తున్నారు.

గోదుమ, వరి, పత్తి, వేరుశనగను మినహాయించి మనరైతులు పండిస్తున్న ఇతర పంటలకేసి చూద్దాం. మినుముల ధర క్వింటాల్‌కు కనీస మద్దతు ధర రూ. 5,400 కాగా వాస్తవ ధర రూ, 1,800 లోపు పడిపోవడంతో దేశవ్యాప్తంగా ఈ పంట పండించే రైతులు తీవ్ర నష్టాలు చవిచూశారు. సోయాబీన్ కనీస మద్దతు ధర రూ. 3,050లు కాగా వాస్తవ ధర రూ. 2,660ల నుంచి రూ. 2,800కు పడిపోయింది. వేరుశనగ విషయంలో రైతులు క్వింటాల్‌కు రూ. 1,740ల నికర నష్టం చవిచూశారు. పెసరపప్పు కనీస మద్దతు ధర రూ. 5,575లు కాగా, క్వింటాలుకు రూ. 1,600ల నష్టానికి రైతులు అమ్ముకున్నారు. ఇక గోదుమ, వరి, సన్ ఫ్లవర్, ఆవాలు, ఉల్లిపాయలు, బంగాళాదుంపలు, టమేటా వంటివి ఇంతకు మించి ఘనంగా లేవు.



ఇలా ధరల్లో క్షీణతే రైతుల ఆగ్రహాన్ని సామూహికంగా పెంచివేసింది. అయితే భారతీయ రైతు జీవనం తీవ్రమైన సంక్షోభంలో కూరుకుపోవడానికి పంట ధరలు తగ్గిపోవడం మాత్రమే కారణం కాదు. వ్యవసాయంలో వస్తున్న సంస్థాగత మార్పులు మొత్తంగా వ్యవసాయాన్ని దెబ్బతీస్తున్నాయి. రైతుకు కలుగుతున్న ఈ నిరంతర గాయాలకు అప్పుడప్పుడు కాస్త టించర్ అయోడిన్ పూసి వదిలేసినంత మాత్రాన వ్యవసాయ సంక్షోభం పరిష్కారం కాదు.

మన ఆర్థిక వ్యవస్థ వృద్ధి నమూనాను పూర్తిగా గ్రామీణ భారతానికి మళ్లించే మౌలిక మార్పులు ఇప్పుడు తక్షణ అవసరం. కానీ వచ్చే బడ్జెట్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ గ్రామీణ దురవస్థ పరిష్కారానికి తీసుకోబోతున్న చర్యల గురించి పత్రికలలో వస్తున్న వార్తలను చూస్తే అవి నాకు కాసింత ఆశ కూడా కలిగించడం లేదు. వ్యవసాయాన్ని మెరుగుపర్చే విధానాలకు అధికార కేంద్రాల్లోని వారు ఏమాత్రం ప్రాధాన్యమివ్వలేదని మాత్రమే ఇవి చూపిస్తున్నాయి.

రైతులు పండించే అన్ని పంటలను రాష్ట్ర ప్రభుత్వాలు నేరుగా సేకరించే ప్రతిపాదన ఇటీవలే ముందుకొచ్చింది. దీంతో కనీస హామీ ధరను ఇవ్వడానికి వీలవుతుందన్న ప్రతిపాదన వాస్తవానికి అర్థరహితమైన చర్య మాత్రమే. ఇది భారాన్ని పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వాలపై మోపే ఆలోచన మాత్రమే. అలా చేశాక వ్యవసాయ సంక్షోభానికి గాను రాష్ట్ర ప్రభుత్వాలపైనే నింద వేయవచ్చు. ఇప్పటికే వాగ్దానం చేసిన వ్యవసాయ రుణ మాఫీకోసం నిధుల పెంపుదల విషయంలో రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర ఒత్తిడిలో ఉంటున్నాయి. ఇక ధాన్య సేకరణ చేపట్టడానికి వీటివద్ద డబ్బు ఎక్కడుంది?

దేశంలో కనీస మద్దతు ధరను ప్రతి సంవత్సరం 24 పంటలకు ప్రకటిస్తుంటారు కానీ వాస్తవానికి రెండు పంటలకు మాత్రమే ఇది వర్తిస్తోంది. అవి గోదుమ, వరి. కొంతవరకు పత్తి, చెరుకు రైతులు కూడా హామీ ఇచ్చిన ధరలను కొంతలో కొంత పొందగలుగుతున్నారు. కానీ కనీస మద్దతు ధరలో 6 శాతాన్ని మాత్రమే రైతులు పొందుతున్నారన్నది చూస్తే, దోపిడీ మార్కెట్‌పై ఆధారపడుతున్న తతిమ్మా 94 శాతం రైతులకు కనీస మద్దతు ధరను కల్పించడం భారీ సవాలుగానే ఉంటుంది.


ప్రతి 5 కిలోమీటర్ల పరిధిలో 42 వేల మండీలు కావలసి ఉండగా దేశంలో ఇప్పుడు 7,600 మండీలు మాత్రమే ఉన్నాయి. అవసరమైన మండీలను నిర్మించడానికి బడ్జెట్‌లో 6.9 లక్షల కోట్ల రూపాయలు కేటాయించాల్సి ఉంటుంది.

రైతులకు అందించే రుణాలను మరొక లక్ష కోట్ల రూపాయలకు పెంచినా లేక జాతీయ వ్యవసాయ మార్కెట్‌ను విస్తరించినా అవి సరుకుల వాణిజ్యానికి తప్ప రైతులకు ఏమాత్రమూ ఉపయోగపడవు. దీనిపై ఇంకా ఎంత చెప్పినా అది సమాధానం మాత్రం కాదు.

వ్యాసకర్త వ్యవసాయ నిపుణులు । hunger55@gmail.com

సంక్రాంతి అల్లుడొక జీఎస్టీ


గుమ్మడి కాయంత బంగారం, కుక్క ముట్టుకుందని పారేశాం. అందుకే ఇలా వచ్చానని జోలె చూపిస్తాడు. ఆ కబుర్లు, కోతలు ఓటుకొచ్చే వారి మాటల్ని తలపిస్తాయ్.



శ్రీరమణ

సంక్రాంతి పండగ కనుచూపు మేరలో ఉంది. ఓట్ల పండగలాగే సంక్రాంతి కూడా నెల ముందునుంచీ సందడికి దిగుతుంది. సొంతం తెల్లారకుండానే సాతాని జియ్యరు పాడినపాటే పాడుకుంటూ గడపగడపకీ తిరుగుతాడు. అక్షయ పాత్రలో బియ్యం పడగానే 'కృష్ణార్పణం' అంటూ మరో ముగ్గులోకి వెళ్లిపోతాడు. పాడిన పాటే పాడుకుంటూ ఓట్ల కోసం వస్తారు. కాకపోతే ఓటేశాక మనమే 'కృష్ణార్పణం' అనుకుని సరిపెట్టుకోవాలి. ఈ తరుణంలో గంగిరెద్దులస్వామి వస్తాడు. 'అయ్యగారికి దణ్ణం పెట్టు, అమ్మగారికి దణ్ణం పెట్టు' అంటూ బొంతలు కప్పుకున్న గంగిరెద్దుని మోకరిల్ల చేస్తాడు. బోలెడు దీవెనలు పెడతాడు. అన్నింటికీ ఆ బసవన్న తలూపుతుంది. అప్పుడు దాని మెడలో గంటలు మోగుతాయి. ఒకసారి నాయకత్వం తలపైకొస్తే, ఇక తర్వాత అందర్నీ డూడూ బసవన్నలని చేసి ఆడించవచ్చునని ఒక ధీమా, ఒక నమ్మకం, ఒక నిజం. బుర్రమీసాలు, వెలిసిపోయిన కోటు, చిరుగుల గొడుగు, తలకి పాగా, చేతిలో ఢక్కా నుదుట పెద్ద కుంకమ బొట్టుతో బుడబుక్కల స్వామి కొంచెం దాష్టీకంగా ఉంటాడు. 'అంబ పలుకు, జగదాంబ పలుకు' అనే పల్లవితో ఇంటిల్లపాదికీ దీవెనలు పెడతాడు. అంతా జయమే కలుగుతుందంటూ జోస్యాలు చెబుతాడు. బోలెడు కోరికలు కోరతాడు. కోరినవన్నీ సాధించుకు గాని వెళ్లడు. మంచి కార్యసాధకుడైన నేతలా కనిపిస్తాడు.

అక్షర తూణీరం




కట్టె తుపాకీ బుజాన పెట్టుకుని, విచిత్ర వేషధారణలో వినోదాన్ని ఇంటి ముందుకు తెస్తాడు పిట్టలదొర. ఇది చాలా ప్రసిద్ధమైన సంక్రాంతి ముష్టిపాత్ర. కావల్సినన్ని కబుర్లు చెబుతాడు. అంతులేనన్ని కోతలు కోస్తాడు. గుమ్మడి కాయంత బంగారం ఉన్నవాణ్ణి, కుక్క ముట్టుకుందని అవతల పారేశాం. అందుకే ఇలా వచ్చానని జోలె చూపిస్తాడు. ఆ కబుర్లు, కోతలు ఓటుకొచ్చే వారి మాటల్ని తలపిస్తాయ్. కడవలో నీళ్లు పోసి, నీళ్లలో కత్తి గుచ్చి, ఆ కత్తిని కావడికి వేలాడదీసి ఊరంతా ఊరేగిస్తారు మాసాబత్తినివాళ్లు. విప్రవినోదులు హస్తలాఘవంతో ఉన్నవి లేనట్టు, లేనివి ఉన్నట్టు ప్రదర్శిస్తారు. నీళ్లలో కత్తి గుచ్చి ఇంద్రజాలం చేయడం, హస్తలాఘవ విద్య రాజకీయ వ్యాపారానికి పెట్టుబడులు. ఏది శంకుస్థాపనో, ఏది ప్రారంభోత్సవమో అంతుపట్టదు.

కోడిపందేలు సరేసరి. పందెపు కోళ్లు బాదంపప్పులు దాణాగా తింటాయ్. స్కాచ్ విస్కీ పుచ్చుకుంటాయ్. వాటి గెలుపోటములు కొందరి జీవితాలని నిర్ధారిస్తాయ్. మన పల్నాటి చరిత్రని పందెపు కోళ్లే రచించి, పౌరుషానికి నిర్వచనం చేశాయి. ''ఏమిటోనండీ! ఈ సంక్రాంతి లాంఛనాలతో, అల్లుళ్ల అలకలతో ఇది మాత్రం మోదీ పెట్టిన జీఎస్టీలాగా తినేస్తోందండి!'' ఈ సంక్రాంతి వేళ ఓ గృహస్తు బావురుమన్నాడు.

(వ్యాసకర్త ప్రముఖ కథకుడు)

అమెరికాపై సైక్లోన్ 'బాంబ్'

పూర్తిగా జలమయమైన బోస్టన్‌లోని బీచ్ రోడ్డు వెంట కష్టంగా వెళ్తున్న వాహనదారులు



- డజను మందికి పైగా మృతి!
- ఉత్తర, దక్షిణ కరోలినా, న్యూయార్క్‌లపై ప్రభావం

న్యూయార్క్: అమెరికాపై మరో తుపాను విరుచుకుపడింది. ఆ దేశ తూర్పు తీరాన్ని తాకిన 'బాంబ్ సైక్లోన్' ధాటికి ఇప్పటి వరకు డజను మందికి పైగా చనిపోయినట్లు భావిస్తున్నారు. ఉత్తర కరోలినాలో ట్రక్కు ఓ బ్రిడ్జిపై నుంచి జారి ఓ కొండపై పడిపోవడంతో అందులో ప్రయాణిస్తున్న ఇద్దరు మృతిచెందినట్లు తెలిసింది. ఉత్తర, దక్షిణ కరోలినా, బోస్టన్, ఉత్తర ఫ్లోరిడా, న్యూయార్క్, వాషింగ్టన్, వర్జీనియాల్లో తుపాను ప్రభావం అధికంగా ఉంది. చాలా ప్రాంతాల్లో మంచు తుపాను లాంటి పరిస్థితులు తలెత్తుతున్నాయి. ఈదురు గాలులు, భారీ వర్షాలకు తోడు ఉష్ణోగ్రతలు మైనస్ స్థాయికి పడిపోవడంతో మంచుతో కప్పి ఉన్న రోడ్లపై ప్రయాణం కష్టమవుతోంది. అత్యల్ప ఉష్ణోగ్రతలు, శీతల పవనాలు ఈ వారమంతా కొనసాగే అవకాశాలున్నట్లు అమెరికా జాతీయ వాతావరణ సంస్థ వెల్లడించింది. వీధుల వెంట మంచు పేరుకుపోవడంతో స్కూళ్లను మూసివేయడంతోపాటు పలు విమాన సర్వీసులను రద్దుచేశారు. న్యూయార్క్‌లోని రెండు ప్రధాన రన్‌వేలను మూసివేశారు. నయగారా జలపాతం దాదాపుగా గడ్డకట్టుకుపోయింది.

న్యూయార్క్‌లో అత్యవసర పరిస్థితి...

తుపాను ప్రభావం విద్యుత్, టెలీ కమ్యూనికేషన్లపై కూడా పడింది. వర్జీనియా, ఉత్తర కరోలినాలో ప్రజలకు విద్యుత్ ఇక్కట్లు తప్పలేదు. బోస్టన్ తీరంలో వరదల పరిస్థితిని మసాచుసెట్స్ గవర్నర్ చార్లి బేకర్ తీవ్రమైనదిగా పేర్కొన్నారు. న్యూయార్క్‌లో ఇప్పటికే అత్యవసర పరిస్థితిని ప్రకటించి, 500 మంది సిబ్బందితో సహాయక చర్యలను ముమ్మరం చేశారు. ఉత్తర ఫ్లోరిడా, సౌత్ ఈస్టర్న్ జార్జియాలోనూ పరిస్థితి ఆందోళనకరంగానే ఉంది. రాబోయే రోజుల్లో న్యూయార్క్, బోస్టన్‌లలో అడుగు కన్నా ఎక్కువ ఎత్తులో మంచు పేరుకుపోవొచ్చని అంచనా వేస్తున్నారు. లాంగ్ ఐలాండ్, సౌత్ ఈస్టర్న్ కనెక్టికట్‌లలో గంటకు 88.5 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశాలున్నట్లు భావిస్తున్నారు.



ఉపగ్రహ ఛాయాచిత్రం

దీంతో ఇక్కడ ఉష్ణోగ్రతలు మైనస్ 29 డిగ్రీలకు పడిపోయే అవకాశముంది. వర్జీనియా తీరం వెంట వాషింగ్టన్, న్యూపోర్ట్ న్యూస్‌ల మధ్య రైలు సేవలను నిలిపివేశారు.

బాంబ్ సైక్లోన్ అంటే...

ఇలాంటి తుపాన్ల సాంకేతిక నామం బాంబోజెనెసిస్ కాగా, సాధారణంగా 'బాంబ్ సైక్లోన్' అని పిలుస్తారు. వాతావరణ పీడనం ఒక్కరోజు వ్యవధిలోనే కనీసం 24 మిల్లీబార్లకు పడిపోయి హరికేన్ లాంటి పెను గాలులకు దారితీసే వాతావరణ దృగ్విషయాన్నే బాంబోజెనెసిస్‌గా పరిగణిస్తారు.

మిలటరీ సాయం నిలిపేస్తున్నాం

- పాక్‌కు అమెరికా తాజా అల్టిమేటం
- రూ. 12 వేల కోట్ల సాయానికి రెడ్ సిగ్నల్
- మిలటరీ సామగ్రి సరఫరా ఆపివేత
- ఉగ్రవాదంపై అలసత్వమే కారణం
- చెప్పినట్లు చేస్తే మళ్లీ సాయం చేస్తాం



వాషింగ్టన్/ఇస్లామాబాద్: ఉగ్రవాదానికి వంతపాడుతున్న పాకిస్తాన్‌కు అమెరికా మరోమారు హెచ్చరికలు జారీచేసింది. పాక్‌కు ఏటా భారీగా ఇస్తున్న మిలటరీ సాయాన్ని నిలిపేస్తున్నట్లు ప్రకటించింది. 2 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.12.66 వేల కోట్లు) భద్రతా సాయంలో కోతతోపాటుగా మిలటరీ సామగ్రి సరఫరాను నిలిపివేస్తున్నట్లు స్పష్టం చేసింది. అఫ్గానిస్తాన్ తాలిబన్, హక్కానీ నెట్‌వర్క్‌తో సహా పలు ఉగ్రవాద సంస్థలను అడ్డుకోవటంలో, పాక్‌లో వారి స్థావరాలను నిర్వీర్యం చేయటంలో విఫలమైనందునే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించింది. అమెరికా కోరుకుంటున్నట్లు ఉగ్రవాదులపై చర్యలు తీసుకుంటే సాయం మళ్లీ మొదలవుతుందని సూచించింది. అయితే.. అమెరికా, అంతర్జాతీయ సమాజం కోరుకున్నట్లే వ్యవహరిస్తున్నామని పాక్ పేర్కొంది. భద్రత సాయం నిలుపుదలపై అమెరికా ప్రభుత్వాధికారులతో మాట్లాడుతున్నామని వెల్లడించింది.

అలా చేస్తే మళ్లీ సాయం: అమెరికా

'మేం పాకిస్తాన్‌కు జాతీయ భద్రత సాయాన్ని నిలిపివేస్తున్నాం. పాక్ ప్రభుత్వం అఫ్గాన్ తాలిబన్, హక్కానీ నెట్‌వర్క్‌లపై కఠిన చర్యలు తీసుకోనంత కాలం ఇది కొనసాగుతుంది. ఈ ఉగ్రవాద సంస్థలు అమెరికన్లను లక్ష్యంగా చేసుకోవటంతోపాటు దక్షిణాసియా ప్రాంతంలో అశాంతి చెలరేగేందుకు కారణమవుతున్నారు. అందుకే వీరిని నిర్వీర్యం చేయటంలో విఫలమవుతున్న పాక్‌కు మేం భద్రతాపరమైన సాయాన్ని నిలిపివేయాలని నిర్ణయించాం' అని అమెరికా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి హీతర్ నార్ట్ పేర్కొన్నారు. ఈ నిధుల నిలుపుదలలో .. 2016 సంవత్సరానికి విదేశీ మిలటరీ నిధి రూపంలో ఇవ్వాలనుకున్న 225 మిలియన్ డాలర్లు (దాదాపు రూ.1,425 కోట్లు), 2017 సంవత్సరానికి సంకీర్ణ మద్దతు నిధి రూపంలో ఇవ్వాలనుకున్న 900 మిలియన్ డాలర్ల (రూ.5.7వేల కోట్లు) సాయం ఉన్నాయి. అమెరికా నిర్ణయాన్ని గౌరవించనంతకాలం పాకిస్తాన్‌కు మిలటరీ పరికరాలను, సంబంధింత నిధులనూ నిలిపేస్తున్నట్లు ఆమె తెలిపారు. 'ట్రంప్ కొంతకాలంగా దీనిపై స్పష్టమైన సూచనలు చేస్తున్నారు. టిల్లర్‌సన్, మాటిస్‌లు పాక్ ప్రభుత్వాన్ని కలిసి మరీ తమ ఆందోళన తెలియజేశారు. ఇది శాశ్వతంగా సాయాన్ని నిలిపేయటం కాదు. మేం చెప్పినట్లు చేస్తే (ఉగ్రవాదంపై చర్యలు) నిలిపేసిన సాయం మళ్లీ వారికే అందుతుంది' అని నార్ట్ స్పష్టం చేశారు. 2008 ముంబై ఉగ్రదాడుల సూత్రధారి హఫీజ్ సయీద్‌ను విడుదల చేస్తూ పాకిస్తాన్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికీ.. తాజాగా సాయం నిలిపివేతకు ఎటువంటి సంబంధం లేదని కూడా నార్ట్ ప్రకటించారు.

మేం చేయాల్సింది చేస్తున్నాం: పాక్

'అస్పష్ట లక్ష్యాలు, ఏకపక్ష నిర్ణయాల వల్ల అనుకున్న లక్ష్యాలను చేరుకోలేము' అని అమెరికా తీరుపై పాకిస్తాన్ అసంతృప్తిని తెలియజేసింది. తాజా నిర్ణయాల నేపథ్యంలో భద్రతాపరమైన సాయంపై అమెరికా అధికారులతో మాట్లాడుతున్నట్లు పాక్ విదేశాంగ శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. అంతర్జాతీయ సమాజం, అమెరికా భద్రత ప్రయోజనాలకు అనుగుణంగానే పాకిస్తాన్ వ్యవహరిస్తోందని.. ఉగ్రవాదంపై పోరును కొనసాగిస్తోందని ప్రకటించింది. 'అల్ కాయిదా సహా ఇతర ఉగ్రవాద గ్రూపులను నిర్వీర్యం చేయటంలో అమెరికాకు సాయం చేశాం. మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను అడ్డుకోవటంలో, అఫ్గాన్‌లో ప్రజాస్వామ్య రాజకీయ పరిస్థితులు నెలకొనేలా చొరవ తీసుకున్నాం' అని పాక్ పేర్కొంది. అమెరికా 15 ఏళ్లుగా పాకిస్తాన్‌కు ఏటా భారీ స్థాయిలో భద్రతా సాయాన్ని అందిస్తున్న సంగతి తెలిసిందే.

'హెచ్-1బీ' ఆంక్షలతో అమెరికాకే నష్టం

వాషింగ్టన్: హెచ్-1బీ వీసాల గడువును పొడిగించకుండా అధ్యక్షుడు ట్రంప్ ప్రభుత్వం తేవాలనుకుంటున్న నిబంధనను అమెరికా కాంగ్రెస్ సభ్యులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. గ్రీన్‌కార్డుకు దరఖాస్తు చేసుకున్న హెచ్-1బీ వీసాదారుల వీసా గడువును పొడిగించకూడదనే నిబంధనను అమెరికా హోంల్యాండ్ సెక్యూరిటీస్ విభాగం ప్రతిపాదించడం తెలిసిందే. ఈ నిబంధన అమల్లోకొస్తే లక్షలాది మంది భారతీయులు సహా అనేక మంది విదేశీయులు అమెరికా విడిచి వెళ్లిపోవాల్సి ఉంటుందనీ, దాంతో అమెరికాలో ప్రతిభగల ఉద్యోగుల సంఖ్య భారీగా తగ్గిపోయి తీరని నష్టం కలుగుతుందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సత్య నాదెళ్ల, సుందర్ పిచాయ్ వంటి వారెందరో ఇక్కడకు ముందు హెచ్-1బీ వీసాల మీద వచ్చిన వారేననీ, వలసదారులు లేకుండా అమెరికా ఎలా గొప్పగా అవుతుందని భారత సంతతికి చెందిన కాంగ్రెస్ సభ్యుడు రోహిత్ ఖన్నా ప్రశ్నించారు.

కశ్మీర్ హిమోత్పాతం.. ఏడుగురు గల్లంతు

శ్రీనగర్: జమ్మూకశ్మీర్‌లోని కుప్వారా జిల్లాలో ఓ పర్యాటకుల వాహనంపై భారీ మంచు చరియ విరిగిపడిన ఘటనలో ఏడుగురు గల్లంతయ్యారు. ఖూనీ నల్లా ప్రాంతంలో శుక్రవారం పర్యాటకులతో వెళ్తున్న క్యాబ్‌పై మంచుచరియ విరిగిపడింది. ఈ సమయంలో వాహనంలో తొమ్మిది మంది ప్రయాణిస్తున్నారని అధికారులు తెలిపారు. అతికష్టం మీద ఇద్దరిని బయటకు తీసుకొచ్చారు. తీవ్ర గాయాలైన వీరిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. వాతావరణం అనుకూలించకపోవటంతో సహాయకచర్యలకు ఆటంకం ఏర్పడింది.

హజ్ కార్యాలయానికీ కాషాయ రంగు



లక్నో: ఉత్తరప్రదేశ్ హజ్ కార్యాలయం ప్రహరీ గోడలు రాత్రికి రాత్రే కాషాయ రంగు సంతరించుకున్నాయి. సెక్రటేరియట్ భవనానికి కాషాయ రంగు వేయించిన కొద్ది రోజులకే సీఎం యోగి దృష్టి హజ్ కార్యాలయంపై పడింది. రాష్ట్ర మైనారిటీ వ్యవహారాల మంత్రి మొహసిన్ రజాను వివరణ కోరగా.. హజ్ కార్యాలయం ముందు ఉన్న ప్రహరీ గోడలపై మాత్రమే కొత్త రంగు వేశారన్నారు. భవనం వెలుపల, లోపల ఎలాంటి మార్పులు చేయలేదని చెప్పారు. అయినా, దీనిని సమస్యగా చేస్తున్నారెందుకని ప్రశ్నించారు. కాషాయం జాతి వ్యతిరేక రంగు కాదు కదా అని అన్నారు. కాంతికి, శక్తికి సంకేతం కాషాయం అని వివరణ ఇచ్చారు.

చర్చలకు మేం సిద్ధమే!


దక్షిణ కొరియాతో చర్చలపై ఉత్తరకొరియా వెల్లడి

సియోల్: దాదాపు రెండేళ్ల తర్వాత దక్షిణకొరియా, ఉత్తరకొరియా దేశాల మధ్య చర్చలు జరగనున్నాయి. ఈ మేరకు ఇరు దేశాల ప్రతినిధులు వచ్చే వారంలో సమావేశం కానున్నారు. సరిహద్దులోని పాన్మూంజోమ్‌లో వీరు చర్చలు జరపనున్నారు. ఈ చర్చలను 'మంచి పరిణామం' అని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అభివర్ణించారు. అమెరికాపై ఎక్కడైనా దాడి చేయగల అణు క్షిపణులు తన వద్ద ఉన్నాయనీ, దాడిని సంబంధించిన న్యూక్లియర్ బటన్ తన టేబుల్ పైనే ఉంటుందని కిమ్ ఇటీవల హెచ్చరించడం తెల్సిందే. దీనికి సమాధానంగా ట్రంప్.. కిమ్ దగ్గర ఉన్న దాని కంటే శక్తిమంతమైన బటన్ తన వద్ద ఉందని హెచ్చరించారు.

విమానంలో వేధింపులు... ఇండియన్ అరెస్ట్

వాషింగ్టన్: విమానంలో సహ ప్రయాణికురాలిని లైంగికంగా వేధించిన కేసులో అమెరికా పోలీసులు భారతీయుడొకరిని అరెస్ట్ చేశారు. ప్రభు రామమూర్తి అనే వ్యక్తి టెక్నాలజీ గ్రూప్‌లో ప్రాజెక్టు మేనేజర్‌గా పనిచేస్తూ అమెరికాలో ఉంటున్నారు. ఈయన భార్య తాత్కాలిక వీసాపై వచ్చారు. బుధవారం ఇద్దరూ కలిసి స్పిరిట్ ఎయిర్‌లైన్స్ విమానంలో లాస్‌వెగాస్ నుంచి డెట్రాయిట్‌కు బయల్దేరారు. రామమూర్తికి ఓ వైపు భార్య, మరో వైపు ఓ యువతి(22) కూర్చుని ఉన్నారు. అయితే, సదరు యువతి నిద్రిస్తున్న సమయంలో రామమూర్తి ఆమెతో అసభ్యంగా ప్రవర్తించాడు. బాధితురాలు విమాన సిబ్బందికి ఫిర్యాదు చేయటంతో మిషిగాన్‌లో విమానం ఆగిన సమయంలో ఫెడరల్ పోలీసులు రామమూర్తిని అరెస్ట్ చేశారు.

ప్లీజ్.. తక్కువ శిక్ష విధించండి: లాలూ



రాంచీ: అనారోగ్యం, వయోభారం దృష్టిలో ఉంచుకుని మానవీయ కోణంలో తనకు తక్కువ శిక్ష విధించాలని బిహార్ మాజీ సీఎం లాలూ ప్రసాద్ యాదవ్ సీబీఐ కోర్టు న్యాయమూర్తిని కోరారు. దాణా కుంభకోణం కేసులో డిసెంబర్ 23 నుంచి బిర్సా ముండా జైలులో ఉంటున్న లాలూను సీబీఐ జడ్జి శివపాల్ సింగ్ శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారించారు. తుది తీర్పు శనివారం చెప్తామని జడ్జి తమకు తెలియజేసినట్లు లాలూ తరపు న్యాయవాది చిత్తరంజన్ చెప్పారు. అయితే, తనకు తక్కువ శిక్ష విధించాలంటూ జడ్జికి లాలూ లిఖితపూర్వకంగా విజ్ఞప్తి పంపారని లాయర్ తెలిపారు. దియోగర్ ట్రెజరీ నుంచి రూ.89.27లక్షలు అక్రమంగా డ్రా చేసిన కేసుకు సంబంధించి లాలూతోపాటు మరో 10 మందిపై కోర్టు విచారణ ఇప్పటికే పూర్తి చేసింది.

కొత్తరకం విధ్వంసక నౌకను నిర్మిస్తున్న చైనా

బీజింగ్: శత్రువుల యుద్ధ విమానాలు, క్షిపణులు, నౌకలు, జలాంతర్గాములను నాశనం చేయగలిగిన కొత్తరకం విధ్వంసక నౌకను చైనా నిర్మిస్తోందని ఆ దేశ మీడియా శుక్రవారం వెల్లడించింది. పది వేల టన్నుల బరువుండే ఈ విధ్వంసక నౌక నిర్మాణం ప్రస్తుతం తుది దశలో ఉందనీ, షాంఘైలోని జియాంగ్నన్ రేవులో పనులు జరుగుతున్నాయని జిన్హువా న్యూస్ తెలిపింది. ఆర్మీ అధికారులు, సైనికుల నుంచి అభిప్రాయాలు సేకరించిన అనంతరం విధ్వంసక నౌకలో ప్రస్తుతం స్వల్ప మార్పులు చేస్తున్నారనీ, తర్వాత సముద్రంలో పరీక్షించాల్సి ఉందని వార్తా సంస్థ పేర్కొంది.



కోల్‌కతాలో శుక్రవారం పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ అధికారిక చిహ్నాన్ని ఆవిష్కరిస్తున్న ఆ రాష్ట్ర సీఎం మమతా బెనర్జీ. ఈ చిహ్నాన్ని మమతా బెనర్జీయే స్వయంగా రూపొందించడం విశేషం.

సృజనాత్మకతతో అభివృద్ధి జరగాలి

115 వెనకబడిన జిల్లాల కలెక్టర్లకు మోదీ పిలుపు



న్యూఢిల్లీ: అభివృద్ధి పరంగా మెరుగైన ఫలితాలు సాధించేందుకు సృజనాత్మక మార్గాలతో ముందుకు సాగాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. అంబేడ్కర్ జయంతి అయిన ఏప్రిల్ 14 నాటికి స్పష్టమైన పురోగతి కనిపించేలా పనిచేయాలని 115 జిల్లాల కలెక్టర్లు, ఇన్‌చార్జి అధికారులకు సూచించారు. ఆయన శుక్రవారం 'ట్రాన్స్‌ఫార్మేషన్ ఆఫ్ ఆస్పిరేషనల్ డిస్ట్రిక్ట్స్' అనే కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. అభివృద్ధి లక్ష్యాలు సాధించి శాశ్వత సంతృప్తి పొందే అవకాశం 115 జిల్లాల అధికారులకు ఉందని అన్నారు. ఆశించిన ఫలితాలు రావాలంటే సంబంధిత అధికారులు సులువైన లక్ష్యాలపైనే ప్రధానంగా దృష్టి పెట్టాలని, ప్రజల్లో ఆశావహ వాతావరణాన్ని కల్పించాలని సూచించారు. 'ఏప్రిల్ 14న అంబేడ్కర్ జయంతి జరుపుకుంటున్నాం. వెనకబడిన జిల్లాల్లో సృజనాత్మక మార్గాల ద్వారా ప్రజల జీవితాల్లో మార్పులు తేవడానికి ఈ మూడు నెలలు కష్టపడదాం. నవ భారత నిర్మాణానికి ఈ 115 జిల్లాలే నాంది పలకాలి. ప్రజలు వెనకబడి ఉన్నారంటే వారికి అన్యాయం జరిగినట్లే అవుతుంది' అని అన్నారు. కార్యక్రమంలో కొందరు అధికారులు పోషణ, విద్య, మౌలిక వసతులు, వ్యవసాయం, జల వనరులు, మావోయిస్టుల సమస్య, నైపుణ్యాభివృద్ధి తదితరాలపై ప్రజెంటేషన్ ఇచ్చారు.

29 నుంచి బడ్జెట్ సమావేశాలు

ఫిబ్రవరి 1న బడ్జెట్ సమర్పణ

న్యూఢిల్లీ: పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు జనవరి 29 నుంచి ప్రారంభం కానున్నాయి. ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్‌ను ఉభయ సభల్లో ప్రవేశపెడతారు. ఆ మేరకు బడ్జెట్ సమావేశాల షెడ్యూల్‌పై పార్లమెంటరీ వ్యవహారాల కేబినెట్ కమిటీ కేంద్రానికి సిఫార్సులు చేసింది. వాడీ వేడిగా సాగిన పార్లమెంట్ శీతాకాల సమావేశాలు శుక్రవారం నిరవధికంగా వాయిదాపడ్డాయి. డిసెంబర్ 15న సమావేశాలు ప్రారంభంకాగా ఇరు సభలు 13 రోజులు సమావేశమయ్యాయి. ట్రిపుల్ తలాక్ బిల్లు లోక్‌సభలో ఆమోదం పొందగా.. రాజ్యసభలో మోక్షం లభించలేదు. ఇరు సభలు 12 బిల్లులకు ఆమోదం తెలిపాయని కేంద్ర మంత్రి అనంత కుమార్ చెప్పారు. బడ్జెట్ సమావేశాలు 29న ప్రారంభమవుతాయని, మొదటి రోజు ఉభయ సభల్ని ఉద్దేశించి రాష్ట్రపతి కోవింద్ ప్రసంగిస్తారని చెప్పారు. ఆరోజే ఆర్థిక సర్వేను ప్రవేశపెడతారన్నారు. తొలి దశ సమావేశాలు 29 నుంచి ఫిబ్రవరి 9 వరకు జరుగుతాయి. లోక్‌సభ 13 రోజుల్లో 61 గంటల 48 నిమిషాలు సమావేశమైందని స్పీకర్ మహాజన్ చెప్పారు. 'అంతరాయాలు, వాయిదాలతో 15 గంటల సమయం వృథా అయ్యింది. సమావేశాల్లో ప్రభుత్వం 16 బిల్లుల్ని పెట్టింది' అని స్పీకర్ తెలిపారు. రాజ్యసభలో చివరి రోజు కూడా ట్రిపుల్ తలాక్ బిల్లుపై ఎలాంటి చర్చా జరగలేదు. రాజ్యసభ మొత్తం 41 గంటలు సమావేశం కాగా.. అంతరాయాలు, వాయిదాలతో 34 గంటల సమయం వృథా అయ్యింది. ఈ నెలలో పదవీకాలం ముగుస్తున్న సీనియర్లు కరణ్ సింగ్, జనార్దన్ ద్వివేది, పర్వేజ్ హష్మిలకు రాజ్యసభ వీడ్కోలు చెప్పింది.



విమాన సేవలు దారుణం

అధ్వానంగా చెక్-ఇన్ కౌంటర్లు • సిబ్బంది దురుసు ప్రవర్తన



న్యూఢిల్లీ: విమానాశ్రయాల్లో చెక్-ఇన్ కౌంటర్ల వద్ద పరిస్థితి అధ్వానంగా ఉందనీ, సిబ్బంది తక్కువ ఉండడంతో బోర్డింగ్ పాస్ జారీ బాగా ఆలస్యమవుతోందని, దీంతో ప్రయాణికులు చాలా సార్లు విమానం మిస్‌అవుతున్నారని పార్లమెంటరీ స్థాయీ సంఘం (స్టాండింగ్ కమిటీ) నివేదించింది. ఈ నివేదికను రాజ్యసభలో ప్రవేశపెట్టారు. ఇండిగో వంటి చౌకధరల విమానయాన సంస్థల చెక్-ఇన్ కౌంటర్లలో ఈ సమస్య తీవ్రంగా ఉందని రవాణా, పర్యాటకం, సంస్కృతి విభాగాల స్థాయీ సంఘం తెలిపింది. కొన్ని సంస్థలు ఉద్దేశపూర్వకంగా ప్రయాణికులను చెక్-ఇన్ క్యూలో అధిక సమయం నిల్చోబెట్టి, వారు టికెట్ బుక్ చేసుకున్న విమానమెక్కే అవకాశం లేకుండా చేసి, ఆ తర్వాతి విమానంలో అధిక చార్జీలు చెల్లించి ప్రయాణించేలా అక్రమాలకు పాల్పడుతున్నాయని నివేదించింది. విమానాశ్రయాల్లో ఆయా సంస్థలకు తగినన్ని చెక్-ఇన్ కౌంటర్లు ఉండేలా ఎయిర్‌పోర్ట్‌ను నిర్వహిస్తున్న సంస్థలు చర్యలు తీసుకోవాలనీ, రద్దీ సమయాల్లో చెక్-ఇన్ కౌంటర్లలో సిబ్బందిని పెంచాలని సూచించింది. బోర్డింగ్ పాస్ పొందడానికి ప్రయాణికులు 10 నిమిషాలకు మించి ఎక్కువ సేపు క్యూలో నిలబడాల్సిన అవసరం ఉండకూడదంది. ఇటీవల ఇండిగో సిబ్బంది ఓ ప్రయాణికుడిని కింద పడేసి కొట్టడాన్ని కమిటీ ఆక్షేపించింది. ఇది సంస్థాగతమైన సమస్య అనీ, ప్రయాణికుల పట్ల ఆ సంస్థ ఉద్యోగులు సత్ప్రవర్తనతో మెలగాలని సూచించింది. కొన్నిసార్లు విమానసంస్థలు టికెట్ రేట్లను 10 రెట్లు పెంచేసి అడ్డగోలు దోపిడీకి దిగుతున్నాయనీ, ఈ విషయం పౌర విమానయాన మంత్రిత్వ శాఖకు తెలిసినా చర్యలు తీసుకోవడం లేదని స్థాయీ సంఘం నివేదికలో పేర్కొంది. టికెట్ రద్దు చార్జీలు కూడా బేస్ ఫేర్‌లో 50 శాతానికి మించకుండా నియంత్రణ విధించాలని కమిటీ సూచించింది.

మహారాష్ట్రలో మూడో ఫ్రంట్?

వామపక్షాలు, దళిత, ముస్లిం పార్టీలతో కూటమి!



ప్రకాశ్ అంబేడ్కర్

సాక్షి, ముంబై: వచ్చే ఏడాది శాసన సభ ఎన్నికలు జరగనున్న మహారాష్ట్రలో తృతీయ కూటమిని ఏర్పరిచే సన్నాహాలు ప్రారంభమయ్యాయి. ఇప్పటి వరకు ఈ రాష్ట్రంలో బీజేపీ-శివసేన, కాంగ్రెస్-ఎన్సీపీల కూటములు ఉండగా, వీటికి ప్రత్యామ్నాయంగా వామపక్షాలు, ఓబీసీలు, ప్రోగ్రెసివ్, దళిత, ముస్లిం పార్టీలన్నీ కలసి మూడో కూటమిని ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు సమాచారం. రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ మనవడు, 'బీఆర్‌పీ బహుజన్ మహాసంఘ్' పార్టీ అధ్యక్షుడు ప్రకాశ్ అంబేడ్కర్ మూడో కూటమికి నేతృత్వం వహించే అవకాశాలు కనిపిస్తున్నాయి. భీమా-కోరేగావ్ ఘటనలో దళితులపై దాడులను ఖండిస్తూ ప్రకాశ్ అంబేడ్కర్ పిలుపు మేరకు బుధవారం చేపట్టిన రాష్ట్ర బంద్ విజయవంతమవడం తెలిసిందే. ఈ బంద్‌తో ఆయన తన ప్రాబల్యాన్ని నిరూపించుకోవడంతోపాటు దళితులను ఏకతాటిపైకి తీసుకురావడంలో సఫలమయ్యారని చెప్పవచ్చు. తమ ఆలోచనలను, ప్రణాళికలను అమలు చేయాలంటే అధికారంలోకి రావాలనీ, అందుకోసం బీజేపీ-శివసేన, కాంగ్రెస్-ఎన్సీపీలకు ప్రత్యామ్నాయంగా మూడో కూటమిని ఏర్పాటు చేయడమే మార్గమని వామపక్షాలు, ఓబీసీలు, ప్రగతిశీల (ప్రోగ్రెసివ్), దళిత, ముస్లిం, సంభాజీ బ్రిగేడ్ మొదలైన వర్గాలు భావిస్తున్నాయి. ఇందులో భాగంగానే థర్డ్ ఫ్రంట్ ఏర్పాటుకు ప్రయత్నాలు ప్రారంభమైనట్లు తెలిసింది.


'ఆధార్' ఎంత భద్రం?

న్యూఢిల్లీ:

ఆధార్ గోప్యత మరోసారి చర్చనీయాంశమైంది. రూ. 500లకే ఆధార్ వివరాల్ని సంపాదించామని 'ట్రిబ్యూన్' పత్రిక కథనంతో బయోమెట్రిక్ వివరాల భద్రతపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఒక ఏజెంట్‌కు డబ్బిచ్చి ఆధార్ వెబ్‌సైట్‌లోకి ప్రవేశించేందుకు అనుమతి సంపాదించామని ట్రిబ్యూన్ పత్రిక బయటపెట్టింది. డబ్బిస్తే ఆధార్ వివరాల్ని బహిర్గతం చేస్తామని ఆ ఏజెంట్ వాట్సాప్ గ్రూపుల్లో ప్రకటన ఇస్తున్నారని కూడా ఆరోపించింది. ఆధార్ నిర్వహణ సంస్థ యూఐడీఏఐ మాత్రం ఈ ఆరోపణల్ని తోసిపుచ్చింది. ఆధార్‌లో సవరణల కోసం అందుబాటులో ఉన్న వ్యవస్థను దుర్వినియోగం చేశారని, పరిమిత సమాచారాన్ని మాత్రమే తెలుసుకోగలిగారని వివరణ ఇచ్చింది. లాగిన్ వివరాలు ఉంటే ఆధార్ డేటా బేస్‌లోకి చొరబడి ప్రజల వ్యక్తిగత సమాచారాన్ని సులభంగా పొందవచ్చని ట్రిబ్యూన్ పత్రిక తన కథనంలో పేర్కొంది. లాగిన్ వివరాలు ఉంటే డేటాబేస్‌ను పొందేందుకు ఆధార్ వెబ్‌సైట్‌లో ఒక వెసులుబాటు ఉందని తెలిపింది. అలా వ్యక్తుల పేర్లు, చిరునామా, ఈ-మెయిల్ అడ్రస్, ఫోటోలు, ఫోన్ నెంబర్లు సంపాదించామని పేర్కొంది. నకిలీ ఆధార్‌కార్డుల తయారీకి ఓ సాఫ్ట్‌వేర్‌ను ఏజెంట్ అమ్ముతున్నాడంటూ పలు అంశాల్ని బహిర్గతం చేసింది. అధీకృత అధికారులే ఆధార్ పోర్టల్‌లోకి ప్రవేశించగలరని యూఐడీఏఐ సీఈఓ అజయ్ భూషణ్ చెప్పారు. బ్యాంక్ ఖాతా నెంబర్ తెలిసినంత మాత్రాన సదరు ఖాతాదారుడికి నష్టం జరగదన్నారు. వేలిముద్రలు, ఐరిస్ వంటి బయోమెట్రిక్ సమాచారాన్ని సైట్ నుంచి పొందలేరన్నారు. ఆధార్ డేటా సురక్షితంగా ఉందని, ఎవరూ దొంగిలించలేదని చెప్పారు. కార్డుల్లో తప్పుల సవరణ విధానాన్ని దుర్వినియోగం చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఆధార్ లీకేజీపై పలు ఆరోపణలు

ఆధార్‌లో నమోదైన వ్యక్తిగత వివరాలకు భద్రత లేదంటూ ఇప్పటికే ఆందోళనలు కొనసాగుతున్నాయి. సంక్షేమ పథకాలు, బ్యాంకు ఖాతాలు, మొబైల్ కనెక్షన్లకు ఆధార్ ముడిపెట్టడంపై న్యాయస్థానాల్లో కేసులు ఉన్నాయి. కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ పరిధిలోని నేషనల్ సోషల్ అసిస్టెన్స్ ప్రోగ్రాం, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం, ఆంధ్రప్రదేశ్‌లోని చంద్రన్న బీమా, ఉపాధి హామీ చట్టం పరిధిలోని ఆన్‌లైన్ చెల్లింపుల విభాగానికి సంబంధించి మొత్తం నాలుగు వెబ్ పోర్టల్స్ నుంచి 13 కోట్ల మంది పౌరుల ఆధార్ సమాచారం, వ్యక్తిగత వివరాలు బట్టబయలయ్యాయని గత మేలో సెంటర్ ఫర్ ఇంటర్నెట్ అండ్ సొసైటీ నివేదిక పేర్కొంది. అలాగే దాదాపు 10 కోట్ల మంది బ్యాంకు ఖాతాల వివరాలు లీకై నట్లు తెలిపింది. ఇంతవరకూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన 210 వెబ్‌సైట్ల నుంచి పెద్దసంఖ్యలో ఆధార్ వివరాలు బహిర్గతమయ్యాయని సమాచారహక్కు చట్టం ద్వారా ఇటీవల ఒక వార్తాసంస్థ బట్టబయలు చేసింది. ఈ వివరాలు బయటకు రావడంతో.. డేటాను ఆయా వెబ్‌సైట్ల నుంచి యూఐడీఏఐ తొలగించింది. ఆ వివరాల్ని తాము బయటపెట్టలేదని ఆ సంస్థ వివరణ ఇచ్చింది.



డిజిటలైజ్ చేస్తే సురక్షితం: నిపుణులు

పెద్దమొత్తంలో ప్రజల వివరాలు, సమాచారాన్ని ప్రభుత్వం ఒకేచోట భద్రపరచడం వల్ల భవిష్యత్తులో ఇబ్బందులు తప్పవని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఆధార్ డేటాబేస్ ఎంతవరకూ సురక్షితం అన్నది స్పష్టం కాలేదని, అందువల్ల ఆధార్ వివరాలను సంపాదించే అవకాశాలున్నాయని సుప్రీంకోర్టు న్యాయవాది, సైబర్ సెక్యూరిటీ నిపుణుడు పవన్ దుగ్గల్ పేర్కొన్నారు. సైబర్ సెక్యూరిటీ కోసం మరిన్ని పటిష్ట చర్యలు తీసుకోవాలని, ఆధార్ వివరాల్ని డిజిటలైజ్ చేస్తే ఈ సమస్యను అధిగమించవచ్చని భద్రతా పరిశోధకుడు ట్రాయ్ హంట్ సూచించారు. ప్రజల వ్యక్తిగత సమాచారం, రికార్డులు తమ వద్ద ఉండాలని ప్రభుత్వాలు కోరడం పరిపాటని, ఎన్ని చట్టాలున్నా ఈ వివరాలు దుర్వినియోగమయ్యే అవకాశాలు ఎక్కువని ప్రముఖ సాఫ్ట్‌వేర్ నిపుణుడు ఎడ్వర్డ్ స్నోడెన్ ట్వీట్‌చేశారు.

ప్రజాసంకల్ప యాత్ర



సదుం సభకు హాజరైన అశేష జనవాహిని

ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం

అధికారంలోకి రాగానే చేస్తామన్న ప్రతిపక్ష నేత వైఎస్ జగన్

- చంద్రబాబు ఏం మేలు చేశాడని ఓట్లు అడుగుతున్నారు?
- ఒక్క హామీ కూడా అమలు చేయనందుకా?
- రైతులు, డ్వాక్రా అక్కచెల్లెమ్మలను అప్పులపాలు చేసినందుకా?
- ఎన్నికలొస్తున్నాయని ఆయనకు జనం గుర్తుకొస్తున్నారు..
- మళ్లీ మాయ చేద్దామని డ్రామాలాడుతున్నారు..
- రాష్ట్రంలో వైద్యం అందక పేదలు విలవిల్లాడుతున్నారు..
- మనందరి ప్రభుత్వం రాగానే వైద్యం ఖర్చు రూ.వెయ్యి దాటితే ఆరోగ్యశ్రీ
- ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తామని సదుం సభలో జననేత జగన్ హామీ

ప్రజా సంకల్ప యాత్ర నుంచి సాక్షి ప్రతినిధి

'ఆర్టీసీ డిపోలో ఉన్న కార్మికులకు చెబుతున్నా.. ఆర్టీసీ డ్రైవర్లు, కండెక్టర్లందరికీ చెబుతున్నా.. దేవుడి ఆశీర్వాదం, ప్రజలందరి చల్లని దీవెనలతో మనందరి ప్రభుత్వం ఏర్పడ్డాక ఆర్టీసీ వ్యవస్థను ప్రభుత్వంలో విలీనం చేస్తా' అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రకటించారు. ప్రజా సంకల్ప యాత్రలో భాగంగా 53వ రోజు శుక్రవారం వైఎస్సార్ కాంగ్రెస్ శాసనసభాపక్షం ఉపనేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సొంత నియోజకవర్గమైన చిత్తూరు జిల్లా పుంగనూరులోని సదుం మండల కేంద్రంలో జరిగిన భారీ బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు తన నాలుగేళ్ల పాలన ముగిసిన తర్వాత మరో ఏడాదిలో ఎన్నికలు జరగబోతున్నాయని తెలిసి ప్రజలపై హఠాత్తుగా ఇప్పుడు ప్రేమ పుట్టుకు వచ్చిందన్నారు. ప్రజలను మభ్యపెట్టేందుకు ఆయన డ్రామాలాడుతున్నారని ధ్వజమెత్తారు. ఈ సభలో జగన్ ఇంకా ఏమన్నారంటే..

పింఛన్లు ఇవ్వలేదని ఇపుడే అర్థమైందట..

''నాలుగేళ్ల పరిపాలన తర్వాత రాష్ట్రంలో ఇంకా చాలా మందికి పింఛన్లు ఇవ్వడం లేదన్న సంగతి చంద్రబాబుకు తెలిసిందట. చాలా మంది పింఛన్లు అడుగుతున్నారని, వారికి ఇవ్వలేకపోయామని ఆయనకిప్పుడే అర్థమయిందట. ఇప్పటికైనా చంద్రబాబు ఈ విషయాన్ని ఒప్పుకున్నారు. అందుకే ఓట్ల కోసం ప్రజలను మభ్యపెట్టేందుకు మళ్లీ కొత్త పింఛన్లు ఇస్తామంటున్నారు. ఈ కొత్త పింఛన్లు ఇవ్వండి, వాటితోపాటుగా ఈ నాలుగు సంవత్సరాలుగా మీరు పింఛన్లు ఇవ్వని కారణంగా పేరుకుపోయిన బకాయిలు కూడా ఇవ్వండని నేను డిమాండ్ చేస్తున్నా. ఈయన వ్యవహారం చూస్తుంటే నాకు ఒకటే గుర్తుకు వస్తోంది. గతంలో ఎన్టీ రామారావు కొత్తగా పార్టీ పెట్టినప్పుడు మరో 8, 9 నెలల్లో ఎన్నికలు జరుగుతాయనగా... రూ.2కే కేజీ బియ్యం ఇస్తానని వాగ్దానం చేశారు. ఆయన వాగ్దానంతో ప్రజలంతా ఓట్లేస్తారని భయపడిన అప్పటి ప్రభుత్వం హడావుడిగా కిలో బియ్యం రూ.1.90కే ఇవ్వడం ప్రారంభించింది. ఎన్నికలు వచ్చినప్పుడే మీకు మేము గుర్తుకు వస్తామా? ఇన్నాళ్లూ మేము గుర్తుకు రాలేదా? అని ప్రజలు ఆ రోజు అప్పటి ప్రభుత్వానికి గట్టిగా బుద్ధి చెప్పారు. సరిగ్గా చంద్రబాబు కూడా ఇవాళ అప్పటి ప్రభుత్వంలా చేస్తున్నారు. నాడు ఏ రకంగా అయితే ప్రజలు ప్రభుత్వానికి బుద్ధి చెప్పారో అదే మాదిరిగా ఇవాళ చంద్రబాబుకు బుద్ధి చెప్పే పరిస్థితులు వస్తున్నాయి. చంద్రబాబుకు ఓట్లేయనందుకు మనమంతా సిగ్గుపడాలట. రెండు రోజుల కిందట ఆయన అన్న ఈ మాటలు చూస్తే చంద్రబాబునాయుడు కళ్లు ఉండాల్సిన చోట లేవు. అక్కడి నుంచి నెత్తికెక్కాయనిపించడం లేదా? మనిషి ఎదిగేకొద్దీ ఒదగాలి. కానీ చంద్రబాబు మాత్రం నేను ముఖ్యమంత్రిని కనుక నేనేమైనా అనొచ్చు, నేనేమైనా చేయొచ్చు అనుకుంటున్నాడు. ఇప్పుడు మీ అందరి తరఫున నేను చంద్రబాబును అడుగుతున్నాను. మీకు (చంద్రబాబుకు) ఓట్లు వేయకపోతే ప్రజలు సిగ్గుపడాలా? లేక.. అన్ని రకాలుగా ప్రజలను మోసం చేసి, అన్యాయం చేసి, అన్ని రకాల అవినీతితో రాష్ట్రాన్ని విచ్చలవిడిగా దోచుకుంటూ, పరిపాలించడమే గాక మళ్లీ ఓట్లు అడగడానికి వస్తున్నందుకు మీరు సిగ్గుపడాలా?



కందూరు వద్ద జై జగన్.. అంటూ నినాదాలు చేస్తున్న చెల్లెమ్మ

పుంగనూరు తీరు చూస్తే చాలు...

పుంగనూరుకు తాగునీరు ఇవ్వడం కోసం కోళ్లకుంటవారిపల్లె రిజర్వాయర్‌ను నాన్నగారు వైఎస్ రాజశేఖరరెడ్డి కట్టించారు. ఆ రిజర్వాయర్‌తో పాటు పుంగనూరులో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును కూడా నిర్మించారు. ఇది జరిగి ఏడేళ్లవుతోంది. చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక మధ్యలో పైపులైన్లు వేసే కార్యక్రమానికి గ్రహణం పట్టుకుంది. దీంతో పుంగనూరుకు తాగడానికి మంచినీరు లేని పరిస్థితి ఉందా.. లేదా? సదుంలో 30 పడకల ఆస్పత్రి పూర్తి అధ్వానమైన పరిస్థితిలో ఉందని, కొత్త భవనాలు నిర్మించాలని కోరుతూ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తన 11 ఎకరాల సొంత భూమిని ప్రభుత్వానికి ఇచ్చారు. దానికి శంకుస్థాపన జరిగి నిర్మాణానికి టెండర్లు కూడా పిలిచారు. దానికి కూడా చంద్ర గ్రహణం పట్టింది. ఇవాళ పరిస్థితి ఏమిటంటే ప్రభుత్వం ఆ భూములు వెనక్కి ఇవ్వదు, అక్కడ ఆస్పత్రి నిర్మించదు. ఆ స్థలంలో వాళ్లు (ప్రభుత్వం) కట్టకపోతే కట్టకపోయారు.. భూమిని వెనక్కి తీసుకుంటే అక్కడ మనమైనా ఆస్పత్రిని వ్యక్తిగతంగా కట్టుకుందామని పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని అడుగుతున్నాను. ఎన్నికలలోపు ఆస్పత్రిని నిర్మించి పేదలకు వైద్యం చేసి ఓట్లు అడుగుదాం. పుంగనూరులో ఆర్టీసీ డిపో నిర్మించి ఏడున్నర సంవత్సరాలు అయింది. ఆ డిపోకు బస్సులు కూడా కేటాయించలేదంటే ఈ పాలన ఎంత దారుణంగా ఉందో అర్థమవుతోంది. మనందరి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పుంగనూరులో ఆర్టీసీ డిపోను బ్రహ్మాండంగా నడిపిస్తామని చెబుతున్నా. చంద్రబాబు పాలనలో పింఛన్లు ఇవ్వరు, ఇళ్లు కట్టరు.. ఏ నిధులూ ఇవ్వరు. ఆయన మాత్రం తన పరిపాలన బ్రహ్మాండంగా ఉందని తనంతట తాను డబ్బా కొట్టుకుంటున్నారు. పైగా తనకు ఓట్లు వేయకపోతే ప్రజలు సిగ్గు పడాలని ఆయనంతట ఆయనే చెప్పుకుంటున్నారు. హంద్రీ–నీవా ప్రాజెక్టు నుంచి నీళ్లు రావడం లేదు. అందుకు కారణం చంద్ర గ్రహణం పట్టడమే. అసలు ఆయనకు ఈ ప్రాజెక్టుల మీద ధ్యాసే లేదు. నీళ్లు ఇవ్వాలి.. రైతులను ఆదుకోవాలన్న శ్రద్ధ కూడా లేదు. కాంట్రాక్టర్ల దగ్గర నుంచి లంచాలు ఎలా తీసుకోవాలన్న ధ్యాసే తప్ప మరొకటి లేదు. మన ప్రభుత్వం రాగానే యుద్ధ ప్రాతిపదికన హంద్రీ–నీవా నుంచి నీళ్లను తీసుకొస్తానని మీ అందరికీ చెబుతున్నా. చెరువులన్నింటికీ నీళ్లు ఇచ్చి ఈ ప్రాంతాన్నంతా సస్యశ్యామలం చేస్తా.

ఇది ఎంత దారుణం?

ఆరోగ్యశ్రీ పథకం విషయంలో ఒక్కసారి దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి పాలనను గుర్తు చేసుకోవాల్సిందిగా మిమ్మల్నందరినీ వేడుకుంటున్నా. పిల్లల చదువులు, అనారోగ్యం వల్లే పేదలు అప్పులపాలవుతుంటారు. ఆ పరిస్థితి ఎవరికీ రాకూడదని.. నాడు నాన్నగారు ఆరోగ్యశ్రీ, ఫీజురీయింబర్స్‌మెంట్ పథకాలు తీసుకొచ్చారు. నాడు ఎవరైనా అనారోగ్యానికి గురైతే 108కు ఫోన్ చేస్తే కుయ్.. కుయ్ మని అంబులెన్స్ వచ్చి, వారిని తీసుకెళ్లి ఉచితంగా పెద్ద ఆస్పత్రిలో చికిత్స చేయించి చిరునవ్వుతో ఇంటికి పంపించేది. ఇవాళ అదే 108కి ఫోన్ చేస్తే అంబులెన్స్ వస్తుందనే నమ్మకం లేదు. మా డ్రైవర్లకు జీతాలు లేవు, డీజిల్ లేదు, టైర్లు బాగాలేవు, మా వాళ్లంతా సమ్మెలో ఉన్నారనే సమాధానాలు వస్తున్నాయి. అన్నా.. వైద్యం అందడం లేదంటూ కనీసం ఐదారు నుంచి పది మంది అయినా పాదయాత్రలో రోజూ నా వద్దకు వస్తున్నారు. ఈ పాలనలో వైద్యం చేయించుకోలేని పరిస్థితిలో ఉన్నామన్నా.. అని మొర పెట్టుకుంటున్నారు. గుండెకు సంబంధించి, మెదడు – నరాలకు సంబంధించిన పెద్ద వ్యాధులొస్తే ప్రజలంతా హైదరాబాద్‌కు చికిత్స కోసం వెళతారు. అందుకు కారణం 60 ఏళ్ల పాటు హైదరాబాద్ మనకు రాజధానిగా ఉండేది. అందువల్ల అక్కడ మంచి ఆస్పత్రులన్నీ కేంద్రీకృతమయ్యాయి. అలాగని ఇవాళ పెద్ద పెద్ద ఆపరేషన్లు చేయించుకోవడానికి హైదరాబాద్ వెళితే ఆరోగ్యశ్రీ వర్తింపచేయడం ఆపేశారని పేదలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఆరోగ్యశ్రీని మరింత పటిష్టం చేస్తాం

ఇవాళ ఎవరికైనా క్యాన్సర్ వస్తే ఏడెనిమిది సార్లు కీమోథెరపీ చేస్తే కానీ అతనికి ఆరోగ్యం చేకూరదు. అందుకు గానూ ఏడెనిమిది లక్షలు ఖర్చు అవుతుంది. కానీ ఆరోగ్యశ్రీలో ఇవాళ చంద్రబాబు కీమోథెరఫీకి కేవలం రెండు సార్లు మాత్రమే అనుమతి ఇస్తున్నారు. దానివల్ల జబ్బు కొద్దిగా నయమై ఆరు నెలల వరకు ఆ రోగి బాగానే ఉంటాడు. ఆ తర్వాత మళ్లీ క్యాన్సర్ వచ్చి చనిపోయే అవకాశం ఉంది. మూగ, చెవిటి పిల్లలకు కాక్లియర్ ఇంప్లాంట్ ఆపరేషన్ చేయించుకోవాలంటే రూ.ఆరేడు లక్షలు అవుతుంది. అలాంటి పిల్లలను చంద్రబాబు పట్టించుకునే పరిస్థితి లేదు. అదే వైఎస్ హయాంలో ఈ ఆపరేషన్లు ఉచితంగా చేసేవారు. కిడ్నీ రోగుల పరిస్థితి ఇప్పుడు దారుణంగా మారింది. ఆరోగ్య శ్రీ చికిత్స చేసే నెట్‌వర్క్ ఆస్పత్రులకు, డాక్టర్లకు 8 నెలల నుంచి చంద్రబాబు ప్రభుత్వం డబ్బులు ఇవ్వడం లేదు. దాని వల్ల ఆరోగ్యశ్రీ కేసులను వారు తీసుకోవడం లేదు. రేపు మనందరి ప్రభుత్వం వచ్చాక.. నేను ఇప్పటికే ప్రకటించిన నవరత్నాల్లో భాగంగా ఆరోగ్యశ్రీని మరింత పటిష్టం చేసి పేదలందరినీ ఆదుకుంటాం. నాన్న గారు పేదల కోసం ఓ అడుగు ముందుకు వేస్తే.. ఆయన కొడుకుగా నేను రెండడుగులు ముందుకు వేస్తాను. వైద్యం ఖర్చు రూ.వెయ్యి దాటితే ఆరోగ్యశ్రీ కింద చేరుస్తాం. ఆపరేషన్ అయ్యాక విశ్రాంతి సమయంలో రోగిని ఆర్థికంగా ఆదుకుంటాం. డయాలసిస్ చేయించుకుంటున్న కిడ్నీ రోగులు, తలసీమియా రోగులు.. దీర్ఘకాలిక రోగాలతో బాధపడే వారికి రూ.10 వేలు పింఛను ఇస్తాను. పేదవాడి ముఖంలో చిరునవ్వు చూడాలనేదే నా అభిమతం'' అని వైఎస్ జగన్ అన్నారు. ఇందుకు మీ అందరి ఆశీస్సులు కావాలని కోరారు. కాగా అంతకు ముందు సదుంలో ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి తన కోటా నిధులతో నిర్మించిన బస్టాండ్‌ను జగన్ ప్రారంభించారు.

మీకెందుకు ఓటెయ్యాలి బాబూ..?

- మూడు సార్లు ఆర్టీసీ చార్జీలు పెంచినందుకా?
- ఎన్నికలకు ముందు కరెంటు చార్జీలు తగ్గిస్తానని చెప్పి.. తీరా అధికారంలోకి వచ్చాక విద్యుత్ చార్జీలు పెంచినందుకా?
- ఇవాళ రేషన్ షాపుల్లో బియ్యం తప్ప మరేమీ ఇవ్వనందుకా?
- పేదవాడికి మూడు సెంట్ల స్థలం ఇస్తామని, ఇల్లు కట్టి ఇస్తామని చెప్పి ఇవ్వనందుకా?
- బ్యాంకుల్లో పెట్టిన రైతుల బంగారం వారి ఇంటికి రానందుకా?
- అన్నదాతల రూ.87,612 కోట్ల రుణాలు మాఫీ కానందుకా?
- అప్పు చెల్లించాలని బ్యాంకులు రైతుల ఇళ్లకు నోటీసులు వస్తున్నందుకా?
- మీరిస్తున్న సొమ్ము అప్పులకు అయిన వడ్డీకి కూడా సరిపోనందుకా?
- పొదుపు సంఘాల అక్కచెల్లెమ్మల రుణాలు ఒక్క రూపాయి కూడా మాఫీ కానందుకా?
- వీరికెవ్వరికీ బ్యాంకులు సున్నా వడ్డీకి రుణాలు ఇవ్వనందుకా?
- ఇంటికో ఉద్యోగం ఇస్తానని, లేదా ఉపాధి చూపిస్తానని చెప్పి మాట నిలుపుకోనందుకా?
- ఈ నాలుగేళ్లుగా నిరుద్యోగ భృతి కింద రాష్ట్రంలో ఇంటింటికీ రూ.90 వేలు బాకీ పడినందుకా?
- ఓటుకు కోట్లు కేసు నుంచి బయట పడటానికి ప్రత్యేక హోదాను తాకట్టు పెట్టినందుకా?
- మట్టి.. ఇసుక.. మద్యం.. బొగ్గు మొదలు రాజధాని భూములు, గుడి భూములనూ వదలకుండా అవినీతికి పాల్పడుతున్నందుకా?
- జన్మభూమి కమిటీలను మాఫియాగా మార్చి ప్రజలను పీడిస్తున్నందుకా? ఎందుకు ఓటెయ్యాలి మీకు చంద్రబాబూ..?



గాండ్లపల్లె శివారులో వరి ధాన్యం తూర్పారబడుతున్న జగన్

ప్రజాసంకల్ప యాత్ర 53వ రోజు	53వ రోజు	
ఇప్పటి వరకు నడిచిన దూరం 740.6 కి.మీ	నడిచిన దూరం 12.2 కి.మీ	ప్రారంభం: ఉ. 8 గంటలకు, కురవపల్లి ముగింపు: సా. 6 గంటలకు, గోడ్కవారిపల్లి శివారు ముఖ్యాంశాలు: • గాండ్లపల్లి, కంభంవారిపల్లి, కందూరు క్రాస్ గ్రామాల్లో జనంతో మమేకం. • సదుంలో బహిరంగ సభ • బట్టువారిపల్లి, గోడ్కవారిపల్లిలో జెండా ఆవిష్కరణ

నేటి పాదయాత్ర షెడ్యూల్

ప్రారంభం

ఉ. 8 గంటలకు గోడ్కవారిపల్లి శివారు

ముఖ్యాంశాలు

- శ్రీనివాసపురం, కల్లూరులో పార్టీ జెండా ఆవిష్కరణ
- చల్లావారిపల్లిలో వైఎస్సార్ విగ్రహావిష్కరణ
- కల్లూరులో మైనార్టీల ఆత్మీయ సదస్సు



సదుంలో అశేష జనవాహిని మధ్య పాదయాత్ర సాగిస్తూ ముందుకెళ్తున్న ప్రతిపక్ష నేత వైఎస్ జగన్

మా ఉపాధిని దెబ్బతీస్తున్నారు..

సాక్షి ప్రతినిధి, తిరుపతి: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు యూనిఫామ్ సరఫరా చేసే విషయంలో ఆప్కో చైర్మన్ గుజ్జల శ్రీనివాస్ నిరంకుశంగా వ్యవహరిస్తున్నారని పుంగనూరు, మదనపల్లి ప్రాంతాలకు చెందిన గార్మెంట్స్, టైలరింగ్ యూనిట్ల నిర్వాహకులు పుంగనూరు శేషాద్రి, మదనపల్లి వెంకటేశ్వరరావు, టైలర్లు, డ్వాక్రా సంఘాల సభ్యులు ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎదుట ఆవేదన వ్యక్తంచేశారు. శుక్రవారం చిత్తూరు జిల్లా సదుం మండలంలో ప్రజా సంకల్ప యాత్రలో వారు జగన్‌కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 'సార్.. ప్రభుత్వ పాఠశాలల్లో ఎనిమిదో తరగతి వరకూ చదివే విద్యార్థులకు సర్వశిక్షా అభియాన్ ద్వారా ఏటా రెండు జతల యూనిఫాం అందిస్తారు. గతంలో ఆప్కో క్లాత్ మాత్రమే సరఫరా చేస్తే, యూనిఫామ్ కుట్టే పనులను జిల్లాల్లో స్థానికంగా ఉండే టైలరింగ్ యూనిట్లకు, డ్వాక్రా సంఘాల మహిళలకు ఇచ్చేవారు. దీనివల్ల స్థానిక యూనిట్లకు ఉపాధి లభించేది. అయితే శ్రీనివాస్ ఆప్కో చైర్మన్ అయ్యాక జిల్లాలోని ఏ యూనిట్లకూ పనులు ఇవ్వడం లేదు. ఆప్కో క్లాత్ సరఫరా, కుట్టిన జతల సరఫరా పనులను ఆయనే తీసుకున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నిబంధనలను తుంగలో తొక్కి ఉపాధి యూనిట్లను దెబ్బతీయడం సబబుకాదని, సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని జగన్ వారికి హామీ ఇచ్చారు.

జగన్ హామీతో పాడి రైతులకు ఊరట

ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



ప్రజా సంకల్ప యాత్ర నుంచి సాక్షి ప్రత్యేక ప్రతినిధి: లీటరు పాలకు రూ.4 సబ్సిడీ ఇస్తామని ప్రతిపక్షనేత వైఎస్ జగన్ ఇచ్చిన హామీతో పాడి రైతులకు ఊరట కలుగుతోందని వైఎస్సార్‌సీపీ శాసన సభపక్ష ఉపనేత, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. వైఎస్ జగన్ ప్రజా సంకల్ప యాత్రలో భాగంగా శుక్రవారం పుంగనూరు నియోజకవర్గంలోని సదుంలో జరిగిన సభలో ఆయన మాట్లాడారు. చంద్రబాబు మూసి వేసిన చిత్తూరు షుగర్స్, చిత్తూరు డైరీలను జగన్ అధికారంలోకి వచ్చాక మళ్లీ తెరిపిస్తారని చెప్పారు. రొంపిచర్ల, పులిచర్ల మండలాల్లో సాగు, తాగునీటి అవసరాల కోసం ప్రాజెక్టులు చేపడతామన్నారు. జగన్ సీఎం అయితేనే ప్రజల కష్టాలు తీరుతాయన్నారు. చంద్రబాబు ఇచ్చిన 600 హామీల్లో ఏ ఒక్కటీ సక్రమంగా అమలు కావడంలేదని మండిపడ్డారు. రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి మాట్లాడుతూ.. ఏడాది ఆగితే జగనన్న ముఖ్యమంత్రి అవుతారని, ప్రజల కష్టాలు అన్నీ తీరుతాయని ధైర్యం చెప్పారు. చంద్రబాబు నాలుగేళ్ల పాలనలో అభివృద్ధి కుంటు పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాగా, బహిరంగ సభకు మహిళలు, వృద్ధులు సైతం పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.



కంభంవారిపల్లె వద్ద మొక్కనాటి నీళ్లు పోస్తున్న జగన్



కంభంవారిపల్లె - రెడ్డివారిపల్లె మధ్య తన సమస్యను వివరిస్తూ కన్నీరు పెట్టుకున్న వెంకటలక్ష్మమ్మకు ధైర్యం చెబుతున్న జగన్

53వ రోజు

05-01-2018, శుక్రవారం

గోడ్కవారిపల్లి శివారు, చిత్తూరు జిల్లా.



గిట్టుబాటు ధర లేకపోతే అన్నదాతలు ఎవరికి మొరపెట్టుకోవాలి?

ఈ రోజు ఉదయం గాండ్లపల్లిలో రోడ్డు పక్కన వరిని తూర్పారపడుతున్న రైతన్నలు, మహిళా కూలీలతో మాట్లాడాను. 'అన్నా.. ఏళ్ల తరబడి సేద్యాన్నే నమ్ముకున్నాం. కానీ నాలుగేళ్లుగా చాలా ఇబ్బందిపడుతున్నాం' అన్నారు. ఏమైందన్నా.. అని అడిగాను. 'లక్ష రూపాయల పంట రుణం తీసుకున్నాము. రుణమాఫీ కాకపోగా, వడ్డీతో సహా చెల్లించాలని బ్యాంకులు వేధిస్తున్నాయి. దీనికితోడు గిట్టుబాటు ధరలేక నష్టాలపాలవుతున్నాం..' అని బాధపడ్డారు. ఏం మాట్లాడాలో నాకు అర్థం కాలేదు. కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర లేకపోతే వాళ్లు ఎవరికి మొరపెట్టుకోవాలి? వ్యవసాయానికి, రైతులకు ప్రభుత్వాలు కాకపోతే మరెవరు రక్షణ కల్పిస్తారు? ఈ ప్రభుత్వం విచక్షణ కోల్పోయింది.. కాబట్టే గత నాలుగేళ్లలో పంట విస్తీర్ణం బాగా తగ్గిపోయింది. రైతుల్ని ఇలా గాలికి వదిలేయడంతో ఆహార భద్రత ముప్పు ఎంతో దూరంలో లేదనిపిస్తోంది. గిట్టుబాటు ధర లేకపోవడమన్నది.. రైతుల్ని అప్పులపాలు చేయడమే కాక, ఆ బాధలు, కష్టాలు వారికి బతుకు మీద కూడా విరక్తి కలిగేలా చేస్తాయనడంలో ఎలాంటి సందేహమూ లేదు. నాడు నాన్నగారు, నేడు నేను రైతాంగం గురించి తాపత్రయపడేది అందుకే. రైతుల సంక్షేమమే మా ప్రధాన అజెండా.

సదుం దగ్గర కాంట్రాక్టు లెక్చరర్లు కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. చాలీచాలని జీతాలతో చాలా కష్టంగా ఉందని, చంద్రబాబుగారు తమను రెగ్యులరైజ్ చేస్తానని హామీ ఇచ్చి, ఇప్పుడు పట్టించుకోవడంలేదని వాపోయారు. ఎన్నికలకు ముందు ఈ కాంట్రాక్టు ఉద్యోగులు ఆందోళన చేస్తుంటే అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న చంద్రబాబు గారు వారి ధర్నాలో పాల్గొని అప్పటి ప్రభుత్వాన్ని నిలదీశాడు. ఎన్నికల్లో తనకు ఓటేసి గెలిపిస్తే అందరి ఉద్యోగాలను క్రమబద్ధీకరిస్తానని హామీ కూడా ఇచ్చాడు. అధికారంలోకి వచ్చి నాలుగేళ్లయింది.. ఏమైంది వారికిచ్చిన హామీ? ఇది మోసం కాదా?

మరికాస్త దూరం నడవగానే 104 ఉద్యోగులు కలిశారు. జీతాలు పెంచడంలేదని, సౌకర్యాలు అంతంత మాత్రమేనని, వేధింపులు ఎక్కువయ్యాయని ఆవేదన చెందారు. గ్రామీణులకు వైద్య సేవలు అందించేందుకు నాన్నగారు ప్రతిష్టాత్మకంగా ప్రారంభించి, సమర్థవంతంగా నడిపిన ఈ పథకం ఇప్పుడు అవసాన దశలో ఉంది. సిబ్బంది తక్కువ, సౌకర్యాలు కరవు, మందులూ కొరతే, నిర్వహణ అధ్వానం. 'చంద్రన్న సంచార చికిత్స'గా పేరు మార్చి పబ్లిసిటీ చేసుకుంటున్నారే తప్ప పరిస్థితి.. పైన పటారం, లోన లొటారంలా తయారైంది.


నడుస్తూ ఉంటే ఈ నియోజకవర్గ శాసనసభ్యులు రామచంద్రారెడ్డి అన్న చెప్పిన విషయాలు విస్తుగొలిపాయి. కోట్లాది రూపాయల తన సొంత భూమిని ఆస్పత్రి నిర్మాణం కోసం ప్రభుత్వపరం చేస్తే దాన్ని పూర్తిగా అటకెక్కించారట. ఇక్కడి పేదల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని సేవాభావంతో ఆస్పత్రి నిర్మాణానికి ఉచితంగా భూమిని ఇస్తే ప్రభుత్వం ఇలా వ్యవహరించడం దారుణం. నాన్నగారి హయాంలో ఆర్టీసీ డిపో పూర్తయినా ఇప్పుడు బస్సులు కేటాయించడంలేదట. సమ్మర్ స్టోరేజీ ట్యాంకు పూర్తయినా బాబుగారు దానికి పైపులైన్‌లు కూడా వేయడంలేదట.

ముఖ్యమంత్రి గారికి నాదో ప్రశ్న.. మీ సొంత జిల్లాలోని పుంగనూరు నియోజకవర్గంలో ఆస్పత్రి నిర్మాణం నుంచి.. ఆర్టీసీ డిపో దాకా, సమ్మర్ స్టోరేజీ ట్యాంకు నుంచి.. ఇళ్లు, పింఛన్లు, ఇతర సంక్షేమ కార్యక్రమాల దాకా.. ఏ పనీ చేయలేదన్నది నిజం కాదా? ఈ వాస్తవాల మధ్య ఈ నియోజకవర్గంలో తిరిగి.. మీ పాలనపై సమీక్ష చేసుకునే ధైర్యం మీకు ఉందా?

వై.యస్. జగన్.

నిందితుడిగా చూపడం కలచివేసింది

సీనియర్ ఐఏఎస్ అధికారి ఎల్వీ సుబ్రమణ్యం



సాక్షి, తిరుమల: ధార్మిక సంస్థ ఈవోగా సేవలందిస్తున్న సమయంలో నిందితుల జాబితాలో చేర్చడమన్నది తనను, తన కుటుంబాన్ని కలచివేసిందని సీనియర్ ఐఏఎస్ అధికారి, ఏపీ క్రీడలు, యువజన సర్వీసుల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎల్వీ సుబ్రమణ్యం అన్నారు. న్యాయస్థానం నిర్దోషిగా ప్రకటించడంతో గతజన్మలో జరిగిన పాపాల ప్రాయశ్చిత్తంగా వీటి అనుభవించి పొందానన్నారు. శుక్రవారం ఆయన శ్రీవారి మెట్టు మార్గంలో కాలినడకన తిరుమల చేరుకుని శ్రీవారికి మొక్కులు చెల్లించుకున్నారు. టీటీడీ అధికారులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆ కేసు విషయంలో ప్రస్తుతానికి ఇంతకంటే ఎక్కువ మాట్లాడటం సరికాదని సుబ్రమణ్యం అన్నారు. శ్రీవేంకటేశ్వర స్వామివారి పాదాలను నిత్యం పూజించే వారి ఎంతటి సమస్య అయినా సునాయాసంగా తొలగిపోతుందని, అందులో ఎలాంటి సందేహం లేదన్నారు.

రూ.2,900 కోట్లతో టీటీడీ వార్షిక బడ్జెట్

ఈ నెల 15 లోపు ప్రభుత్వానికి బడ్జెట్ ప్రతిపాదనలు

సాక్షి, తిరుమల: 2017–18 ఆర్థిక సంవత్సరానికి టీటీడీ వార్షిక బడ్జెట్ రూ.2,900 కోట్లు దాటే అవకాశం ఉంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ బడ్జెట్ రూ.2858 కోట్లుగా ఉంది. వార్షిక బడ్జెట్ ప్రతిపాదనలు ఈనెల 15 లోగా రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించేందుకు టీటీడీ సిద్ధమైంది. ప్రస్తుతం టీటీడీకి ప్రజాప్రతినిధులతోకూడిన ట్రస్టుబోర్డు గానీ, సీనియర్ అధికారులతో కూడిన సాధికారిక మండలి కానీ లేకపోవడంతో వార్షిక బడ్జెట్ ప్రతిపాదనల్ని టీటీడీ ఈవో అనిల్‌కుమార్ సింఘాల్ సిద్ధం చేశారు. తిరుమల శ్రీవారి గోసంరక్షణ ట్రస్టుకు ముంబైకి చెందిన సాహూ అనే భక్తుడు రూ.11.11 కోట్ల విరాళం ఇచ్చారు. ఈ విరాళాన్ని డిసెంబర్ 26న ఇచ్చినట్టు టీటీడీ అధికారులు తెలిపారు.

2.73 కోట్ల మందికి శ్రీవారి దర్శనం: 2017 జనవరి 1వ తేదీ నుంచి 2017 డిసెంబర్ 31వ తేదీ వరకు మొత్తం 2.73 కోట్ల మంది భక్తులు తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. 2016తో పోల్చితే (2.66 కోట్లు) భక్తుల సంఖ్య 2.7 శాతం పెరిగింది. హుండీ కానుకలు 2016లో 1,046.28 కోట్లు రాగా, 2017లో 995.89 కోట్లు లభించాయి.



ఆన్‌లైన్‌లో 56,593 ఆర్జితసేవా టికెట్లు
టీటీడీ ఈవో అనిల్‌కుమార్ సింఘాల్ వెల్లడి

తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారి ఆర్జిత సేవలకు సంబంధించి ఏప్రిల్ నెల కోటాలో మొత్తం 56,593 టికెట్లను శుక్రవారం ఉదయం 10 గంటలకు విడుదల చేసినట్లు డయల్ యువర్ ఈవో కార్యక్రమంలో టీటీడీ ఈవో అనిల్‌కుమార్ సింఘాల్ తెలిపారు. ఆన్‌లైన్ డిప్ విధానంలో 10,658 సేవా టికెట్లు విడుదల చేశామని, ఇందులో సుప్రభాతం 7,878, తోమాల 120, అర్చన 120, అష్టదళ పాదపద్మారాధన 240, నిజపాద దర్శనం 2,300 టికెట్లు ఉన్నాయని ప్రకటించారు. పాతవిధానంలో మొత్తం 45,935 సేవా టికెట్లు ఉన్నాయని, విశేషపూజ 1,875, కల్యాణోత్సవం 11,250, ఊంజల్‌సేవ 3వేలు, ఆర్జిత బ్రహ్మోత్సవం 5,805, వసంతోత్సవం 11,180, సహస్ర దీపాలంకార సేవ 12,825 టికెట్లు ఉన్నాయని వివరించారు. శ్రీవారి ఆర్జితసేవల ఆన్‌లైన్ లక్కీడిప్ నమోదు ప్రక్రియలో మార్పు చేపట్టామని, గతంలో నమోదుకు వారం సమయముండగా, భక్తుల సౌకర్యార్థం 4 రోజులకు కుదించామని తెలిపారు.

భక్తులు, విరాళాల వివరాలు..

	2016	2017
దర్శించుకున్న భక్తులు	2.66.08.928	2.73.19.897
హుండీ కానుకలు	రూ. 1,046.28 కోట్లు	రూ. 995.89కోట్లు
రూ.300ల టికెట్ల విక్రయం	రూ. 201 కోట్లు	రూ. 210 కోట్లు
లడ్డూప్రసాదాలు	10.36.02.106	10.66.72.730
అన్నప్రసాదం భవనంలో	5.06.51.321	6.27.31.798
అన్నప్రసాదం క్యూలైన్లలో	2.72.54.520	3.95.89.796
తలనీలాలు	1.25.30.732	1.22.37.368
గదుల అద్దె	రూ.85.91 కోట్లు	రూ.83.76 కోట్లు

తుది నిర్ణయం పీపీఏదే!

- పోలవరం హెడ్ వర్క్స్ అంతర్గత టెండర్‌పై రాష్ట్రానికి కేంద్రం స్పష్టీకరణ
- పీపీఏ ఆమోదంతోనే టెండర్‌పై నిర్ణయం తీసుకోవాలని ఆదేశం
- వారంలోగా సమావేశం నిర్వహిస్తామన్న పీపీఏ సీఈవో

సాక్షి, అమరావతి: పోలవరం ప్రాజెక్టు అథారిటీ (పీపీఏ) ఆమోదం పొందిన తర్వాతే పోలవరం ప్రాజెక్టు హెడ్ వర్క్స్(జలాశయం) అంతర్గత టెండర్‌పై నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం మరోసారి స్పష్టం చేసింది. ఈ మేరకు రాష్ట్ర జల వనరులశాఖ కార్యదర్శి శశిభూషణ్ కుమార్‌కు.. కేంద్ర జలవనరులశాఖ కార్యదర్శి యూపీ సింగ్ శుక్రవారం సమాచారం పంపారు. పునర్విభజన చట్టంలో ఇచ్చిన హామీ మేరకు పోలవరంను జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించిన కేంద్రం.. దాన్ని శరవేగంగా పూర్తి చేసేందుకు పీపీఏను ఏర్పాటు చేస్తూ 2014 మే 28న గెజిట్ నోటిఫికేషన్ జారీచేసింది. ఇందులోని సెక్షన్–9 ప్రకారం పోలవరం ప్రాజెక్టులో ఎలాంటి పనులు చేపట్టాలన్నా పీపీఏ అనుమతి తీసుకోవాలి. కానీ పీపీఏ నుంచి ముందస్తుగా అనుమతి తీసుకోకుండానే.. పోలవరం హెడ్‌వర్క్స్‌లో స్పిల్‌వే, స్పిల్ ఛానల్ కొంత భాగం పనులకు గత నవంబర్ 16న రాష్ట్రప్రభుత్వం టెండర్ నోటిఫికేషన్ జారీచేసింది. ఈ వ్యవహారంపై నవంబర్ 22దాకా వేచిచూసిన కేంద్రం.. నిబంధనలకు విరుద్ధంగా పిలిచిన టెండర్‌ను నిలుపుదల చేయాలంటూ నవంబర్ 27న రాష్ట్రసర్కారుకు లేఖ రాసింది. దీన్ని బేఖాతరు చేస్తూ నవంబర్ 30న అంచనా వ్యయాన్ని రూ.1,482.23 కోట్లకు పెంచేసి మరీ ఈ–ప్రొక్యూర్‌మెంట్ వెబ్‌సైట్లో షెడ్యూళ్లను రాష్ట్ర ప్రభుత్వం అప్‌లోడ్ చేసింది. ఇదే అంశంపై డిసెంబర్ 5న నిర్వహించిన సమావేశంలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఆగ్రహం వెలిబుచ్చారు. అనంతరం డిసెంబర్ 13న నిర్వహించిన సమావేశంలో నెలపాటు ప్రస్తుత కాంట్రాక్టర్‌కే అవకాశమివ్వాలని, ఆలోగా నిర్దేశించిన లక్ష్యం మేరకు పనులు చేయకుంటే.. అప్పుడు కొత్త టెండర్లపై నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో గడ్కరీ ఇచ్చిన సమయం పూర్తి కావస్తోందని, కొత్తగా పిలిచిన టెండర్లకు అనుమతివ్వాలంటూ రాష్ట్ర జలవనరులశాఖ కార్యదర్శి గురువారం కేంద్రానికి లేఖ రాశారు. శుక్రవారం ఈ లేఖను పరిశీలించిన కేంద్ర జలవనరుల శాఖ కార్యదర్శి యూపీ సింగ్.. తక్షణమే పీపీఏ సమావేశాన్ని నిర్వహించాలని సీఈవో సౌమిత్రి హల్దార్‌ను ఆదేశించారు. పీపీఏ సమావేశంలో చర్చించి, ఆమోదం తీసుకున్న తర్వాతే టెండర్లపై నిర్ణయం తీసుకోవాలని రాష్ట్రప్రభుత్వానికి సూచించారు. వారంలోగా సమావేశం నిర్వహిస్తామని పీపీఏ సీఈవో రాష్ట్ర జలవనరులశాఖ కార్యదర్శికి సమాచారమిచ్చారు.

పోలవరం టెండర్లలో మరో డ్రామా!

హెడ్‌వర్క్స్‌లో బిడ్ దాఖలు గడువు 12వ తేదీ వరకు పొడిగింపు

పోలవరం ప్రాజెక్టు హెడ్ వర్క్స్(జలాశయం)లో అంతర్గత పనుల టెండర్లలో రాష్ట్ర ప్రభుత్వం మరో డ్రామాకు తెరతీసింది. బిడ్ దాఖలు గడువు మరో 5 గంటల్లో ముగియనున్న నేపథ్యంలో శుక్రవారం టెండర్ షెడ్యూల్‌లో మరోసారి మార్పులు చేసింది. తాజా షెడ్యూల్ ప్రకారం బిడ్ దాఖలు గడువును ఈ నెల 12వ తేదీ వరకూ పొడిగించింది. అదే రోజు సాయంత్రం 4 గంటలకు సాంకేతిక(టెక్నికల్) బిడ్, 17న సాయంత్రం 4 గంటలకు ఆర్థిక బిడ్ తెరిచి టెండర్లను ఖరారు చేయాలని నిర్ణయించింది. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు టెండర్లను నిలిపివేస్తే... మళ్లీ కొత్తగా నోటిఫికేషన్ జారీ చేయాల్సి ఉంటుంది. అప్పుడు పోలవరం ప్రాజెక్టు అథారిటీ(పీపీఏ) కనుసన్నల్లో టెండర్లు నిర్వహించక తప్పదు. దీనివల్ల అంచనా వ్యయం పెంపు బాగోతం బట్టబయలవుతుందన్న ఉద్దేశంతో జలవనరుల శాఖ ఉన్నతాధికారులపై ‘ముఖ్య’నేత ఒత్తిడి తెచ్చి, టెండర్ షెడ్యూల్‌లో ఎప్పటికప్పుడు మార్పులు చేయిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

‘ఎగువ కాఫర్ డ్యామ్ కట్టాలి’

సాక్షి, అమరావతి: పోలవరం ప్రాజెక్టు హెడ్ వర్క్స్‌లో ప్రధాన డ్యామ్ (ఎర్త్ కమ్ రాక్ ఫిల్ డ్యామ్) ఎగువన కాఫర్ డ్యామ్ నిర్మాణానికి కేంద్ర జలసంఘం (సీడబ్ల్యూసీ) మాజీ ఛైర్మన్ ఏబీ పాండ్య నేతృత్వంలోని డీడీఆర్‌పీ (డ్యామ్ డిజైన్ రివ్యూ ప్యానల్) అనుమతి ఇచ్చింది. కాఫర్ డ్యామ్‌ను నిర్మించిన తర్వాతే ప్రధాన డ్యామ్ పనులు ప్రారంభించాలని ఆదేశించింది. కొంత ప్రధాన డ్యామ్, కొంత కాఫర్ డ్యామ్ చొప్పున రెండింటినీ అనుసంధానిస్తూ.. పనులు చేయాలన్న ఎన్‌హెచ్‌పీసీ (జాతీయ జలవిద్యుదుత్పత్తి సంస్థ) ప్రతిపాదనను అమలు చేస్తే సాంకేతికంగా ఇబ్బందులు వస్తాయని తేల్చింది. స్పిల్‌వే, స్పిల్ ఛానల్ పనుల ఆధారంగానే కాఫర్ డ్యామ్ ఎత్తుపై నిర్ణయం తీసుకుంటామని తేల్చిచెప్పింది. ఎగువ కాఫర్ డ్యామ్ నిర్మాణానికి వీలుగా పునాది (జెట్ గ్రౌటింగ్) పనులు తక్షణమే ప్రారంభించాలని సూచించింది. పోలవరం ప్రాజెక్టు డిజైన్‌లపై ఏబీ పాండ్య నేతృత్వంలోని డీడీఆర్‌పీ రాష్ట్ర జలవనరుల అధికారులు, కాంట్రాక్టర్లతో శుక్రవారం కూడా సమావేశమైంది. ఎగువ కాఫర్ డ్యామ్‌పై అధ్యయనం చేసి గత నెల 28న ఎన్‌హెచ్‌పీసీ ఇచ్చిన నివేదికను సమీక్షించింది. గోదావరి నదికి భారీ వరదలు వస్తాయని.. వరదను మళ్లించకుండా కొంత కాఫర్ డ్యామ్, కొంత ప్రధాన డ్యామ్‌ను అనుసంధానిస్తూ నిర్మిస్తే తీవ్ర ఇబ్బందులు వస్తాయని ఆందోళన వ్యక్తం చేసింది. సాంకేతికంగా ఆ ప్రతిపాదన అమలు సాధ్యం కాదని అభిప్రాయపడింది. ఎన్‌హెచ్‌పీసీ ఇచ్చిన నివేదిక మేరకు డిజైన్‌లను మార్చితే ప్రాజెక్టు నిర్మాణంలో సరికొత్త సమస్యలు ఉత్పన్నమవుతాయని స్పష్టం చేసింది. ఒకే సీజన్‌లో కాఫర్ డ్యామ్‌ను నిర్మించి.. స్పిల్ వే మీదుగా నదీ ప్రవాహాన్ని మళ్లించిన తర్వాతే ప్రధాన డ్యామ్ పనులు ప్రారంభించాలని సూచించింది. వర్షాకాలం ప్రారంభమయ్యేలోగా ప్రధాన డ్యామ్ పునాది (డయాఫ్రమ్ వాల్) పనులను పూర్తి చేయాలని నిర్దేశించింది. పూణెలోని సెంట్రల్ వాటర్ పవర్ రీసెర్చ్ స్టేషన్ (సీడబ్ల్యూపీఆర్ఎస్)లో ఎకరం విస్తీర్ణంలో మినీ పోలవరం డ్యామ్‌ను నిర్మించి నిర్వహించిన ప్రయోగాల్లో వెల్లడైన ఫలితాలపై డీడీఆర్‌పీ సమీక్షించింది. తక్షణమే త్రీడీ ప్రయోగాల పరీక్షలపై నివేదిక ఇవ్వాలని సీడబ్ల్యూపీఆర్ఎస్ అధికారులకు సూచించింది.

‘చైతన్య’ విద్యార్థుల బహిరంగ మూత్రవిసర్జన

- కళాశాల యాజమాన్యంపై డిప్యూటీ కలెక్టర్ ఆగ్రహం
- బైండోవర్ కేసు నమోదు.. రూ. 10 వేలు జరిమానా

నందిగామ: ‘ఒక వైపు స్వచ్ఛాంధ్రప్రదేశ్ సాధనలో భాగంగా బహిరంగ మల, మూత్ర విసర్జన రహితంగా తీర్చిదిద్దుతుంటే, మరో వైపు విద్యార్థులతో బహిరంగ ప్రాంతంలో మూత్ర విసర్జన చేయిస్తారా?’ అంటూ కృష్ణా జిల్లా సబ్ కలెక్టర్ ఎస్.హరీష్ చైతన్య కళాశాల యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కళాశాల యాజమాన్యం విద్యార్థులకు సరిపడా టాయిలెట్లు నిర్మించకపోవడంతో వారు రోడ్డు పక్కన మూత్ర విసర్జన చేస్తున్నారు. జన్మభూమి కార్యక్రమంలో భాగంగా సబ్ కలెక్టర్ శుక్రవారం విజయవాడ నుంచి నందిగామ వస్తుండగా 65వ నెంబరు జాతీయ రహదారి పక్కన ఫైర్ స్టేషన్ సమీపంలో విద్యార్థులు బహిరంగ మూత్ర విసర్జన చేయడం చూశారు. దీంతో నేరుగా కళాశాలలోకి వెళ్లి యాజమాన్యంతో మాట్లాడారు. విద్యా సంస్థ నడుపుతూ, ఇలా వ్యవహరించడం సరి కాదని హెచ్చరించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ, ఈ విషయమై చైతన్య కళాశాల యాజమాన్యంపై బైండోవర్ కేసు నమోదు చేయడమే కాకుండా రూ.10 వేలు జరిమానా విధించినట్లు చెప్పారు.

విదేశాలకు మొబైల్ డేటా లీక్

ఎంపీ విజయసాయిరెడ్డి ప్రశ్నకు కేంద్రం సమాధానం



సాక్షి, అమరావతి: మొబైల్ ఫోన్ల నుంచి విదేశాలకు సమాచారం లీకవుతోందని, అయితే అది ఎలాంటి సమాచారమో కనిపెట్టడం కష్టమని టెలికమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి మనోజ్ సిన్హా శుక్రవారం రాజ్యసభకు తెలిపారు. వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ సభ్యులు వి.విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ... మొబైల్ ఫోన్ల ద్వారా విదేశాలకు సమాచారం లీక్ అవుతోందని కొన్ని పత్రికల్లో వార్తలు రావడంతో ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ తక్షణమే స్పందించి, రంగంలోకి దిగిందని తెలిపారు. తమ మంత్రిత్వ శాఖకు చెందిన స్టాండర్డైజేషన్ టెస్టింగ్, క్వాలిటీ సర్టిఫికేషన్ విభాగం దీనిపై లోతుగా పరిశీలన జరిపిందని చెప్పారు. మొబైల్ ఫోన్ల నుంచి షేర్ అవుతున్న డేటా సంకేత సంక్షిప్త సందేశం రూపంలో ఉంటున్నందున అది ఎలాంటి సమాచారమో కనిపెట్టడం కష్టమవుతోందని మంత్రి పేర్కొన్నారు. డేటా కేవలం తమ ప్రతిభా సామర్థ్యాలను మరింతగా పెంపొందిచుకోవడం కోసం మాత్రమే వినియోగిస్తున్నట్లుగా ఆయా కంపెనీలు చెబుతున్నాయని సిన్హా తెలిపారు.

తగ్గిన పప్పు ధాన్యాల సాగు విస్తీర్ణం

ఈ ఏడాది దేశవ్యాప్తంగా ఖరీఫ్‌లో పప్పు ధాన్యాల సాగు విస్తీర్ణం తగ్గినట్లుగా కేంద్ర సహాయ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ తెలిపారు. రాజ్యసభలో వి.విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాత పూర్వకంగా జవాబిస్తూ... 2016–17 ఖరీఫ్ సీజన్లో దేశవ్యాప్తంగా 143 లక్షల హెక్టార్లలో పప్పు ధాన్యాలు సాగైతే, 2017–18 ఖరీఫ్ సీజన్ ఆ విస్తీర్ణం 132 లక్షల హెక్టార్లకు తగ్గిపోయిందని తెలిపారు. గత ఖరీఫ్‌లో 9.42 మి. టన్నుల పప్పు ధాన్యాల ఉత్పత్తి నమోదు కాగా, ఈ ఏడాది ఖరీఫ్ సీజన్లో 8.71 మిలియన్ టన్నులకు తగ్గుతుందని అంచనా వేశామన్నారు.

చార్లీ-436 నౌక ప్రారంభం



ముత్తుకూరు: దేశవ్యాప్తంగా విస్తరించి ఉన్న 7,516 కిలోమీటర్ల సముద్ర తీర ప్రాంతంలో 134 ఇండియన్ కోస్టుగార్డు నౌకలు నిరంతరం గస్తీ నిర్వహిస్తూ రక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నాయని ఈస్ట్ కోస్టుగార్డు రీజియన్ ఐజీ రాజన్ బర్గోత్రా వెల్లడించారు. నెల్లూరు జిల్లా కృష్ణపట్నం పోర్టులో ఇండియన్ కోస్టుగార్డుకు చెందిన ‘చార్లీ–436’ అనే ఇంటర్ సెప్టార్ నౌకను ఏపీ ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ దినేష్‌కుమార్ శుక్రవారం రిమోట్ కంట్రోల్ ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా కోస్టుగార్డు ఐజీ మాట్లాడుతూ ఇండియన్ కోస్టుగార్డు పరిధిలో 62 విమానాలు, హెలికాప్టర్లు అహర్నిశలూ సముద్రంలో పహారా కాస్తున్నాయన్నారు.

నా గౌరవ మర్యాదలకు భంగం కలిగించారు

- లోక్‌సభ స్పీకర్‌కు ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి లేఖ
- సీఎం చంద్రబాబు తీరుపై ఫిర్యాదు



సాక్షి, న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు ఒక ప్రభుత్వ కార్యక్రమంలో వ్యవహరించిన తీరుతో తన గౌరవ మర్యాదలకు భంగం వాటిల్లిందంటూ వైఎస్సార్‌సీపీ ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి శుక్రవారం లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్‌కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఒక లేఖ అందజేశారు. ‘‘ఈ నెల 3వ తేదీన ‘జన్మభూమి–మన ఊరు’ పేరుతో వైఎస్సార్ జిల్లా పులివెందులలో ఏపీ ప్రభుత్వం ఒక కార్యక్రమాన్ని నిర్వహించింది. ఇది స్థానిక అంశాలను చర్చించేందుకు ఉద్దేశించిన ప్రభుత్వ కార్యక్రమం. ఇందులో సీఎం ప్రసంగించారు. నా వంతు వచ్చినప్పుడు నేను మాట్లాడుతూ.. సీఎం చేసిన పనులను గుర్తిస్తూనే మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చేసిన అభివృద్ధి పనులను సైతం ప్రస్తావించాను. వెంటనే ముఖ్యమంత్రి, జిల్లా కలెక్టర్, వేదికపై ఉన్న టీడీపీ నేతలు నా చేతుల్లో నుంచి మైకు లాక్కున్నారు. ఈ సంఘటనతో నేను దిగ్భ్రాంతికి లోనయ్యాను. నా గౌరవ మర్యాదలకు భంగం వాటిల్లింది. ఈ సంఘటనను మీరు తీవ్రంగా పరిగణించగలరు. మీ(స్పీకర్) ద్వారా నేను రాష్ట్ర ప్రభుత్వాన్ని కొన్ని ప్రశ్నలు అడగదలుచుకున్నా.. ప్రభుత్వ కార్యక్రమ వేదికపై 150 మంది టీడీపీ నేతలు ఎలా ఉంటారు? ప్రోటోకాల్ ఎక్కడ అమలు చేశారు? ప్రభుత్వ కార్యక్రమాన్ని పార్టీ కార్యక్రమంగా ఎలా నిర్వహిస్తారు? పులివెందుల అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీషీటర్‌గా ఉన్న ఆకుల విజయ్ అనే వ్యక్తి వేదికపై ఉన్నారు. నా చేతుల్లోనుంచి మైకు లాక్కున్న వారిలో ఆయన ఒకరు. ప్రజల చేత ఎన్నికైన ప్రతిపక్ష నేతలపై ప్రస్తుత ఏపీ ప్రభుత్వం రౌడీషీటర్లు, టీడీపీ నేతలతో ఎలా దాడి చేయిస్తోందో ఈ ఘటన తెలియపరుస్తోంది. నన్ను చుట్టుముట్టిన వారంతా ప్రోటోకాల్ పరిధిలో లేని టీడీపీ నేతలే. నన్ను ఇబ్బందిపెట్టి, అవమాన పరిచిన వారిపై కఠిన చర్యలు తీసుకోగలరు. ప్రభుత్వ కార్యక్రమాల వేదికలపై రాజకీయ పార్టీల నేతలెవరూ పాల్గొనకుండా ఆదేశించాలని కోరుతున్నా’’ అని వైఎస్ అవినాష్‌రెడ్డి తన ఫిర్యాదులో పేర్కొన్నారు.

యనమల డైరెక్షన్లోనే తుని రైలు దహనం

రాష్ట్ర బీసీ జేఏసీ నేతల ఆరోపణ

అమలాపురం టౌన్: తుని రైలు దహనం ఘటనకు మంత్రి యనమల రామకృష్ణుడే బాధ్యుడని రాష్ట్ర బీసీ జేఏసీ సమావేశం ఆరోపించింది. తుని ఘటన సమయంలో విధుల్లో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ కానిస్టేబుళ్లపై దౌర్జన్యాలు జరిగాయని, ఈ పరిణామాలన్నీ రాజ్యాంగ ఉల్లంఘన కిందకు వస్తాయని అభిప్రాయపడింది. రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడిన రాష్ట్రప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేసింది. తూర్పుగోదావరి జిల్లా అమలాపురంలోని శెట్టిబలిజ గ్రంథాలయంలో ఈ సమావేశం శుక్రవారం జరిగింది. రాష్ట్ర బీసీ జేఏసీ కన్వీనర్ కుడుపూడి సూర్యనారాయణరావు మాట్లాడుతూ తునిలో కాపు గర్జన సభ సమయంలో జరిగిన రైలు దహనం ఘటన యనమల డైరెక్షన్‌లోనే జరిగిందని, అది ఆయన పన్నిన కుట్రేనని ఆరోపించారు. ఈ రాజ్యాంగ ఉల్లంఘన పరిణామాలపై రాష్ట్రపతి, ప్రధాని, సుప్రీంకోర్టు, హైకోర్టులను ఆశ్రయించాలని నేతలు అభిప్రాయపడ్డారు. కాపుల్ని బీసీలుగా గుర్తిస్తూ ఇచ్చిన జీవోపై సుప్రీంకోర్టు, హైకోర్టుల్లో ప్రజాప్రయోజన వ్యాజ్యాలు వేసేందుకు సిద్ధమవుతున్నట్లు ప్రకటించారు. బీసీ నేత, వైఎస్సార్‌సీపీ పీఏసీ సభ్యుడు కుడుపూడి చిట్టబ్బాయి మాట్లాడుతూ అసెంబ్లీలో ప్రతిపక్షం లేని సమయంలో బీసీ కమిషన్ నివేదిక లేకుండా కాపుల్ని బీసీల్లో చేర్చే తీర్మానం చేయడం రాజ్యాంగ విరుద్ధమన్నారు.



రాష్ట్ర బీసీ జేఏసీ నేతల సమావేశం

ప్రయాణికులకు అసౌకర్యం కలగనీయం

‘సాక్షి’ కథనంపై ఆర్టీసీ వివరణ

సాక్షి, అమరావతి: రానున్న పండుగ సీజన్‌లో ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకుంటామని ఆర్టీసీ ప్రకటించింది. శుక్రవారం ‘సాక్షి’ ప్రధాన సంచికలో ‘జనం జేబులకు ఆర్టీసీ కత్తెర’ శీర్షికతో కథనం ప్రచురితమైన సంగతి తెలిసిందే. షెడ్యూల్ సర్వీసులు రద్దు చేసి స్పెషల్ సర్వీసులు నడపాలని ఆర్టీసీ నుంచి డిపోలకు ఎలాంటి ఆదేశాలు జారీ చేయలేదని చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ తరపున పీఆర్వో జె.గణపతిరావు శుక్రవారం వివరణ ఇచ్చారు. రెగ్యులర్ సర్వీసులు రద్దు చేసి స్పెషల్ బస్సులు నడిపితే బాధ్యులను గుర్తించి వారిపై తగు చర్యలు తీసుకుంటామని వివరించారు.

గొట్టిపాడులో మళ్లీ ఉద్రిక్తత

పెదగొట్టిపాడు(ప్రత్తిపాడు): గుంటూరు జిల్లా ప్రత్తిపాడు మండలంలోని గొట్టిపాడులో మళ్లీ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ నెల ఒకటిన నూతన సంవత్సరం వేడుకల్లో భాగంగా గ్రామంలోని ఇరువర్గాల మధ్య ఘర్షణ నెలకొనడం తెలిసిందే. ఈ వ్యవహారంలో ఇరువర్గాల మధ్య రాజీ కుదురుతుందని భావిస్తున్న తరుణంలో ఊహించని రీతిలో దళితవాడ మహిళలు శుక్రవారం రోడ్డెక్కి ధర్నాకు దిగారు. తమకు న్యాయసలహా ఇచ్చేందుకు వస్తున్న సీనియర్ న్యాయవాది, బీసీ ప్రజాసంఘాల నాయకుడు వై.కోటేశ్వరరావు(వైకే)ను ప్రత్తిపాడులో గురువారం అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ దళితవాడ మహిళలు శుక్రవారం మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో స్థానిక అంబేడ్కర్ విగ్రహం సమీపంలో ధర్నా చేపట్టారు. వైకేను వెంటనే విడుదల చేయాలని, దళితులపై దాడిచేసిన నిందితుల్ని అరెస్టు చేయాలని, ఇచ్చిన హామీని కలెక్టర్ నిలబెట్టుకోవాలని, తమ ఊరిలో అడుగుపెట్టనన్న ఎమ్మెల్యే రావెల దిగిరావాలంటూ నినాదాలు చేశారు. నాలుగు గంటలకుపైగా మహిళల ధర్నా సాగింది. ధర్నాను విరమింపజేసేందుకు చేబ్రోలు సీఐ జి.రవికుమార్ ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. దీంతో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గుంటూరు వెస్ట్ డీఎస్పీ సరిత గొట్టిపాడుకు చేరుకుని దళిత మహిళలతో మాట్లాడారు. తమకు అక్షరజ్ఞానం లేదని, తమపై అసలు ఏం కేసులు పెట్టారో తెలియాలంటే న్యాయవాది వైకేను పిలిపించాలని కోరారు. శాంతిభద్రతలకు విఘాతంగానీ తలెత్తదని హామీ ఇస్తే వైకేను ఇక్కడకు పిలిపిస్తామని డీఎస్పీ చెప్పారు. ఇందుకు మహిళలంతా అంగీకరించడంతో వైకేను పిలిపించారు. స్థానిక ప్రాథమిక పాఠశాల ఆవరణలో దళితులతో వైకే మాట్లాడారు. డీఎస్పీ సరిత, ప్రత్తిపాడు ఎస్ఐ భార్గవ్ ఎఫ్ఆర్‌లో నమోదు చేసిన సెక్షన్ల వివరాలను ఆయనకు తెలిపారు. సంఘపెద్దలు, అంబేడ్కర్ యువజన సంఘ నాయకులు, మహిళలతో వైకే సుదీర్ఘంగా చర్చించారు. ఎఫ్ఐఆర్ కాపీలు వచ్చాక పూర్తి వివరాలు తెలియజేస్తానని దళిత మహిళలకు ఆయన చెప్పారు.



దళితవాడ ప్రజలతో మాట్లాడుతున్న అడ్వకేట్ వైకే, డీఎస్పీ సరిత తదితరులు

రాజధాని రైతులకు ఊరట

▶ మొదటి పేజీ తరువాయి

ఆదేశించింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ ఎ.రాజశేఖరరెడ్డి మధ్యంతర ఉత్తర్వులు జారీచేశారు. భూసేకరణ విషయంలో అధికారులు చట్టవిరుద్ధంగా వ్యవహరించారన్న ఆరోపణలొచ్చిన నేపథ్యంలో న్యాయమూర్తి ఈ ఉత్తర్వులిచ్చారు. ఇదేరీతిలో మరికొందరు రైతుల విషయంలో గతంలో జారీచేసిన ఉత్తర్వులను న్యాయమూర్తి తాజాగా పిటిషన్లు దాఖలు చేసిన రైతులకూ వర్తింపచేశారు. భూసేకరణ ప్రక్రియలో భాగంగా పరిహారం చెల్లింపుపై విచారణ జరిపేందుకోసం అధికారులు జారీచేసిన నోటీసులను సవాలు చేస్తూ మంగళగిరి మండల పరిధిలోని పలు గ్రామాల రైతులు పెద్దసంఖ్యలో హైకోర్టును ఆశ్రయించారు. ఈ వ్యాజ్యాలపై న్యాయమూర్తి శుక్రవారం విచారణ జరిపారు. పిటిషనర్ల తరపు న్యాయవాది పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ.. ఇష్టారాజ్యంగా అధికారులు భూములు తీసుకుంటున్నారని తెలిపారు. 2013 భూసేకరణ చట్ట నిబంధనలను ఎక్కడా అమలు చేయట్లేదన్నారు. సామాజిక ప్రభావ అధ్యయనాన్ని కూడా నిర్వహించట్లేదన్నారు. పలు పంటలు పండే భూములను మెట్టభూములుగా పేర్కొంటూ అన్యాయం చేస్తున్నారని నివేదించారు. ఈ విషయంలో రైతుల అభ్యంతరాలను కనీస స్థాయిలో కూడా పట్టించుకోవట్లేదన్నారు. వాదనలు విన్న న్యాయమూర్తి.. పరిహారం చెల్లింపునకు సంబంధించి ఎటువంటి ఉత్తర్వులు విడుదల చేయవద్దని సీఆర్‌డీఏ అధికారులను ఆదేశించారు. ఈ మొత్తం వ్యవహారంలో పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి, సీఆర్‌డీఏ అధికారులకు న్యాయమూర్తి స్పష్టం చేశారు.

రేపు సైనిక పాఠశాల ప్రవేశ పరీక్ష

కలికిరి: అఖిల భారత సైనిక పాఠశాల ప్రవేశ పరీక్ష ఆదివారం జరుగుతుందని కలికిరి సైనిక పాఠశాల ప్రధాన అధ్యాపకులు కెప్టెన్ సైమన్ జేవియర్ తెలిపారు. కలికిరి, అనంతపురం, కడప, కర్నూలు, తిరుపతి, నెల్లూరు, ఒంగోలు కేంద్రాల్లో ప్రవేశ పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన పేర్కొన్నారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు హాల్‌టికెట్, నీలి, నలుపు రంగు బాల్ పాయింట్ పెన్‌లు, ఏదేని ఒక గుర్తింపు కార్డు తప్పనిసరిగా తీసుకుని, పరీక్షా కేంద్రానికి కనీసం 30 నిముషాల ముందుగా చేరుకోవాలని సూచించారు. 6, 9 తరగతులకు ఉదయం 10 గంటల నుంచి పరీక్ష ప్రారంభమవుతుందన్నారు.

18, 19 తేదీల్లో ధర్నాలు: ఎన్‌ఎంయూ

సాక్షి, అమరావతి/ బస్‌స్టేషన్ (విజయవాడ తూర్పు): ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 18, 19 తేదీల్లో ఎరుపు బ్యాడ్జిలతో నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనియన్ (ఎన్‌ఎంయూ) రాష్ట్ర కమిటీ తీర్మానం చేసింది. విజయవాడలోని యూనియన్ రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం 13 జిల్లాల జోనల్, రీజనల్ నాయకులతో సమీక్ష సమావేశం జరిగింది. కార్యక్రమంలో నేతలు మాట్లాడుతూ.. 38 సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని యాజమాన్యానికి అందించామన్నారు. వీటిని పరిష్కరించకపోతే సమ్మెకు దిగుతామన్నారు.

యువత క్రీడల్లోనూ రాణించాలి

- వాలీబాల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎ.రమణారావు
- విజ్ఞాన్ మహోత్సవ్–2018 ప్రారంభం



చేబ్రోలు (పొన్నూరు): యువత చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని వాలీబాల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు అరికపూడి రమణారావు సూచించారు. గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్ వర్సిటీలో విజ్ఞాన్ మహోత్సవ్–2018 శుక్రవారం ప్రారంభమైంది. దేశవ్యాప్తంగా సుమారు 2 వేల మందికి పైగా విద్యార్థులు తరలివచ్చారు. మహోత్సవ్‌లో భాగంగా వివిధ క్రీడాంశాలపై పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా రమణారావు మాట్లాడుతూ.. బీపీ, మధుమేహం వంటి రోగాలు యుక్తవయసులోనే వస్తుండడం ఆందోళన కలిగిస్తోందన్నారు. విజయవాడ ఆదాయపన్ను శాఖ ప్రధాన కమిషనర్ ఎం.భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ క్రీడల ద్వారా ఒత్తిళ్లు, మానసిక ఆందోళన దూరమవుతాయని తెలిపారు. విజ్ఞాన్ విద్యాసంస్థల అధినేత లావు రత్తయ్య మాట్లాడుతూ దేశంలో 25 శాతం మంది యువత మధుమేహ వ్యాధితో బాధపడుతున్నట్లు అధ్యయనాలు స్పష్టం చేస్తుండడం దురదృష్టకరమన్నారు. ఆరోగ్య సమస్యల పరిష్కారానికి ఏకైక మార్గం క్రీడలేనని స్పష్టం చేశారు. కార్యక్రమంలో వర్సిటీ వైస్ చైర్మన్ శ్రీకృష్ణదేవరాయలు, వీసీ ఎంవైఎస్ ప్రసాద్, కన్వీనర్ విధు కాంప్రుత్ తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమల అభివృద్ధికి ఐఓపీ తోడ్పాటు

మంత్రి అమరనాథరెడ్డి

నారాయణవనం: యువ ఇంజనీర్లు పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి ఇండస్ట్రీ అకడెమియా పార్ట్‌నర్‌షిప్ (ఐవోపీ) తోడ్పాటునిస్తుందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి అమరనాథరెడ్డి చెప్పారు. చిత్తూరు జిల్లాలోని సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో 30 ప్రముఖ పరిశ్రమలతో అనుసంధానం చేసుకుని శాస్త్రీయ విద్యను అందించడానికి ఉద్దేశించిన ఐవోపీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వృత్తి విద్యా కోర్సుల్లో నైపుణ్యం సాధించడానికి పారిశ్రామిక పరిజ్ఞానం అవసరమన్నారు. కళాశాల చైర్మన్ డాక్టర్ అశోకరాజు మాట్లాడుతూ 50 కంపెనీలతో కళాశాలను భాగస్వామ్యం చేసి విద్యార్థుల భవిష్యత్తుకు మంచి ప్లాట్‌ఫాం ఏర్పాటు చేస్తామని చెప్పారు. సిద్ధార్థ కళాశాలకు అనుబంధంగా త్వరలో స్కిల్ యూనివర్సిటీని ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రెసిడెంట్ ఎంకే ఘోష్, సత్యవేడు ఎమ్మెల్యే తలారి ఆదిత్య, 30 కంపెనీల ప్రతినిధులు, కళాశాల ప్రిన్సిపాళ్లు డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి, సంగమేశ్వరరాజు పాల్గొన్నారు.



ఐఓపీ లోగోను ఆవిష్కరిస్తున్న మంత్రి అమరనాథరెడ్డి తదితరులు

కారు, హెరిటేజ్ కంటైనర్ ఢీ

ముగ్గురు యువకుల మృతి ● చిత్తూరు జిల్లాలో విషాదం

చంద్రగిరి: హెరిటేజ్ కంటైనర్‌ను కారు ఢీకొన్న ఘటనలో అందులో పయనిస్తున్న ముగ్గురు స్నేహితులు దుర్మరణం పాలయ్యారు. చిత్తూరు జిల్లాలోని చంద్రగిరి మండలం ఐతేపల్లె సమీపంలోని పూతలపట్టు–నాయుడుపేట జాతీయ రహదారిపై శుక్రవారం ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. దీంతో మూడు కుటుంబాల్లో విషాదం అలుముకుంది. పోలీసుల కథనం మేరకు.. చిత్తూరు జిల్లా ఐరాల మండలం ఇరువారంపల్లె గ్రామానికి చెందిన రవి(30), గిరి(28), వినోద్(25)లు స్నేహితులు. మిలిటరీలో పనిచేస్తున్న రవి తన వారిని చూద్దామని గురువారం రాత్రి సెలవుపై స్వగ్రామానికి వచ్చాడు. తిరుపతిలోని ఓ ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీలో పనిచేస్తున్న గిరి రెండు నెలలక్రితం శాంత్రో వాహనం కొన్నాడు. గిరి తండ్రి పరదేశికి ఆరోగ్యం బాగాలేకపోవడంతో తిరుపతిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆయన్ను చూడటానికి శుక్రవారం ఉదయం ముగ్గురు స్నేహితులు కారులో తిరుపతికి వెళ్లారు. పరదేశిని పరామర్శించిన అనంతరం వారు తిరుపతిలోని మిలటరీ క్యాంటీన్‌కు వెళ్లి తమకు కావాల్సిన వస్తువులు కొనుక్కొని స్వగ్రామానికి తిరుగు పయనమయ్యారు. అయితే ఐతేపల్లి సమీపంలోని మలుపు వద్ద కారు నడుపుతున్న గిరి ముందు వెళుతున్న వాహనాన్ని అధిగమించేందుకు ప్రయత్నించాడు. ఈ క్రమంలో ఎదురుగా వస్తున్న హెరిటేజ్ కంటైనర్ ఢీకొంది. ఈ ప్రమాదంలో కారు నుజ్జునుజ్జయింది. ముగ్గురూ అక్కడికక్కడే మృతి చెందారు. మృతదేహాలు కారులో ఇరుక్కుపోవడంతో పోలీసులు జేసీబీ సాయంతో అతికష్టం మీద వెలికితీశారు. మృతుల కుటుంబ సభ్యులు, గ్రామస్తులు శోకసంద్రంలో మునిగిపోయారు. మృతుల్లో రవికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు. అలాగే గిరికి కూడా వివాహమైంది. ఐరాలలో వంటమాస్టర్‌గా పనిచేస్తున్న వినోద్‌కు ఇంకా పెళ్లి కాలేదు.



ఘటనా స్థలం నుంచి కారును తొలగిస్తున్న దృశ్యం

ప్రభుత్వ సభలకు వెళ్లకుంటే టీసీలిస్తాం

మదనపల్లెలో కాలేజీ యాజమాన్యం ఆదేశం.. విద్యార్థుల ఆందోళన



కాలేజీ బయట ధర్నా చేస్తున్న విద్యార్థులు

మదనపల్లె టౌన్: ప్రభుత్వం నిర్వహించే సభలకు వెళ్లకపోతే టీసీలు ఇస్తామని కాలేజీ ఏవో, ప్రిన్సిపాల్ శుక్రవారం ఆదేశాలు జారీ చేయడంతో విద్యార్థులు ఆందోళనకు దిగారు. కాలేజీ గేట్లకు తాళం వేసి అక్కడే బైఠాయించారు. చిత్తూరు జిల్లా మదనపల్లెలో ఈ ఘటన చోటుచేసుకుంది. పట్టణంలో గురువారం నిర్వహించిన జన్మభూమి సభకు బీటీ కళాశాల విద్యార్థులను యాజమాన్యం తరలించింది. వారు పాలకుల ప్రసంగాన్ని వినలేక కళాశాలకు తిరిగి వచ్చేశారు. కానీ, కాలేజీ సెక్యూరిటీ వారిని లోపలకు అనుమతించకపోవడంతో విద్యార్థులు అక్కడే రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. అనంతరం, శుక్రవారం కళాశాలకు హాజరైన విద్యార్థులకు యజమాన్యం నుంచి చేదు అనుభవం ఎదురైంది. ఇక మీదట ప్రభుత్వం నిర్వహించే అన్ని కార్యక్రమాలకు వెళ్లాల్సిందేనని ఆదేశించింది. అలా చేయని పక్షంలో టీసీలు ఇస్తామని యాజమాన్యంతోపాటు ఏవో, ఎస్ఎఫ్‌సీ ప్రిన్సిపాల్ బెదిరించారు. దీంతో విద్యార్థులు తరగతులను బహిష్కరించి కళాశాల గేట్లకు తాళం వేసి ధర్నాకు దిగారు. రాజకీయ పార్టీల సభలకు విద్యార్థులు ఎందుకు వెళ్లాలని విద్యార్థి సంఘాల నేతలు మండిపడ్డారు. ఏవో, ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

‘జన్మభూమి’లో మోదీ ఫొటో ఉండాలి!



మోదీ ఫొటో విషయంలో ఎమ్మెల్యే మోదుగులతో వాగ్వాదానికి దిగిన బీజేపీ నేతలు

గుంటూరు మెడికల్: జన్మభూమి–మాఊరు కార్యక్రమంలో ప్రధాని మోదీ ఫొటో ఉండాలని పట్టుబట్టటం శుక్రవారం గుంటూరు 45వ డివిజన్ వల్లూరివారితోట జన్మభూమి కార్యక్రమంలో టీడీపీ–బీజేపీ నేతల మధ్య వివాదానికి దారి తీసింది. కేంద్రం ఇచ్చిన నిధులతో రాష్ట్రంలో పలు పథకాలు చేపడుతూ అధికారికంగా నిర్వహించే జన్మభూమి ఫ్లెక్సీలపై ప్రధాని మోదీ ఫొటోలను ఎందుకు ముద్రించరని బీజేపీ నేతలు నిలదీశారు. గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే మోదుగుల వేణుగోపాలరెడ్డి సభలో ప్రసంగిస్తుండగా బీజేపీ నగర నేతలు వేదికపైకి చేరుకుని తమకు ప్రాధాన్యం ఇవ్వడం లేదని, కార్యక్రమం గురించి సమాచారం కూడా ఇవ్వలేదని నిలదీశారు. అదే సమయంలో ఎమ్మెల్యేతోపాటు వేదికపై ఉన్న టీడీపీ నేత ఒకరు ఏపీకి ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించిన కేంద్రం నేటివరకు ఆ హామీని అమలు చేయలేదని విమర్శించటంతో ఉద్రిక్తత నెలకొంది.

ప్రధాని ఫొటో అవసరం లేదు: పరకాల

సాక్షి, అమరావతి: ‘జన్మభూమి–మా ఊరు’ సభల్లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఫొటో పెట్టాల్సిన అవసరం లేదని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పరకాల ప్రభాకర్ స్పష్టం చేశారు. జన్మభూమి కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిందని చెప్పారు. శుక్రవారమిక్కడ ఆయన మీడియాతో మాట్లాడారు. మోదీ ఫొటో పెట్టలేదని బీజేపీ గొడవ చేయాల్సిన అవసరం లేదన్నారు.

ఎస్టీల్లో చేర్చమంటే ఇదా బహుమానం?

సీఎం వ్యాఖ్యలపై మోపిదేవి మండిపాటు



పెదవాల్తేరు (విశాఖ తూర్పు): మత్స్యకారులపై ముఖ్యమంత్రి చంద్రబాబు నోరు పారేసుకోవడం సరికాదని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మాజీ మంత్రి మోపిదేవి వెంకటరమణ పేర్కొన్నారు. విశాఖలో మత్స్యకారులపై ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఆయన శుక్రవారం ‘సాక్షి’తో మాట్లాడుతూ మత్స్యకారులను ఎస్టీల్లో చేర్చాలంటూ విశాఖలో గత పది రోజులుగా మత్స్యకారులు నిరాహార దీక్షలు చేస్తున్నా ప్రభుత్వం ఎందుకు స్పందించడంలేదని ప్రశ్నించారు. పలు రాష్ట్రాల్లో మత్స్యకారులను ఎస్సీ, ఎస్టీలుగా పరిగణిస్తున్నారని గుర్తు చేశారు. పోర్టు అతిథిగృహంలో సీఎంను కలవడానికి వెళ్లిన మత్స్యకారులను వారి తాట తీస్తానంటూ చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. అకారణంగా మత్స్యకారులపై ఆగ్రహం వ్యక్తం చేయడమేంటని ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ రానున్న ఎన్నికల్లో భారీ మూల్యం చెల్లించాల్సి ఉంటుందని హెచ్చరించారు. శనివారం తాను విశాఖ వచ్చి జీవీఎంసీ గాంధీపార్కులో మత్స్యకారులు నిర్వహిస్తున్న 11వ రోజు నిరాహారదీక్షా శిబిరంలో పాల్గొని వారికి సంఘీభావం తెలుపుతానన్నారు.

ప్రధానికి టీడీపీ ఎంపీల వినతిపత్రం

సాక్షి, న్యూఢిల్లీ: విభజన చట్టంలో పేర్కొన్న హామీలతో పాటు అప్పటి ప్రధాని ఇచ్చిన వాగ్దానాల అమలుకు చర్యలు తీసుకోవాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని టీడీపీ ఎంపీలు కోరారు. శుక్రవారం ఢిల్లీలోని ప్రధాన మంత్రి కార్యాలయంలో మోదీని కలసి వినతిపత్రం అందించారు. ప్రధానిని కలిసిన వారిలో కేంద్ర మంత్రులు అశోక్‌గజపతి రాజు, సుజనా చౌదరి, టీడీపీ లోక్‌సభాపక్ష నేత తోట నర్సింహులు తదితరులున్నారు.

ఫలించిన గిరిజన మహిళల పోరాటం

అత్యాచార కేసులో విచారణకు స్పెషల్ పీపీ నియామకం

సాక్షి, హైదరాబాద్: తమపై అత్యాచారం చేసిన గ్రేహౌండ్స్ పోలీసులపై నమోదైన కేసులో విచారణ నిమిత్తం స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ నియామకం కోసం విశాఖపట్నం జిల్లా, వాకపల్లికి చెందిన గిరిజన మహిళల న్యాయ పోరాటం ఫలించింది. వారి అభ్యర్థనపట్ల ఉమ్మడి హైకోర్టు సానుకూలంగా స్పందించింది. గ్రేహౌండ్స్ పోలీసులపై నమోదైన కేసు విషయంలో విచారణ జరుపుతున్న విశాఖపట్నం 11వ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు, ఎస్సీ ఎస్టీ కేసుల ప్రత్యేక న్యాయస్థానంలో స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పల్లా త్రినాథరావును నియమించాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. వారం రోజుల్లో ఈ ప్రక్రియను పూర్తిచేయాలని సూచించింది. త్రినాథరావుపై కేసు పెండింగ్‌లో ఉన్నందున అతన్ని స్పెషల్ పీపీగా నియమించరాదంటూ డీఆర్‌వో దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టేసింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ ఎం.సీతారామమూర్తి శుక్రవారం ఉత్తర్వులు జారీచేశారు. కేసులున్న ప్రభుత్వాధికారులు విధులు నిర్వర్తించడం లేదా? అలాంటప్పుడు కేసున్నంత మాత్రాన త్రినాథరావును స్పెషల్ పీపీగా నియమించకూడదా? అంటూ న్యాయమూర్తి ప్రశ్నించారు.

అశ్వమేధ గాయత్రి యాగం ప్రారంభం



మంగళ కలశ శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు

మంగళగిరిటౌన్: లోక కల్యాణార్థం తలపెట్టిన అశ్వమేధ గాయత్రి యాగం గుంటూరు జిల్లా చినకాకానిలోని ఎన్నారై మెడికల్ కాలేజీ ప్రాంగణంలో శుక్రవారం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. దేశ, విదేశాలకు చెందిన వేలాది మంది భక్తులు ఇందులో పాల్గొన్నారు. యాగంలో కీలకమైన కలశాల యాత్ర కనులపండువగా సాగింది. మంగళగిరిలోని ప్రసిద్ధ లక్ష్మీనరసింహస్వామి ఆలయం నుంచి 11 వేల కలశాలతో భక్తులు సుమారు 3 కిలోమీటర్ల మేర యాత్ర నిర్వహించారు. వేలాది మంది మహిళలు కలశాలను తలపై పెట్టుకొని గాయత్రీ జపం చేస్తూ భక్తి పారవశ్యంలో మునిగితేలారు. విదేశీయులు సైతం పెద్ద ఎత్తున యాత్రలో పాల్గొన్నారు. గాయత్రీ పరివార్ హరిద్వార్ పురోహితులు యాగం ప్రాంగణానికి చేరుకున్న కలశాలకు పూజలు నిర్వహించారు. మంత్రి శిద్దా రాఘవరావు సతీమణి లక్ష్మీ పద్మావతి కలశాలకు హారతిచ్చారు. కాగా, ఈనెల 8 వరకు జరగనున్న అశ్వమేధ యాగం శనివారం ఉదయం 7 గంటలకే ప్రారంభం అవుతుందని గాయత్రి పరివార్ హరిద్వార్ ప్రతినిధులు తెలిపారు.

జన్మభూమిలో పోలీస్ నిర్బంధం!

- గ్రామసభల్లో పదేపదే అవే అర్జీలు
- సమస్యలపై ఎలుగెత్తితే గెంటివేత



టీడీపీ నేతల మధ్య తోపులాట జరుగుతున్న దృశ్యం. మధ్యలో ఉన్నబొడ్డు భాస్కర రామారావు



తుందుర్రు ఉద్యమకారిణి ఆరేటిసత్యవతిని ఈడ్చుకెళ్తున్న పోలీసులు

సాక్షి, నెట్‌వర్క్/అమరావతి: జన్మభూమి–మాఊరు కార్యక్రమం సందర్భంగా మీ ఊరికే వచ్చి మీరు చెప్పే సమస్యలు విని పరిష్కరిస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం.. అదంతా ఊరికే చెప్పాం చెప్పేది వినేసి వెళ్లిపోండి అన్నట్లుగా వ్యవహరిస్తోంది. కోట్ల రూపాయల ఖర్చుతో ఆర్భాటంగా ప్రచారం చేసుకుంటూ ప్రశ్నించిన వారిపై పోలీస్ నిర్బంధాన్ని ప్రయోగిస్తోంది. జన్మభూమి సభలో అధికార పార్టీ ఎమ్మెల్యే, ఎంపీపీ లేదంటే టీడీపీ నేతల ప్రసంగాలను మౌనంగా వినడం తప్ప జనం సమస్యలు ప్రస్తావిస్తే పోలీసు జులుం ఆరంభమవుతోంది. రాష్ట్రంలోని ప్రతి మండలంలో జన్మభూమి కార్యక్రమంలో ఇదే తంతు కొనసాగుతోంది.

- పశ్చిమ గోదావరి జిల్లా మొగల్తూరులో మంత్రి లోకేష్ సభ సందర్భంగా పోలీసులను భారీగా మోహరించారు. ఆరేటి సత్యవతి నేతృత్వంలో అక్కడకు చేరుకున్న తుందుర్రు ఆక్వాపార్క్ వ్యతిరేక పోరాట కమిటీ ఉద్యమకారులను బలవంతంగా అక్కడి నుంచి తరలించారు.
- కృష్ణా జిల్లా కైకలూరు మండలం ఆటపాకలో జరిగిన గ్రామసభలో పేద మహిళలు అర్జీలు ఇవ్వటానికి ముందుకొస్తే మంత్రి కామినేని శ్రీనివాస్ అనుచరుడు వారిని వారిస్తూ లాక్కున్నాడు. ఓ మహిళ తనకు డ్వాక్రా రుణం మాఫీ కాలేదని పదేపదే వాపోయినా పట్టించుకోలేదు.
- అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం కంబదూరు మండలం పాళ్యూరు గ్రామసభలో గత జన్మభూమిలో ఇచ్చిన వినతులను వెంటనే పరిష్కరించాలని అధికారులు, ప్రజాప్రతినిధులకు పూలు అందజేసి స్థానికులు నిరసన తెలపడంతో పోలీసులు వారిని సభ నుంచి గెంటేశారు. రుణమాఫీ, ఇన్‌పుట్ సబ్సిడీ, డ్వాక్రా రుణాలపై శాసనమండలి చీఫ్ విప్ పయ్యావుల కేశవ్‌ను జన్మభూమి సభలో రైతులు, గ్రామస్తులు నిలదీశారు.
- కర్నూలు జిల్లా సి.బెళగల్ మండలం పోలకల్ సభలో టీడీపీలో రెండు వర్గాలు ఆధిపత్యం కోసం పోటీ పడ్డాయి.
- వైఎస్సార్ జిల్లా తొండూరు మండలం ఇనగలూరు జన్మభూమి సభలో అధికార పార్టీ మాజీ ఎమ్మెల్సీ సతీష్‌కుమార్‌రెడ్డితో మరో జడ్పీటీసీ సభ్యులు వేదిక ఎక్కి టీడీపీ అనుకూల ప్రసంగాలు చేయటంతో గ్రామస్తులు నిలదీశారు.
- తూర్పు గోదావరి జిల్లా పెదపూడి మండలం పెద్దాడ జన్మభూమి సభలో అనపర్తి టీడీపీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, అదే పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్సీ బొడ్డు భాస్కరరామారావుల మధ్య మాటామాటా పెరగడంతో అనుచరుల మధ్య తోపులాటకు దారితీసింది.
- జన్మభూమి సందర్భంగా విశాఖ జిల్లా పాడేరు మండలం సలుగు దేవపురం పంచాయతీలోని 30 గ్రామాల ప్రజలు సమస్యలను పరిష్కరించనందుకు నిరసనగా గ్రామసభను బహిష్కరించి బైఠాయించారు. అరకు మండలం సిరగంలో తాగునీటి సమస్యను తీర్చలేదని మహిళలు ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేశారు. పెందుర్తి మండలం 70వ వార్డు గ్రామసభలో భూ సమస్యపై నిలదీసినందుకు ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి వైఎస్సార్‌సీపీ నేతలను మరోసారి దుర్భాషలాడారు. ఎమ్మెల్యే కుమారుడు అప్పలనాయుడు ‘సాక్షి’ విలేకరిపై విరుచుకుపడి దురుసుగా ప్రవర్తించారు.
- సంక్రాంతి కానుకల్లో బెల్లాన్ని అనకాపల్లి నుంచి కాకుండా గుజరాత్ నుంచి కొనుగోలు చేయడమేమిటని యలమంచిలి మండలం తిమ్మాపురంలో గ్రామస్తులు నిలదీశారు. నక్కపల్లి మండలం చీడికాడలో రోడ్డు నిర్మిస్తామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే అనిత పత్తా లేరని జన్మభూమిలో అధికారులను గంటసేపు అడ్డుకున్నారు.
- కొత్త రేషన్‌కార్డు మంజూరు చేస్తున్నట్టు చెప్పటంతో ఆశగా జన్మభూమి కార్యక్రమానికి వచ్చిన చిత్తూరు జిల్లా చినతయ్యూరుకు చెందిన నరసింహులు అనే వ్యక్తికి నిరాశ ఎదురవటంతో పురుగుల మందు తాగేందుకు ప్రయత్నించగా అక్కడ ఉన్నవారు అడ్డుకున్నారు.

ఎమ్మెల్యేపై దాడియత్నం



రక్షణనిధితో టీడీపీ నేతలు వాగ్వాదానికి దిగడంతో అడ్డుగా నిలిచిన పోలీసు

తిరువూరు: కృష్ణాజిల్లా తిరువూరులో శుక్రవారం జరిగిన జన్మభూమి గ్రామసభలో ఎమ్మెల్యే రక్షణనిధిపై టీడీపీ నాయకులు అనుచితంగా ప్రవర్తించడం ఉద్రిక్తతకు దారి తీసింది. నగరపంచాయతీ కార్యాలయ ఆవరణలో జరిగిన గ్రామసభలో పలు సమస్యలపై ఎమ్మెల్యే అధికారుల్ని ప్రశ్నిస్తుండగా ‘దేశం’ కార్యకర్తలు అడుగడుగునా అడ్డ తగిలారు. ప్రసంగం ముగించుకుని ఎమ్మెల్యే వెళ్లిపోతుండగా, వేదికపై ఉన్న మాజీ ఎమ్మెల్యే స్వామిదాసు, జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ సుధారాణి ఎమ్మెల్యే రక్షణనిధిని ఉద్దేశించి అనుచితంగా మాట్లాడారు.

తోలుతీస్తా.. ఖబడ్దార్!

ఎన్నికల హామీని నెరవేర్చాలన్న మత్స్యకారులకు సీఎం బెదిరింపులు



సాక్షి, విశాఖపట్నం/ సాక్షి, అమరావతి: ‘నేను సీఎంగా ఉండగా ఏ కులం వాళ్లూ రోడ్డెక్కే అవకాశం ఇవ్వలేదు. మీ ధర్నాలు, దీక్షలకు భయపడను. రాజకీయాలు చేస్తే సహించను. వెంటనే టెంట్లు ఎత్తేయండి. లేదంటే తోలుతీస్తా.. ఖబడ్దార్!’ అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు మత్స్యకారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమను ఎస్టీల్లో చేరుస్తామంటూ ఇచ్చిన హామీని నెరవేర్చాలని కోరిన మత్స్యకారులపై సీఎం విరుచుకుపడ్డారు. దీక్షలు విరమించకపోతే రోడ్లు కూడా వేయనంటూ సాక్షాత్తూ ముఖ్యమంత్రే బెదిరింపులకు దిగడంతో మత్స్యకారులు షాక్‌కు గురయ్యారు. ‘జన్మభూమి–మాఊరు’ కార్యక్రమంలో పాల్గొనేందుకు విశాఖ వచ్చిన సీఎం చంద్రబాబు.. శుక్రవారం విశాఖ హార్బర్ పార్కులో బస చేశారు. ఈ సందర్భంగా జీవీఎంసీ ఎదుట కొన్నాళ్లుగా దీక్షలు చేస్తున్న మత్స్యకారులను టీడీపీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేశ్‌కుమార్(మత్స్యకారుడు) సీఎం వద్దకు తీసుకెళ్లారు. అయితే మత్స్యకారులను చూసిన చంద్రబాబు ఒక్కసారిగా తీవ్ర పదజాలంతో విరుచుకుపడ్డారు. ఏం.. తమాషా చేస్తున్నారా? మీ బెదిరింపులకు భయపడను అంటూ ఫైర్ అయ్యారు. వెంటనే దీక్షలు విరమించకపోతే మత్స్యకార ప్రాంతాల్లో రోడ్లు కూడా వేయను.. మీకు దిక్కున్న చోట చెప్పుకోండంటూ బెదిరించారు. ఇప్పుడే మీ ఎమ్మెల్యే(వాసుపల్లి)కు గట్టిగా అయ్యిందంటూ రుసరుసలాడారు. సీఎం తీరుతో షాక్ తిన్న మత్స్యకారులు.. ఎస్టీల్లో చేరుస్తానని ఎన్నికలప్పుడు హామీ ఇచ్చారు కదా? అని ప్రశ్నించగా.. సీఎం స్పందిస్తూ ఎప్పుడేమి చేయాలో తనకు తెలుసంటూ ముందుకు కదిలారు. దీంతో వినతిపత్రం ఇచ్చేందుకు మత్స్యకారులు ప్రయత్నించగా.. సీఎం చంద్రబాబు తీసుకోకుండా కారెక్కి జన్మభూమి కార్యక్రమానికి వెళ్లిపోయారు. ఆ వెంటనే ఎమ్మెల్యే వాసుపల్లికి సీఎం ఫోన్ చేసి.. మత్స్యకారుల దీక్షలను ఎత్తివేయించిన తర్వాతే తనకు కనిపించాలంటూ ఆదేశించారు. దీంతో ఎమ్మెల్యే వాసుపల్లి బిక్కమొఖం వేసి మత్స్యకారులను అక్కడ్నుంచి పంపించేశారు. సీఎంను కలిసిన వారిలో మత్స్యకార నాయకులు బి.నీలకంఠం, కె.తాతారావు, టి.శంకర్, శాంతారావు, ఏపీ మెకనైజ్డ్ బోట్ ఆపరేటర్ల సంఘం అధ్యక్షుడు అప్పారావు, వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం నగర అధ్యక్షురాలు గరికిన గౌరి తదితరులున్నారు.

ఏడాదిన్నరలో 19.50 లక్షల ఇళ్లు

రాష్ట్రంలో రానున్న ఏడాదిన్నర కాలంలో 19.50 లక్షల ఇళ్లు నిర్మించనున్నట్టు సీఎం చంద్రబాబు వెల్లడించారు. విశాఖ జిల్లా నర్సీపట్నం మండలం ధర్మసాగరంలో జరిగిన ‘జన్మభూమి’ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. అలాగే ఇప్పటివరకూ 7,78,422 ఫిర్యాదులు పెండింగ్‌లో ఉన్నాయని, దరఖాస్తుల పరిష్కారంపై ప్రజల్లో అసంతృప్తి నెలకొందని సీఎం చంద్రబాబు చెప్పారు. విశాఖ నుంచి జన్మభూమి నోడల్ అధికారులు, జిల్లా కలెక్టర్లు, ప్రజాప్రతినిధులతో ఆయన టెలికాన్ఫరెన్స్‌లో మాట్లాడారు.

జన్మభూమా? జాదూభూమా?

ధ్వజమెత్తిన ఆళ్ల రామకృష్ణారెడ్డి



సాక్షి, హైదరాబాద్: తప్పుడు వాగ్దానాలతో ప్రజలను మోసగించేందుకే చంద్రబాబు మరోసారి ప్రయత్నిస్తున్నారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే) అన్నారు. ఆయన చేపట్టిన జన్మభూమిని జాదూభూమిగా అభివర్ణించారు. తమ నేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాదయాత్రలో ప్రభుత్వంపై వెల్లువెత్తుతున్న వ్యతిరేకతను పక్కదారి పట్టించేందుకే చంద్రబాబు జన్మభూమి–మాఊరు చేపట్టారని తెలిపారు. హైదరాబాద్ లోటస్‌పాండ్‌లోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జన్మభూమిలో చంద్రబాబు ఇస్తున్న వాగ్దానాలపై మండిపడ్డారు. రేషన్‌కార్డులు, పెన్షన్లు, ఇళ్లతో సహా తమకు ఏ సంక్షేమ పథకాలు అందడం లేదంటూ జన్మభూమిలో ప్రజలు తిరగబడుతున్నారని చెప్పారు.

వైఎస్సార్‌ను చూసి నేర్చుకో బాబూ!

దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి ఏనాడూ బూటకపు వాగ్దానాలతో ప్రజల వద్దకు వెళ్లలేదని ఆర్కే గుర్తుచేశారు. 2009 ఎన్నికలకు వెళ్లినప్పుడు రేషన్, పెన్షన్, ఇళ్లు, ఆరోగ్యశ్రీ సౌకర్యాలు అందితేనే ఓటేయమని కోరారని తెలిపారు. అలాంటి మహానేతను ఆదర్శంగా తీసుకొని చంద్రబాబు పరిపాలన సాగించాలన్నారు. అలాగే సొంతూరికి మేలు చేయాలనే చిత్తశుద్ధి ఉంటే చంద్రబాబు, ఆయన కుమారుడు లోకేష్ తక్షణమే నారావారిపల్లె, నిమ్మకూరుకు వెళ్ళాలని ఆర్కే హితవు పలికారు. లోకేష్ ఎమ్మెల్సీ కాకముందే ఆయన తాత జన్మించిన ఊరు నిమ్మకూరు దత్తత తీసుకున్నాడని, ఇప్పటికీ ఆ గ్రామానికి ఏమీ చేయలేదని విమర్శించారు.

తాంత్రిక పూజలా? అదేం లేదే!

- నిజ నిర్ధారణ కమిటీ సభ్యుల స్పష్టీకరణ
- సీసీ కెమెరా ఫుటేజ్‌లో కనిపించిందంతా ఉత్తదే
- అది గుమ్మడికాయ కాదు.. కొబ్బరికాయ
- నివేదిక ఇవ్వకముందే తేల్చేసిన వైనం
- ఫలించిన ప్రభుత్వ పెద్దల ఒత్తిళ్లు

సాక్షి, విజయవాడ: ఇంద్రకీలాద్రిపై అమ్మవారి సన్నిధిలో జరిగిన తాంత్రిక పూజల వ్యవహారాన్ని కప్పిపుచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం పక్కాగా కథ నడిపిస్తోంది. ఈ ఉదంతంపై విచారణ కోసం నియమించిన నిజనిర్ధారణ కమిటీ ద్వారానే సర్కారు తన వ్యూహాన్ని అమలు చేస్తుండడం గమనార్హం. విచారణ ప్రకియ పూర్తిగా ముగియకుండానే కమిటీ సభ్యులు రఘునాథ్, చిర్రావూరి శ్రీరామ శర్మ కొన్ని విషయాలు వెల్లడించారు. దుర్గగుడిలో అసలు తాంత్రిక పూజలే జరగలేదని తేల్చేశారు. అమ్మవారి సన్నిధిలోని సీసీ కెమెరాల్లో రికార్డయిన దృశ్యాల్లో కనిపించిందంతా ఉత్తదేనని కొట్టిపారేశారు. ప్రభుత్వ పెద్దల వ్యూహం ప్రకారమే వారు నడుచుకుంటున్నట్లు తెలుస్తోంది.

గర్భాలయంలో ఏం జరిగిందో కనిపించదు : దుర్గగుడిలో తాంత్రిక పూజలకు సంబంధించిన ప్రధాన అంశాలను మరుగున పరిచేందుకు కమిటీ సభ్యులు ప్రయత్నించడం పట్ల విస్మయం వ్యక్తమవుతోంది. తమ నివేదికను ప్రభుత్వానికి ఇవ్వకుండానే కమిటీ సభ్యులు శుక్రవారం మీడియాకు కొన్ని విషయాలు తెలియజేశారు. అసలు దుర్గగుడిలో ఎలాంటి పూజలు జరగలేదని స్పష్టం చేశారు. డిసెంబర్ 26న అర్ధరాత్రి బయటి నుంచి వచ్చిన అర్చకుడు గుమ్మడి కాయను తీసుకెళుతున్నట్లు సీసీ కెమెరా పుటేజ్‌లో కనిపించింది. అదే పుటేజ్‌ను పరిశీలించిన విచారణ కమిటీ సభ్యులు అది గుమ్మడి కాయ కాదు.. కొబ్బరికాయ అని తేల్చేశారు. తాంత్రిక పూజలు చేసేవారిని తమిళనాడు, కేరళ నుంచి తీసుకొచ్చారన్న వాదనను వారు కొట్టిపారేశారు. రాత్రి 9.30 నుంచి 11.30 గంటల అందులో ఏముందో పరిశీలించామన్నారు. ప్రతి నిమిషం ఏం జరిగిందో ఒక నివేదిక తయారుచేసి, దాని ఆధారంగా విచారణ చేపట్టామన్నారు. దేవస్థానానికి సంబంధించిన 40 మంది సిబ్బందిని ప్రశ్నించామని పేర్కొన్నారు. అమ్మవారి గర్భాలయంలో ఏం జరిగిందో సీసీ కెమెరా పుటేజ్‌లో కనపడే అవకాశం లేదని తెలిపారు.

ఫలించిన ఒత్తిడి : ముఖ్యమంత్రి తనయుడు, మంత్రి నారా లోకేశ్‌కు రాజయోగం పట్టడం కోసమే ఇంద్రకీలాద్రిపై అమ్మవారి ఆలయంలో తాంత్రిక పూజలు చేయించినట్లు ఆరోపణలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ పూజలు జరిగినట్లు బయటపడితే ప్రభుత్వ పెద్దలకు ఇబ్బందులు తప్పవు. అందుకే నిజనిర్ధారణ కమిటీ గొంతును బలవంతంగా నొక్కేశారని తెలుస్తోంది. ప్రభుత్వ పెద్దల ఒత్తిడికి తలొగ్గిన కమిటీ సభ్యులు దుర్గగుడిలో తాంత్రిక పూజలు జరగలేదని తేల్చేసినట్లు స్పష్టమవుతోంది.

ప్రత్యేక హోదాతోనే రాష్ట్రానికి భవిష్యత్తు

- ప్రధానికి ఎంపీ వైవీ సుబ్బారెడ్డి లేఖ
- విశాఖ రైల్వే జోన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి



గోయల్‌కు వినతిపత్రం ఇస్తున్న వైవీ

సాక్షి, న్యూఢిల్లీ: ప్రత్యేక హోదాతోనే ఆంధ్రప్రదేశ్‌కు భవిష్యత్తు ఉంటుందని వైఎస్సార్ కాంగ్రెస్ ప్రధానికి విన్నవించింది. లోక్‌సభలో పార్టీ విప్, ఒంగోలు ఎంపీ వైవీ సుబ్బారెడ్డి ఈ మేరకు శుక్రవారం ప్రధాన మంత్రి నరేంద్రమోదీకి విభిన్న అంశాలపై 4 వినతిపత్రాలతో కూడిన లేఖ రాశారు. ఏపీ పునర్ వ్యవస్థీకరణ చట్టంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంతో పాటు నాటి ప్రధాన మంత్రి రాజ్యసభలో ఇచ్చిన హామీ మేరకు ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అలాగే రాష్ట్రంలో వెనకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాలకు కేబీకే, బుందేల్‌ఖండ్ తరహా అభివృద్ధి ప్యాకేజీ ఇస్తామన్న హామీని నెరవేర్చాలని కోరారు. వెనకబడిన జిల్లాల్లో ప్రకాశం జిల్లాను కూడా చేర్చాలని విజ్ఞప్తి చేశారు.

పోలవరానికి నిధులు కేటాయించాలి

‘పోలవరం ప్రాజెక్టుకు సవరించిన అంచనాల మేరకు రూ. 58 వేల కోట్లవుతుందని ఏపీ ప్రభుత్వం ప్రతిపాదనలు పంపింది. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు రూ. 12,500 కోట్లు ఖర్చు చేయగా కేంద్రం కేవలం రూ. 4,329 కోట్లు మాత్రమే విడుదల చేసింది. అందువల్ల రానున్న బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించాలి’ అని వైవీ కోరారు. చట్టంలో పొందుపరిచిన హామీ మేరకు విశాఖలో రైల్వే జోన్ ఏర్పాటు చేయాలన్నారు. రాష్టంలో జాతీయ స్థాయి విద్యాసంస్థల ఏర్పాటుకు తగిన రీతిలో నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

దక్షిణ మధ్య రైల్వేలో నియామకాలు లేవు

దక్షిణ మధ్య రైల్వేలో గడిచిన మూడేళ్లుగా నియామకాలు లేవని వైఎస్సార్‌సీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి కేంద్ర రైల్వే శాఖ మంత్రి పీయూష్ గోయల్‌కు ఫిర్యాదు చేశారు. శుక్రవారం ఇక్కడ ఆయన గోయల్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చారు. 2014లో ఇచ్చిన ఓ నోటిఫికేషన్‌కు సంబంధించి ఇప్పటికీ నియామక ప్రక్రియ పూర్తి కాలేదన్నారు.

అంతా మనోళ్లే.. ‘రిలీఫ్’ ఇచ్చేద్దాం!

- ఖనిజ అక్రమార్కులను కాపాడేందుకు అధికార నేతల మంత్రాంగం
- తెరపైకి వన్‌టైమ్ సెటిల్‌మెంట్
- రూ. వెయ్యి కోట్ల అపరాధ రుసుం ఎగ్గొట్టే ఎత్తుగడ

సాక్షి, అమరావతి: ఖనిజ అక్రమార్కులను కేసుల నుంచి తప్పించేందుకు, అపరాధరుసుం కట్టకుండా మాయ చేయడానికి తెరవెనుక భారీ మంత్రాంగం సాగుతోంది. ఇందుకోసం ‘వన్‌టైమ్ సెటిల్‌మెంట్’ అనే అస్త్రాన్ని అధికార పార్టీ నేతలు తెరపైకి తెచ్చి దాదాపు వెయ్యి కోట్లపైనే అపరాధ రుసుం కట్టకుండా తప్పించుకోవడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఈ వ్యవహారం పూర్తి వివరాల్లోకి వెళ్తే.. కొందరు అధికార పార్టీ పెద్దలు బినామీ పేర్లతో లీజులు తీసుకొని సున్నపురాయి, లేటరైట్, మాంగనీసు తదితర ఖనిజాలను పరిధి దాటి తవ్వుకొని వందల కోట్లు దండుకున్నారు. ఇంకొన్ని చోట్ల లీజులు లేకుండానే దౌర్జన్యంగా తవ్వకాలు కొనసాగించారు. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్సుమెంట్, గనుల శాఖ అధికారులు అడపాదడపా దాడులు జరిపి అక్రమ తవ్వకాలు, రవాణా చేస్తున్న వారిపై కేసులు నమోదు చేశారు. గత నెలాఖరు నాటికి దాదాపు 2,258 పైగా పెండింగులో ఉన్నాయి. మంత్రులు, అధికార పార్టీకి చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలకు చెందిన బినామీలు ఈ కేసుల నుంచి బయట పడాలంటే భారీగా అపరాధ రుసుం చెల్లించాల్సి ఉంటుంది. అయితే దీన్ని చెల్లించకుండా ఉండేందుకు భూగర్భ గనుల శాఖలో వన్‌టైమ్ సెటిల్‌మెంట్ అమల్లోకి తెచ్చి కేసులన్నీ పరిష్కరించాలని అధికార పక్ష నేతలు సర్కారుపై ఒత్తిడి తెస్తున్నారు. దీనిని అమల్లోకి తెస్తే నామమాత్రపు సొమ్ము చెల్లించి బినామీలను సులభంగా కేసులు, ఫెనాల్టీల నుంచి తప్పించవచ్చు. ఈ మేరకు ప్రతిపాదనలు సిద్ధం చేసి సీఎంకు పంపిస్తే మిగతాదంతా మేం చూసుకుంటామంటూ కోస్తా జిల్లాలకు చెందిన ఇద్దరు మంత్రులు గనుల శాఖ అధికారులకు సూచించారు. ‘మన వారిపైనే ఎక్కువ కేసులు ఉన్నాయి. అంతంత అపరాధ రుసుం కట్టాలంటే కట్టలేరు కదా. వన్‌టైమ్ సెటిల్‌మెంట్ పథకం పెట్టండి..’ అని గనులశాఖ మంత్రికి రాయలసీమ ప్రాంతానికి చెందిన ఒక మంత్రి సూచించారు. దీంతో ఈ ప్రతిపాదనల సంగతి చూడాలని గనుల శాఖ మంత్రి సుజయ్ కృష్ణ రంగారావు ఆ శాఖ అధికారులను ఆదేశించడం గమనార్హం.

అపరాధ రుసుం ఇలా: అక్రమ తవ్వకం, రవాణా సమయంలో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్సుమెంట్ లేదా గనుల శాఖ అధికారులు దాడి చేసి ఖనిజాన్ని స్వాధీనం చేసుకున్నప్పుడు ఖనిజ విలువపై 5 నుంచి పది రెట్లు వరకూ అపరాధ రుసుం విధించవచ్చు. లీజు లేకుండా అక్రమంగా తవ్వకాలు జరిపితే పది రెట్లు, లీజు ప్రాంతంలోనే అక్రమ తవ్వకాలు జరిపిన కేసుల్లో అయిదు రెట్లు అపరాధ రుసుం విధించవచ్చని చట్టం చెబుతోంది. ఉదాహరణకు ఒక వ్యక్తి లీజు ప్రాంతం వెలుపల అక్రమ తవ్వకాలు జరుపుతుండగా అధికారులు దాడులు చేసి రూ.కోటి విలువైన ఖనిజాన్ని స్వాధీనం చేసుకుంటే పది కోట్లు అపరాధ రుసుం కట్టాల్సి ఉంటుంది. లీజు ప్రాంతంలోనే ఖనిజాన్ని తవ్వినప్పటికీ రాయల్టీ చెల్లించకుండా బిల్లుల్లో మోసం చేసి ఉంటే కోటి విలువైన ఖనిజానికి అయిదు కోట్ల అపరాధ రుసుం విధిస్తారు.

గత నెలాఖరు నాటికి ఖనిజ అక్రమాల కేసుల వివరాలు

జిల్లా	కేసులు	చెల్లించాల్సినది (రూ.కోట్లలో)
శ్రీకాకుళం	248	38.42
విజయనగరం	384	102.91
విశాఖపట్నం	56	14.20
తూర్పుగోదావరి	34	147.27
పశ్చిమగోదావరి	34	62.96
కృష్ణా	70	17.07
గుంటూరు	77	44.15
ప్రకాశం	39	1.87
నెల్లూరు	10	5.54
చిత్తూరు	73	309.46
వైఎస్సార్	521	221.74
అనంతపురం	25	13.62
కర్నూలు	757	197.72
మొత్తం	2,328	1,176.93

(మొత్తం 2,328 కేసులకు గాను ప్రభుత్వానికి నిందితులు రూ.1176.93 కోట్లు అపరాధ రుసుం రూపంలో చెల్లించాల్సి ఉంది. ఇంకా కొన్ని కేసుల వివరాలు వీటిలో జత కాలేదు. ఇవి కూడా కలిస్తే ఈ మొత్తం పెరుగుతుంది.)

కేంద్రానికి నివేదిస్తాం

వైఎస్సార్ జిల్లాలో ఉక్కు పరిశ్రమపై మెకాన్ సంస్థ ప్రతినిధుల బృందం

కడప సెవెన్‌రోడ్స్: వైఎస్సార్ జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు సాధ్యాసాధ్యాలపై కేంద్రానికి నివేదిక సమర్పిస్తామని మెకాన్ సంస్థ ప్రతినిధులు తెలిపారు. స్టీల్‌ప్లాంటు ఏర్పాటుకు సాంకేతికంగా, ఆర్థికంగా ఉన్న ఫీజుబులిటీని పరిశీలించేందుకు శుక్రవారం జిల్లాకొచ్చిన మెకాన్ సంస్థ బృందం మైలవరం మండలం కంబాలదిన్నె, సీకేదిన్నె మండలం కొప్పర్తి ప్రాంతాన్ని పరిశీలించింది. అనంతరం బృందం సభ్యులు కలెక్టరేట్‌లో అధికారులు, వివిధ రాజకీయ పక్షాలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మెకాన్ సంస్థ డీజీఎం కుముద్ రంజన్, రజాక్, ఆనంద్‌కుమార్, శశిభూషణ్ కుమార్‌లు మాట్లాడారు. కడపలో స్టీల్‌ప్లాంటు ఏర్పాటుపై ఇదివరకే సెయిల్‌బృందం కేంద్రానికి నివేదిక సమర్పించిందన్నారు.

ఫీజుబులిటీ లేదని అందులో ఉందని, దీంతో కేంద్రప్రభుత్వ ఆదేశాల మేరకు పునఃసమీక్ష జరిపేందుకు తమ బృందం జిల్లాకు వచ్చిందని తెలిపారు. స్టీల్ ప్లాంటు ఏర్పాటుకున్న అనుకూల అంశాలేంటి? ఇబ్బందులేమిటనే విషయాలను పరిశీలిస్తున్నామని చెప్పారు. అధికారులు, ఇతర వర్గాలద్వారా ఇందుకు సంబంధించిన సమాచారాన్ని సేకరిస్తున్నామన్నారు. ఈ దశలో ప్రాజెక్టు ఏర్పాటు వయబుల్ అవునా? కాదా? అనే విషయంపై తామెలాంటి వ్యాఖ్య చేయబోమన్నారు.

ఏపీ విశ్వవిద్యాలయాల్లో 443 ఆచార్య పోస్టులు

ఆంధ్రప్రదేశ్‌లోని ఆరు విశ్వవిద్యాలయాలు.. వివిధ విభాగాల్లోని 443 అసిస్టెంట్, అసోసియేట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతూ వేర్వేరు ప్రకటనలు విడుదల చేశాయి. ఇందులో ఎస్వీయూలో 125, జేఎన్‌టీయూ అనంతపురంలో 97, శ్రీకృష్ణదేవరాయ వర్సిటీలో 83, నాగార్జున వర్సిటీలో 60, యోగివేమనలో 69, ద్రవిడ విశ్వవిద్యాలయంలో 9 ఖాళీలున్నాయి. సంబంధిత బోధన విభాగాన్ని బట్టి పీహెచ్‌డీ/మాస్టర్స్‌డిగ్రీ/ పీహెచ్‌డీ + మాస్టర్స్‌డిగ్రీ /మాస్టర్స్ డిగ్రీ+నెట్/స్లెట్/సెట్ ఉత్తీర్ణులు అర్హులు. ఆన్‌లైన్/ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. వివరాలకు ఆయా వర్సిటీల వెబ్‌సైట్లు చూడొచ్చు.

మీ సలహాలు, సందేహాలు పంపాల్సిన చిరునామా
సాక్షి ఎడ్యుకేషన్ డెస్క్,
సాక్షి దినపత్రిక,
రోడ్ నంబరు -1, బంజారాహిల్స్,
హైదరాబాద్-34. ఈ-మెయిల్
sakshieducation@gmail.com

సాక్షి భవిత
స్పర్ధయా వర్ధతే విద్య
శనివారం 6-1-2018

బులెటిన్ బోర్డ్

డీబీటీ-జేఆర్ఎఫ్ ఇన్ బయోటెక్నాలజీ 2018 — ఫెలోషిప్స్..

కేంద్ర శాస్త్ర, సాంకేతిక మంత్రిత్వ శాఖ పరిధిలోని బయోటెక్ కన్సార్టియం ఇండియా లిమిటెడ్ (బీసీఐఎల్).. 2018కి గాను బయోటెక్నాలజీ విభాగాల్లో జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ ఖాళీల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

- **అర్హతలు:** బయోటెక్నాలజీ/బయోటెక్నాలజీ సంబంధిత విభాగాల్లో కనీసం 60 శాతం (ఎస్సీ/ఎస్టీ/దివ్యాంగ అభ్యర్థులకు 55 శాతం) మార్కులతో బీఈ/బీటెక్/ఎంటెక్/ఎంఎస్సీ/ఎంవీఎస్సీ ఉత్తీర్ణత. తుది సంవత్సరం విద్యార్థులూ అర్హులే.
- **వయసు:** 2018, ఫిబ్రవరి 5 నాటికి 28 ఏళ్లు మించకూడదు. రిజర్వేషన్లు వర్తిస్తాయి. ❖ **ఎంపిక:** బయోటెక్నాలజీ ఎలిజిబిలిటీ టెస్ట్ (బీఈటీ) ద్వారా. ❖ **దరఖాస్తు రుసుం:** రూ.1,000; ఎస్సీ/ఎస్టీ/దివ్యాంగ అభ్యర్థులకు ఫీజు లేదు.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్. ❖ **చివరి తేదీ:** ఫిబ్రవరి 5, 2018.
- **వెబ్‌సైట్:** www.bcil.nic.in

సెంటర్ ఫర్ ఎయిర్‌బోర్న్ సిస్టమ్స్‌లో 15 జేఆర్ఎఫ్‌లు

బెంగళూరులోని సెంటర్ ఫర్ ఎయిర్‌బోర్న్ సిస్టమ్స్ (సీఏబీఎస్).. 15 జూనియర్ రీసెర్చ్ ఫెలో (జేఆర్ఎఫ్) ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. సీఏబీఎస్.. డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డీఆర్‌డీవో)కు చెందింది.

- **పోస్టు:** జేఆర్ఎఫ్.
- **స్టైపెండ్:** రూ.25,000+హెచ్ఆర్ఏ.
- **పరిశోధన విభాగాలు:** ఏరోడైనమిక్స్, స్ట్రక్చరల్ డిజైన్ అనాలిసిస్, రాడార్ ఇంజనీరింగ్, కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, నెట్‌వర్కింగ్ అండ్ డిస్‌ప్లే సిస్టమ్స్, మిషన్ కంప్యూటర్, థర్మల్ మేనేజ్‌మెంట్..
- **అర్హతలు:** ఎలక్ట్రానిక్స్/ఈసీఈ/ఎలక్ట్రికల్/ఇన్‌స్ట్రుమెంటేషన్/ఈఈఈ/కంప్యూటర్ సైన్స్/ఇన్ఫర్మేషన్ సైన్స్/ఏరోనాటిక్స్/ఏరోస్పేస్/మెకానికల్ ఇంజనీరింగ్‌లో ఎంఈ/ఎంటెక్ లేదా బీఈ/బీటెక్+గేట్/నెట్ స్కోర్.
- **వయసు:** దరఖాస్తు గడువు ముగిసే నాటికి 28 ఏళ్లు మించకూడదు. ఎస్సీ/ఎస్టీలకు ఐదేళ్లు, ఓబీసీలకు మూడేళ్లు గరిష్ఠ వయోపరిమితిలో సడలింపు ఉంటుంది. ❖ **ఎంపిక:** మెరిట్, ఇంటర్వ్యూ. ❖ **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్. ❖ **దరఖాస్తు చేరడానికి చివరి తేదీ:** ఎంప్లాయిమెంట్ న్యూస్‌లో నోటిఫికేషన్ వెలువడిన 21 రోజుల్లోపు.
- **వెబ్‌సైట్:** www.drdo.gov.in

డీఆర్‌డీవో-డీఎఫ్ఆర్ఎల్‌లో 4 జేఆర్ఎఫ్‌లు

మైసూరులోని డిఫెన్స్ ఫుడ్ రీసెర్చ్ లేబొరేటరీ (డీఎఫ్ఆర్ఎల్).. 4 జూనియర్ రీసెర్చ్ ఫెలో (జేఆర్ఎఫ్) ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. డీఎఫ్ఆర్ఎల్.. డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డీఆర్‌డీవో)కు చెందింది.

- **పోస్టు:** జేఆర్ఎఫ్. ❖ **స్టైపెండ్:** రూ.25,000.
- **ఫెలోషిప్ వ్యవధి:** రెండేళ్లు. ❖ **అర్హతలు:** బయోకెమిస్ట్రీ/బయోటెక్నాలజీ/ఫుడ్ సైన్స్/ఫుడ్ సైన్స్ అండ్ న్యూట్రిషన్/ఫుడ్ టెక్నాలజీలో ఎంఎస్సీ ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత.
- **వయసు:** దరఖాస్తు గడువు ముగిసేనాటికి 28 ఏళ్లు మించకూడదు. రిజర్వేషన్లు వర్తిస్తాయి. ❖ **ఎంపిక:** రాతపరీక్ష/ఇంటర్వ్యూ.
- **దరఖాస్తు రుసుం:** రూ.50. ❖ **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్.
- **దరఖాస్తు చేరడానికి చివరి తేదీ:** నోటిఫికేషన్ వెలువడిన 21 రోజుల్లోపు. ❖ **వెబ్‌సైట్:** www.drdo.gov.in

టిఫర్-వీఎస్ఆర్‌పీ 2018 — ప్రవేశాలు

ముంబైలోని టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్ (టీఐఎఫ్ఆర్: టిఫర్).. విజిటింగ్ స్టూడెంట్స్ రీసెర్చ్ ప్రోగ్రామ్ (వీఎస్ఆర్‌పీ)-2018లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.

- **స్టైపెండ్:** రూ.7,000.
- **అర్హతలు:** ఫిజిక్స్/కెమిస్ట్రీ/బయాలజీ/మ్యాథమెటిక్స్/కంప్యూటర్ అండ్ సిస్టమ్ సైన్సెస్‌లో డిగ్రీ/పీజీ చదువుతుండాలి.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్. ❖ **చివరి తేదీ:** మ్యాథ్స్ సబ్జెక్టుకు ఫిబ్రవరి 28, 2018; మిగిలిన సబ్జెక్టులకు జనవరి 31, 2018.
- **వెబ్‌సైట్:** www.tifr.res.in , www.math.tifr.res.in

ఎన్‌టీఆర్ హెల్త్ వర్సిటీలో పీహెచ్‌డీ

విజయవాడలోని డాక్టర్ ఎన్‌టీఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్.. పీహెచ్‌డీ కోర్సు (ఫుల్‌టైమ్/పార్ట్‌టైమ్)లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

- **విభాగాలు:** మోడర్న్ మెడిసిన్ (ప్రీ-క్లినికల్, పారా-క్లినికల్, క్లినికల్ సబ్జెక్టులు), డెంటల్ సైన్సెస్, ఆయుష్ (ఆయుర్వేద, యోగా, యునానీ, సిద్ధ, హోమియోపతి), ఫిజియోథెరపీ, నర్సింగ్, నాచురోపతి, హెల్త్ సైన్సెస్.
- **అర్హతలు:** సంబంధిత విభాగంలో మాస్టర్స్ డిగ్రీ.
- **వయసు:** 52 ఏళ్లు మించకూడదు.
- **దరఖాస్తు రుసుం:** రూ.5,000.
- **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్.
- **దరఖాస్తు చేరడానికి చివరి తేదీ:** జనవరి 20, 2018.
- **వెబ్‌సైట్:** ntruhs.ap.nic.in

ఈసీఐఎల్‌లో 11 ఖాళీలు — ఉద్యోగాలు

హైదరాబాద్‌లోని ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఈసీఐఎల్).. కాంట్రాక్టు పద్ధతిలో 11 ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **పోస్టు-ఖాళీలు:** టెక్నికల్ ఆఫీసర్ (టీవో)-5; సైంటిఫిక్ అసిస్టెంట్ (ఎస్ఏ)-4; జూనియర్ ఆర్టిషన్ (జేఏ)-2. ❖ **వేతనం:** టీవో-రూ.21,000; ఎస్ఏ-రూ.16,978; జేఏ-రూ.15,418.
- **అర్హతలు:** సంబంధిత పోస్టులను అనుసరించి కనీసం 60 శాతం మార్కులతో బీఈ/బీటెక్ (ఈసీఈ/ఈఈఈ/సీఎస్)/ఎంఎస్సీ (ఫిజిక్స్/న్యూక్లియర్ ఫిజిక్స్/ఎలక్ట్రానిక్స్)/డిప్లొమా (ఈసీఈ/ఈఈఈ/ఈఈ)/రెండేళ్ల ఐటీఐ (ఎలక్ట్రానిక్ మెకానిక్). అలాగే ఏడాది ఉద్యోగానుభవం.
- **వయసు:** 2017, నవంబర్ 30 నాటికి టీవోకు 30 ఏళ్లు; ఎస్ఏ, జేఏకు 25 ఏళ్లు మించకూడదు. రిజర్వేషన్లు వర్తిస్తాయి.
- **ఎంపిక:** రాతపరీక్ష/ఇంటర్వ్యూ. ❖ **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్.
- **దరఖాస్తు చేరడానికి చివరి తేదీ:** జనవరి 15, 2018.
- **వెబ్‌సైట్:** www.ecil.co.in

జాబ్ ట్రెండ్స్

బీపీవో, కేపీవో.. కెరీర్ ఆశాజనకమేనా?



భారత బిజినెస్ ప్రాసెస్ ఔట్‌సోర్సింగ్ (బీపీవో), నాలెడ్జ్ ప్రాసెస్ ఔట్‌సోర్సింగ్ (కేపీవో) రంగాలకు అమెరికా వెన్నెముక! ఒక విధంగా ఆయా రంగాల మనుగడకు ఆ దేశమే అధారం. అయితే అమెరికాలో ట్రంప్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఈ రంగాలకు కష్టాలు మొదలయ్యాయి. ట్రంప్ ప్రభుత్వంతీసుకొస్తున్న కఠిన నిబంధనల ఫలితంగా అమెరికా బహుళజాతి సంస్థలు ఔట్‌సోర్సింగ్‌ను తగ్గించుకునే చర్యలు ప్రారంభించాయి. దీంతో బీపీవో, కేపీవో రంగాల్లో ఉద్యోగ అవకాశాలపై ప్రతికూల ప్రభావం పడుతోంది. ఈ నేపథ్యంలో బీపీఓ, కేపీఓ రంగాల్లో తాజా పరిస్థితి, భవిష్యత్ కార్యకలాపాలు, కొలువుల తీరుతెన్నులపై విశ్లేషణ...

చక్కటి కమ్యూనికేషన్ స్కిల్స్, సోర్స్ కంట్రీ లాంగ్వేజ్‌పై పట్టున్నవారికి.. డిగ్రీ స్పెషలైజేషన్‌తో పనిలేకుండా బీపీవో రంగం అవకాశాలు అందిస్తుంది. బీపీవోతో పోల్చితే కేపీవో కాస్త భిన్నం. ఇది డేటా అనలిటిక్స్, రీసెర్చ్ అనాలిసిస్ తదితర నైపుణ్యాలతో ముడిపడిన రంగం. ఇందులో బీటెక్, ఎంటెక్, ఎంబీఏ వంటి ప్రొఫెషనల్ కోర్సుల విద్యార్థులు తేలిగ్గా కొలువులు అందుకోవచ్చు. అయితే ఇప్పుడు ఈ రెండు రంగాలూ అనిశ్చితిని ఎదుర్కొంటున్నాయి.

అమెరికా నిబంధనలే..

వాస్తవానికి భారత బీపీవో, కేపీవో సంస్థల అవసరం అమెరికా కంపెనీలకే ఎక్కువగా ఉంది. దేశంలోని బీపీవో, కేపీవో సంస్థల క్లయింట్లలో దాదాపు 50 శాతం మేర అమెరికా సంస్థలే ఉన్నాయి. అయితే అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ వచ్చీ రాగానే ఔట్‌సోర్సింగ్‌పై ఆధారపడుతున్న అమెరికా సంస్థలపై ఆంక్షలు విధించారు. ఇది మన దేశ సంస్థల పాలిట శరాఘాతంగా మారింది. అమెరికాకు చెందిన హెచ్ఎఫ్ఎస్ సర్వే 2016-17లో భారత బీపీవో, కేపీవో రంగాల విలువ దాదాపు 145 బిలియన్ డాలర్లకు చేరుతుందని అంచనా వేయగా.. అనూహ్యంగా తగ్గింది. ట్రంప్ ఆంక్షల నేపథ్యంలో ఇప్పటికే 30 శాతం అమెరికా కంపెనీలు తిరోగమనంలో ఉన్నాయి. ఇది సహజంగానే మన ఐటీఈఎస్ సంస్థలపై ప్రతికూల ప్రభావం చూపింది.

ఆటోమేషన్ ప్రభావం



ఆటోమేషన్.. బీపీవో, కేపీవో రంగాల్లో అనిశ్చితికి మరో ముఖ్య కారణంగా నిలుస్తోంది. బీపీవో విషయంలో వాయిస్ సర్వీసెస్ పరంగా కంపెనీలు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)కు ప్రాధాన్యమిస్తున్నాయి. అదేవిధంగా కేపీవో రంగంలో డేటా అనలిటిక్స్, రీసెర్చ్ అనాలిసిస్ వంటి కీలక కార్యకలాపాలకు రోబోటిక్ టెక్నాజీని ఉపయోగిస్తున్నాయి. దీంతో ఆయా రంగాల్లో ఉద్యోగ నియామకాలపై ప్రతికూల ప్రభావం పడుతోంది. గతేడాదితో పోల్చితే కొత్త కొలువుల పరంగా 35 శాతం మేర తగ్గుదల నమోదైంది. బీపీవో, కేపీవో రంగాల్లో నియామకాల పరంగా ఎంట్రీ లెవల్ ఉద్యోగాలపై ఈ ప్రభావం మరింత ఎక్కువగా ఉంది. దీనికి కారణం ఎంట్రీ లెవల్‌లో కస్టమర్ సర్వీస్ ఎగ్జిక్యూటివ్, కస్టమర్ రిలేషన్‌షిప్ ఎగ్జిక్యూటివ్ తదితర ఉద్యోగాల విషయంలో ఆటోమేషన్ విధానాలను అనుసరించడమే.

ఆన్‌లైన్ హైరింగ్

ఆన్‌లైన్ హైరింగ్‌ను బీపీవో, కేపీవో రంగాల్లో నియామకాల పరంగా సందిగ్ధతకు కారణంగా చెప్పొచ్చు. నేరుగా ఔట్‌సోర్సింగ్ సేవలు పొందడంపై ఆంక్షలు విధించిన నేపథ్యంలో అమెరికా కంపెనీలు ఆన్‌లైన్ హైరింగ్‌పై దృష్టిపెట్టాయి. ఇందులో భాగంగా నాన్-వాయిస్ ఔట్‌సోర్సింగ్ కార్యకలాపాల నిర్వహణకు ఫ్రీలాన్సింగ్ విధానాన్ని ఎంచుకుంటున్నాయి. గడచిన మూడు నెలల్లో ఐటీ, ఐటీఈఎస్ రంగాల్లో కనిష్ఠంగా 9 శాతం, గరిష్ఠంగా 15 శాతం మేర ఆన్‌లైన్ హైరింగ్స్ పెరిగినట్లు పలు స్టాఫింగ్ సంస్థల గణాంకాల ఆధారంగా తెలుస్తోంది.

భవిష్యత్ ఆశాజనకమా?

ప్రస్తుతం బీపీవో, కేపీవో రంగాల్లో ఒడిదొడుకులు ఎదురైనా భవిష్యత్‌లో మళ్లీ పుంజుకుంటాయని, దేశీయంగా బలోపేతమవుతాయని ప్రముఖ స్టాఫింగ్ సంస్థ టీమ్ లీజ్ అంచనా వేస్తోంది. వచ్చే ఆరు నెలల్లో కేపీవో విభాగంలో నియామకాల పరంగా ముంబై, హైదరాబాద్, పుణె, బెంగళూరు తదితర నగరాల్లో 4 శాతం చొప్పున పెరుగుదల ఉంటుందని టీమ్ లీజ్ పేర్కొంది. ముఖ్యంగా ఇ-కామర్స్ సంస్థల కార్యకలాపాలు విస్తరిస్తున్న నేపథ్యంలో బీపీవో, కేపీవో సంస్థలు.. నియామకాల పరంగా ముందుంటాయని 'మాన్‌స్టర్' అంచనా వేసింది. అదేవిధంగా మరో ప్రముఖ రీసెర్చ్ సంస్థ మ్యాన్ పవర్ గ్రూప్ సైతం రానున్న కాలంలో సర్వీస్ సెక్టార్ నియామకాల్లో 24 శాతం పెరుగుదల ఖాయమని పేర్కొంది.

అనుభవం ఉంటేనే..

'ఒక వైపు ఒడిదొడుకులు.. మరోవైపు భవిష్యత్ ఆశాజనకం' అనే అంచనాల నేపథ్యంలో నియామకాలకు సంబంధించి కంపెనీలు పూర్తిగా అనుభవజ్ఞులకే ప్రాధాన్యమిస్తున్నాయి. ముఖ్యంగా డేటా అనలిటిక్స్, రీసెర్చ్ అనాలిసిస్, ఫైనాన్షియల్ అనాలిసిస్ తదితర కీలక విభాగాల్లో కనీసం నాలుగేళ్ల అనుభవం ఉన్నవారినే నియమించుకుంటున్నాయి. బీపీఓ విభాగంలో ఫ్రంట్ ఆఫీస్ రోల్స్‌లో కమ్యూనికేషన్ స్కిల్స్ కీలకంగా మారాయి.

లభించే ఉద్యోగాలు

బీపీవో రంగం

- ఫ్రంట్ ఆఫీస్ ఎగ్జిక్యూటివ్
- వాయిస్ ఎక్స్‌పర్ట్
- కాల్ సెంటర్ ఎగ్జిక్యూటివ్
- డాక్యుమెంటేషన్ ఎగ్జిక్యూటివ్
- టీమ్ మేనేజర్స్

కేపీవో రంగం

- రిపోర్ట్ అనలిస్ట్
- ఫైనాన్షియల్ అనలిస్ట్
- కన్సల్టింగ్ ఎగ్జిక్యూటివ్
- డేటా అనలిస్ట్
- డేటా మేనేజ్‌మెంట్ ఎగ్జిక్యూటివ్

క్లయింట్స్ అంటే అమెరికానే కాదు!

"ఔట్‌సోర్సింగ్ అంటే మనం కేవలం అమెరికా గురించే ఆలోచిస్తున్నాం. ట్రంప్ ఆంక్షలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. కానీ, అమెరికాతోపాటు యూరప్, ఆస్ట్రేలియా తదితర దేశాల్లోనూ మన ఐటీ సంస్థలకు క్లయింట్లు ఉన్నారు. వాటిని పరిగణనలోకి తీసుకుంటే భారత ఔట్‌సోర్సింగ్ విభాగానికి ఎలాంటి ముప్పు లేదని చెప్పొచ్చు. అయితే ఎక్కువ మంది అమెరికా గురించి ఆలోచించడం వల్ల అనవసర ఆందోళన తలెత్తింది. ఔత్సాహికులు ఆటోమేషన్ నైపుణ్యాలు పెంచుకుంటే అవకాశాలకు ఎలాంటి ఢోకా ఉండదు.

– ఆర్.శ్రీకాంత్, హెడ్, ఆర్‌పీఓ, మ్యాన్ పవర్ గ్రూప్.

డిజిటల్ నైపుణ్యాలతో అవకాశాలు


"ప్రస్తుతం బీపీఓ, కేపీఓ రంగాల్లో నెలకొన్న పరిస్థితిని గమనిస్తే .. సంప్రదాయ డిగ్రీ కోర్సుల విద్యార్థులు మరిన్ని నైపుణ్యాలను సొంతం చేసుకోవాల్సిన అవసరముందని చెప్పొచ్చు. దీంతోపాటు కమ్యూనికేషన్ స్కిల్స్, డిజిటల్ నైపుణ్యాలను పెంపొందించుకోవాలి. అప్పుడే క్లిష్ట పరిస్థితుల్లోనూ ఉన్నత అవకాశాలు అందుకోవచ్చు.

– ప్రియాంక శర్మ, హెడ్, పీఆర్, మాన్‌స్టర్ ఇండియా.

Viswanathan Anand wins World rapid championship

INTERNATIONAL

- **Nepal Bars Solo Mountain Climbers**



Nepal has barred solo climbers on its mountains, including Mount Everest, in an attempt to promote safety and reduce accidents. The new rules, which were introduced on 28th December, 2017, require that all climbers, regardless of their experience level, be accompanied by guides. Climbers with physical disabilities will also be required to obtain health clearance from their doctors before the tourism ministry issues local climbing permits.

- **Pak bans Hafiz Saeed-led Foundations from collecting donations**

Pakistan's financial regulatory body recently banned Mumbai attack mastermind Hafiz Saeed-led Jamaat-ud Dawa and Falah-e-Insaniat Foundation from collecting donations. The Securities and Exchange Commission of Pakistan (SECP) issued a notification prohibiting the collection of donations by the JuD, the front organisation of banned outfit Lashkar-e-Taiba, as well as several other such organisations named in a list of banned outfits by the UN Security Council.

NATIONAL

- **Rajinikanth announces floating a political party**

The popular South Indian film star Rajinikanth has said, he would float a new political party in Tamil Nadu and contest the next Assembly Elections. He said, his political plank would be based on spirituality, without any caste or religious basis.

- **India reports more than 1.5 lakh cases of Dengue**

India reported more than 1.5 lakh cases of Dengue and 250 people died this year across the country. The data compiled by National Vector Borne Disease Control Programme under the Union Health Ministry showed that the maximum Dengue deaths were reported from Tamil Nadu, where the disease claimed 63 lives followed by Maharashtra 41 lives.

- **Arunachal Pradesh declared Open Defecation Free**

Arunachal Pradesh has been declared Open Defecation Free. It has become the second state in the North East after Sikkim to achieve the status. The state declared that it has achieved its target of becoming open defecation free by the end of 2017, a year and ten months before the national deadline of October 2019.

- **Online portal NARI Inaugurated**

Minister of Women and Child Development Maneka Sanjay Gandhi on 2nd January inaugurated an online portal NARI. It provides women citizens with easy access to information on government schemes and initiatives for women. The NARI portal summarises more than 350 government schemes and other important information for the benefit of women, with more being added everyday.

- **Cabinet approves establishment of new AIIMS at Bilaspur**

The Cabinet gave its approval for establishment of a new All India Institute of Medical Sciences, AIIMS at Bilaspur in Himachal Pradesh under the Pradhan Mantri Swasthya Suraksha Yojana (PMSSY). The cost of the project is kept at Rs. 1351 crore. The new AIIMS will be completed in a period of 48 months. The Institution will consist of a hospital with a capacity of 750 beds and trauma center facilities. It will also have a Medical college with an intake of 100 MBBS students per year and Nursing College with an intake of 60 B.Sc. (Nursing) students per year.

BILATERAL

- **India and Pakistan exchange list of nuclear installations**

India and Pakistan on 1st January exchanged the list of nuclear installations and facilities covered under the Agreement on the Prohibition of Attack against Nuclear installations between the two countries. The exchange took place through diplomatic channels simultaneously at New Delhi and Islamabad. The Agreement, which was signed on 31st December 1988 and entered into force on 27th January 1991 provides, inter alia, that the two countries inform each other of nuclear installations and facilities to be covered under the Agreement on the first of January of every calendar year.

- **India ends $500-m missile deal talks with Israel**



India has decided to pull out of talks to procure 'Spike' anti-tank guided missiles (ATGM) from Israel's state-owned Rafael Advanced Systems after protracted negotiations to buy 1,600 units for the Indian Army.

ECONOMY

- **Fiscal deficit hits full-year target by Nov end**



The government has missed its fiscal deficit target for the current financial year till November end, according to data revealed by the Controller General of Accounts..

- The fiscal deficit as at the end of April to November 2017 for the current financial year stood at 112 per cent.
- In absolute terms, the difference between government revenue and expenditure stood at Rs. 6.12 lakh crore.
- The government was expecting the difference to be at Rs. 5.46 lakh crore during the period under consideration.
- The higher fiscal gap is due to the lower than expected revenue collections at the back of higher government expenditure during the current financial year.

- **Smart cities spending only 7 percent**

Out of Rs 9,860 crore released to 60 cities under the Smart City Mission only seven per cent, have been utilised so far. Ahmedabad has spent the maximum amount of Rs 80.15 crore, followed by Indore (Rs 70.69 crore), Surat (Rs 43.41 crore) and Bhopal Rs 42.86 crore, according to a data of the Housing and Urban Affairs Ministry. Of the sanctioned funds Andaman and Nicobar could utilise only Rs 54 lakh, Ranchi 35 lakh, and Aurangabad Rs 85 lakh. The cities are required to set up Special Purpose Vehicle (SPV) to get funds from the Centre for the implementation of the project.

- **Parliament passes Insolvency & Bankruptcy Code Amendment Bill**

The Parliament on 2nd January gave its nod to amendments to the insolvency and bankruptcy code that aims to keep defaulting promoters out of the resolution process of insolvent companies. The Insolvency and Bankruptcy Code (IBC) (Amendment) Bill 2017 was passed by Rajya Sabha amid concerns that the changes could bar genuine domestic investors from the insolvency resolution process, adversely affect micro, small and medium enterprises (MSMEs) and lead to large scale litigation.


ENVIRONMENT

- **Cyclone Ockhi Brought 80 Tonnes Plastic Debris to Coasts**

According to minister of State in the Ministry of Environment, Forest and Climate Change, Mahesh Sharma the recent Ockhi cyclone led to a piling up of 80 tonnes of plastic debris along the coasts of Kerala, Goa, Karnataka, Gujarat, Maharashtra, and particularly along the major beaches of Mumbai.

SPORTS

- **Viswanathan Anand wins World rapid championship**



Viswanathan Anand has won World Rapid Chess Championship title in Riyadh on 28th December. In the final, Anand beat Russia's Vladimir Fedoseev to reclaim the title he had won in 2003.

- **Bronze in Blitz Chess Championship:** Viswanathan Anand won a bronze in the World Blitz Chess Championship at Riyadh, Saudi Arabia on 31st December following his gold winning performance in the Rapid section only a couple of days back.

- **Jitu Rai wins national title**

In Shooting, Jitu Rai won the Men's 50-metre pistol national title at the 61st National Shooting Championships in Thiruvananthapuram. Rai's score of 233 was a new record in the finals of the event. Rai also won the team gold in the event combining with Jai and Omprakash Mitherwal for a total of 1658, besting Team Air Force, who managed a total of 1626. Punjab in 1624 won bronze.

PERSONS IN NEWS

- **Vijay Keshav Gokhale:** Vijay Keshav Gokhale will be the new Foreign Secretary. He will replace the incumbent. Dr S. Jaishankar, who is completing his tenure on the 28th of January, 2018.



Rajendra Sharma
Current Affairs Faculty, Hyderabad.

సాక్షి బిజినెస్
శనివారం 6-1-2018
WWW.SAKSHIBUSINESS.COM

స్టాక్ మార్కెట్లు

దేశీ సూచీలు

సెన్సెక్స్	నిఫ్టీ
184 ▲	54 ▲
34,154	10,559

మరిన్ని వార్తలు, స్టాక్ అప్‌డేట్స్ కోసం... www.sakshibusiness.com చూడండి

విదేశీ సూచీలు (తొలి రెండు రాత్రి 11.30కి)

సూచీ	విలువ	మార్పు
నాస్‌డాక్	7,121	▲ 43
డోజోన్స్	25,164	▲ 89
ఎఫ్‌టీఎస్ఈ 100	7,724	▲ 28
డాక్స్	13,320	▲ 152
షాంఘై	3,392	▲ 7
నికాయ్	23,715	▲ 208

అమెరికా • బ్రిటన్ • జర్మనీ • చైనా • జపాన్

ఫారెక్స్ రేట్లు రూ. లలో

			కొనుగోలు	అమ్మకం
$	యూఎస్ డాలర్	ఎస్‌బీఐ	64.10	64.23
£	బ్రిటన్ పౌండ్	ఎస్‌బీఐ	87.34	87.51
€	యూరో	ఎస్‌బీఐ	77.72	77.88
¥	జపాన్ ఎన్ (100)	ఎస్‌బీఐ	57.05	57.17
AUS	ఆస్ట్రేలియా డాలర్	ఎస్‌బీఐ	50.64	50.74
SS	సింగపూర్ డాలర్	ఎస్‌బీఐ	48.47	48.57
SAR	సౌదీ రియాల్	థామస్‌కుక్	15.32	18.17
UAE D	యూఏఈ దిర్హామ్	థామస్‌కుక్	15.69	18.34
¥	చైనా యువాన్	థామస్‌కుక్	6.91	11.22

ఐటీ ఉద్యోగులపై 'బౌన్సర్'..!

ఉద్యోగుల తొలగింపునకు సెక్యూరిటీ గార్డుల్ని ప్రయోగిస్తున్న ఐటీ సంస్థలు

- పరిశ్రమలో పెరుగుతున్న అమర్యాదకర పోకడలు
- తొలగించే టీమ్‌లో మానసిక నిపుణులు కూడా
- ఎదిరించిన వారి మానసిక స్థితిపై అభాండాలు
- వేరే కంపెనీలతో కుమ్మక్కయి కెరీర్‌కే ఇబ్బందులు
- కొత్త సంవత్సరంలో మరిన్ని తొలగింపులకు సిద్ధం
- ప్యాకేజీ, నోటీసులు లేకుండానే అడ్డగోలు తీసివేతలు



హైదరాబాద్, బిజినెస్ బ్యూరో

అదో ఐటీ కంపెనీ. ఉద్యోగులంతా పనిచేసుకుంటున్నారు. సడెన్‌గా ఒక ఉద్యోగి దగ్గరకు సెక్యూరిటీ గార్డు వచ్చి నిలబడ్డాడు. వెంటనే మిగిలిన ఉద్యోగులకు విషయం అర్థమయింది. అంతలో ఆ ఉద్యోగికి హెచ్ఆర్ నుంచి ఫోన్!!. తనను సెక్యూరిటీ గార్డు వెంట ఉండి మరీ తీసుకెళ్లాడు. అక్కడొక కాన్ఫరెన్స్ హాల్లో హెచ్ఆర్ హెడ్, టీమ్‌లీడ్, సైకాలజిస్టు... ఇలా ఏడుగురి వరకూ కూర్చున్నారు. ఆ ఉద్యోగిని రాజీనామా చేయాలని ఒత్తిడి చేశారు. రాజీనామా చేస్తే సరే!! లేకుంటే సదరు ఉద్యోగి పనితీరే కాక మానసిక స్థితి కూడా బాగులేదని చెప్పి తొలగించడానికి ముందే రంగం సిద్ధం చేశారు. ఇదో వాస్తవ గాథ. డిసెంబర్ నెలాఖర్లో హైదరాబాద్‌లోని ఓ అంతర్జాతీయ దిగ్గజ ఐటీ సంస్థలో ఇదే తీరులో ఏకంగా 900 మందికి పైగా ఉద్యోగుల్ని తొలగించేశారు. ఇంజనీరింగ్ వంటి ఉన్నత స్థాయి చదువులు చదువుకుని సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచుకుని ఐటీ ఉద్యోగాలకు వెళుతున్న వారిని మరీ ఇంత అమర్యాదకరంగా తొలగించాల్సిన అవసరం ఉందా? తాజాగా వెరిజాన్ కంపెనీ ఉద్యోగి పోలీసులకిచ్చిన ఫిర్యాదు కూడా ఇదే ప్రశ్న లేవనెత్తుతోంది!!.

దేశవ్యాప్తంగా 39 లక్షల మంది పనిచేస్తున్న ఐటీ పరిశ్రమలో ఉద్వాసనకు గురవుతున్న ఉద్యోగుల పట్ల కంపెనీలు చూపిస్తున్న వైఖరి వివాదాస్పదమవుతోంది. రకరకాల కారణాలతో ఉద్యోగులను తొలగించడం సహజమే అయినా... బౌన్సర్లు, సెక్యూరిటీ గార్డుల ద్వారా ఆ పని చేయించడం దారుణమే. ఎదురు తిరిగిన ఉద్యోగుల మానసిక పరిస్థితి బాగోలేదని సర్టిఫికేట్ ఇవ్వడమే కాక... మరే ఇతర కంపెనీలోనూ కెరీర్ లేకుండా చేస్తున్నట్లు ఉద్యోగులు చెబుతున్నారు. అంతర్జాతీయ దిగ్గజం వెరిజాన్ డేటా సర్వీసెస్‌పై హైదరాబాద్ మాదాపూర్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసు తాజా పరిస్థితికి అద్దం పడుతోంది. బెదిరించి తమతో ఉద్యోగానికి రాజీనామా చేయించారన్నది బాధితుల ఫిర్యాదు. చాలా కంపెనీలు ఉద్యోగుల్ని తొలగించడానికి సెక్యూరిటీ సిబ్బంది, బౌన్సర్లు, మానసిక నిపుణులను వినియోగిస్తున్నట్లు 'సాక్షి బిజినెస్ బ్యూరో' పరిశీలనలో వెల్లడైంది.

2017లో దేశవ్యాప్తంగా ఐటీ కంపెనీల్లో 60 వేల ఉద్యోగులు ఉద్వాసనకు గురయ్యారు. దీన్లో హైదరాబాద్ వాటా దాదాపు 8 నుంచి 10 వేల మంది. ఈ ఏడాదీ అదే పరిస్థితి కొనసాగనున్నట్లు నిపుణులు చెబుతున్నారు. నానక్‌రామ్‌గూడలోని ప్రముఖ ఐటీ కంపెనీ... గతంలో 2,500 మందిని తొలగించగా... ఈ మార్చికల్లా దానికి రెండింతల మందిని తొలగించేందుకు సిద్ధమైందని, ఇప్పటికే కొందరికి పింక్ స్లిప్‌లు ఇచ్చిందని సమాచారం. గతంలో మాదిరి కార్మిక శాఖ వద్దకు వెళ్లడం, ఆఫీసులో గొడవలు వంటివి చేయకుండా ముందు జాగ్రత్తగా గత వారం 15 మంది బౌన్సర్లను నియమించుకున్నట్లు తెలిసింది. అయితే ఈ సారి తొలగింపు మూడు, నాలుగో తరగతి ఉద్యోగుల స్థాయికే పరిమితం కాకుండా వైస్ ప్రెసిడెంట్, డైరెక్టర్ వంటి పై స్థాయి ఉద్యోగులకూ వర్తించనున్నట్లు సమాచారం. ఎంట్రీ లెవల్, సబ్జెక్ట్ మ్యాటర్ ఎక్స్‌పర్ట్ (ఎస్ఎంఈ), టీమ్ లీడర్ (టీఎల్) వంటి ఉద్యోగులకు ఎలాంటి ప్యాకేజీ లేకుండానే పింక్ స్లిప్‌లు ఇస్తున్నట్లు తెలియవచ్చింది.

వేరే కంపెనీకి వెళ్లకుండా నో హైర్ అగ్రిమెంట్..

చాలా మంది ఉద్యోగులు... ఒక ఐటీ కంపెనీ తరఫున ఏదో సంస్థకు సేవలందించడం... కొన్నాళ్లయ్యేసరికి ఆ సంస్థలోనే ఎక్కువ జీతానికి చేరిపోవడం సహజం. కానీ ఇలాంటివి జరగకుండా కంపెనీలు ఆయా క్లయింట్‌లతో ఒప్పందాలు చేసుకుంటున్నాయి. ఉదాహరణకు.. కాగ్నిజెంట్ ఉద్యోగి కుమార్ (పేరు మార్చాం) బ్యాంక్ ఆఫ్ అమెరికాలో బీపీఓ విభాగంలో పై స్థాయి ఉద్యోగానికి దరఖాస్తు చేసుకున్నాడు. 8.50 లక్షల వార్షిక ప్యాకేజీతో సెలెక్ట్ అయ్యాడు. కానీ బ్యాగ్రౌండ్ వెరిఫికేషన్‌లో భాగంగా కాగ్నిజెంట్‌ను సంప్రదించిన బ్యాంక్ ఆఫ్ అమెరికా... ఈ రెండు కంపెనీ హెచ్ఆర్‌ల మధ్య ఉన్న నో హైర్ అగ్రిమెంట్ వల్ల కుమార్‌ను తీసుకోలేదు. ఇది తెలిసి కుమార్ బిత్తరపోయాడు. ఈ ఒప్పందలో తమ కంపెనీ ఉద్యోగిని తీసుకోనందుకు బ్యాంక్ ఆఫ్ అమెరికాకు కాగ్నిజెంట్ కొంత మొత్తం చెల్లిస్తుంది. కాగ్నిజెంట్‌కు సదరు ఉద్యోగి పనిచేస్తున్న ప్రాజెక్ట్ సడెన్‌గా బ్రేకయ్యే ప్రమాదం ఉండదు. ఎటొచ్చీ ఉద్యోగికే నష్టం. ఎందుకంటే మంచి ఆఫరొస్తే వెళ్లలేడు. ఇక్కడ ప్రాజెక్ట్ పూర్తవగానే ట్రీట్‌మెంట్ ఎలా ఉంటుందో తెలియదు.!!

నోటీసు పీరియడ్ 45 రోజులే!!

ఇంతకు ముందు 90 రోజుల నోటీస్ పీరియడ్‌ను అమలు చేసిన ఐటీ కంపెనీలు కూడా ఇపుడు 45 రోజులకు కుదించేసినట్లు విశ్వసనీయంగా తెలిసింది. బేగంపేటలోని ఓ కంపెనీ... లే ఆఫ్‌కు ఎంచుకున్న ఉద్యోగికి ఈ-మెయిల్ పంపిస్తోంది. సాయంత్రం ఇంటికెళ్లే ఉద్యోగికి రేపట్నుంచి రావొద్దని సెక్యూరిటీ సిబ్బంది చేత చెప్పిస్తోంది. మహిళా ఉద్యోగులకు అయితే హెచ్ఆర్ సిబ్బంది వాట్సాప్ మెసేజ్ పెడుతున్నారు. గచ్చిబౌలిలోని మరో కంపెనీ... తీసేయాలనుకున్న ఉద్యోగికి ఆఫీస్‌కు రాగానే లాగిన్ ఇవ్వటంలేదు. అద్దెకు తీసుకున్న కంప్యూటర్, బ్యాకెండ్ సర్వర్లను తిరిగి ఇచ్చేస్తున్నాయి. దీంతో ఆఫీసుకెళ్లగానే కూర్చునేందుకు కుర్చీ, కంప్యూటర్ ఉండటంలేదని ఓ ఉద్యోగి వాపోయారు.

ఉద్యోగులకూ ఓ వేదిక ఉండాలి..

ఐటీ ఉద్యోగుల కోసం ఓ వేదిక ఉండాలి. టెక్నాలజీ మార్పులు, ఉద్యోగ అవకాశాల సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకోవడానికి ఇది తోడ్పడుతుంది. వాట్సాప్ గ్రూప్ ఏదైనా ఉంటే ఉద్వాసనకు గురైన ఉద్యోగి ఈ సమాచారాన్ని చేరవేస్తే చాలు. ఎక్కడ ఉద్యోగావకాశం ఉందో మిగిలిన సభ్యులు సూచిస్తారు. మా ఇన్‌స్టిట్యూట్ ద్వారా ఉద్యోగాలు సాధించిన 2,600 మంది వాట్సాప్‌లో యాక్టివ్‌గా ఉంటారు. ఒకరికి ఉద్యోగం పోగానే మరోచోట అవకాశం లభిస్తోంది. కొందరు పాత విద్యార్థులకు కొత్త టెక్నాలజీపై మళ్లీ శిక్షణ ఇచ్చి సాయపడుతున్నాం.

- శ్రీనాథ్ రాజు, ఫౌండర్, స్మార్ట్‌స్టెప్స్

సెక్యూరిటీ సిబ్బందికీ శిక్షణ..

విధుల నుంచి తొలిగిస్తున్నట్లు హుందాగా చెప్పడానికి ఎన్నో విధానాలున్నాయి. సెక్యూరిటీ సిబ్బందిని ఉద్యోగి వద్దకు పంపించాల్సిన అవసరమే లేదు. ఉద్యోగం పోతోందని తెలిసినప్పుడు ఆ ఉద్యోగి వేదన వర్ణనాతీతం. కుటుంబ బాధ్యతలు, భవిష్యత్‌పై ఆందోళనలో ఉంటారు. అప్పుడు బాధితులుగా సహజంగానే స్పందిస్తారు. సెక్యూరిటీ సిబ్బంది దురుసుగా ప్రవర్తించకూడదు. మానవత్వం చూపాలి. అందుకు తగ్గట్టుగా సెక్యూరిటీ సిబ్బందికి శిక్షణ ఇవ్వాలి.

- నాగమణి, హెచ్ఆర్ ఎక్స్‌పర్ట్

పారదర్శకత అవసరం..

అకౌంట్ (ప్రాజెక్టు) ఆధారంగా ఉద్యోగులు ఎన్నాళ్లు పనిచేయాలన్నది నిర్ణయం అవుతుంది. ఒక్కోసారి ప్రాజెక్టు మధ్యలోనే ఆగిపోవచ్చు. అలాంటప్పుడు ఉద్యోగులను తీసేయక తప్పదు. వేకెన్సీ ఉంటే నైపుణ్యం ఉన్నవారిని మరో అకౌంట్‌కు మారుస్తారు. అన్ని విభాగాల అధిపతులతో క్రమం తప్పకుండా టౌన్ హాల్ సమావేశాలు ఏర్పాటు చేయాలి. ఉద్యోగులకు కంపెనీ పరిస్థితి, భవిష్యత్ ప్రాజెక్టులు, ఆదాయం, నియామకాలు, తొలగింపుల వంటివి వివరించడం ద్వారా పారదర్శకత పెరుగుతుంది. విలువలు పాటించే కంపెనీలే టౌన్ హాల్ సమావేశాలను నిర్వహిస్తున్నాయి.


- కందుకూరి సురేష్‌బాబు, మేనేజర్, కాంటార్

సౌదీ ఆరామ్‌కో... ఇక జాయింట్ స్టాక్ కంపెనీ

ఈ ఏడాది ద్వితీయార్థంలో ఐపీఓ

- 10,000 కోట్ల డాలర్ల సమీకరణ!
- ప్రపంచంలోనే అతి పెద్ద ఐపీఓ

రియాద్: సౌదీ అరేబియా చమురు దిగ్గజ కంపెనీ ఆరామ్‌కో ఐపీఓ(ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్)కు సంబంధించి మరో ముందడుగు పడింది. ఈ కంపెనీకి జాయింట్ స్టాక్ కంపెనీ హోదాను ఇస్తున్నట్లు తాజాగా సౌదీ అరేబియా ప్రభుత్వం వెల్లడించింది.



ఈ హోదా ఈ నెల 1 నుంచే ఈ కంపెనీకి వర్తిస్తుందని అధికారిక గెజెట్‌లో ప్రభుత్వం పేర్కొంది. ఈ హోదా కారణంగా వ్యక్తిగత ఇన్వెస్టర్లు కూడా ఈ కంపెనీ వాటాలను పొందే అవకాశం ఉంటుంది. ఈ ఏడాది రెండో అర్ధభాగంలో ఆరామ్‌కో ఐపీఓ రానున్నదని ఆరామ్‌కో సీఈఓ అమిన్ నాసర్ చెప్పారు. ప్రపంచంలోనే అతి పెద్ద ఐపీఓ ఇదే కానున్నది. ఈ ఐపీఓలో భాగంగా 5 శాతం వాటా విక్రయం ద్వారా 10, 000 కోట్ల డాలర్లు సమీకరించే అవకాశాలున్నాయి.

రెనో క్విడ్ కొత్త వేరియంట్

ప్రారంభ ధర రూ.2.67 లక్షలు

న్యూఢిల్లీ: వాహన తయారీ కంపెనీ 'రెనో ఇండియా' తాజాగా తన ప్రముఖ చిన్న కారు 'క్విడ్'లో కొత్త వేరియంట్‌ను మార్కెట్‌లోకి తీసుకువచ్చింది. దీని ధర శ్రేణి రూ.2.67 లక్షలు - రూ.3.87 లక్షలుగా (ఎక్స్‌షోరూమ్ ఢిల్లీ) ఉంది. ఈ కొత్త 2018 ఎడిషన్‌లో రివర్స్ పార్కింగ్ సెన్సర్స్ సహా పది కొత్త ఫీచర్లను పొందుపరిచినట్లు కంపెనీ తెలిపింది.



ఇది 0.8 లీటరు, 1.0 లీటర్ ఇంజిన్ సామర్థ్యంతో కస్టమర్లకు అందుబాటులో ఉంటుందని పేర్కొంది. ఇందులో డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్, వన్‌టచ్ లేన్ చేంజ్ ఇండికేటర్, రేడియో స్పీడ్ డిపెండెంట్ వాల్యూమ్ కంట్రోల్ వంటి పలు ప్రత్యేకతలున్నాయని తెలిపింది.

నాలుగేళ్ల కనిష్టానికి జీడీపీ వృద్ధి!

- జీఎస్‌టీ, వ్యవసాయ ఉత్పత్తి పేలవం!
- 2017-18 వృద్ధి రేటు 6.5 శాతమే...
- గణాంకాల శాఖ ముందస్తు అంచనా
- తలసరి ఆదాయ వృద్ధిలోనూ తగ్గుదల

న్యూఢిల్లీ: భారత స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2017 ఏప్రిల్-2018 మార్చి) పేలవంగా ముగియనుందని స్వయంగా కేంద్ర గణాంకాల కార్యాలయం ముందస్తు అంచనాలు వెల్లడించింది. వృద్ధి రేటు కేవలం 6.5 శాతంగానే నమోదవుతుందని ఈ మేరకు శుక్రవారం వెలువడిన గణాంకాలు వెల్లడించాయి. ఈ గణాంకాలే నిజమయితే, దేశ జీడీపీ నాలుగేళ్ల కనిష్టస్థాయికి పడిపోయినట్లవుతుంది. నాలుగేళ్ల ఎన్‌డీఏ ప్రభుత్వ పాలనలో సైతం ఇదే అతితక్కువ వృద్ధి గణాంకమూ అవుతుంది. వస్తు సేవల పన్ను (జీఎస్‌టీ) పేలవ వసూళ్లు, వ్యవసాయ ఉత్పత్తి తగ్గడం ఇందుకు ప్రధాన కారణాల్లో కొన్నని గణాంకాలు వివరించాయి. గణాంకాల ప్రకారం తలసరి ఆదాయ వృద్ధి కూడా 9.7 శాతం (రూ.1,03,219) నుంచి 8.3 శాతానికి (రూ.1,11,782) మందగించే వీలుంది.

ముఖ్యాంశాలు చూస్తే...



- 2014 మేలో నరేంద్రమోదీ ప్రభుత్వం అధికారం చేపట్టింది. 2014-15లో వృద్ధి రేటు 7.5 శాతం. 2015-16లో ఈ రేటు 8 శాతమయితే, 2016-17లో 7.1 శాతంగా నమోదయ్యింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో భారత్ వృద్ధి రేటు మూడేళ్ల గరిష్టస్థాయి 5.7 శాతం పడిపోయి, రెండవ త్రైమాసికంలో కొంత కోలుకుని 6.3%గా నమోదవడం తెలిసిందే.
- తాజా అంచనాల ప్రకారం- ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో తయారీ రంగంలో వృద్ధి రేటు 7.9 శాతం (2016-17) నుంచి 4.6%కి పడిపోనుంది.
- ఇక వ్యవసాయ రంగం చూస్తే (అటవీ, మత్స్య రంగాలూ కలుపుకుని) వృద్ధి రేటు 4.9 శాతం నుంచి 2.1 శాతానికి పడిపోనుంది.
- పెట్టుబడులకు సంబంధించి సూచీ- గ్రాస్ ఫిక్స్‌డ్ క్యాపిటల్ ఫార్మేషన్(జీఎఫ్‌సీఎఫ్) రూ.43.84 లక్షల కోట్లు. ఇది 2016-17లో రూ.41.18 లక్షల కోట్లు. ఈ పరిమాణం పెరుగుతుందన్న అంచనా పెట్టుబడుల వృద్ధి ప్రారంభమయ్యిందనడానికి సంకేతమని సీఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీ పేర్కొన్నారు.
- సీఎస్ఓ అంచనాల ప్రకారం, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, రక్షణ ఇతర సర్వీసులు - ట్రేడ్, హోటెల్స్, రవాణా, కమ్యూనికేషన్లు, బ్రాడ్‌కాస్టింగ్ విద్యుత్, గ్యాస్, నీటి సరఫరా, ఇతర యుటిలిటీ సేవలు, ఫైనాన్షియల్, రియల్టీ, ప్రొఫెషనల్ సర్వీసుల్లో వృద్ధి 7 శాతంగా నమోదవుతుందని అంచనా.

వివిధ అంచనాలు ఇలా...

- 2017-18 వృద్ధి అంచనాను ప్రపంచబ్యాంక్ 7.2 శాతం నుంచి 7 శాతానికి తగ్గించింది. 2019-20 నాటికి 7.4%కి పెరుగుతుందని విశ్లేషించింది.
- ఇక 2017-18కి ఓఈసీడీ వృద్ధి అంచనా 6.7శాతం.
- ఫిచ్ రేటింగ్స్ 6.9% నుంచి 6.7%కి తగ్గించింది. 2018-19కి 7.4% నుంచి 7.3%కి తగ్గించింది.
- ఇక మూడీస్ విషయంలో 2017-18 వృద్ధి అంచనా 7.1 శాతం నుంచి 6.7 శాతానికి తగ్గింది.
- 2017-20 మధ్య సగటు వృద్ధి రేటు 7.6 శాతంగా ఉంటుందని స్టాండర్డ్ అండ్ పూర్స్ విశ్లేషిస్తోంది.
- ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ (ఏడీబీ) 6.7 శాతానికి తగ్గించింది. ఇంతక్రితం అంచనా 7%.

'మినిమం బ్యాలెన్స్'కు ఎస్‌బీఐ కత్తెర!

ఎండీ పీకే గుప్తా సంకేతాలు..

- విమర్శలు, కేంద్రం ఒత్తిడి నేపథ్యం

ముంబై: పొదుపు ఖాతాల కనీస నిల్వ మొత్తం (ఎంబీఏ) నిర్వహణ నిబంధనలు... వీటిని పాటించకపోతే కస్టమర్లపై భారీ చార్జీల మోత. ఇందుకు సంబంధించి వస్తున్న తీవ్ర విమర్శలకు ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం ఎస్‌బీఐ దిగివస్తున్నట్లు కనిపిస్తోంది. కనీస నిల్వను ప్రస్తుత స్థాయి నుంచి తగ్గించాలని, సగటు నిల్వ... దీనిని పాటించకపోతే జరిమానాకు వర్తించే కాలాన్ని సైతం 'నెల' నుంచి 'త్రైమాసికానికి' మార్చాలని ఎస్‌బీఐ నిర్ణయం తీసుకుంటున్నట్లు అత్యున్నత స్థాయి వర్గాలు తెలిపాయి. దీనివల్ల ఒక కస్టమర్ అకౌంట్లో ఒక నెలలో అవసరమైన సగటు నగదు నిల్వ కొరవడినా, మూడు నెలల్లో వచ్చే-పోయే నిధుల వల జరిమానా సమస్య నుంచి ఖాతాదారుడికి ఊరట లభించవచ్చు.

విమర్శల పర్వం...

ఎస్‌బీఐ చార్జీల బాదుడుపై వినియోగదారుల నుంచి పెద్ద ఎత్తున వస్తున్న విమర్శలు, కేంద్రం నుంచి వస్తున్న ఒత్తిడులు ఎస్‌బీఐ తాజా నిర్ణయానికి కారణమని తెలుస్తోంది.



కనీస నిల్వ పాటించని కారణంగా 2017 ఏప్రిల్- నవంబర్ మధ్య కాలంలో ఎస్‌బీఐకి ఫీజులుగా రూ.1,772 కోట్లు లభించాయన్న వార్తల నేపథ్యంలో... తాజా పరిణామాలు చోటుచేసుకోవడం విశేషం. ఎస్‌బీఐ ప్రస్తుతం 40 కోట్ల పొదుపు ఖాతా వినియోగదారులను కలిగి ఉంది. ప్రస్తుతం ఎస్‌బీఐ వసూలు చేస్తున్న రూ.3,000 కనీస నిల్వ విధానం ఇతర పలు ప్రభుత్వ బ్యాంకులతో పోల్చిచూస్తే ఎక్కువకాగా, ప్రైవేటు బ్యాంకులకన్నా తక్కువ. ''నెలవారీ సగటు బ్యాలెన్స్‌పై మేము తరచూ సమీక్షిస్తున్నాం. అక్టోబర్‌లో దీనికి కొంత తగ్గించాం. మళ్లీ ఈ విషయంలో సమీక్ష ప్రక్రియలో ఉన్నాం. వచ్చిన సమాచారం ఆధారంగా నిర్ణయం తీసుకుంటాం'' అని బ్యాంక్ ఎండీ పీకే గుప్తా శుక్రవారం ఇక్కడ విలేకరులకు తెలిపారు.

వైద్య దిక్సూచి 'కేర్ మోటో'!

జబ్బును బట్టి ఏ ఆసుపత్రో, ఏ వైద్యుడో సిఫారసు

- 100 ఆసుపత్రులు, 300 డాక్టర్లతో ఒప్పందం
- త్వరలోనే కర్నాటక, తమిళనాడులకు విస్తరణ
- 3 నెలల్లో రూ.6 కోట్ల నిధుల సమీకరణ
- 'స్టార్టప్ డైరీ'తో సంస్థ ఫౌండర్ డాక్టర్ నిరంజన్ రావూరి




హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: ''పండగొస్తుంది. షాపింగ్‌కెళతాం. అక్కడి డ్రెస్సుల్లో ఒకటి ఎంపిక చేసి.. మనకు నప్పుతుందో లేదో ట్రయల్ వేసుకొని మరీ చూస్తాం. నచ్చితే ఒకే! లేకపోతే ఇంకోటి చూస్తాం! కుదరకపోతే వేరే షాపుకెళతాం'' ఇందులో మనకయ్యే ఖర్చేమీ ఉండదు!

మరి దీన్నే వైద్య సేవలకు అన్వయిస్తే...

''సుస్తీ చేస్తే దగ్గర్లోని ఆసుపత్రికెళతాం. మందులు వాడతాం. తగ్గలేదంటే మరో ఆసుపత్రికెళతాం. మళ్లీ మందులు వాడతాం. ఈ లోపు స్నేహితులో, బంధువులో మరో వైద్యుడిని సూచిస్తే అక్కడికీ వెళతాం'' కానీ వెళ్లిన ప్రతి ఆసుపత్రిలో డాక్టర్ కన్సల్టేషన్, పరీక్షలు, మందులు ఖర్చులు తడిసిమోపడవుతాయి!

పై రెండు ఉదాహరణలతో తెలిసిందొక్కటే.. విండో షాపింగ్‌లా ట్రీట్‌మెంట్ షాపింగ్ ఉచితంగా దొరకదని! దీన్నే వ్యాపారంగా మార్చుకున్నారు నిమ్స్‌లో గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ సర్జన్‌గా ఉన్న డాక్టర్ నిరంజన్ రావూరి. 2016 ఏప్రిల్‌లో హైదరాబాద్ కేంద్రంగా కేర్‌మోటో.కామ్‌ను ఆరంభించారు. సంస్థ సేవలు, ఇతర వివరాలను 'స్టార్టప్ డైరీ'తో పంచుకున్నారు.

సాధారణంగా పేషెంట్లు 3 రకాలు. ఆరోగ్య బీమాతో చికిత్స చేయించుకునేవాళ్లు, బీమా లేకుండా డబ్బుతో చికిత్స చేయించుకునే వాళ్లు, ఆరోగ్యశ్రీ వంటి ప్రభుత్వ పథకాలను వినియోగించుకునే వాళ్లు. నిజానికి 60 శాతం పేషెంట్లు బీమాతో చేయించుకునేవారే. వీళ్ల సమస్యేంటంటే.. ఏ జబ్బుకు ఏ ఆసుపత్రి, ఏ వైద్యుడు సరైన చికిత్స చేస్తాడో తెలియదు. డబ్బులు వృథా చేస్తుంటారు. రోజూ పేషెంట్లు వచ్చి నాకు చెప్పే బాధలే కేర్‌మోటో.కామ్‌కు పునాది వేశాయి. ట్రీట్‌మెంట్ షాపింగ్ ఖర్చును నివారించి ఏ రోగానికి ఏ ఆసుపత్రిలో సరైన చికిత్స అందుతుందో.. అది కూడా అందుబాటు ధరల్లో ఎక్కడ ఉంటుందో చెప్పడమే కేర్‌మోటో.కామ్ పని.



caremotto

6 నెలల్లో మార్కెట్లోకి ఐఓటీ పరికరం..

ప్రస్తుతం మా వద్ద 30 మంది ఉద్యోగులున్నారు. వైద్య పరిభాషతో పాటూ ఏ జబ్బుకు ఎలాంటి చికిత్స ఉంటుందనే అంశాలపై శిక్షణ ఇచ్చిన తర్వాతే ఉద్యోగులను నియమించుకుంటాం. ఐఓటీ ఆధారిత మెడికల్ డివైజ్‌ను అభివృద్ధి చేస్తున్నాం. 40 శాతం అభివృద్ధి పూర్తయింది. మరో 6 నెలల్లో మార్కెట్లోకి విడుదల చేస్తాం. ఇదేంటంటే.. డివైజ్‌ను కొన్న కస్టమర్ బీపీ, షుగర్, హృదయ స్పందన వంటి వివరాలు ఎప్పటికప్పుడు క్లౌడ్ ఆధారంగా కేర్‌మోటోకు చేరుతాయి. ఎలాంటి తేడాను గుర్తించినా.. వెంటనే కస్టమర్‌కు సమాచారం పంపిస్తాం. వెంటనే కస్టమర్ దగ్గర్లోని వైద్యుడిని సంప్రదించే వీలుంటుంది.

3 నెలల్లో రూ.6 కోట్ల సమీకరణ..

2 నెలల్లో డయోగ్నస్టిక్, ఆరోగ్య బీమా, ఫిజియోథెరపీ విభాగాల్లోనూ సేవలు ప్రారంభిస్తాం. తొలిదశలో 10 సెంటర్లతో ఒప్పందం చేసుకుంటాం. ఇప్పటివరకు కేర్‌మోటోలో వ్యక్తిగతంగా రూ.కోటి పెట్టుబడి పెట్టా. విస్తరణ కోసం రూ.6 కోట్లు సమీకరిస్తున్నాం. ఒకరిద్దరు వీసీ ఇన్వెస్టర్లతో చర్చించాం.3 నెలల్లో డీల్ క్లోజవుతుంది. కర్ణాటక, తమిళనాడులో 40 ఆసుపత్రులతో ఒప్పందం చేసుకుని విస్తరిస్తున్నాం.

100 ఆసుపత్రులు.. 300 మంది వైద్యులు..

ప్రస్తుతం హైదరాబాద్‌తో పాటూ విజయవాడ, వైజాగ్, ఒంగోలు, నెల్లూరు, గుంటూరు, కాకినాడల్లోని సుమారు 100 ఆసుపత్రులు, 300 మంది వైద్యులతో ఒప్పందం చేసుకున్నాం. వైద్య ఖర్చులను సమకూర్చేందుకు మిలాప్, ఇంపాక్ట్ గురు వంటి క్రౌడ్‌ఫండింగ్ సంస్థలతోనూ ఒప్పందం చేసుకున్నాం. ఈ మధ్యే శ్రీకాకుళానికి చెందిన ఓ వ్యక్తికి కాలేయ మార్పిడికి మిలాప్ ద్వారా నిధులు సమీకరించాం. కాలేయ దాత దొరకగానే చికిత్స మొదలవుతుంది. కేర్‌మోటోకు 2.64 లక్షల యూజర్లున్నారు. 4,767 కన్సల్టేషన్స్ పూర్తి చేశాం. మా ద్వారా 1,049 సర్జరీలు జరిగాయి. ప్రస్తుతం రోజుకు 120 కాల్స్ వస్తున్నాయి. వీటిల్లో మోకాళ్ల మార్పిడి, కంటి శుక్లాల చికిత్స, కాలేయ మార్పిడి వంటి వ్యాధులకు సంబంధించిన ఫోన్లే ఎక్కువగా ఉంటున్నాయి. 70 శాతం కేసులను నిమ్స్, ఎంఎన్‌జే, పుట్టపర్తి ఆసుపత్రులకే సూచిస్తుంటాం.

అద్భుతమైన స్టార్టప్‌ల గురించి అందరికీ తెలియజేయాలనుకుంటే startups@sakshi.comకు మెయిల్ చేయండి..




నిత్యావసరాల ధరలు (హోల్‌సేల్/క్వింటాల్‌కు)

పత్తి (వరంగల్, వ్యాపారస్తులు)	రూ.4,700 (కనిష్టం)	రూ.5,000 (గరిష్టం)
మిర్చి (వరంగల్, తేజ)	రూ.4,600 (కనిష్టం)	రూ.8,600 (గరిష్టం)
పసుపు (నిజామాబాద్, కొమ్ము)	--	--
ఉల్లి (కర్నూలు)	రూ.2,050 (కనిష్టం)	రూ.3,710 (గరిష్టం)
చక్కెర (చెన్నై)	రూ.3,700	
బియ్యం (కరీంనగర్)	-- (హెచ్ఎంటీ)	
కందిపప్పు (చెన్నై)	రూ.7,100	
సుబాబులు (కృష్ణా)	రూ.4,400 (టన్నుకు)	
ఆయిల్ పామ్ (పశ్చిమ గోదావరి)	--	











చాకొలెట్ గోధుమ రంగులో కొత్త రూ.10 నోట్లు!!



ముంబై: రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా అతిత్వరలో మహాత్మా గాంధీ నూతన సిరీస్‌లో కొత్త రూ.10 నోట్లను చలామణిలోకి తీసుకురానుంది. ఇవి చాకొలెట్ గోధుమ రంగుల్లో ఉండనున్నాయి. వీటిల్లో రిజర్వు బ్యాంక్ గవర్నర్ ఉర్జిత్ పటేల్ సంతకం, భారతీయ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించేలా కోణార్క్ సూర్య దేవాలయం, మహాత్మాగాంధీ చిత్రం, అశోక స్తంభం, స్వచ్ఛ భారత్ లోగో వంటి ఫీచర్లు ఉంటాయని ఆర్‌బీఐ పేర్కొంది. కొత్త నోట్లు తీసుకువస్తున్నప్పటికీ గతంలో తీసుకువచ్చిన అన్ని రూ.10 నోట్లూ చెల్లుబాటు అవుతాయని తెలిపింది.

ఆర్‌కామ్‌పై సీడీబీ దివాలా పిటిషన్ ఉపసంహరణ

ముంబై: తీసుకున్న రుణాలను తిరిగి చెల్లించకపోవడంతో రిలయన్స్ కమ్యూనికేషన్స్ (ఆర్‌కామ్)పై దివాలా చట్టం కింద పరిష్కారం కోరుతూ ఎన్‌సీఎల్‌టీ ముందు దాఖలు చేసిన పిటిషన్‌ను చైనా డెవలప్‌మెంట్ బ్యాంకు (సీడీబీ) ఉపసంహరించుకుంది. పిటిషన్‌ను ఉపసంహరించుకోవాలని అనుకుంటున్నట్టు సీడీబీ తరఫు న్యాయవాది తెలుపగా అందుకు ఎన్‌సీఎల్‌టీ అనుమతించింది. ఆర్‌కామ్‌కు సీడీబీ అతిపెద్ద విదేశీ రుణదాతగా ఉంది. చైనాకు చెందిన మరో రెండు బ్యాంకులతో కలసి సీడీబీ, ఆర్‌కామ్ 2 బిలియన్ డాలర్ల మేర రుణాలు ఇచ్చి ఉంది. అయితే, రుణంలో అధిక శాతం, వడ్డీలు కూడా బకాయి పడటంతో గతేడాది నవంబర్‌లో ఎన్‌సీఎల్‌టీని ఆశ్రయించింది. ఆర్‌కామ్‌తో సంప్రదింపులు జరుపుతున్నట్టు సీడీబీ తాజాగా ఓ వార్తా సంస్థకు తెలిపింది. తన వైర్‌లెస్ ఆస్తులను రూ.24,000 కోట్లకు రిలయన్స్ జియోకు విక్రయించేందుకు ఆర్‌కామ్ గత వారం ఒప్పందం చేసుకున్న విషయం తెలిసిందే.

కొత్త ఏడాది కొత్త శిఖరాలకు

సానుకూలంగా అంతర్జాతీయ సంకేతాలు
- కలసివచ్చిన దేశీయ అంశాలు
- ఇంట్రాడేలోనూ, క్లోజింగ్‌లోనూ సూచీల కొత్త రికార్డ్

కొత్త సంవత్సరం ఐదో రోజునే స్టాక్ సూచీలు కొత్త రికార్డ్‌లను సృష్టించాయి. కొత్త ఏడాది తొలి మూడు రోజులు స్తబ్దుగా నష్టాల్లో కొనసాగిన స్టాక్ మార్కెట్ ఆ తర్వాత రెండు రోజుల్లో లాభాల బాట పట్టింది. ఐదో రోజైన శుక్రవారం నాడు కొనుగోళ్ల జోరుతో స్టాక్‌సూచీలు శిఖర స్థాయిలకు చేరాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 34,000 పాయింట్లు, నిఫ్టీ 10,500 పాయింట్ల ఎగువన ముగిశాయి. అంతర్జాతీయ సంకేతాలు సానుకూలంగా ఉండటంతో పాటు దేశీయంగా పలు అంశాలు కలసిరావడంతో ప్రధాన స్టాక్ సూచీలు–బీఎస్ఈ సెన్సెక్స్, ఎన్ఎస్ఈ నిఫ్టీలు ఇంట్రాడేలోనూ, ముగింపులోనూ కొత్త రికార్డ్‌లు సృష్టించాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 184 పాయింట్లు లాభపడి 34,154 పాయింట్ల వద్ద, నిఫ్టీ 54 పాయింట్ల లాభంతో 10,559 పాయింట్ల వద్ద ముగిశాయి. వరుసగా రెండో రోజూ స్టాక్ సూచీలు లాభపడ్డాయి. ఇక వారం పరంగా చూస్తే, వరుసగా ఐదో వారమూ స్టాక్ మార్కెట్ లాభపడింది. ఈ ఏడాది తొలివారంలో సెన్సెక్స్ 97 పాయింట్లు, నిఫ్టీ 28 పాయింట్లు చొప్పున లాభపడ్డాయి. టెలికం, కన్సూమర్ డ్యూరబుల్స్, రియల్టీ, లోహ, బ్యాంకింగ్, ఫైనాన్షియల్, వాహన షేర్లలో జోరుగా కొనుగోళ్లు జరిగాయి.

మంగళవారం సెన్సెక్స్ లాభాల్లో ప్రారంభమైంది. దేశీయ, విదేశీ ఇన్వెస్టర్ల కొనుగోళ్ల జోరు రోజంతా కొనసాగడంతో సూచీలు దూకుడు కొనసాగింది. ఇంట్రాడేలో సెన్సెక్స్ 219 పాయింట్ల లాభంతో 34,189 పాయింట్ల వద్ద, నిఫ్టీ 61 పాయింట్ల లాభంతో 10,566 పాయింట్లను తాకాయి. ఇవి రెండూ ఈ సూచీలకు జీవిత కాల గరిష్ట స్థాయిలు. సూచీలు ఆల్‌టైమ్ హైని తాకిన తర్వాత కొంత లాభాల స్వీకరణ చోటు చేసుకుంది. అయినప్పటికీ రికార్డ్ స్థాయిల వద్దే స్టాక్ సూచీలు ముగిశాయి.



● లాభాలు ఎందుకంటే....

ప్రపంచ మార్కెట్లు పెరిగాయ్: అమెరికాలో ఉద్యోగ గణాంకాలు అంచనాలను మించడంతో అమెరికా డో జోన్స్ ఇండస్ట్రియల్ యావరేజ్ సూచీ తొలిసారిగా 25 వేల పాయింట్లకు ఎగిసింది. ఈ సూచీతో పాటు ఇతర అమెరికా సూచీలు–ఎస్ అండ్ పీ 500, నాస్‌డాక్ కాంపోజిట్‌లు రికార్డ్ స్థాయికి చేరిన జోష్‌తో ఆసియా మార్కెట్లు లాభపడటం, యూరప్ మార్కెట్లు లాభాల్లో ప్రారంభం కావడం మన మార్కెట్‌పై సానుకూల ప్రభావం చూపించింది.

బ్యాంక్‌ల మూలధన నిధులకు పార్లమెంట్ పచ్చజెండా: ప్రభుత్వ రంగ బ్యాంక్‌లను పటిష్టం చేసేందుకు ఉద్దేశించిన రూ.80,000 కోట్ల మూలధన బాండ్లకు పార్లమెంట్ ఆమోదం లభించడం సెంటిమెంట్‌కు జోష్‌నిచ్చింది.

ద్రవ్యలోటు లక్ష్యం సాకారమే: ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జీడీపీలో 3.2 శాతంగా నిర్దేశించుకున్న ద్రవ్యలోటు లక్ష్యాన్ని ప్రభుత్వం సాధించగలదనే అంచనాలు.

ఫిచ్ నివేదిక: రానున్న ఐదేళ్లలో అత్యంత వేగంగా వృద్ధి చెందే ఆర్థిక వ్యవస్థ మనదేనని అంతర్జాతీయ రేటింగ్ సంస్థ ఫిచ్ తాజా నివేదిక సెంటిమెంట్‌కు కిక్‌నిచ్చింది.

● ఇన్వెస్టర్ల సంపద @ రూ.153.7 లక్షల కోట్లకు

స్టాక్ మార్కెట్ శిఖర స్థాయిలకు చేరడంతో ఇన్వెస్టర్ల సంపద రూ.1.13 లక్షల కోట్లు పెరిగింది. ఇన్వెస్టర్ల సంపదగా పరిగణించే బీఎస్ఈలో లిస్టైన మొత్తం కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.1,13,925 కోట్లు పెరిగి 1,53,77,070 కోట్లకు (2.4 లక్షల కోట్ల డాలర్లకు) ఎగసింది.

స్టాక్ మార్కెట్ డేటా

	టర్నోవర్ (రూ. కోట్లలో)
బీఎస్ఈ	6,120
ఎన్ఎస్ఈ (ఈక్విటీ)	38,343
ఎన్ఎస్ఈ (డెరివేటివ్స్)	3,66,339
ఎఫ్ఐఐ	581
డీఐఐ	243

సూచీల కొత్త రికార్డ్‌లు

సూచీ	ఇంట్రాడే	ముగింపు
సెన్సెక్స్	34,189	34,154
నిఫ్టీ	10,566	10,559

ల్యాంకో కొండపల్లిలో రుణదాతలకు మెజారిటీ వాటా



హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: ల్యాంకో కొండపల్లి పవర్‌లో వ్యూహాత్మక రుణ పునర్‌వ్యవస్థీకరణ (ఎస్‌డీఆర్) పూర్తి అయింది. దీంతో ఈ అనుబంధ కంపెనీలో ల్యాంకో ఇన్‌ఫ్రాటెక్ వాటా 58.91 నుంచి 28.15కు పడిపోయింది. మైనారిటీ షేర్‌హోల్డర్ల వాటా 41.09 నుంచి 19.64కు వచ్చి చేరింది. రుణదాతల వాటా ఏకంగా 52.21 శాతంగా ఉంది. ల్యాంకో కొండపల్లికి 1,466 మెగావాట్ల గ్యాస్ ఆధారిత పవర్ ప్రాజెక్టు ఉంది. గ్యాస్ కొరత, పీపీఏ లేమి కారణంగా 1,108 మెగావాట్ల సామర్థ్యం నిరుపయోగంగా ఉంది. దీని ఫలితంగా మూడేళ్లుగా నష్టాలు చవిచూస్తోంది.

ఆన్‌లైన్ నియామకాలు పెరిగాయ్!

న్యూఢిల్లీ: ఆన్‌లైన్ నియామకాలు పెరిగాయి. డిసెంబర్‌లో వార్షిక ప్రాతిపదికన 13 శాతంమేర వృద్ధి నమోదయింది. నెలవారీగా చూస్తే మాత్రం నియామకాలు స్వల్పంగా తగ్గాయి. ఇక ఈ ఏడాది జాబ్ మార్కెట్‌పై అంచనాలు సానుకూలంగా ఉన్నట్లు... డిసెంబర్‌లో 291 పాయింట్ల వద్ద నిలిచిన మాన్‌స్టర్ ఎంప్లాయిమెంట్ ఇండెక్స్ చెబుతోంది. గతేడాది ఇదే నెలతో పోలిస్తే ఇండెక్స్‌లో 13 శాతం వృద్ధి నమోదయ్యింది. అయితే సీక్వెన్షియల్‌గా... అంటే నవంబర్‌తో పోలిస్తే ఆన్‌లైన్ నియామకాల్లో 2 శాతం క్షీణత కనిపించింది.

ఎయిర్ ఇండియా రేసులో ఉన్నాం!
విస్తారా సీఈవో లెస్లీతింగ్ వెల్లడి



న్యూఢిల్లీ: ప్రభుత్వరంగ ఎయిర్ ఇండియా కొనుగోలుకు టాటా గ్రూపు, సింగపూర్ ఎయిర్‌లైన్స్ బిడ్ వేసే అవకాశాలున్నట్లు ఎయిర్ విస్తారా సీఈవో లెస్లీతింగ్ సంకేతమిచ్చారు. టాటా గ్రూపు, సింగపూర్ ఎయిర్‌లైన్స్‌ల సంయుక్త సంస్థ విస్తారా అన్న విషయం తెలిసిందే. శుక్రవారం ఇక్కడ జరిగిన మీడియా సమావేశంలో లెస్లీతింగ్ మాట్లాడారు. అయితే, టాటాగ్రూపు, సింగపూర్ ఎయిర్‌లైన్స్ కలసి బిడ్ వేస్తాయా లేక విడిగానా అన్న విషయంపై మాత్రం ఆయన స్పష్టత ఇవ్వలేదు. ప్రస్తుతానికైతే అంతర్జాతీయ సేవల్లోకి ప్రవేశించడం, సేవల విస్తరణపైనే ఇరు సంస్థలూ ఫోకస్ చేస్తున్నట్లు చెప్పారు. ఎయిర్‌లైన్స్ మార్కెట్లో 13 శాతం వాటా కలిగి ఉన్న ఎయిర్ ఇండియాను కొనుగోలు చేసేందుకు గతంలోనే ఇండిగో, టాటా గ్రూపు ఆసక్తి వ్యక్తీకరించాయి.

దేశీ ఐటీపై పెరుగుతున్న వ్యయాలు

- 2018లో 11.6 శాతం పెరిగే అవకాశం
- రూ.2,33,273 కోట్లుగా ఉండొచ్చని అంచనా

న్యూఢిల్లీ: డిజిటల్ సేవల వ్యాప్తి దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో దేశీయంగా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీపై (ఐటీ) చేసే వ్యయాలు ఈ ఏడాది 11.6 శాతం పెరిగి రూ.2,33,273 కోట్లకు చేరనున్నట్టు 'క్యాస్ ఏజ్' కన్సల్టింగ్ సంస్థ తన నివేదికలో తెలియజేసింది. 2017లో ఐటీ కోసం నిధుల వినియోగం 12.9 శాతం ఉంటుందని అనుకుంటే, దీనికంటే తక్కువగా 10.3 శాతమే సాధ్యమైంది. దీనికి పెద్ద నోట్ల రద్దు, జీఎస్టీ కారణాలుగా క్యాస్ ఏజ్ కన్సల్టింగ్ వ్యవస్థాపకుడు కపిల్‌దేవ్ సింగ్ పేర్కొన్నారు. 2018లో కంపెనీలు, ప్రభుత్వం ఐటీపై చేసే వ్యయాల్లో 25 శాతం డిజిటల్ టెక్నాలజీ కోసమే ఉంటాయని సంస్థ అంచనా వేసింది. ఇందులో అనలిటిక్స్, మొబిలిటీ, క్లౌడ్ కంప్యూటింగ్ ఉంటాయని తెలియజేసింది. ఐటీ కంపెనీల అధిపతులు, సీఐవోల అభిప్రాయాల ఆధారంగా క్యాస్ ఏజ్ కన్సల్టింగ్ ఈ నివేదికను రూపొందించింది. 60 శాతానికి పైగా కంపెనీలు ఆధునిక డిజిటల్ టెక్నాలజీలైన బిగ్‌డేటా అనలిటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐవోటీ), మెషిన్ లెర్నింగ్, రోబోలపై ఆసక్తిని ప్రదర్శించాయి. డిజిటల్‌లో తొలి విప్లవం సోషల్, మొబైల్, అనలైటిక్స్, క్లౌడ్ (ఎస్ఎంఏసీ) రూపంలో ఉందని, కంపెనీలు తమ వ్యాపార విభాగాల్లో వీటిని అమలు చేస్తున్నాయని సింగ్ పేర్కొన్నారు. 2018లో డిజిటల్‌లో రెండో విప్లవం బిగ్ డేటా అనలైటిక్స్, ఏఐ, ఐవోటీ, మెషీన్ లెర్నింగ్, రోబోల రూపంలో ఉంటుందని, 18–24 నెలల్లో ఇది ప్రధాన విభాగంగా మారుతుందని కపిల్ వివరించారు.



యాంబీ వ్యాలీ నిర్వహణ కష్టం
సుప్రీంకోర్టుకు అఫీషియల్ రిసీవర్



న్యూఢిల్లీ: వేలానికి సిద్ధమవుతున్న సహారా గ్రూప్ యాంబీ వ్యాలీ ఆస్తుల నిర్వహణ కష్టమని బొంబాయి హైకోర్టుకు చెందిన అఫీషియల్ రిసీవర్ అత్యున్నత న్యాయస్థానానికి నివేదించారు. గతేడాది నవంబర్ 23న కేసు విచారణ సందర్భంగా సుప్రీం కీలక వ్యాఖ్యలు చేస్తూ.. యాంబీ వ్యాలీ ఆక్రమణలకు అవకాశం ఉందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. అందుకని వేలం పూర్తయ్యే వరకూ యాంబీ వ్యాలీ ఆస్తుల కస్టోడియన్‌గా వ్యవహరించాలని హైకోర్టు అధికారిక రిసీవర్‌ను ఆదేశించింది. అయితే కస్టోడియన్‌గా విధుల నిర్వహణకు సంబంధించి కొన్ని ప్రత్యేక ఆదేశాలను ఇవ్వాలని కోరుతూ అధికారిక రిసీవర్ సుప్రీంను ఆశ్రయించారు. ఒక తేదీని నిర్ణయించి కేసు విచారణ జరుపుతామని చీఫ్ జస్టిస్ దీపక్ మిశ్రా నేతృత్వంలోని బెంచ్ సూచించింది. మదుపరులకు రెండు సహారా గ్రూప్ కంపెనీలు దాదాపు రూ.25,000 కోట్ల పునఃచెల్లింపుల కేసులో యాంబీ వ్యాలీ వేలానికి సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే.

బులియన్ రూ.లలో

ముంబై		
బంగారం (99.9, 10గ్రా)	29,575	▲ 85
బంగారం (99.5, 10గ్రా)	29,425	▲ 85
వెండి (కిలో)	38,725	▲ 25
చెన్నై		
బంగారం (24 క్యారెట్లు)	– –	
బంగారం (22 క్యారెట్లు)	28,180	▲ 120
వెండి (కిలో)	– –	
హైదరాబాద్		
బంగారం (24 క్యారెట్లు)	30,150	▲ 150
బంగారం (22 క్యారెట్లు)	28,200	▲ 150
వెండి(కిలో)	39,265	▲ 270
ప్రొద్దుటూరు		
బంగారం (24 క్యారెట్లు)	30,400	▲ 50
బంగారం (22 క్యారెట్లు)	28,150	0
వెండి(కిలో)	39,800	0
విశాఖపట్నం		
బంగారం (24 క్యారెట్లు)	30,760	▲ 160
బంగారం (22 క్యారెట్లు)	28,200	▲ 150
వెండి(కిలో)	39,500	0
విజయవాడ		
బంగారం (24 క్యారెట్లు)	30,600	▲ 140
బంగారం (22 క్యారెట్లు)	28,350	▲ 150
వెండి(కిలో)	40,200	▲ 200
ఏపీ బులియన్ అసోసియేషన్		
బంగారం (24 క్యారెట్లు)	30,470	▲ 90
బంగారం (22 క్యారెట్లు)	28,180	▲ 120
వెండి(కిలో)	40,000	▲ 100

గమనిక: గిట్టుబాటు, నిల్వ, పోటీ వంటి పలు అంశాల ప్రాతిపదికన షాపుల మధ్య పసిడి ధరల్లో కొంత వ్యత్యాసం ఉండవచ్చు.

ముడిచమురు... (బ్యారల్)

నైమెక్స్ లైట్ స్వీట్	61.30 (రాత్రి 11.30కు)	$62.01 (గురువారం ముగింపు)
బ్రెంట్	67.53 (రాత్రి 11.30కు)	$68.07 (గురువారం ముగింపు)

కోడిగుడ్లు (హోల్‌సేల్ -నెక్ /100కు రూ.లలో) 6-1-2018

విశాఖ	400–00
చిత్తూరు	398–00
వరంగల్	397–00
ముంబై	437–00
చెన్నై	405–00
విజయవాడ	393–00
గోదావరి	393–00
నమక్కల్	395–00
5-1-2018 ఫామ్ ధర...	
హైదరాబాద్	395–00
రిటైల్ (ఒక గుడ్డుకు)	4.55
బెంగళూరు	395–00
ఢిల్లీ	443–00
కోల్‌కతా	427–00

ఎన్ఎస్ఈ నగదు విభాగంలో ట్రేడైన షేర్లు

కంపెనీ పేరు	ముగింపు ధర	క్రితం ముగింపు
ADANI PO	423.8	409.85
AMBUJA C	273.9	273.45
ASIAN PA	1185.25	1172.05
AXIS BAN	563.25	559.9
BAJAJ AU	3279.85	3264.45
BAJAJ FI	1814.5	1754
BHARTI A	540	523
BOSCH LI	19693.15	19652.65
BHARAT P	487.7	491.5
CIPLA LT	615.15	616.75
COAL IND	278.75	277.8
EICHER M	29237	28570.75
GAIL (IN	494.4	496.7
HCL TECH	900.05	893.1
HDFC LTD	1725.2	1703.2
HDFC BAN	1863.6	1859.9
HERO MOT	3744.65	3738.9
HINDALCO	276.4	279.8
HIND.petrol	415	418.85
HIND.unilever	1356.55	1352.25
INDIABUL	1198.95	1183.95
ICICI BA	312.9	314.7
INDUSIND	1698.2	1646.6
BHARTI I	372.6	379.05
INFOSYS	1012	1015.4
INDIAN O	383.85	387.3
ITC LTD	262.9	261.55
KOTAK MA	1003.05	1000.4
LARSEN &	1314.9	1315.7
LUPIN LI	900.15	878.15
MAHINDRA	756.35	756
MARUTI S	9433.85	9386.25
NTPC LTD	177.5	177.1
OIL AND	198.45	199.5
POWER GR	201.25	200.35
RELIANCE	923.25	920.3
STATE BA	306.35	308.5
SUN PHAR	578.75	581.2
TATA MOT	431.6	429.95
TATA STE	770.7	760.25
TATA CON	2689.2	2657.1
TECH MAH	525.45	522.55
ULTRATEC	4395.8	4345.5
UPL LIMI	774.2	781.65
VEDANTA	339.55	339.1
WIPRO LT	309.55	311.65
YES BANK	332.85	317.1
ZEE ENTE	586.85	580
నిఫ్టీ నెక్ట్స్ ఫిఫ్టీ		
ABB INDI	1435.1	1433.3
ACC LIMI	1809.95	1801.35
ASHOK LE	127.45	126.95
BAJAJ FI	5127.2	5062.55
BANK OF	161.8	163.9
BHARAT E	182.3	180.05
BHEL	102.35	100.75
BRITANNI	4644.1	4626.4
CADILA H	440.2	431.5
COLGATE	1100.7	1094.35
CONTAINE	1379.3	1376.3
CUMMINS	957.2	972.95
DABUR IN	358.2	355
DLF LIMI	259.95	257.5
AVENUE S	1243.4	1203.1
EMAMI LI	1327.95	1328.65
GLAXOSMI	2488.2	2477.55
GLENMARK	591.6	589.4
GODREJ C	990.05	989.45
GLAXOSMI	6398.45	6402.8
HAVELLS	566.05	562.85
HIND.zinc	313.8	317.85
ICICI PR	394.15	379.9
IDEA CEL	115.8	104.55
INTERGLO	1198.6	1213.65
JSW STEE	285.1	277.15
LIC HOUS	571.25	567.6
MARICO L	326.95	323.35
UNITED S	3953.25	3688.85
MOTHERSO	381	375.35
MRF LTD	72905.9	71219.85
NHPC LTD	33.55	33.75
NMDC LTD	158.55	154.75
ORACLE F	4101.65	4060.75
OIL INDI	380.5	381.55
PIRAMAL	2853.5	2819.3
PETRONET	252.15	252.7
POWER FI	125.05	125.3
P&G HYGI	9326.25	9309.9
PIDILITE	910.2	905.6
PUNJAB N	176	176.45
RURAL EL	161.45	161.95
STEEL AU	97.4	97.9
SHREE CE	18964.5	17978.35
SIEMENS	1286.7	1277.05
SHRIRAM	1480.05	1468.85
SUN TV N	1037.95	1028.2
TATA POW	99.55	99.6
TITAN CO	909.7	892.9
TORRENT	1420.75	1393.9

బీఎస్ఈలో ఏపీ,టీఎస్ స్టాక్స్

కంపెనీ పేరు	ముగింపు ధర	క్రితం ముగింపు
AditSpin	8.31	8.13
Alphageo	931.9	928.85
Alu Flouride	142.5	139.4
Amar Raja Bat	862.3	839.85
And Bank	58.65	59.45
And Cemen	14.54	13.98
And Paper	346.55	332.45
And Petro	64.25	61.2
Anjani Portl	264	247.8
Aries Agro Ltd	246	241
Aurobindo Ph	671.1	668.65
Avantel Soft	530	509.05
Avanti Feeds	2694.1	2547.85

A B C D

E F G H

I J K L

M N O P

R S T U

V W X Z

ఫిబ్రవరి 9 నుంచి రెవెన్యూ క్రీడా, సాంస్కృతిక ఉత్సవాలు

ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు



రెవెన్యూ క్రీడలు, సాంస్కృతిక ఉత్సవాల బ్రోచర్ ఆవిష్కరిస్తున్న ఉద్యోగులు

గాంధీనగర్ (విజయవాడ సెంట్రల్): వచ్చేనెల 9, 10, 11 తేదీల్లో కాకినాడ నగరంలో 5వ రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడలు, సాంస్కృతిక ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు తెలిపారు. విజయవాడలో శుక్రవారం ఆయన క్రీడలు, ఉత్సవాల వివరాలను మీడియాకు వెల్లడించారు. రెవెన్యూ, సర్వే, పౌరసరఫరాల శాఖ, గణాంకశాఖ, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు 22 అంశాల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఒక్కో జిల్లా నుంచి 100 మందికి మించకుండా క్రీడాకారులు పోటీల్లో పాల్గొనవచ్చునని తెలిపారు. క్రీడా, సాంస్కృతిక ఉత్సవాలను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్‌కుమార్, సీసీఎల్‌ఏ ప్రధాన కార్యదర్శి అనిల్ చంద్ర ప్రారంభిస్తారన్నారు. ఈ ఏడాది కామ్రేడ్ సుధాకర్ ప్రసాద్ పేరిట రోలింగ్ షీల్డ్ ప్రవేశపెడుతున్నట్లు చెప్పారు. అనంతరం క్రీడా, సాంస్కృతిక ఉత్సవాల వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. కాగా సీపీఎస్ రద్దు, జీవో 107, 121 రద్దు కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ఎస్టీవో కార్యాలయాల ఎదుట ధర్మయుద్ధం పేరిట ఒక రోజు నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వెంకటేశ్వర్లు చెప్పారు. సమావేశంలో సీపీఎస్ ఎంప్లాయిస్ అసోయేషన్ ప్రధాన కార్యదర్శి పఠాన్ బాజీ, జేఏసీ నాయకులు అంజిప్రసాద్, ఈశ్వర్, శ్రీనివాస్, కృష్ణకుమార్ పాల్గొన్నారు.

రైతు సాధికార సంస్థకు సీఈవోను నియమించాలి

ఏపీ రైతు సంఘం డిమాండ్

సాక్షి, అమరావతి: ఏపీ రైతు సాధికార సంస్థకు పూర్తిస్థాయి సీఈఓను నియమించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్ చేసింది. రుణమాఫీలో ఎదురవుతున్న సమస్యలను, నిధుల విడుదలలో జాప్యాన్ని నివారించేందుకు పూర్తిస్థాయి కార్యనిర్వహణాధికారి ఉండాలని శుక్రవారం ప్రభుత్వానికి సూచించింది. రైతులు నిత్యం కృష్ణాజిల్లా గన్నవరంలోని రైతు సాధికార సంస్థ కార్యాలయం చుట్టూ ప్రదక్షణలు చేస్తున్నా పట్టించుకునే నాధుడే లేడని సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పి.రామచంద్రయ్య, కేవీవీ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో 55 లక్షల మంది రైతులకు రూ.24 వేల కోట్ల మేర రుణమాఫీ ప్రకటించి ఏళ్లు గడుస్తున్నా ఇప్పటివరకూ కొలిక్కిరాలేదన్నారు. అలాగే, ఇంతవరకు మూడో విడత నిధులు కూడా రాలేదని పేర్కొన్నారు. రైతు సాధికార సంస్థకు పూర్తిస్థాయి బాధ్యుడు లేకపోవడంవల్లే ఈ సమస్యలు పరిష్కారం కావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

దళితులపై టీడీపీ వర్గీయుల దాడి

అర్జీలు రాస్తున్నవారిపై దౌర్జన్యం



చికిత్స కోసం 108 వాహనంలో బాధిత దళితులు

డెంకాడ (నెల్లిమర్ల): జన్మభూమి సభలో అందించేందుకు అర్జీలు రాసుకుంటున్న దళితులపై టీడీపీ వర్గీయులు దాడిచేసిన సంఘటన విజయనగరం జిల్లాలో శుక్రవారం చోటుచేసుకుంది. దీనికి సంబంధించి బాధితులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. డెంకాడ మండలం మోదవలస గ్రామంలో శుక్రవారం నిర్వహిస్తున్న జన్మభూమి గ్రామసభలో అందించేందుకు గంట్రేటి గణేశ్ అనే దళితుడు రోడ్డుపక్కనే కూర్చుని అర్జీలను రాస్తున్నారు. ఆ సమయంలో అదే పంచాయతీకి చెందిన టీడీపీ నాయకులు యర్నింటి శ్రీను, రాములు అక్కడకు చేరుకుని దళితుల సమస్యలపై వినతులు ఇచ్చేందుకు జన్మభూమి సభకు రావద్దని హుకుం జారీ చేశారు. తాను వస్తాననడంతో దాడిచేసి కొట్టారని గణేష్ చెప్పారు. అడ్డుకున్న మరికొందరిపైనా దాడి చేశారని తెలిపారు. ఈ ఘటనలో గంట్రేటి గణేష్‌తో పాటు పోలిపల్లి కాంత, సంతోష్, భూషణరావు కూడా గాయపడ్డారు. వారిని 108 వాహనంలో చికిత్స నిమిత్తం విజయనగరం జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

బాసటగా వెళ్తున్న వారిపైనా దాడి

టీడీపీ నాయకుల దాడిలో గాయపడిన వారిని చికిత్స నిమిత్తం 108 వాహనంలో తరలిస్తుండగా వారి వెంట కొందరు దళితులు ఆటోల్లో విజయనగరం బయలుదేరారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు వారిని సైలర్స్ అకాడమీ సమీపంలో అడ్డుకుని కర్రలతో దాడి చేశారు. అటుగా వస్తున్న పోలీస్ మొబైల్ వాహనాన్ని చూసి వెళ్లిపోయారని బాధిత దళితులు తెలిపారు. దాడికి పాల్పడిన వారి వివరాలు పోలీసులు సేకరించారు. గాయపడిన దళితులను వైఎస్సార్‌సీపీ నెల్లిమర్ల నియోజకవర్గ సమన్వయకర్త పెనుమత్స సురేష్‌బాబు పరామర్శించారు.

సంద్రంలో వడి.. జాలర్లలో అలజడి

- చేపల వేటకు అడ్డంకిగా మారిన అండర్ వాటర్ కరెంట్
- గాలివాటంతో ప్రతికూల వాతావరణం
- రోజుల తరబడి సముద్రంలోనే లంగరు
- వేటకెళ్లిన ప్రతిసారీ రూ. 25 వేలు నష్టం
- ఆందోళన చెందుతున్న మత్స్యకారులు
- ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి
- మరో నెల ఇదే పరిస్థితి అంటున్న నిపుణులు

సాక్షి, విశాఖపట్నం



సముద్రంలో కొన్నాళ్లుగా చోటుచేసుకుంటున్న పరిణామాలు మత్స్యకారుల్లో అలజడిని రేపుతున్నాయి. సముద్రంలో అండర్ వాటర్ కరెంట్(నీటి అడుగున ప్రవాహం.. దీనిని మత్స్యకారులు వడిగా పిలుస్తారు) తీవ్రంగా ఉండడం వల్ల వేట సాగించడానికి వీల్లేకుండా పోతోంది. దీంతో రోజుల తరబడి నడి సంద్రంలోనే బోట్లను లంగరేసి ఉంచేసి అక్కడి ఉండిపోవాల్సి వస్తోంది. సాగరంలో ఈ ప్రతికూల పరిస్థితుల వల్ల తమకు తీరని నష్టం వాటిల్లుతోందని మత్స్యకారులు ఆందోళన చెందుతున్నారు. అసలే ఈ ఏడాది సీజను అనుకూలంగా లేక ఆశించిన స్థాయిలో చేపల లభ్యత ఉండడం లేదు. ఒక మరబోటు 15 రోజుల పాటు సముద్రంలో వేట సాగిస్తుంది. ఒక్కో బోటులో 8–10 మంది జాలర్లు ఉంటారు. ఒకసారి వేటకు నాలుగు వేల లీటర్ల డీజిల్, 10 టన్నులకు పైగా ఐస్, బోటు సిబ్బందికి రేషన్ అవసరమవుతుంది. వీటన్నిటికి రూ.2.50 లక్షల పెట్టుబడి అవసరమవుతుంది. ఇంతలా పెట్టుబడి పెట్టినా తగినంతగా చేపలు లభ్యం కావడం లేదు. తాజాగా వడి వల్ల సగం రోజులు వేట సాగడం లేదు. చేపలు సరిగ్గా దొరక్క సగటున రూ. 20 నుంచి 25 వేల వరకు నష్టాన్ని చవి చూస్తున్నారు.

'వడి' వల్ల నష్టం ఇలా..!

తీరం నుంచి 12 నాటికల్ మైళ్ల ఆవల లోతు ఎక్కువగా ఉన్న చోట మత్స్య సంపద సమృద్ధిగా లభిస్తుంది. అందువల్ల మత్స్యకారులు ఆ ప్రాంతంలో సముద్ర ఉపరితలం నుంచి 60 మీటర్ల లోతు వరకు వల వేసుకుంటూ ముందుకు వెళ్లి వేట సాగిస్తారు. అయితే సముద్రం అడుగున అండర్ వాటర్ కరెంటు(వడి) ఉంటే బోటు స్థిరంగా ఒకే చోట ఉండదు. వేసిన వల వడి ప్రవాహానికి చుట్టుకుపోయి పనికిరాకుండా పోతుంది. ఇలా చేపల లభ్యం కాకపోవడమే కాదు.. లక్షలాది రూపాయల విలువ చేసే వలలు కూడా దెబ్బతింటున్నాయి. బంగాళాఖాతంలో కోల్‌కతా నుంచి చెన్నై వరకు ఈ సీజనులో అండర్ వాటర్ కరెంటు కొనసాగుతూ ఉంటుంది. సముద్రంలో ఇది 200 కిలోమీటర్ల పరిధి వరకూ ప్రభావం చూపుతుంది. గాలుల దిశ మారినప్పుడు ఇది ఏర్పడుతుంటుంది. ఏటా నవంబరు నుంచి జనవరి వరకు వడి తీవ్రత అధికంగా ఉంటుంది. ఈ సంవత్సరం ఎప్పుడూ లేనంత ఎక్కువగా ఉందని మత్స్యకారులు చెబుతున్నారు. అంతేకాకుండా బోటులో అతి కష్టంపై ప్రయాణించాల్సి వస్తుంది. దీంతో రెట్టింపు డీజిల్ ఖర్చవుతుంది.

లంగరేసిన బోట్లు 150కి పైనే..

రాష్ట్రవ్యాప్తంగా వివిధ ఓడరేవుల నుంచి 1,500కు పైగా మరబోట్లు చేపలవేట సాగిస్తున్నాయి. ఇందులో విశాఖ ఫిషింగ్ హార్బర్ నుంచి 700, కాకినాడ నుంచి 500కు పైగా నిజాంపట్నం, కళింగపట్నం, మచిలీపట్నం, భీమిలి తదితర ఓడరేవులకు చెందిన మరబోట్లు మరికొన్ని ఉన్నాయి. వీటిలో దాదాపు 150కి పైగా బోట్లు వడి ప్రభావంతో వేటకు వీలుపడక సముద్రంలోనే లంగరేసి ఉంచేసినట్టు మత్స్యకారులు చెబుతున్నారు. వేట నిలిపివేసి నాలుగైదు రోజుల పాటు ఒకేచోట ఉంచడం వల్ల తీవ్రంగా నష్టపోతున్నామని మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమయంలో ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

గాలుల దిశ మార్పు వల్లే..

సముద్రపు అడుగున నీటి ప్రవాహాలుంటాయి. వీటినే వడి అంటారు. గాలుల దిశ మారినప్పుడు ఇవి ప్రభావం చూపుతాయి. బంగాళాఖాతంలోని తూర్పు కోస్తా ప్రాంతంలో కోల్‌కతా నుంచి చెన్నై వరకు ఈ సీజనులో నీటి ప్రవాహాల తీవ్రత ఎక్కువగా ఉంటుంది. 200 మీటర్ల లోతు వరకు సవ్య, అపసవ్య దిశల్లో ప్రభావం చూపుతుంది. ఆ సమయంలో చేపల వేట సాగించడం కష్టమవుతుంది.

– డాక్టర్ వీఎస్ఎన్ మూర్తి, రిటైర్డ్ ప్రిన్సిపల్ సైంటిస్ట్, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓషనోగ్రఫీ

పోలీస్‌స్టేషన్‌లో యువకుడి ఆత్మహత్య

బాలిక కిడ్నాప్ కేసులో నిందితుడు



ఆత్మహత్య చేసుకున్న శ్రీనివాసరావు

రేపల్లె: బాలిక కిడ్నాప్ కేసులో నిందితుడైన ఓ యువకుడు పోలీస్ స్టేషన్‌లో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన గురువారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు, బంధువుల కథనం ప్రకారం గుంటూరు జిల్లా రేపల్లె మండలంలోని గుడ్డికాయలంకకు చెందిన యరగళ్ల శ్రీనివాసరావు (21)కు పట్టణానికి చెందిన పదో తరగతి చదువుతున్న విద్యార్థినికి మధ్య కొంతకాలంగా ప్రేమ వ్యవహారం నడుస్తోంది. ఈ క్రమంలో డిసెంబర్ 30న విద్యార్థినిని స్కూల్‌కు వెళ్లే మార్గం నుంచి తీసుకువెళ్లాడు. విద్యార్థిని తల్లిదండ్రులు 31న పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు విచారణ జరిపారు. శ్రీనివాసరావు బంధువులు బుధవారం విద్యార్థినిని పోలీసులకు అప్పగించగా, పోలీసులు బాలికను ఆమె తల్లిదండ్రులకు అప్పగించారు. శ్రీనివాసరావును అతని బంధువులు గురువారం సాయంత్రం పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చారు. ఆ సమయంలో సీఐ, ఎస్ఐ, సిబ్బంది వెహికిల్ చెకింగ్‌లో ఉండడంతో శ్రీనివాసరావు అతని బంధువులు వేచివున్నారు. రాత్రి సుమారు 8 గంటలకు శ్రీనివాసరావు స్టేషన్‌లోని బాత్‌రూమ్‌కు వెళ్లాడు. ఎంతసేపటికీ రాకపోవడంతో బంధువులు చూసేసరికి బాత్‌రూమ్‌లో ఉరివేసుకుని ఉన్నాడు.

7 నుంచి ఫ్లెమింగో ఫెస్టివల్

తిరుపతి సెంట్రల్: నెల్లూరు జిల్లాలో ఫ్లెమింగో ఫెస్టివల్ 7 నుంచి ప్రారంభమవుతుందని ఏపీ టూరిజం తిరుపతి రీజియన్ డైరెక్టర్ జయప్రకాష్ తెలిపారు. 3 రోజులపాటు జరిగే ఈ విదేశీ పక్షుల పండుగకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. తిరుపతిలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. పులికాట్ సరస్సుకు ప్రతి ఏటా జనవరిలో వేల సంఖ్యలో అరుదైన విదేశీ పక్షులు వస్తుంటాయని తెలిపారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని 2001 నుంచి ఏటా ఫ్లెమింగో ఫెస్టివల్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది కూడా దాదాపు 60 వేల విదేశీ పక్షులు పులికాట్ సరస్సుకు వచ్చాయని చెప్పారు. కార్యక్రమంలో ఏపీ టూరిజయం ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సుబ్రమణ్యంరాజు, పీఆర్‌వో చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చెవిరెడ్డిపై కేసు కొట్టివేత



తిరుపతి లీగల్: సీఎం చంద్రబాబు నాయుడు బ్యానర్లు, ఫ్లెక్సీ బోర్డులు తొలగించారన్న అభియోగం కింద చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిపై నమోదైన కేసును కొట్టివేస్తూ తిరుపతి మూడో అదనపు జూనియర్ సివిల్ జడ్జి జస్టిస్ సాయికుమారి శుక్రవారం తీర్పు చెప్పారు. కేసులోని వివరాల మేరకు 2014 జనవరి 13న సంక్రాంతి పండుగకు సీఎం చంద్రబాబు నారావారిపల్లెకు వస్తున్నారన్న సందర్భంగా రెండురోజులు ముందుగా చంద్రగిరి టీడీపీ నాయకుడు కె.ఇందుశేఖర్ మహిళా వర్సిటీ క్రాస్ నుంచి తుమ్మలగుంట రోడ్డు చాముండేశ్వరి దేవాలయం వరకు 99 ఫ్లెక్సీ బోర్డులు, బ్యానర్లను ఏర్పాటు చేశారు. వాటిని వైఎస్సార్‌సీపీకి చెందిన ఎమ్మెల్యే భాస్కర్‌రెడ్డి టీడీపీపై కోపంతో తొలగించారని ఆయన ఎంఆర్‌పల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అప్పటి డీఎస్పీ వెంకటరామానుజులు, ఎస్ఐ ఆదినారాయణరెడ్డి కేసు దర్యాప్తు చేసి ఎమ్మెల్యేపై కేసు నమోదు చేశారు. కేసు పూర్వాపరాలు పరిశీలించిన న్యాయమూర్తి దీన్ని తప్పుడు ఫిర్యాదుగా భావించి ప్రాసిక్యూషన్ సరైన సాక్షాధారాలతో నిరూపించకపోవడంతో ఎమ్మెల్యేపై కేసును కొట్టివేస్తూ తీర్పు చెప్పారు.

సగం మంది ప్రిన్సిపాళ్లు అనర్హులే..

హైకోర్టు తీర్పుతో వైద్య విద్యా శాఖలో అలజడి

సాక్షి, అమరావతి: వైద్యవిద్యా సంచాలకులు, అకడమిక్ వైద్య సంచాలకులు, ప్రిన్సిపాల్, సూపరింటెండెంట్ నియమకాల్లో హారిజాంటల్ సీనియారిటీని(అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధుల్లో చేరినప్పటి నుంచి) పరిగణనలోకి తీసుకోవాలంటూ హైకోర్టు ఇచ్చిన తీర్పు వైద్య విద్యా శాఖలో అలజడి రేపింది. మంత్రి కామినేని శ్రీనివాస్ ఇష్టారాజ్యంగా పదవులిచ్చిన వారందరికీ హైకోర్టు ఆదేశాలతో గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. న్యాయస్థానం ఆదేశాలు అమలు చేస్తే సగం మంది ప్రిన్సిపాళ్లు అనర్హులవుతారని వైద్య విద్యా శాఖ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటివరకూ పదోన్నతులకు వర్టికల్ సీనియారిటీని (ఏపీపీఎస్సీ నియామకం ద్వారా సివిల్ అసిస్టెంట్ సర్జన్‌గా ఉద్యోగం పొందిన వారు) పరిగణనలోకి తీసుకునేవారు. ఇకపై పదోన్నతులకు హారిజాంటల్ సీనియారిటీని మాత్రమే తీసుకోవాలని హైకోర్టు ఆదేశించడంతో.. అడ్డంగా అందలమెక్కిన వారి గొంతులో పచ్చి వెలక్కాయ పడినట్లయ్యింది.

రెండు సీనియారిటీలు కాదని: హారిజాంటల్ సీనియారిటీ, వర్టికల్ సీనియారిటీ రెండింటిలోనూ జూనియర్లయిన వారికే మంత్రి కామినేని పదోన్నతులు కల్పించారు. ఎవరిని పడితే వారిని ప్రిన్సిపాళ్లుగా కూర్చోబెట్టారు. ఉదాహరణకు.. గుంటూరు ప్రిన్సిపాల్‌గా ఉన్న డాక్టర్ రాజునాయుడు, సూపరింటెండెంట్ ఇద్దరూ ఏ సీనియారిటీలోనూ ముందంజలో లేరు. అయినా సరే పారిశ్రామికవేత్తల ప్రోద్బలం, మంత్రి అండదండలతో రాష్ట్రంలోనే పేరు మోసిన గుంటూరు ప్రభుత్వ వైద్య కాలేజీకి బాస్‌లుగా వ్యవహరిస్తున్నారు. అనంతపురం, నెల్లూరు, విశాఖ ఇలా పలు జిల్లాల్లోని వైద్య కాలేజీల్లోనూ పరిస్థితి ఇలాగే ఉంది.

దళిత ప్రొఫెసర్లకు మొండిచేయి: దళిత వర్గానికి చెందిన సీనియర్ వైద్యులకు డీఎంఈ పదవి అందని ద్రాక్షగానే కనిపిస్తోంది. డీఎంఈ, అకడమిక్ డీఎంఈ జాబితాలో పలువురు దళిత వర్గానికి చెందిన సీనియర్లున్నారు. ఎస్సీ వర్గానికి చెందిన డాక్టర్ కె.వెంకటేశ్ వర్టికల్ సీనియారిటీలో మొదటి స్థానంలోనూ, హారిజాంటల్ సీనియారిటీలో మూడో స్థానంలోనూ ఉన్నారు. తన మాట వినడం లేదంటూ వెంకటేశ్‌ను మంత్రి నిర్దాక్షిణ్యంగా తొలగించారు. ఈయనతో పాటు డా.రాజ్యలక్ష్మి (మెటర్నిటీ ఆస్పత్రి, విజయవాడ), డా.రాంప్రసాద్ (కర్నూలు) సీనియర్లుగా ఉన్నారు. కానీ ఇలాంటి వారందరినీ పక్కకు పెట్టి మరీ మంత్రి తన వారికి పదవులిచ్చేందుకు సిద్ధమయ్యారు. హైకోర్టు తీర్పు తర్వాత కూడా మంత్రి తీరులో మార్పు రాలేదని తెలుస్తోంది. హైకోర్టు తీర్పు నేపథ్యంలో ప్రస్తుత డీఎంఈ డాక్టర్ సుబ్బారావు రెండు, మూడు రోజుల్లో పదవి నుంచి తప్పుకోనున్నారు. ఈ స్థానంలో విజయవాడ సిద్ధార్థ వైద్య కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ శశాంక్‌ను నియమించాలని మంత్రి కామినేని ప్రతిపాదించారు.

అమ్మవారికీ భద్రత కరువే

వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి సుధాకర్‌బాబు



విజయవాడ సిటీ: చంద్రబాబు పరిపాలనలో ప్రజలకే కాకుండా అమ్మవారికి కూడా భద్రత కరువైందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి టీజేఆర్ సుధాకర్‌బాబు అన్నారు. విజయవాడ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. దుర్గగుడిలో అర్ధరాత్రి తాంత్రిక పూజలు జరిగినట్లు వీడియో క్లిప్పింగ్స్‌లో స్పష్టమైన ఆధారాలుంటే మళ్లీ విచారణ కమిటీ ఏమిటని మండిపడ్డారు. లోకేశ్‌కు రాజయోగం కోసమే టీడీపీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న ఈ పూజలు చేయించినట్లు ప్రజలు భావిస్తున్నారన్నారు. సీఎం చంద్రబాబు ఎందుకు నోరు విప్పలేదని ప్రశ్నించారు. గతంలో అమ్మవారి కిరీటాన్ని సాహూ అనే దొంగ చోరీ చేస్తే ఆ స్థానంలో పోలీసుల చేత నకిలీ కిరీటాన్ని పెట్టించిన చరిత్ర చంద్రబాబుదని గుర్తు చేశారు. ప్రస్తుతం దుర్గగుడిలో జరిగింది కేలవం తాంత్రిక పూజలేనా? అసలు అమ్మవారి నగలన్నీ భద్రంగా ఉన్నాయా? లేవా అనే అనుమానాలపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

టీడీపీ నేతల ఒత్తిడితో వైఎస్సార్‌సీపీ కార్యకర్త అరెస్ట్

- ఫేస్‌బుక్‌లో చంద్రబాబుపై అవమానకర పోస్టింగ్ పెట్టారంటూ ఆరోపణ
- ఫిర్యాదుదారులు లేకపోవడంతో కేసు నమోదుకు నానా తంటాలు
- అక్రమ అరెస్టును నిరసిస్తూ వైఎస్సార్‌సీపీ నేతల బైఠాయింపు



స్టేషన్‌లో సీఐతో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నేత సురేష్‌కుమార్, నాయకులు

తాడికొండ: టీడీపీ నాయకుల ఒత్తిడితో వైఎస్సార్‌సీపీ కార్యకర్తను అక్రమంగా అరెస్ట్ చేసి అనంతరం కేసు నమోదుకు ఎవరూ ముందుకు రాకపోవడంతో హైడ్రామా నడిపిన ఘటన గుంటూరు జిల్లా తాడికొండ పోలీస్‌స్టేషన్ పరిధిలోని బండారుపల్లి గ్రామంలో జరిగింది. వివరాల ప్రకారం బండారుపల్లి గ్రామానికి చెందిన గుంటుపల్లి రాంబాబు అనే వ్యక్తి ఇంట్లో దీపావళి పండుగ నాడు చిన్నపిల్లలు కాగితాలతో బొమ్మ తయారు చేసి దానిపై పెన్నుతో చంద్రబాబు నరకాసురుడు అని రాసిన అనంతరం రాకెట్‌కు తగిలించి ఎగరేశారు. ఆ సమయంలో పిల్లల వెంట ఉన్న రాంబాబు చిన్నారుల ఆటలను చూసి నవ్వుకుంటూ వీడియోలో నిలబడ్డాడు. ఆ వీడియోను ఫేస్‌బుక్‌లో పోస్టింగ్ చేశారు. ఆ వీడియో షేరింగ్ అవుతూ గ్రామానికి చెందిన టీడీపీ నాయకుల కంటపడింది. అధికార పార్టీ నాయకుల ఒత్తిడితో పోలీసులు గురువారం అర్ధరాత్రి రాంబాబు ఇంటికి వెళ్లి అదుపులోకి తీసుకున్నారు. రాత్రంతా పోలీస్ స్టేషన్‌లోనే బంధించారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు మాకుమ్మడిగా వచ్చి ఎందుకు అరెస్టు చేశారని ప్రశ్నించగా పొంతనలేని సమాధానాలు చెప్పారు. శుక్రవారం వేకువజామునే ఠాణాకు చేరుకున్న వైఎస్సార్‌సీపీ తాడికొండ నియోజకవర్గ కన్వీనర్ కత్తెర సురేష్ కుమార్ అక్కడే బైఠాయించారు. వ్యవహారం తేలేవరకు పోలీస్‌స్టేషన్ వదిలివెళ్లేది లేదని స్పష్టం చేశారు. గ్రామం నుంచి ఫిర్యాదు చేసేందుకు ఏ ఒక్కరూ రాకపోవడంతో పోలీసులు తర్జన భర్జనలు పడ్డారు. ఎట్టకేలకు రాత్రి 8.30 గంటలకు గ్రామానికి చెందిన టీడీపీ నేత దండమూడి సాంబశివరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. స్టేషన్ బెయిల్ ఇచ్చేందుకు సీఐ నిరాకరించడంతో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు అక్రమ అరెస్టును నిరసిస్తూ ఠాణా ఎదుట రోడ్డుపై బైఠాయించారు. దీంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

ఓటుతో బాబుకు బుద్ధి చెప్పాలి

- 'జగనన్న కోసం' సదస్సులో వైఎస్సార్‌సీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి పిలుపు
- సీఎం కుటుంబం కోసమే దుర్గమ్మ గుడిలో తాంత్రిక పూజలు
- ఓటుకు కోట్లు నుంచి తప్పించుకునేందుకే 'హోదా' తాకట్టు పెట్టారు: మేకపాటి
- లోకేశ్‌కు తప్ప యువతకు ఉద్యోగాలు ఏవి?: రోజా



సదస్సులో మాట్లాడుతున్న సజ్జల రామకృష్ణారెడ్డి

సాక్షి ప్రతినిధి, నెల్లూరు: ఓటు అనే వజ్రాయుధంతో సీఎం చంద్రబాబుకు బుద్ధి చెప్పాలని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాజకీయ కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి యువతకు పిలుపునిచ్చారు.రాష్ట్రంలో అవినీతి, అరాచకాలు తారస్థాయికి చేరాయని, సీఎం చంద్రబాబు అహంకారపూరితంగా దుష్టపాలన కొనసాగిస్తూ ప్రజల్ని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ధ్వజమెత్తారు. నెల్లూరులో వైఎస్సార్‌సీపీ జిల్లా యువజన విభాగం నేతృత్వంలో 'జగనన్న కోసం' పేరిట శుక్రవారం భారీ సదస్సు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో యువత తరలివచ్చారు. రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు ప్రజలపై కక్షగట్టినట్లు పాలన సాగిస్తున్నారని విమర్శించారు. చంద్రబాబు కుటుంబంకోసం విజయవాడలోని దుర్గమ్మ గుడిలో తాంత్రిక పూజలు చేయిస్తున్నారన్నారు. విద్యార్థులపై వేధింపులు, దళితులకు అవమానాలు, చెన్నంపల్లి కోటలో తవ్వకాలు వంటివన్నీ బాబు కనుసన్నల్లోనే సాగుతున్నాయన్నారు. ఎంపీ అవినాశ్‌రెడ్డి మాట్లాడుతుంటే దౌర్జన్యంగా, రౌడీలా మైక్‌ను కట్ చేయించి తీసుకోవటమేంటని ప్రశ్నించారు.

హోదా వచ్చి ఉంటే అభివృద్ధి చెందేది: ప్రత్యేక హోదా వచ్చుంటే పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందేదని నెల్లూరు ఎంపీ మేకపాటి రాజమోహన్ రెడ్డి అన్నారు. ఓటుకు కోట్లు కేసు నుంచి తప్పించుకోవటానికి చంద్రబాబు ప్రత్యేక హోదాను తాకట్టు పెట్టారని దుయ్యబట్టారు. పోలవరం పనులు నత్తనడకన సాగటంతోపాటు విశాఖ రైల్వేజోన్, కడప ఉక్కు ఫ్యాక్టరీ వంటివి చంద్రబాబు నిర్లక్ష్యం వల్లే పోతున్నాయన్నారు.

లోకేష్‌కు మాత్రమే జాబొచ్చింది: రోజా

ఎమ్మెల్యే ఆర్‌కే రోజా మాట్లాడుతూ చంద్రబాబు సీఎం అయ్యాక ఆయన కొడుకు లోకేష్‌కు మంత్రి పదవి అనే జాబ్ దొరికింది తప్ప ఓట్లేసిన యువతకు ఉద్యోగాలు దొరకలేదని విమర్శించారు. హోదా భిక్ష కాదని, ప్రజల హక్కన్నారు. రాష్ట్రప్రజల సమస్యలను తెలుసుకుంటూ వారికి భరోసానిస్తూ జగన్ పాదయాత్ర సాగుతోందని వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు జక్కంపూడి రాజా అన్నారు. సదస్సులో ఎమ్మెల్యేలు కాకాణి గోవర్ధన్‌రెడ్డి, కిలివేటి సంజీవయ్య, అనిల్‌కుమార్, రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, మేకపాటి గౌతమ్‌రెడ్డి, నేతలు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి, బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి, మేరిగ మురళి, యల్లసిరి గోపాలరెడ్డి, పి.రూప్‌కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వాణిజ్య భవనాలు కట్టండి

రియల్‌ఎస్టేట్ సంస్థలకు మంత్రి లోకేశ్ సూచన



క్రెడాయ్ ప్రాపర్టీ షోలో మాట్లాడుతున్న మంత్రి లోకేశ్

సాక్షి, అమరావతి/పాలకొల్లుటౌన్: కేవలం నివాస గృహ సముదాయాలపైనే కాకుండా వాణిజ్య భవనాల నిర్మాణంపై దృష్టి సారించాలని రియల్ ఎస్టేట్ సంస్థలను మంత్రి నారా లోకేశ్ కోరారు. రాష్ట్రంలో ఐటీ కంపెనీలు ఏర్పాటు చేయడానికి ముందుకు వస్తున్నా స్థలం దొరకక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. శుక్రవారం విజయవాడలో క్రెడాయ్ ఏర్పాటు చేసిన 5వ ప్రాపర్టీ షోను మంత్రి ప్రారంభించారు. ఒక్క ఐటీ రంగంలోనే తక్షణం 60 లక్షల చ.అ. విస్తీర్ణం కావాల్సి ఉందన్నారు. క్రెడాయ్ విజయవాడ చాప్టర్ ప్రెసిడెంట్ రమణరావు కూడా మాట్లాడారు.

పూర్తికాని భవనాలకు ప్రారంభోత్సవం

పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు నియోజకవర్గంలో ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు పక్కా భవనాలు నిర్మించే కార్యక్రమం చేపట్టింది. యలమంచిలి మండలంలో 7, పాలకొల్లు 7, పోడూరు 4 పంచాయతీ భవనాలకు రూ.2.70 కోట్లు మంజూరు చేసింది. నిర్మాణాలు ఇంకా పూర్తి కాకుండానే మంత్రి లోకేశ్ ఈ 18 పంచాయతీల శిలాఫలకాలను ప్రారంభించారు.

సముద్ర తాబేళ్ల రక్షణకు చర్యలు

సాక్షి, అమరావతి: సముద్ర తాబేళ్ల పరిరక్షణకు పటిష్టమైన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర అటవీదళాల అధిపతి పి.మల్లికార్జునరావు తెలిపారు. ఇందుకోసం తీరప్రాంత మత్స్యకారులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. అటవీశాఖ ప్రధాన కార్యాలయంలో ట్రీ ఫౌండేషన్ ప్రతినిధులు, అటవీశాఖ అధికారులతో శుక్రవారం ఆయన సమీక్షించారు. ఇప్పటి నుంచి మే నెల వరకు సముద్ర తీరంలోని ఇసుకలో తాబేళ్లు గుడ్లు పెడతాయని, వీటిని సంరక్షించి తాబేలు పిల్లలను సముద్రంలో వదలాలని ట్రీ ఫౌండేషన్ ప్రతినిధులకు సూచించారు.

మాటలు వచ్చిన మౌనముని

- మూడు దశాబ్దాలుగా మౌనమే..
- ఏం కావాలన్నా సైగలు, చిటికెల శబ్దాలు, చేతి రాతతోనే..
- విలువైన మాటను పొదుపు చేసుకుంటున్నానంటున్న పూర్ణచంద్రరావు



కుటుంబ సభ్యులతో పూర్ణచంద్రరావు

సాక్షి, గుంటూరు: లక్షలాది జీవరాసుల్లో మానవుడికి మాత్రమే దక్కిన అదృష్టం మాట్లాడటం. కానీ ఓ వ్యక్తి మాత్రం మూడు దశాబ్దాలుగా మాట్లాడం మానివేసి మౌనమునిగా మారిపోయాడు. అదేమంటే విలువైన మాటను పొదుపు చేయాలని సాధన చేశా.. అది శాశ్వతంగా అలవాటైందని సైగలు, చిటికెల శబ్దాలు, చేతిరాతతో చెప్పుకొచ్చాడు. గుంటూరు జిల్లా నరసరావుపేట మండలం పెదరెడ్డిపాలెం గ్రామంలోని కశిందుల పూర్ణచంద్రరావు ఇంట్లోకి వెళితే మూగసైగలే కనిపిస్తాయి. అంతమాత్రాన ఆ ఇంట్లో మూగవాళ్లు ఎవరైనా ఉన్నారనుకుంటే పొరపాటు పడినట్లే. ఆ ఇంట్లోని వారందరికీ మాటలు వచ్చు. కానీ ఇంటి పెద్ద అయిన పూర్ణచంద్రరావు గత 30 ఏళ్లుగా మాట్లాడకుండా కేవలం సైగలు, చిటికెల శబ్దాలతోనే కాలం గడుపుతూ వస్తున్నారు. పూర్ణచంద్రరావు, ధనలక్ష్మి దంపతులకు నలుగురు పిల్లలు. వీరిలో వెంకట సత్య భీమలింగేశ్వరరావు, బసవశంకర్, సుధారాణి విదేశాల్లో ఉద్యోగాలు చేస్తుండగా.. చిన్నకుమార్తె యశోద తల్లిదండ్రుల వద్ద ఉంటుంది. ఊహ వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు తండ్రి నోటి నుంచి ఒక్కచిన్నమాట కూడా వారి చెవున పడలేదు. వారికి ఏం కావాలో కూడా సైగలు, చేతిరాత ద్వారానే పూర్ణచంద్రరావు కనుక్కునేవారు. పిల్లలు ఫోన్ చేసినా.. వారు చెప్పింది వినటమే గానీ వారి మాటలకు మాత్రం బదులు చెప్పరు. ఏదైనా చెప్పాలనుకుంటే భార్యకు చేతిరాతతో వివరించి.. ఆమె ద్వారా పిల్లలకు సమాధానమిస్తారు. ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నిస్తే.. 'విలువైన దానిని దాచుకోవడం అందరూ చేసేదే కదా! ధనం కంటే మాటకే విలువ ఎక్కువ అని భావించాను. మొదట్లో పొదుపుగా మాట్లాడేవాణ్ని. రానురానూ అసలు మాట్లాడటమే మానివేశాను' అని పూర్ణచంద్రరావు పేపర్ మీద రాసి చూపించారు. తనకు గురువైన సూర్యానంద సరస్వతి స్వామి(బొగ్గులకొండ స్వామి) మౌనంగా ఉండాలని ఉపదేశించడంతో ఆయన్ని అనుసరించానని చెప్పుకొచ్చారు. '1982లో చిన్న గురువు మారుతికుమార్‌తో సూర్యానంద సరస్వతి స్వామి కోటప్పకొండలో బ్రహ్మోపదేశం చేయించారు. అప్పటి నుంచి మౌనంగా ఉండటం మొదలుపెట్టాను. దేవుడిపై భారం వేసి జీవనం సాగించాను. ఆయన దయ వల్ల పిల్లలందరూ స్థిరపడ్డారు' అని పేపర్‌పై రాసి చూపించారు.


మొదట్లో ఇబ్బందిగా ఉండేది



అడిగిన దానికి సమాధానం చెప్పకుండా సైగలు చేస్తుంటే మొదట్లో ఇబ్బందిగా ఉండేది. క్రమంగా ఆయన్ని అర్థం చేసుకోవడం మొదలుపెట్టాను. ఇప్పుడు సైగల ద్వారా, చిటికెల ద్వారా ఏం చెబుతున్నారో నాకు ఇట్టే అర్థమవుతోంది. మాట్లాడాలని మేము ఆయన్ని ఎప్పుడూ ఒత్తిడి చేయలేదు.

– ధనలక్ష్మి, భార్య

హేళన చేసినా.. పట్టించుకోలేదు



మా నాన్న సైగలు చేస్తుంటే గ్రామస్తులు హేళన చేసేవారు. నాన్న మాత్రం వారి మాటలను సరదాగా తీసుకొని మౌనంగానే ఉండేవారు. ఏది పడితే అది మాట్లాడి ఎదుటివారిని ఇబ్బంది పెట్టడం కంటే.. నాన్నలా మౌనంగా ఉండటం గొప్పగా అనిపించింది. తక్కువ మాట్లాడటం అలవాటు చేసుకున్నాం.

– సుధారాణి, కుమార్తె

నక్కలదిన్నెను చంద్రబాబు సందర్శించాలి: రామకృష్ణ

సాక్షి, అమరావతి: దళితులను సాంఘికంగా వెలివేసిన కర్నూలు జిల్లా రుద్రవరం మండలం నక్కలదిన్నె గ్రామాన్ని జన్మభూమిలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సందర్శించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ డిమాండ్ చేశారు. గ్రామంలోని దళితుల పట్ల కొంతకాలంగా వివక్ష కొనసాగుతోందని తెలిపారు. ఈ మేరకు శుక్రవారం రామకృష్ణ సీఎం చంద్రబాబుకు లేఖ రాశారు. దళితులను వ్యవసాయ కూలీ పనులకు సైతం పిలవట్లేదని, అగ్రకులాల దాష్టీకాన్ని ప్రశ్నించినందుకు వారికి కరెంటు, మంచినీటి సౌకర్యం లేకుండా చేశారని తెలిపారు. కాగా, అసంఘటిత రంగం సహా అన్ని రకాల కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ కార్మికులందరికీ సమాన పనికి సమాన వేతన విధానం అమలు చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర సమితి డిమాండ్ చేసింది. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఓబులేసు శుక్రవారం విజయవాడలో విలేకరులతో మాట్లాడారు.

సాక్షి స్పోర్ట్స్
శనివారం 6-1-2018



అటు బ్యాటింగ్, ఇటు బౌలింగ్ బలాబలాలపై ఎన్నో అంచనాలు... ప్రత్యర్థిపై మనదే పైచేయి కానుందనే లెక్కలు... సఫారీ గడ్డపై తొలిసారి సిరీస్ సాధిస్తారనే విశ్లేషణలు... ఇలా భారీ ఆశలతో తొలి టెస్టు బరిలోకి దిగింది భారత్. అనుకున్నట్లే ప్రత్యర్థిని వణికించింది. ఒక దశలో పేస్‌తో పడగొట్టేస్తుందేమో అనిపించింది. కానీ అదికాసేపే... పుంజుకుని ఎదురుదాడికి దిగిన దక్షిణాఫ్రికా బ్యాట్స్‌మెన్ మొదటి ఇన్నింగ్స్‌లో తమ జట్టుకు పోరాడే స్కోరును అందించారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన టీమిండియాను ప్రొటీస్ బౌలర్లు పేస్, బౌన్స్, స్వింగ్‌తో ముప్పేట కమ్మేశారు. ఓపెనర్లు సహా అత్యంత కీలకమైన విరాట్ కోహ్లి వికెట్ తీసి పైచేయి సాధించారు.

పడగొట్టినా... తడబాటే

తొలి ఇన్నింగ్స్‌లో దక్షిణాఫ్రికా 286 ఆలౌట్

- భువనేశ్వర్ అద్భుత బౌలింగ్
- భారత్ పేలవ జవాబు... 28కే 3 వికెట్లు

కేప్‌టౌన్: సొంతగడ్డపై తడబడినా నిలదొక్కుకోగలమని దక్షిణాఫ్రికా మరోసారి నిరూపించింది. శుక్రవారం ఇక్కడ ప్రారంభమైన తొలిటెస్టులో భారత పేసర్ భువనేశ్వర్ (4/87) ధాటికి ఆరంభంలోనే మూడు వికెట్లు కోల్పోయినా... డివిలియర్స్, డుప్లెసిస్‌ల అర్ధ సెంచరీలు, లోయర్ ఆర్డర్‌తో కలిసి వికెట్ కీపర్ డికాక్ జోడించిన భాగస్వామ్యాలతో తేరుకుని తొలి ఇన్నింగ్స్‌లో 73.1 ఓవర్లలో 286 పరుగులకు ఆలౌటైంది. అశ్విన్ రెండు వికెట్లు పడగొట్టగా... బుమ్రా, షమీ, పాండ్యాలకు తలో వికెట్ దక్కింది. డివిలియర్స్, డుప్లెసిస్, డికాక్‌ల 'డి' త్రయం ఎడాపెడా బౌండరీలతో విరుచుకుపడటంతో పాటు లోయర్ ఆర్డర్ బ్యాట్ ఝుళిపించడంతో దక్షిణాఫ్రికా రన్‌రేట్ ఇన్నింగ్స్‌లో ఎక్కువ భాగం 4 పైనే సాగింది. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్‌కు అన్నీ ఎదురుదెబ్బలే తగిలాయి. 11 ఓవర్లు మాత్రమే ఆడి 3 వికెట్లు కోల్పోయి 28 పరుగులు చేసింది. ఈ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా నలుగురు ప్రధాన పేసర్లతో రంగంలోకి దిగింది. భారత్ మాత్రం ఆశ్చర్యకరంగా రహానే బదులు రోహిత్‌ను తీసుకుంది. ఇషాంత్, ఉమేశ్‌లను కాదని జస్‌ప్రీత్ బుమ్రాతో అరంగేట్రం చేయించింది.

భువీ దెబ్బకు విలవిల

1-0, 2-7, 3-12... ఇన్నింగ్స్ తొలి అయిదు ఓవర్లకు దక్షిణాఫ్రికా స్కోరు పరిస్థితి ఇది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఆ జట్టును పేసర్ భువనేశ్వర్ దెబ్బతీశాడు. స్కోరు బోర్డుపై ఒక్క పరుగూ చేరకుండానే ఓపెనర్ డీన్ ఎల్గర్ (0)ను అవుట్ చేసిన భువీ... వరుస ఓవర్లలో మరో ఓపెనర్ ఐడెన్ మర్‌క్రమ్ (5), వన్‌డౌన్ బ్యాట్స్‌మన్ హషీమ్ ఆమ్లా (3)లనూ వెనక్కి పంపాడు. అతడి మొదటి స్పెల్ గణాంకాలు 3-1-5-3. ఈ జోరు చూస్తే ఆతిథ్య జట్టు తక్కువ స్కోరుకే పరిమితం అవుతుందేమో అనిపించింది. కానీ... ఇక్కడినుంచే కథ మారింది. డాషింగ్ బ్యాట్స్‌మన్ డివిలియర్స్ (84 బంతుల్లో 65; 11 ఫోర్లు)కు జత కలిసిన కెప్టెన్ డుప్లెసిస్ (104 బంతుల్లో 62; 12 ఫోర్లు) ప్రత్యర్థిది పైచేయి కాకుండా చూశాడు. పిచ్ పరిస్థితిని గమనించి ఎదురుదాడికి దిగారు. ముఖ్యంగా డివిలియర్స్... భువీని లక్ష్యంగా చేసుకున్నాడు. అతడు వేసిన ఇన్నింగ్స్ 9వ ఓవర్‌లో నాలుగు ఫోర్లు సహా 17 పరుగులు రాబట్టాడు. షమీతో పాటు బౌలింగ్ మార్పులో భాగంగా వచ్చిన బుమ్రానూ వీరు వదల్లేదు. 17వ ఓవర్లో షమీ బౌలింగ్‌లో డుప్లెసిస్ క్యాచ్‌ను స్లిప్‌లో కోహ్లి వదిలేశాడు. ఇదొక్కటి తప్ప ఈ జోడీ ఎక్కడా అవకాశమివ్వలేదు. దూకుడే మంత్రంగా ఆడిన డివిలియర్స్ 55 బంతుల్లోనే అర్ధ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. లంచ్ సమయానికి దక్షిణాఫ్రికా స్కోరు 107/3. ఇందులో ఏకంగా 19 బౌండరీలు ఉండటం విశేషం.

తలోచేయి వేశారు...

రెండో సెషన్‌లో డుప్లెసిస్ జోరు చూపాడు. లంచ్‌కు ముందు 37 పరుగులతో ఉన్న అతడు తర్వాత ఎదుర్కొన్న తొలి ఓవర్‌లో రెండు బౌండరీలు బాదాడు. ఇదే సమయంలో దూకుడు తగ్గించిన డివిలియర్స్‌ను బుమ్రా అవుట్ చేశాడు. బ్యాట్ లోపలి అంచుకు తగిలిన బంతి వికెట్లను పడగొట్టింది. బుమ్రాకిదే తొలి అంతర్జాతీయ టెస్ట్ వికెట్. అనంతరం డి కాక్ కెప్టెన్‌కు జత కలిశాడు. మరోవైపు అర్ధ శతకం అనంతరం డుప్లెసిస్... పాండ్యా బౌలింగ్‌లో వరుసగా రెండు ఫోర్లు కొట్టాడు. మరుసటి బంతికి ఎల్బీ అప్పీల్‌కు వెళ్లిన టీమిండియాకు సానుకూల ఫలితం రాలేదు. అయితే... రెండు బంతుల వ్యవధిలోనే సాహా క్యాచ్ అందుకోవడంతో అతడి ఆట ముగిసింది. 36 ఓవర్లు పూర్తైన ఈ సమయానికి 142/5తో ఉన్న దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్ ఎంతోసేపు సాగదనిపించింది. కానీ... ఫిలాండర్ తోడుగా డికాక్ స్వేచ్ఛగా ఆడాడు. ఈ ఇద్దరూ 29 బంతుల వ్యవధిలో పది ఫోర్లు కొట్టారు. అశ్విన్‌కు సైతం బౌండరీతో స్వాగతం పలికినా.. అతడి రాకతో పరుగుల వేగం తగ్గింది. జట్టు స్కోరు 200 దాటాక డి కాక్ (40 బంతుల్లో 43; 7 ఫోర్లు)ను భువనేశ్వర్ అవుట్ చేయడంతో 60 పరుగుల ఆరో వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. వ్యక్తిగత స్కోరు 0 వద్దే ధావన్ క్యాచ్ జారవిడవడంతో బతికిపోయిన కేశవ్ మహరాజ్ కొరకరాని కొయ్యగా మారాడు. అశ్విన్ బౌలింగ్‌లో తొలి సిక్స్ కొట్టాడు. టీ విరామానికి కొద్దిసేపటి ముందు ఫిలాండర్ (35 బంతుల్లో 23; 4 ఫోర్లు)ను షమీ బౌల్డ్ చేశాడు. రబడ (66 బంతుల్లో 26; ఒక సిక్స్)తో కలిసి టీమ్ స్కోరును 250 దాటించిన మహరాజ్ (47 బంతుల్లో 35; 3 ఫోర్లు, 1 సిక్స్) అనవసర పరుగుకు ప్రయత్నించి రనౌటయ్యాడు. రబడ, మోర్కెల్‌లను అశ్విన్ అవుట్ చేసి సఫారీ ఇన్నింగ్స్‌కు తెరదించాడు.



స్కోరు వివరాలు

దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్: ఎల్గర్ (సి) సాహా (బి) భువనేశ్వర్ 0; మర్‌క్రమ్ (ఎల్బీడబ్ల్యూ) భువనేశ్వర్ 5; ఆమ్లా (సి) సాహా (బి) భువనేశ్వర్ 3; డివిలియర్స్ (బి) బుమ్రా 65; డు ప్లెసిస్ (సి) సాహా (బి) పాండ్యా 62; డి కాక్ (సి) సాహా (బి) భువనేశ్వర్ 43; ఫిలాండర్ (బి) షమీ 23; మహరాజ్ (రనౌట్) 35; రబడ (సి) సాహా (బి) అశ్విన్ 26; స్టెయిన్ 16 నాటౌట్; మోర్కెల్ ఎల్బీడబ్ల్యూ అశ్విన్ 2; ఎక్స్‌ట్రాలు 6. **మొత్తం (73.1 ఓవర్లలో ఆలౌట్) 286. వికెట్ల పతనం:** 1-0, 2-7, 3-12, 4-126, 5-142, 6-202, 7-221, 8-258, 9-280, 10-286.

బౌలింగ్: భువనేశ్వర్ 19-4-87-4, షమీ 16-6-47-1, బుమ్రా 19-1-73-1, పాండ్యా 12-1-53-1, అశ్విన్ 7.1-1-21-2.

భారత్ ఇన్నింగ్స్: విజయ్ (సి) ఎల్గర్ (బి) ఫిలాండర్ 1; ధావన్ (సి అండ్ బి) స్టెయిన్ 16; పుజారా 5 (బ్యాటింగ్); కోహ్లి (సి) డి కాక్ (బి) మోర్కెల్ 5; రోహిత్ 0 (బ్యాటింగ్); ఎక్స్‌ట్రాలు 1. **మొత్తం (11 ఓవర్లలో) 28/3.**

వికెట్ల పతనం: 1-16, 2-18, 3-27.

బౌలింగ్: ఫిలాండర్ 4-1-13-1, స్టెయిన్ 4-1-13-1, మోర్కెల్ 2-2-0-1, రబడ 1-0-1-0.



కోహ్లి ఔట్

భారత్ కూడా అలాగే...

అచ్చం దక్షిణాఫ్రికా తీరులోనే భారత్ ఇన్నింగ్స్ ప్రారంభమైంది. అయిదో ఓవర్లో ఫిలాండర్ బౌలింగ్‌లో మురళీ విజయ్ (1) గల్లీలో ఎల్గర్‌కు చిక్కాడు. స్టెయిన్ బౌలింగ్‌లో పుల్ షాట్‌కు యత్నించిన ధావన్ (16) అతడికే క్యాచ్ ఇచ్చాడు. భారత్‌కు అన్నిటికంటే పెద్ద దెబ్బ కెప్టెన్ కోహ్లి (5) నిష్క్రమణ. అదనపు బౌన్స్‌తో ఆఫ్ స్టంప్‌కు దూరంగా వెళ్తున్న మోర్కెల్ తొలి బంతిని వెంటాడిన విరాట్ మూల్యం చెల్లించుకున్నాడు. 27 పరుగులకే టాపార్డర్‌ను కోల్పోయిన భారత్ పీకల్లోతు కష్టాల్లో పడింది. ఆట ముగిసే సమయానికి పుజారా (5), రోహిత్ శర్మ (0) క్రీజ్‌లో ఉన్నారు. ప్రత్యర్థి స్కోరుకు ఇంకా 258 పరుగుల దూరంలో నిలిచింది. రెండో రోజు వీరిద్దరితో పాటు సాహా, పాండ్యా, అశ్విన్ ఏ మేరకు రాణిస్తారనే దానిపైనే మన విజయావకాశాలు ఆధారపడి ఉన్నాయి.

బెంగళూరుకు షాక్

- నార్త్ ఈస్టర్న్ వారియర్స్ గెలుపు
- ప్రీమియర్ బ్యాడ్మింటన్ లీగ్



అజయ్ జయరామ్

చెన్నై: పీబీఎల్‌లో ఇప్పటిదాకా ఆడిన రెండు మ్యాచ్‌ల్లోనూ అసాధారణ ఆటతీరు కనబరిచిన బెంగళూరు బ్లాస్టర్స్‌కు నార్త్ ఈస్టర్న్ వారియర్స్ షాకిచ్చింది. ప్రీమియర్ బ్యాడ్మింటన్ లీగ్ మూడో సీజన్‌లో శుక్రవారం జరిగిన పోరులో నార్త్ ఈస్టర్న్ వారియర్స్ 3-2తో బ్లాస్టర్స్‌ను కంగుతినిపించింది. రెండు ట్రంప్ మ్యాచ్‌ల విజయంతో వారియర్స్ మ్యాచ్ ఫలితాన్ని శాసించింది. టోర్నీలో హ్యాట్రిక్ పరాజయాల తర్వాత బోణీకొట్టింది. మొదట పురుషుల డబుల్స్‌లో మథియాస్ బోయె-కిమ్ సా రంగ్ (బ్లాస్టర్స్) ద్వయం 15-12, 7-15, 15-12తో కిమ్ జి జంగ్-షిన్ బెక్ చియోల్ (వారియర్స్) జోడీపై గెలిచి బెంగళూరుకు శుభారంభాన్నిచ్చింది. అయితే పురుషుల సింగిల్స్‌ను ట్రంప్ మ్యాచ్‌గా ఎంచుకున్న బెంగళూరు ఈ మ్యాచ్‌లో ఓడిపోవడంతో కోలుకోలేకపోయింది. అజయ్ జయరామ్ (వారియర్స్) 15-8, 15-13తో చోంగ్ వీ ఫెంగ్ (బ్లాస్టర్స్)ను కంగుతినిపించాడు. దీంతో 1-0తో ఉన్న బెంగళూరు 0-1 స్కోరుతో వెనుకబడింది. తర్వాత మహిళల సింగిల్స్ నార్త్ ఈస్టర్న్‌కు ట్రంప్ మ్యాచ్ కాగా... ఇందులో మిచెల్లీ లీ (వారియర్స్) 7-15, 15-14, 15-13తో గిల్మోర్ (బ్లాస్టర్స్)పై గెలవడంతో బెంగళూరు 0-3తో పరాజయాన్ని ఖాయం చేసుకుంది. తర్వాత అక్సెల్సన్ (బ్లాస్టర్స్) 9-15, 15-13, 15-14తో వాంగ్ జు వే (వారియర్స్)పై గెలుపొందగా... మిక్స్‌డ్ డబుల్స్‌లో మను అత్రి-సిక్కిరెడ్డి జోడి 12-15, 15-8, 15-9తో షిన్ బెక్ చియోల్-ప్రజక్తా సావంత్ జంటపై గెలిచింది. నేడు జరిగే పోరులో చెన్నై స్మాషర్స్‌తో అహ్మదాబాద్ స్మాష్ మాస్టర్స్ తలపడుతుంది.

సెరెనా ఆడట్లేదు!

మెల్‌బోర్న్: డిఫెండింగ్ చాంపియన్ సెరెనా విలియమ్స్ ఆస్ట్రేలియా ఓపెన్ టోర్నీ నుంచి వైదొలగింది. ఈ సీజన్ ఆరంభ గ్రాండ్‌స్లామ్ కోసం పూర్తిస్థాయిలో సన్నద్ధం కాకపోవడం వల్లే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె చెప్పింది. 'అన్ని రకాలుగా (ఫిట్‌నెస్, ఆటతీరు) సిద్ధమైనపుడే బరిలోకి దిగాలని నా కోచ్ సూచించారు. ఇప్పుడైతే నేను ఆడగలను. కానీ ఓ గ్రాండ్‌స్లామ్ ఈవెంట్ పోటీకి న్యాయం చేయలేను. మరింత మెరుగైన తర్వాతే కోర్టులోకి దిగుతా. ఇందు కోసం ఇంకాస్త సమయం అవసరం' అని సెరెనా ఓ న్యూస్ ఏజెన్సీకిచ్చిన ఇంటర్వ్యూలో చెప్పింది. గత జనవరిలో గర్భంతోనే బరిలోకి దిగిన సెరెనా ఆస్ట్రేలియా ఓపెన్ విజేతగా నిలిచింది. తద్వారా ఆమె తన కెరీర్‌లో 23వ గ్రాండ్‌స్లామ్‌తో చరిత్ర సృష్టించింది. ప్రస్తుతం ఆమె తన గారాలపట్టి ఒలింపియాతో సేదతీరుతోంది. ప్రసవం తర్వాత గత నెల 30న అబుదాబిలో ఫ్రెంచ్ ఓపెన్ చాంపియన్ ఒస్టాపెంకోతో 36 ఏళ్ల సెరెనా తలపడింది. ఈ ఎగ్జిబిషన్ మ్యాచ్‌లో ఆమె ఓడింది.



ఒలింపియాడ్‌కూ సిద్ధం

చెన్నై: ఇటీవలే ప్రపంచ చెస్ ర్యాపిడ్ చాంపియన్‌షిప్‌ను గెలుచుకున్న ఉత్సాహంలో ఉన్న భారత దిగ్గజ క్రీడాకారుడు విశ్వనాథన్ ఆనంద్ జాతీయ చెస్ ఒలింపియాడ్‌లో పాల్గొంటానని చెప్పాడు. ఆరోసారి ప్రపంచ చాంపియన్‌గా నిలిచిన ఆనంద్‌ను శుక్రవారం ఆలిండియా చెస్ సమాఖ్య (ఏఐసీఎఫ్), తమిళనాడు రాష్ట్ర చెస్ సంఘం (టీఎన్‌ఎస్‌సీఏ) ఘనంగా సత్కరించాయి. ఎంతో శ్రమ తర్వాత మళ్లీ వరల్డ్ చాంపియన్ టైటిల్‌ను అందుకోవడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా విషీ అన్నాడు. 'చాలా కాలంగా ప్రపంచ చాంపియన్ అనే పిలుపుకు దూరమయ్యా. రెండేళ్లుగా నా ప్రదర్శన అనుకున్న రీతిలో లేదు. నేనాడిన చివరి రెండు ర్యాపిడ్ టోర్నీల్లోనూ రాణించలేకపోయాను. కానీ ఈసారి గెలుపు ఇచ్చిన ఆనందం వర్ణించలేనిది. ఈ టైటిల్ ఎప్పుడూ ప్రత్యేకమే. ఈ టైటిల్‌తో నా పేరు కూడా మారిపోతుంది. ఇక చెస్ ఒలింపియాడ్‌లో కూడా ఆడతా' అని ఆనంద్ పేర్కొన్నాడు. ఇప్పటివరకు టీమ్ ఈవెంట్‌లలో పాల్గొనని ఆనంద్ ఒలింపియాడ్‌లో ఆడటంపై ఆసక్తి కనబరచడం భారత్‌కు కలిసొచ్చే అంశం. ప్రపంచ చాంపియన్‌గా నిలిచిన ఆనంద్‌కు ఏఐసీఎఫ్ రూ. 5 లక్షలు నగదు పురస్కారం అందజేయగా, టీఎస్‌ఎస్‌సీఏ వెండి ప్రతిమతో సత్కరించింది.

ఆస్ట్రేలియా 193/2

- ఇంగ్లండ్ 346 ఆలౌట్
- యాషెస్ చివరి టెస్టు



ఖాజా

సిడ్నీ: యాషెస్ సిరీస్ చివరి టెస్టులో ఆస్ట్రేలియా భారీ స్కోరు దిశగా పయనిస్తోంది. రెండో రోజు ఇంగ్లండ్‌ను 346 పరుగులకు కట్టడి చేసిన ఆసీస్ తొలి ఇన్నింగ్స్‌లో 2 వికెట్ల నష్టానికి 193 పరుగులు చేసింది. ఓపెనర్ బెన్‌క్రాఫ్ట్ (0) ఇన్నింగ్స్ రెండో ఓవర్‌లోనే అవుటైనా.. డేవిడ్ వార్నర్ (56; 6 ఫోర్లు), ఖాజా (91 బ్యాటింగ్; 7 ఫోర్లు; 1 సిక్స్)తో కలిసి ఇన్నింగ్స్ ముందుకు నడిపించాడు. అర్ధశతకం అనంతరం వార్నర్ పెవిలియన్ చేరగా.. ఖాజాకు జత కలిసిన స్మిత్ (44 బ్యాటింగ్; 3 ఫోర్లు) సాధికారికంగా ఆడుతూ మరో వికెట్ పడకుండా జాగ్రత్తపడ్డాడు. వీరిద్దరు అభేద్యమైన మూడో వికెట్‌కు 107 పరుగులు జోడించారు. ప్రస్తుతం ఆసీస్ తొలి ఇన్నింగ్స్‌లో 153 పరుగులు వెనుకబడి ఉంది. ఈ సిరీస్‌లో పరుగుల వరద పారిస్తున్న ఆసీస్ కెప్టెన్ స్టీవ్ స్మిత్ 6 వేల పరుగుల మైలురాయిని చేరుకున్నాడు. 111 ఇన్నింగ్స్‌లలో ఈ మైలురాయి చేరిన స్మిత్...బ్యాటింగ్ దిగ్గజం బ్రాడ్‌మన్ (58 ఇన్నింగ్స్) తర్వాత రెండో స్థానంలో నిలిచాడు. ఓవర్‌నైట్ స్కోరు 233/5తో తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన ఇంగ్లండ్ మరో 133 పరుగులు జతచేసి చివరి 5 వికెట్లు కోల్పోయింది. మలాన్ (62), బెయిర్‌స్టో (0)లు వెంటవెంటనే పెవిలియన్ చేరినా... మొయిన్ అలీ(30), కుర్రన్ (39), బ్రాడ్ (31)లు పోరాడటంతో ఇంగ్లండ్ చివరకు 346 పరుగులు చేయగలిగింది. ఆస్ట్రేలియా బౌలర్లలో కమిన్స్ నాలుగు వికెట్లు పడగొట్టాడు.

డబుల్స్‌లో యూకీ జోడీ పరాజయం

పుణే: టాటా ఓపెన్ ఏటీపీ టోర్నమెంట్‌లో యూకీ బాంబ్రీ-దివిజ్ శరణ్ జోడి సెమీస్‌లో ఓడింది. యూకీ జంట 4-6, 6-7 (2/7)తో హెర్బెర్ట్-సిమోన్ (ఫ్రాన్స్) జోడి చేతిలో కంగుతింది. సింగిల్స్‌లో టాప్ సీడ్ మారిన్ సిలిచ్‌కు సెమీఫైనల్లో చుక్కెదురైంది. ఈ క్రొయేషియా ఆటగాడికి అన్‌సీడెడ్ గైల్స్ సిమోన్ (ఫ్రాన్స్) షాకిచ్చాడు. శుక్రవారం జరిగిన తొలి సెమీఫైనల్లో ప్రపంచ 89వ ర్యాంకర్ సిమోన్ 1-6, 6-3, 6-2తో ఆరో ర్యాంకర్ సిలిచ్‌ను కంగుతినిపించాడు. 2015 సెప్టెంబర్ తర్వాత సిమోన్ ఏటీపీ టోర్నీ ఫైనల్ చేరడం ఇదే తొలిసారి. శనివారం జరిగే ఫైనల్లో అతను... ప్రపంచ 14వ ర్యాంకర్ కెవిన్ అండర్సన్ (దక్షిణాఫ్రికా)తో తలపడతాడు. మరో సెమీస్‌లో కెవిన్ 6-7 (6/8), 7-6 (7/2), 6-1తో బెనొయిట్ పైర్ (ఫ్రాన్స్)పై గెలుపొందాడు.

క్వార్టర్స్‌లో ఆంధ్ర

- ఇన్నింగ్స్ 678 పరుగులతో నాగాలాండ్‌పై గెలుపు
- విజయ్ మర్చంట్ అండర్-16 క్రికెట్ టోర్నీ

సాక్షి, హైదరాబాద్: బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో అద్భుత ప్రదర్శన కనబరిచిన ఆంధ్ర జట్టు విజయ్ మర్చంట్ అండర్-16 క్రికెట్ టోర్నమెంట్‌లో క్వార్టర్స్‌కు చేరుకుంది. గుజరాత్‌లోని రాజ్‌కోట్‌లో నాగాలాండ్‌తో జరిగిన ప్రిక్వార్టర్స్ మ్యాచ్‌లో ఆంధ్ర జట్టు ఇన్నింగ్స్, 678 పరుగులతో ఘనవిజయాన్ని సాధించింది. శుక్రవారం ఓవర్‌నైట్ స్కోరు 50/3తో రెండో ఇన్నింగ్స్‌ను కొనసాగించిన నాగాలాండ్ 67 పరుగులకే కుప్పకూలింది. ఆంధ్ర బౌలర్ వాసు (6/28) చెలరేగాడు. కె. నితీశ్ కుమార్ రెడ్డి 3 వికెట్లతో ఆకట్టుకున్నాడు. అంతకుముందు తొలి ఇన్నింగ్స్‌లో బ్యాట్స్‌మెన్ నితీశ్ కుమార్ (441), యోగానంద (217) విజృంభణతో ఆంధ్ర 801/2 వద్ద ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. నాగాలాండ్ తొలి ఇన్నింగ్స్‌లో 56 పరుగులకే ఆలౌటైంది. ఈ విజయంతో సౌత్‌జోన్‌లో ఆంధ్ర 19 పాయింట్లతో అజేయంగా టేబుల్ టాపర్‌గా నిలిచింది. ఇప్పటివరకు 5 మ్యాచ్‌లాడిన ఆంధ్ర రెండింటిలో గెలిచి మూడు మ్యాచ్‌ల్ని డ్రా చేసుకుంది. ఈనెల 14నుంచి జరిగే క్వార్టర్స్ మ్యాచ్‌లో మధ్యప్రదేశ్‌తో ఆంధ్ర ఆడుతుంది.





జాతీయ సీనియర్ కబడ్డీ చాంపియన్‌షిప్ శుక్రవారం హైదరాబాద్‌లో ముగిసింది. ఈ టోర్నీలో హిమాచల్‌ప్రదేశ్, మహారాష్ట్ర జట్లు విజేతలుగా నిలిచాయి. బాలయోగి స్టేడియంలో జరిగిన మహిళల ఫైనల్లో హిమాచల్‌ప్రదేశ్ 38-25తో ఇండియన్ రైల్వేస్‌పై గెలుపొందగా, పురుషుల టైటిల్‌పోరులో మహారాష్ట్ర 34-29తో సర్వీసెస్‌ను ఓడించింది. అంతర్జాతీయ కబడ్డీ సమాఖ్య అధ్యక్షులు జేఎస్ గెహ్లాట్ ముఖ్య అతిథిగా విచ్చేసి విజేతలకు ట్రోఫీలను అందజేశారు. భారత కబడ్డీ సమాఖ్య కార్యదర్శి జగదీశ్వర్‌యాదవ్, తెలంగాణ సంఘం అధ్యక్షుడు జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

Published and Printed by K.Ramachandra Murthy, Editorial Director on behalf of Jagati Publications Limited, Published at Jagati Publications Limited, Survey No. 310, Tadigotla Village, Chintakommadinne Mandal, YSR Kadapa District. 516 003 and Printed at Jagati Publications Limited, Survey No. 310, Tadigotla Village, Chintakommadinne Mandal, YSR Kadapa District. 516 003 EDITOR: V. Murali, Phone No. 08562-200076, 77 RNI Regn No. APTEL/2008/23796.

Dwaraka



Happy
Makar
Sankranti
సంక్రాంతి శుభ సందర్భానికి స్వర్ణమయ సంపదలు
అద్భుతమైన ఆఫర్, వదులుకోరాని ఆఫర్
ఉచిత బంగారు నాణెం
200 MG
₹50,000 విలువ గల మరియు అంతకు మించి ప్రతి నగల కొనుగోలుపై
*Conditions apply
మిలియన్‌కి పైగా గల డిజైన్లలో తయారు చేయబడిన విశ్వస్థాయి ఆభరణాలతో మీ సంబరాలను మరింత భవ్యంగా చేసుకోండి.
మీరు సర్వదా కోరుకున్న నగలు, వదులుకోలేని ఆఫర్లతో పొంది ప్రతి సందర్భంలోను స్టార్‌లా వెలిగిపోండి!
www.joyalukkas.com
Joyalukkas
World's favourite jeweller
HYDERABAD • KUKATPALLY • VIJAYAWADA • CHITTOOR • GUNTUR • NELLORE • ONGOLE • VISAKHAPATNAM • KAKINADA
NIZAMABAD • WARANGAL • KHAMMAM • KADAPA • RAJAHMUNDRY • TIRUPATI • KARIMNAGAR • ANANTAPUR • KURNOOL
140 SHOWROOMS AROUND THE WORLD



సాక్షి ఫ్యామిలీ
వైఎస్ఆర్ జిల్లా
శనివారం ॥ 6-1-2018

కొందరు మగవాళ్లు ఎందుకింత హైన్యంగా ఉంటారు.
కొందరు మగవాళ్లు ఎందుకింత నీచంగా ఉంటారు?
కొందరు మగవాళ్లు ఎందుకింత దిగజారుడుగా ఉంటారు?
కొందరు మగవాళ్లు ఎందుకింత ఆకలితో రగులుతుంటారు?
మనిషి చాలా లక్షణాలను వదుల్చుకున్నాడు.
స్త్రీలను వేధించే లక్షణం వదల్చుకోలేడా?

హెరాస్‌మెంట్

ఆ స్నేహితుడు తన స్నేహితుణ్ణి చిట్ ఫండ్ కేసులో ఇరికించి జైలుకు పంపాడు. తల్లి లేని ఆ స్నేహితుడి ఇద్దరు పిల్లలు రోడ్డున పడ్డారు. పెద్దమ్మాయికి పన్నెండు. పిల్లాడికి ఎనిమిది. ఇద్దరూ తమను ఆదరిస్తున్న నానమ్మ వైద్య సహాయం కోసం ఏ స్నేహితుడైతే తమ తండ్రిని జైలుకు పంపాడో ఆ స్నేహితుడి దగ్గరకే సాయానికి వస్తారు.

ఎదురుగా ఉన్నది పన్నెండేళ్ల చిన్నపిల్ల.

అడిగింది కొద్దిపాటి సాయం.

ఆ స్నేహితుడు ఏం చేయాలి?

మరో వ్యక్తికి ఫోన్ చేస్తాడు. ఎదురుగా పన్నెండేళ్ల పిల్ల ఉందని చెప్తాడు. ‘పని అడిగావుగా. రెడీగా ఉంది పదా’ అని అభం శుభం తెలియని ఆ చిన్నారిని హోటల్ రూమ్‌కు తీసుకువెళతాడు.

అక్కడ ఆ చిన్నారి బాల్యం ఛిద్రమవుతుంది.

ఈ దృశ్యం కమలహాసన్ నటించిన ‘మహానది’లోనిది.

మగవాళ్లు కొందరు ఎందుకింత హైన్యంగా ఉంటారు.

● ❖ ●

ఆ అమ్మాయికి మంచి మార్కులు వచ్చాయి. న్యాయంగా రావాల్సిన మెడికల్ సీటు.

కాలేజ్ యజమాని దగ్గరకు వెళ్లి సీట్ అడిగితే ఇస్తానన్నాడు.

కాని రోజూ క్లాసులు అయ్యాక అతని గెస్ట్‌హౌస్‌కు వచ్చి ఒక గంట ఉండిపోవాలట.

చదువు ఇచ్చినందుకు బదులుగా వేరే ఏదో అడుగుతున్నాడు.

అది ఇస్తేనే పని జరుగుతుంది లేకుంటే లేదు.

చదువే జీవితం అనుకనే అమ్మాయికి ఇది ఎంత పెద్ద కష్టం.

ఈ సన్నివేశం రజనీకాంత్ ‘బాషా’లోనిది.

మగవాళ్లు ఎందరో ఎందుకింత దిగజారుడుగా ఉంటారు?

● ❖ ●

అతడికి మాటలు రావు. చెవులు వినిపించవు. కాని కళ్ల నిండా కోరికే. అందుకే తమ్ముడి భార్య మీద కోరిక నింపుకున్నాడు. తమ్ముడికి అన్న అంటే అభిమానం. నమ్మకం. కాని అతడు ఆమె కోసం కాచుకుని ఉన్నాడని ఆమెకు మాత్రమే తెలుసు. ఇది భర్తకు ఎలా చెప్పాలి. బావగారి నుంచి ఎలా కాపాడుకోవాలి. పెద్ద హరాస్‌మెంట్... అనుక్షణం క్షోభ.

ఇది అజిత్ నటించిన ‘వాలి’ సినిమాలోని సన్నివేశం.

కొందరు మగవాళ్లు బంధువులైనా సరే ఎందుకింత ఆకలితో రగులుతుంటారు?

● ❖ ●

ఆ అమ్మాయి బాగా పాడుతుంది. కాని అది సరిపోదట. సింగర్‌గా సెటిల్ కావాలంటే మ్యూజిక్ డైరెక్టర్‌తో ఎక్కడికో పోవాలట. అప్పుడే ఆమెను కెరీర్‌లో ఎక్కడికో చేరుస్తాడట.

అవకాశం ఇవ్వాలంటే టాలెంట్‌ను చూడాలి.

మగవాడైతే ప్రమాదం లేదు. కాని స్త్రీ అనేసరికి శరీరం ముందుకు వస్తుంది. కళ్లు, ముక్కు, చెవులు... ఇతర అవయవాలు ఊరిస్తూ ఉంటాయి.

వాటి కోసం ఎర వేస్తారు. ఇస్తే సరే. ఇవ్వకపోతే వేధింపులు.

నాగార్జున నటించిన ‘కింగ్’ సినిమాలోని సీన్ ఇది.

సంఘంలో ఎంతో ఎదిగిన మగవాళ్లైనా సరే ఎందుకిలా కుక్కబుద్ధితో కాచుకుని ఉంటారు?

● ❖ ●

‘ఓ.కే’, ‘ఇట్స్ ఓకే’, ‘నో ఇష్యూస్’, ‘నెవర్‌మైండ్’, ‘పర్వాలేదు’, ‘సరే’ వంటి మాటలు కొందరు మగవాళ్లు మర్చిపోతారు. వాటిని అనడం వారికి రాదు. ఎదుటి వారి నుంచి ‘నో’ అనే మాట వినపడితే ‘అలాగే’ అని జవాబు చెప్పడం బహుశా పెంపకంలోని లోపం వల్లో, విద్యాభ్యాసంలోని వెలితి వల్లో, నాలుగు పుస్తకాలు చదివి సరియైన స్నేహాలు ఏర్పరుచుకోకపోవడం వల్ల స్థిరపడిన వ్యక్తిత్వదోషం వల్లో ఎదుటివారు ‘నో’ అన్నప్పుడు ‘ఇట్స్ ఓకే’ అనేంత హుందాతనం వీళ్లు కలిగించుకోలేకపోతారు. ‘ఎస్’ అనే మాటే వారికి కావాలి. ‘ఎస్’ కోసం ఎంతదూరమైనా పోతారు. పట్టుబడితే కటకటాల వెనక్కైనా సరే.

స్త్రీ, పురుషుల మధ్య ఆకర్షణ సహజం. కాని సంస్కారం అనే గీత సంఘం ఎప్పుడో గీచింది. ఆ గీతను తేలిగ్గా తీసుకోవడం ఆ గీతను దాటి రావాలని చూడటం మగవాడు అలవాటుగా చేసుకున్నాడు. స్త్రీను ఇచ్చే వ్యక్తిగా తనను పుచ్చుకునేవ్యక్తిగా మెదడులో



సెక్రటరీ అనగానే ఆమె బాస్ ఒళ్లో కూర్చుని ఉంటుందని, పని మనిషి అనగానే ఆమె ఇంటి యజమానికి లొంగి ఉంటుందనీ.. వందల ఏళ్లుగా వివిధ మాధ్యమాల ద్వారా ప్రచారం సాగింది. ఇవన్నీ ఇవాళ పురుషుడు తెగబడుతున్న అత్యాచారాలకు బేస్‌మెంట్ అయ్యాయి. ఆ బేస్‌మెంట్‌ని పెకిలించడానికి ఇప్పుడిప్పుడే బాధిత మహిళలు బయటికి వస్తున్నారు.

స్థిరపరుచుకున్నాడు.

పుచ్చుకోవడం తన హక్కు అనే వరకూ వెళ్లాడు.

స్త్రీకి నష్టం కలిగిస్తున్నాడు. తాను నష్టపోతున్నాడు.

● ❖ ●

విత్తనము, స్త్రీ... రెండూ ప్రకృతిలో విలువైనవే అని పురుషుడు కనిపెట్టాడు. అందుకే విత్తనాన్ని మూటగట్టి స్త్రీని ఇంట్లో పెట్టి ప్రయివేటు ఆస్తిగా మార్చుకున్నాడు. పూర్వం సంకెళ్లతో కట్టి ఆమెను గుహలో బంధించేవాడు. కాలం గడిచే కొద్దీ నల్లపూసలు కట్టి, తాళిబొట్టు మెడన కట్టి, వేలికి ఉంగరాలు తొడిగి తన ఆస్తిగా ప్రకటించుకుంటూ ఉంటాడు. ఆమె మనసు చలించకుండా అడ్డుకునేందుకు పురాణాలను, పతివ్రతల కథలను లిఖించుకున్నాడు కాని తన సౌఖ్యం మాత్రం స్త్రీ సాంగత్యంలోనే అని ప్రచారం చేసుకున్నాడు. చివరకు చనిపోయాక స్వర్గం కోసం పాకులాడేది కూడా అక్కడ ఉండే అప్సరసల సాంగత్యం కోసమే అన్నట్టుగా భావజాలం స్థిరపరుచుకున్నాడు. శారీరకంగా బలమైన తనకు బలహీనమైన స్త్రీ లొంగి ఉండాలని అతడు నమ్ముతాడు. లైంగిక ఈ అంతరానికి సామాజిక అంతరం కూడా తోడైతే ఇక ఆ అహంకారానికి అడ్డే ఉండదు. తెల్లవాడికి నల్ల బానిస స్త్రీ, ధనవంతునికి పేదరాలైన స్త్రీ, పెద్ద కులం వానికి తక్కువ కులం స్త్రీ, భూస్వామికి పాలేరు స్త్రీ, యజమానికి ఉద్యోగిని అయిన స్త్రీ... లొంగి ఉండాలని లేకుంటే ప్రమాదం అని అతడు ప్రచారం చేసుకున్నాడు. మన వ్యాపార సాహిత్యం, సినిమాలు, కార్టూన్లు, జోకులు... కూడా ఈ విషయాన్ని ఇన్‌డైరెక్ట్‌గా ప్రచారం చేసి బుర్రల్లో బాగా నాటాయి. సెక్రటరీ అనగానే ఆమె బాస్ ఒళ్లో కూర్చుని ఉంటుందని చేసిన ప్రచారం, పని మనిషి అనగానే ఆమె ఇంటి యజమానికి లొంగి ఉంటుందనే ప్రచారం కనీసం వంద ఏళ్లుగా వివిధ మాధ్యమాల ద్వారా సాగింది. ఇవన్నీ ఇవాళ పురుషుడు తెగబడుతున్న అత్యాచారాలకు బేస్‌మెంట్ అయ్యాయి.

గజల్ శ్రీనివాస్ ఉదంతం మొత్తం ఈ భావజాలానికి ఒక కొనసాగింపు.

● ❖ ●

ఏ ధర్మమైనా ఆశ్రితులకు రక్షగా నిలబడమని చెబుతుంది.

కాని దేశంలో చాలా వేధింపులు తమను ఆశ్రయించేవారి మీదే జరుగుతున్నాయనడానికి రుజువులు ఉన్నాయి. పని కోసం ఆశ్రయించినవారిపై, ఉద్యోగాల కోసం ఆశ్రయించినవారిపై, సహాయం కోసం ఆశ్రయించినవారిపై, ఆధ్యాత్మికత కోసం ఆశ్రయించిన వారిపై లైంగిక వేధింపులు జరుగుతున్నాయి. ఇవి చేసేటప్పుడు పురుషుడు తన హోదాను, స్థాయిని మర్చిపోతున్నాడు. లేదా ఆ హోదాను, స్థాయినే ఆయుధంగా చేసుకుంటూ ఉన్నాడు. సూపర్ కాప్‌గా వాసికెక్కిన కె.పి.ఎస్.గిల్ తన కింద అధికారిణితో అభ్యంతరకరంగా ప్రవర్తించిన కేసు, ఇన్ఫోసిస్‌కు ఆయువు పట్టుగా ఉన్నటువంటి ఫణీశ్ మూర్తి లైంగిక వేధింపులకు పాల్పడిన కేసు, సంచలన కథనాలతో ప్రభుత్వాన్ని గడగడలాడించిన పత్రికా విలేకరి తరుణ్ తేజ్‌పాల్ తన సహోద్యోగిని లిఫ్ట్‌లో వేధించిన కేసు... ఇవన్నీ పురుషస్వామ్య భావజాలానికి ప్రతీకలే. ఇక తవ్వేకొద్దీ సంచలనాలు బయటపడ్డ డేరా బాబా ఉదంతం ఇటీవల చూశాం. పురుషుడి నుంచి లంచం ఆశించాలి, స్త్రీ నుంచి శరీరం ఆశించాలి అనే దుర్లక్షణం మగజాతిలో ఎందుకు ఉందన్న ప్రశ్నను వేసుకుని, దానికి ఎటువంటి టీకాను వేసుకోవాలో ఎప్పుడైనా ఆలోచించామా మనం?

● ❖ ●

కడుపులో ఉన్నది ఆడపిల్ల అనగానే భ్రూణ హత్యలు, మనమ్మాయి చేసుకున్నది వేరొక కులము మతమూ వాడిని అనగానే పరువు హత్యలు, ఇంట్లో ఆడపిల్లల పట్ల ప్రదర్శించే వివక్ష, డబ్బిచ్చి కొనుక్కుంటే తప్ప ఆమెకు వరుడు దొరకడు అని అనుకునే దురాచారం, గృహ హింస, ఆలయాల్లో ప్రవేశ నిరోధం, అనేక ఉద్యోగరంగాల్లో ప్రవేశ నిరోధం... ఇవన్నీ స్త్రీని పీడింపబడే వ్యక్తిగా పురుషుణ్ణి పీడించే వ్యక్తిగా స్థిరపరుస్తున్నాయి నిర్ధారిస్తున్నాయి ప్రోత్సహిస్తున్నాయి.

మనిషి చాలా లక్షణాలను వదుల్చుకున్నాడు.

స్త్రీలను వేధించే లక్షణం వదల్చుకోలేడా?

ఇల్లు, గుడి, బడి, ఆఫీసు, వీధి, మార్కెట్... ఇవన్నీ స్త్రీని గౌరవించినప్పుడు లైంగిక వేధింపులు, అత్యాచారాలు క్రమంగా అంతరించిపోతాయి. లేకుంటే ఇవాళ ఒక గజల్ శ్రీనివాస్ రేపొక కజిన్ శ్రీనివాస్ పుట్టుకొస్తూనే ఉంటారు.

- సాక్షి ఫీచర్స్



హ్యాపీ బర్త్‌డే స్కై



దీపిక ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన ఫొటో

బాలీవుడ్ హీరోయిన్‌లు ఇంటి బయటికి వచ్చేటప్పుడు దుస్తులను చాలా జాగ్రత్తగా ఎంపిక చేసుకుని ధరిస్తారు. అలాగే వాళ్ల ఫీలింగ్స్‌ని బయటికి కనిపించకుండా కేర్‌ఫుల్‌గా మేనేజ్ చేస్తుంటారు. ఏమో! ఏ కెమెరా ఏ యాంగిల్ నుంచి వాళ్లను షూట్ చేస్తుందో చెప్పలేం కదా. స్మార్ట్‌ఫోన్స్ వచ్చాకైతే ప్రతి ఒక్కరూ ఒక ఫొటోగ్రాఫరే.! అందుకే హీరోయిన్స్ భద్రంగా ఉంటారు. అయినప్పటికీ ఏదో ఒక ‘ఏమరుపాటు’ వారిని బయట పెడుతూనే ఉంటుంది. అయితే దీపికా పదుకోన్ మాత్రం ఇలాంటివేం పట్టించుకోరు. ముఖం మీద నవ్వు మాత్రం చెరగకుండా చూసుకుంటారు. అదొక్కటే ఆమె ప్రయారిటీ. అదైనా ఎందుకంటే.. ఆమెను విసిగించేవాళ్లు ఎక్కువ! ఫ్యాన్స్‌లోనే కాదు, మీడియాలోనూ ఒక్క క్లిక్ దొరికినా చాలని దీపిక కోసం నక్కి ఉంటారు. ఇక ఇప్పుడైతే.. పద్మావతి కాంట్రవర్సీ మొదలయ్యాక, ఆమె కోసం కత్తులు, కటార్లు పట్టుకుని తిరిగేవారు కూడా తోడయ్యారు. అందరూ కలిసి ఆమె ప్రాణాలు తోడేస్తున్నారు. అంత ఒత్తిడి ఉంది కనుకనే.. ముఖం మీద చిరునవ్వును కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు దీపిక. అసలు అందుకే ఏదైనా అవార్డు ఇవ్వాలి దీపికకు... ‘మిస్ సహనం’ అని! పెద్దగా అరిచేస్తే, కోపంగా మాట్లాడితే.. దీపిక డిఫెన్స్‌లో పడిపోయిందనీ, పద్మావతి వివాదంలో ఆమె కాన్ఫిడెన్స్ దెబ్బతిందని సోషల్ మీడియాలో వచ్చేస్తుంది. అదొక భయం ఎలాగూ ఉంటుంది. విషయం ఏంటంటే.. నిన్న దీపిక బర్త్‌డే. బయటికి రాలేదు. ఆమె పోస్ట్ చేసిన ఇన్‌స్టాగ్రామ్ ఫొటో మాత్రమే బయటికి వచ్చింది. తెల్లటి మేఘాలు ఉన్న నీలి ఆకాశం ఫొటో అది. దాన్ని పోస్ట్ చేసి, ‘హ్యాపీ బర్త్‌డే స్కై’ అని విషెస్ చెప్పారు. తనకు తను పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పుకున్నారా? కావచ్చు. ఆకాశంలో సగం కదా స్త్రీలు. తను తను ఆకాశంతో పోల్చుకుని ఉండొచ్చు దీపిక.

నో అందం.. ఓన్లీ బౌద్ధం



● 2017 మిస్ టిబెట్ టెన్జిన్ పాల్డన్

మిస్ టిబెట్ 2018 పోటీలు ఈసారి ఇండియాలో జరగడం లేదు! ‘జరగనివ్వం’ అని సంప్రదాయవాదులు పట్టుపట్టారు. అందుకే న్యూయార్క్‌కి షిఫ్ట్ అవుతున్నాయి. ‘‘బౌద్ధం అంటే ఇన్నర్ బ్యూటీ. పరాయి దేశంలో ఉంటున్నప్పుడు ఆ అంతస్సౌందర్యాన్ని కాపాడుకోవాలి కానీ, ఇలా స్టేజీలు ఎక్కి, ఒళ్లు చూపించి కిరీటాలు పెట్టించుకోవడం ఏంటి?’’ అని హిమాచల్‌ప్రదేశ్‌లోని మెక్లియోడ్‌గంజ్‌లో ఉంటున్న బౌద్ధ పెద్దలు అభ్యంతరం చెబుతున్నారు. మెక్లియోడ్‌గంజ్ హిమాచల్ ప్రదేశ్‌లో ఉంది. ఎప్పుడూ జరిగే విధంగానే అయితే మిస్ టిబెట్ 2018 పోటీలు ఇక్కడే జరగాలి. అయితే ఈ పోటీల్లోని బికినీ రౌండ్‌పై ఈసారి తీవ్రమైన వ్యతిరేకత వ్యక్తం అవుతోంది. చైనా వివాదాస్పద భూభాగంలో ఉన్న స్వతంత్రదేశం టిబెట్. పదిహేనేళ్ల నుంచీ మన హిమాచల్‌ప్రదేశ్‌లో మిస్ టిబెట్ పోటీలు జరుగుతున్నాయి. ప్రవాసంలో ఉన్న టిబెట్ మహిళల సాధికారత కోసం అని 2002లో తొలిసారి మిస్ టిబెట్ పోటీలు మొదలయ్యాయి. అప్పట్నుంచీ అన్ని పోటీలూ హిమాచల్‌ప్రదేశ్‌లోనే జరిగాయి. తొలి ఏడాది ఒకరిద్దరు పోటీ పడ్డారు కానీ, 2003, 2005, 2013 పోటీలలో మరీ ఒక్కరంటే ఒక్కరే అప్లికేషన్ పెట్టుకున్నారు!

ఈ ఏడాది అందాల పోటీలకు అప్లయ్ చేసుకోడానికి టిబెట్ అమ్మాయిలకు మార్చి 31 వరకు గడువు ఉంది. ఆలోపు పెద్దవాళ్ల మనసు మారితే న్యూయార్క్ నుంచి మళ్లీ మెక్లియోడ్‌గంజ్‌కే మిస్ టిబెట్ ఫైనల్స్ షిఫ్ట్ అయ్యే అవకాశాలు ఉంటాయి.

విశేషం

అమ్మాయి పెళ్లి

అమ్మాయి, అబ్బాయి ఇష్టపడ్డారు. అమ్మాయి తల్లిదండ్రులు, అబ్బాయి తల్లిదండ్రులు ఒప్పుకున్నారు. పెళ్లి జరుగుతోంది. ఇంతలో కొంతమంది అక్కడికి వచ్చారు. ‘ఈ పెళ్లి జరగడానికి వీల్లేదు’’ అన్నారు! అమ్మాయి అబ్బాయి ముఖముఖాలు చూసుకున్నారు. వధువు వైపువాళ్లు, వరుడి వైపు వాళ్లు ముఖముఖాలు చూసుకున్నారు. అమ్మాయి తండ్రి పైకి లేచి, ‘‘ఏం ఎందుకు జరగకూడదు?’’ అని అడిగాడు. ‘‘మీ అమ్మాయి హిందువు, ఆ అబ్బాయి ముస్లిం కనుక జరగకూడదు’’ అన్నారు ఆ వచ్చినవాళ్లు. ‘‘ఇంతకీ మీరెవరు?’’ అని అడిగాడు అమ్మాయి తండ్రి. ‘‘హిందువుల తరఫు వాళ్లం’’ అన్నారు. ఆయనకు అర్థం కాలేదు. ‘‘అయితే?!’’ అన్నాడు. ‘‘మా అమ్మాయిని ముస్లింకు ఇచ్చి పెళ్లి చేస్తుంటే మేము చూస్తూ ఊరుకోం’’ అన్నారు వాళ్లు. ఆ తండ్రికి సంతోషం వేసింది. ‘మా అమ్మాయి’ అన్నందుకు. వెంటనే కోపం కూడా వచ్చింది. ‘ముస్లింకి ఇచ్చి చేస్తే ఊరుకోం’ అన్నందుకు. ‘‘మీరు చేసుకునేది చేసుకోండి. నేను చేసేది నేను చేస్తాను’’ అని చెప్పి, అమ్మాయి పెళ్లి జరిపించాడు. వాళ్లతో వాదించి, తలపడి, అడ్డుగా ఉండి, వాళ్లను లెక్కచెయ్యకుండా కూతురికి నచ్చినవాడిని ఇచ్చి పెళ్లి జరిపించాడు. పది రోజుల క్రితం జరిగింది ఈ పెళ్లి. ఘజియాబాద్‌లో ఇప్పుడంతా ఆ పెళ్లి గురించే చెప్పుకుంటున్నారు. ఆ తండ్రి గురించే ఎక్కువగా చెప్పుకుంటున్నారు. ‘గ్రేట్ ఫాదర్’ అంటున్నారు.



చెట్టు నీడ

జీవితం సంతోషాల పూదోట

లోపాలు, కోపాలు, దిగుళ్లు, చింతలు ఎన్ని ఉన్నప్పటికీ సంతోషం అనేది ఈ జీవితంలో చేయవలసిన ఒక గొప్ప సాహసం అని మరచిపోవద్దు. సంతోషం అంటే మబ్బుల్లేని ఆకాశం కాదు. ప్రమాదాలు లేని రహదారి కాదు. నిస్సత్తువ లేని పని గంటలు కాదు. నిరాశ కలిగించని మానవ సంబంధాలు కాదు. సంతోషంగా ఉండడం అంటే.. క్షమాగుణంలోని శక్తిని కనుక్కోవడం, యుద్ధాలలో ఆశల్ని నిలుపుకోవడం, భయంలో భద్రతను, విడిచివేతలో ప్రేమను వెతుక్కోవడం. సంతోషం అంటే చిరునవ్వును ఆస్వాదించడం మాత్రమే కాదు. విచారానికి అదొక ప్రతిఫలనం కూడా.



● పోప్ ఫ్రాన్సిస్

> **సంతోషం అంటే మన లోపలి ప్రతి ప్రాణకణాన్నీ స్వేచ్ఛగా, ఆనందంగా, నిరాడంబరంగా జీవించనివ్వడం.**

సంతోషం అన్నది విధి విలాసం కాదు. కాలంతో పాటు అంతర్యానం చేయగలవారు సాధించే విజయం. సంతోషం అంటే ఎడారులను దాటుకుంటూ నీ లోలోపలి లోతుల్లో ఒయాసిస్సులను అన్వేషించడం. నీ జీవితంలోని మహిమలకు ప్రతి ఉదయం దేవుడికి ధన్యవాదాలు తెలుపుకోవడం.


సంతోషం అంటే ‘కాదు’ అనే మాటను వినగలిగిన ధైర్యాన్ని కలిగి ఉండడం. విమర్శలో నిబ్బరంగా ఉండడం. నీ పిల్లల్ని ముద్దాడడం. తల్లిదండ్రులను లాలించడం. స్నేహితులతో కవితాత్మక క్షణాలను గడపడం... వాళ్లు మనల్ని బాధించినా కూడా! ‘నేను పొరపాటు చేశాను’ అని ఒప్పుకోవడం పరిణతి. ‘నన్ను క్షమించు’ అని అడగగలగడం ధైర్యం. నీ జీవితం సంతోషానికి అవకాశాల పూదోట అవ్వాలి. సంతోషాన్ని ప్రేమించే వసంతం కావాలి. శీతాకాలంలో వెచ్చటి విజ్ఞత అవ్వాలి. ఒక తప్పు జరిగిపోతే జీవితాన్ని మళ్లీ మొదలుపెట్టు. అప్పుడు మాత్రమే జీవితంతో నువ్వు ప్రేమలో ఉండగలవు. సంతోషంగా ఉండడం అంటే జీవితంలో పరిపూర్ణత ఉండడం మాత్రమే కాదని అప్పుడు నువ్వు గ్రహిస్తావు.

అయితే సహనాన్ని నువ్వు కన్నీళ్లతో సాగు చెయ్యాలి. కోల్పోయినవాటితో సహనాన్ని సాధన చెయ్యాలి. నీ పొరపాట్లతో ప్రశాంతత అనే శిల్పాన్ని మలుచుకోవాలి. బాధను ఆహ్లాదమనే పట్టీగా వేసుకోవాలి. అడ్డంకులతో జ్ఞానద్వారాలను తెరవాలి. విడిచిపెట్టకు. నిన్ను ప్రేమించే మనుషులను ఎప్పటికీ విడిచిపెట్టకు. సంతోషాన్ని వదులుకోకు. జీవితమనే అద్భుతమైన ఆట నుంచి తప్పుకోకు.

(కొత్త సంవత్సరంలో పోప్ ఫ్రాన్సిస్ ఇచ్చిన ప్రసంగం నుంచి)

సాక్షి ఫ్యామిలీ
వైఎస్ఆర్ జిల్లా
శనివారం
6-1-2018

లవ్ డాక్టర్ నన్నడగొద్దు ప్లీజ్



ప్రియదర్శిని రామ్
లవ్ డాక్టర్

హాయ్ సార్, నేను ఒక అమ్మాయికి లవ్ లెటర్ రాసి, చేతిలో పెట్టినా కూడా రిప్లై ఇవ్వలేదు. 'ఇష్టం లేదంటే చింపి ఇవ్వు.. ఓకే అనిపిస్తే తిరిగి రాసి ఇవ్వు..' అని కూడా ఆ లెటర్‌లో రాశాను. అయినా సరే రిప్లై లేదు. నాకేం అర్థం కావడంలేదు. ఏదైనా సలహా ఇవ్వండి.

– శివ

మళ్లీ రాయి శివన్నా..!

'మొదటిదానికే సమాధానం లేదు సార్!'

సమాధానం కోసం ఉత్తరం రాస్తామా నీలాంబరీ?

'సమాధానం కోసం కాకపోతే దేనికి రాస్తాము సార్.. ఉత్తరం?'

మన సంతోషాన్ని చెప్పుకోవడానికి....

మన బాధను పంచుకోవడానికి...

మన ఇష్టం తెలియజేయడానికి...

'అంటే వన్వే ట్రాఫిక్ లాగానా సార్??'

నీ ప్రేమ చెప్పుకోవడంలో సంతోషం ఉంది..! అక్కడే ఆగు.. సమాధానం కావాలని కోరుకుంటే అది స్వార్థమవుతుంది..!!

'సార్... మీరు ఇలాంటి ఫిలాసఫీ రాసి కన్ఫ్యూజ్ చేస్తున్నారు. శివకి అమ్మాయి నుంచి సమాధానం కావాలి. ఏమి చెయ్యాలో చెప్పండి సార్!'

కాగితం మీద మన భావాలు రాసుకుని దాన్ని పడవలా చేసి నీటిలో వదిలేసినట్టు అమ్మాయికి లవ్ లెటర్ రాసి వదిలెయ్యాలి. నీ లవ్ కరెక్ట్ అనిపించినా, అనిపించకపోయినా నువ్వు ఫోర్స్ చెయ్యడానికి వీలులేదు. శివ అదృష్టవంతుడు. ఎందరో ప్రేమికులు... అసలు మనసులోని మాట చెప్పుకోలేకపోతారు. నీ విషయం పోస్ట్ చేశావు. అమ్మాయి రిటర్న్ పోస్ట్ కోసం వెయిట్ చెయ్యి అంతే..! వెయిట్ చెయ్యడమే నీ లవ్ గొప్పతనం!!

'సార్.. శివ లవ్ గొప్పదే సార్.. హి విల్ వెయిట్ సార్!!'

ప్రేమ, ఆకర్షణ, టీనేజ్ అనుబంధాల్లోని అయోమయం మిమ్మల్ని గందరగోళపరుస్తుంటే ప్లీజ్ ఈ అడ్రస్‌కు మాత్రం అస్సలు రాయకండి.
లవ్ డాక్టర్, సాక్షి ఫ్యామిలీ, సాక్షి టవర్స్, రోడ్ నంబరు 1, బంజారాహిల్స్, హైదరాబాద్-34. lovedoctorram@sakshi.com

కాసుకో సుడోకు

	6					3		2
9		8		1		4		
2	4						1	
3		7	6	4		2	8	9
5				2				4
4	8	2		7	9	6		5
	7						4	3
1		5		3		7		6
8		4					2	

నిబంధనలు: ప్రతి వరుసలో 1 నుంచి 9 అంకెలు నింపండి (అడ్డంగా,నిలువుగా). ఒక వరుసలో ఒక అంకెను ఒకసారి మాత్రమే వాడాలి. ప్రతి 3X3 చదరం లోనూ 1 నుంచి 9 అంకెలు రావాలి.

నిన్నటి జవాబు

1	4	6	8	5	9	3	7	2
7	2	8	6	3	4	1	5	9
9	5	3	7	2	1	6	4	8
2	8	4	5	1	6	7	9	3
6	3	1	9	4	7	2	8	6
8	7	9	3	8	2	5	1	4
8	6	2	4	7	5	9	3	1
3	9	5	1	6	8	4	2	7
4	1	7	2	9	3	8	6	5

కాస్త నిలవ

సంక్రాంతి...

అందుకే ఈ పండగకి నోట్లో వేసుకోగానే కరిగిపో...
అరిశలు, పనసతొనలు, గులాబీ గుత్తులు, కొబ్బరి బూ...
మురుకులు లాంటి దక్షిణాది పిండివంటలను ఓపిగ్గా తయ...
పండక్కే కాదు, పండగ వెళ్లిపోయిన తర్వాత కూడా అందరినీ కాస్త నిలవం...



బాదం పూరీ

కావలసినవి: **మైదాపిండి** – కప్పు, **బియ్యప్పిండి** – అర కప్పు, **బాదం పప్పులు** – 20, **పాలు** – అర కప్పు, **నెయ్యి** – 3 టీ స్పూన్లు, **నూనె** – డీప్ ఫ్రైకి సరిపడా, **పంచదార** – కప్పు, **ఏలకుల పొడి** – అర టీ స్పూను, **లవంగాలు** – తగినన్ని, **మిఠాయి రంగు** – చిటికెడు

తయారి: • బాదం పప్పులను గంటసేపు నీళ్లలో నానబెట్టి, పొట్టు తీసి, మిక్సీలో వేసి మెత్తగా చేయాలి • ఒక పాత్రలో మైదాపిండి, బియ్యప్పిండి, బాదం పప్పుల ముద్ద వేసి బాగా కలపాలి • మిఠాయి రంగును టీ స్పూను నీళ్లలో కలిపి, జత చేయాలి • తగినన్ని పాలు జత చేసి చపాతీ పిండిలా కలిపి సుమారు అరగంటసేపు పక్కన ఉంచాలి • చిన్నచిన్న ఉండలుగా చేసి, పల్చని చపాతీలా ఒత్తి, పైన నెయ్యి పూయాలి • మధ్యకు మడతపెట్టి, మరో మారు నెయ్యి పూసి త్రికోణాకారంలో మడత పెట్టి, లవంగాన్ని మధ్యలో గుచ్చాలి • బాణలిలో నూనె కాగాక తయారుచేసి ఉంచుకున్న బాదం పూరీలను ఒక్కొక్కటిగా వేసి వేయించి, తీసి పక్కన ఉంచుకోవాలి • పంచదారకు తగినంత నీరు జత చేసి బాణలిలో వేసి, స్టౌ మీద ఉంచి పంచదార కరిగి తీగ పాకం రాగానే దించేయాలి • ఏలకుల పొడి జత చేసి బాగా కలపాలి • తయారుచేసి ఉంచుకున్న బాదం పూరీలను ఇందులో వేసి ఐదు నిమిషాల తరవాత తీసేయాలి.

కాయి హోళిగే



కావలసినవి: పూర్ణం కోసం: **ఎండు కొబ్బరి తురుము** – 2 కప్పులు, **బెల్లం పొడి** – ఒకటిన్నర కప్పులు, **ఏలకుల పొడి** – టీ స్పూను; **పోలి తయారీ కోసం: మైదా పిండి** – 2 కప్పులు, **నువ్వుల నూనె** – 3 టేబుల్ స్పూన్లు, **పసుపు** – అర టీ స్పూను

తయారి: • ఒక పాత్రలో జల్లించిన మైదా పిండి, పసుపు వేసి బాగా కలపాలి • స్టౌ మీద బాణలిలో బెల్లం పొడి, ఏలకుల పొడి, అరకప్పు నీళ్లు పోసి తీగపాకం వచ్చేవరకు కలపాలి • కొబ్బరి తురుము జత చేసి బాగా ఉడికి దగ్గర పడే వరకు కలిపి, దింపి చల్లారనివ్వాలి • ఈ మిశ్రమాన్ని చిన్న చిన్న ఉండలుగా చేసి పక్కన ఉంచాలి • కలిపి ఉంచుకున్న మైదాపిండిని కూడా చిన్న చిన్న ఉండలుగా చేసి, ఒక్కో ఉండను చేతితో పల్చగా ఒత్తి, కొబ్బరి పూర్ణం అందులో ఉంచి, చపాతీకర్రతో పల్చగా ఒత్తుతూ కొద్దిగా పొడి పిండి అద్దుతుండాలి. (పూర్ణం బయటకు రాకుండా జాగ్రత్తగా ఒత్తాలి) • స్టౌ మీద పెనం వేడయ్యాక, ఒత్తి ఉంచుకున్న కాయి హోళిగలను పెనం మీద వేసి కొద్దికొద్దిగా నూనె వేస్తూ బంగారు రంగులోకి వచ్చే వరకు కాల్చి తీసేయాలి • నెయ్యి జత చేసి వడ్డిస్తే రుచిగా ఉంటాయి • ఇవి మూడు నాలుగు రోజులు నిల్వ ఉంటాయి.

గులాబీ గుత్తులు

కావలసినవి: **మైదా పిండి** – కప్పు, **బియ్యప్పిండి** – రెండు కప్పులకు కొద్దిగా తక్కువ, **పంచదార** – ముప్పావు కప్పు, **నీళ్లు లేదా కొబ్బరి పాలు** – తగినన్ని, **ఏలకుల పొడి** – టీ స్పూను, **ఉప్పు** – కొద్దిగా, **నూనె** – డీప్ ఫ్రైకి సరిపడా

తయారి: • పదార్థాలన్నిటినీ ఒక పాత్రలో వేసి తగినన్ని నీళ్లు జత చేసి దోసెల పిండి మాదిరిగా కలిపి 20 నిమిషాల పాటు పక్కన ఉంచాలి • బాణలిలో నూనె కాగాక గులాబీ గుత్తుల మౌల్డ్‌ను నూనెలో ఉంచి వేడి చేయాలి • గులాబీ గుత్తిని పిండిలో ముంచి తీసి, నూనెలో మునిగేలా ఉంచి, జాగ్రత్తగా చెంచాతో గుత్తి నుండి విడివడేలా చేయాలి • ఈ విధంగా అన్నీ తయారుచేసుకుని డబ్బాలో నిల్వ చేసుకోవాలి.



కొబ్బరి బూరెలు

కావలసినవి: **బెల్లం పొడి** – పావుకేజీ, **తడిగా ఉన్న బియ్యప్పిండి** – అరకేజీ (బియ్యాన్ని ముందు రోజు రాత్రి నానబెట్టి, మరుసటి రోజు నీరు ఒంపేసి, పొడి వస్త్రం మీద ఆరబోసి, బియ్యం కొద్దిగా తడిగా ఉండగానే మిక్సీలో వేసి మెత్తగా పొడి చేయాలి. జల్లించి మెత్తగా ఉన్న పిండిని తడిగా ఉండగానే వాడుకోవాలి); **కొబ్బరి తురుము** – అర కప్పు, **నువ్వులు** – పావు కప్పు, **నూనె** – డీప్ ఫ్రై చేయడానికి తగినంత

తయారి: • బెల్లం పొడికి గ్లాసుడు నీరు జత చేసి బాగా కలిపి స్టౌ మీద ఉంచి, ఉండ పాకం వచ్చేవరకు కలిపి దించేయాలి • రెండు టేబుల్ స్పూన్ల నూనె, కొబ్బరి తురుము జత చేసి బాగా కలపాలి • నువ్వులు జత చేసి మరో మారు కలపాలి • బియ్యప్పిండి కొద్దికొద్దిగా వేస్తూ ఉండ కట్టకుండా కలుపుతుంటే బూరెల చలిమిడి తయారవుతుంది • చిన్న చిన్న ఉండలు చేసి పక్కన ఉంచాలి • బాణలిలో నూనె కాచాలి • అరటి ఆకు మీద లేదా ప్లాస్టిక్ కాగితం మీద కొద్దిగా నూనె పూసి, ఒక్కో ఉండను మందంగా ఒత్తి కాగిన నూనెలో వేయాలి • గోధుమరంగులోకి మారి బూరెల మాదిరిగా పొంగిన తరవాత చట్రంతో పేపర్ నాప్‌కిన్ మీదకు తీసుకోవాలి • చల్లారాక డబ్బాలో నిల్వ చేయాలి. ఇవి వారం రోజుల వరకు నిలవ ఉంటాయి.



రిబ్బన్ పకోడా

కావలసినవి: **బాయిల్డ్ రైస్** – 2 కప్పులు, **ఎండు మిర్చి** – 10, **వెల్లుల్లి ముద్ద** – టీ స్పూను, **ఉప్పు** – తగినంత, **సెనగ పిండి లేదా పుట్నాల పిండి** – అర కేజీ, **ఇంగువ** – పావు టీ స్పూను, **వేడి నూనె** – 3 టేబుల్ స్పూన్లు, **నూనె** – డీప్ ఫ్రైకి సరిపడా

తయారి: • బియ్యాన్ని రెండు గంటల సేపు నానబెట్టి, నీళ్లు పూర్తిగా ఒంపేసి, తడి ఆరాక, గ్రైండర్‌లో వేసి మెత్తగా చేసి, ఒక పాత్రలోకి తీసుకోవాలి • సెనగ పిండి లేదా పుట్నాల పిండి, ఇంగువ, వెల్లుల్లి ముద్ద, 3 టేబుల్ స్పూన్ల వేడి నూనె జత చేసి జంతికల పిండిలా కలుపుకోవాలి • జంతికల గొట్టంలో రిబ్బన్లు తయారు చేసే ప్లేట్ ఉంచి, గొట్టంలో పట్టినంత రిబ్బన్ల పిండి ఉంచాలి • బాణలిలో నూనె కాగాక, మౌల్డ్ ఒత్తుతూ నూనెలోకి రిబ్బన్లు వేయాలి.



సకి...



రాశి ఫలాలు (సౌరమానం)

జన్మనక్షత్రం తెలియదా?
నో ప్రాబ్లమ్! మీ పుట్టినరోజు తెలుసా?
మీ పుట్టిన తేదీని బట్టి ఈవారం
(జనవరి 6 నుంచి 12 వరకు)
మీ రాశి ఫలితాలు



డా॥ మైలవరపు శ్రీనివాసరావు
జ్యోతిష్య పండితులు

మేషం
(మార్చి 21 - ఏప్రిల్ 19)

నిచ్చెనని ఎక్కేటప్పుడు పక్కకీ, చెట్టెక్కేటప్పుడు కిందికీ చూడద్దని పెద్దలంటారు. చక్కని ఉత్సాహకరమైన ఆనందప్రదమైన ఈ కాలంలో... మీ శత్రువులు మీ గురించి అనుకుంటున్న మాటల్నీ, ఎవరి పనుల్నో భుజాన వేసుకుని వాటి సాధన కోసం కావలసిన ఆలోచనల్నీ చేసుకుంటూ వెళ్తే – ఆలస్యాదమృతం విషం... అన్నట్లుగా మీ పనుల్ని ముగించుకోగల కాలం అయిపోయే ప్రమాదముంది. ప్రతి క్షణాన్నీ విలువైనదిగా భావించి కర్తవ్యోన్ముఖులు కండి!

మిడతంభొట్లు జాతకంలాగ, మీరు ఏ పని చేసినా అది ఎందుకో పెద్ద అధికారుల దృష్టికెళ్లి మంచి ప్రశంసలకి పాత్రమౌతుంది. వర్షం రాబోతోందన్నప్పుడు ఖాళీ బిందెలని సిద్ధంగా ఉంచుకున్నట్లు, మంచి దశ నడుస్తున్న ఈ కాలంలో ఎదగడానికి కావలసిన ప్రణాళికలను ముందుకు ముందే సిద్ధం చేసుకుని ప్రయత్నాల్లో తీరిక లేకుండా ఉండండి. జాతకదశ సరిలేనప్పుడు ఇలాంటి అతి ముఖ్యకాలంలో అనారోగ్యం ఓ అశనిపాతంలో కొందరికొస్తుంది. మీ రాశికి అలాంటిదేమీ లేదు. కాబట్టి అనుకున్నది సాధింపబడ(డం) లేదంటే అది స్వయంకృతాపరాధమే. అవివాహితులకి అప్రయత్నంగానూ ఏ విధమైన సూచనలు లేకుండా వివాహాలు కుదిరే అవకాశముంది. అదే తీరుగా నిరుద్యోగులకి ఉద్యోగావకాశాలు – ఉద్యోగస్థులకి వేతనాభివృద్ధి లభిస్తుంది. సొంతంగా పెట్టుబడి పెట్టి వ్యాపారాన్ని ప్రారంభించడం మంచిది కాదు. భాగస్వామ్య వ్యాపారం సరైనది. లోహ వర్తకులకు, ముద్రణ రంగం వారికి, అపరాల వ్యాపారులకి కలిసొస్తుంది.

మీ మీది నమ్మకంతో పెట్టుబడి పెడతామని తమంత తాముగా ఆర్థికస్థితిపరులొచ్చే అవకాశముంది. బాగా బాగా ఆలోచించి మాత్రమే అంగీకరించవలసి ఉంది. ఇప్పటికే చేస్తున్న భాగస్వామ్య వ్యాపారం మంచిది తప్ప– కొత్తగా భాగస్వామిని చేర్చుకోవడమంటే సరి కాదు.

లౌకిక పరిష్కారం - కాలాన్ని సద్వినియోగపరచుకోవాలి. కాలక్షేపం చేయడం పనికిరాదు.

అలౌకిక పరిష్కారం - శంకరునికి చెఱకురసంతో మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం చేయించుకోవడం మంచిది.

మిథునం
(మే 21 - జూన్ 20)

ఎవరిని ఎంత దూరంలో ఉంచాలో, ఎవరితో ఎంత దూరంలో ఉండాలో తెలుసుకుని ప్రవర్తించడం అత్యవసరం ఈ వారం. ఎంతో చనువుని ఏర్పాటు చేసుకున్న కారణంగా ఒకరో ఇద్దరో మిత్ర సంఖ్య నుండి జారిపోయే అవకాశం ఉంది. అది మీకు మంచిదే. మైత్రిని గౌరవంగా, గంభీరంగా ముగించుకోండి తప్ప, ఘర్షణ కూడా కొనసాగించకండి.

మీరు చేస్తున్న కృషికి తగినంత ఫలితమైతే లభిస్తుంది గాని, ఆ ఫలితం వచ్చిన ఆనందాన్ని పది మందికీ పంచుకునేందుకు ఇష్టం అనిపించదు. దానికి కారణం ఆ ఫలితం పొందడం కోసం పడిన తీవ్రాతితీవ్ర శ్రమ. అవసరాలకి తగినంత ఆదాయం ఏదో ఓ విధంగా లభించినా మళ్లీ ఏదో ఓ అవసరం దృష్ట్యా చేబదులైనా తీసుకోవాల్సిన అవసరం కనిపిస్తోంది కాబట్టి పొదుపు పాటించడం తప్పనిసరి.

సంతానం ఇంకా లేనివారైతే సంతానం కోసం తప్పకుండా ప్రయత్నించాల్సిన సమయమిది. శీఘ్రంగానే ఫలించే అవకాశం ఉంది. దంపతులు వేర్వేరుగా – అంటే – విదేశంలో ఒకరు, స్వదేశంలో ఒకరు ఉన్నట్లయితే, సెలవు పెట్టి కొంతకాలం ఒకచోట ఉండి వెళ్లడం మంచిది. శుభవార్తకి అవకాశం ఉంది కాబట్టి జారవిడుచుకోవద్దు. ప్రయాణం గురించి ఉభయులూ గట్టిగా అనుకోని పక్షంలో వాయిదా పడడమో రద్దు కావడమో జరగచ్చు కాబట్టి ప్రయాణం గురించి దృఢంగా అనుకోండి.

కొంతకాలం పాటు మీరు ఏ కార్యాన్ని చేపట్టదలచినా అనుభవజ్ఞుల్నీ వయసులో పెద్ద అయిన వారినీ విశేషించి కుటుంబ జీవిత భాగస్వామినీ సంప్రదించి మాత్రమే చేయడం తప్పనిసరి. మోసానికి గురికాకుండా ఉండాలంటే స్నేహితులు అందరినీ నమ్మకూడదనేది మీకు తెలియని విషయం కాదు కదా!

లౌకిక పరిష్కారం - ఫలితం రావాలంటే మరింతగా శ్రమ పడాల్సిందేనని భావించుకోండి.

అలౌకిక పరిష్కారం - అష్టోత్తర శత నామాలని పఠిస్తూ... గణపతిని గరికెతో రోజూ పూజించండి.

సింహం
(జూలై 23 - ఆగస్ట్ 22)

రాశి పేరుకు తగ్గట్టుగా ధైర్యంతో ఉంటారు. సంపాదన చెప్పుకోదగినదిగా ఉన్న కారణంగా పెద్ద పెద్ద పనులకి సంబంధించిన ప్రణాళికలని వేస్తుంటారు. అదృష్టదశ నడుస్తోంది కాబట్టి– చేపులు వచ్చిన ఆవు దగ్గరికి కుండని పట్టుకుపోయి పాలని తెచ్చుకున్నట్టుగా – మీకెరిగున్న పెద్దల్నీ శ్రేయోభిలాషుల్నీ కలిసి అవకాశాలని పొంది తగిన ఆదాయాన్ని తెచ్చుకో ప్రయత్నించండి. విజయవంతమౌతుంది ప్రయత్నం.

గృహం వాహనం సమకూరే అవకాశముంది. కొన్ని కొన్ని సందర్భాల్లో భేషజం చూపించుకుంటూ అతిశయంతో మాట్లాడే ధోరణి కనిపిస్తోంది. అది సరికాదు. చిన్న ప్రయత్నాన్ని మీరు చేసినా ఫలితం అద్భుతంగా ఉండబోతోంది. కాబట్టి, అనవసర ప్రయాణాలని పెట్టుకుని విలువైన సమయాన్ని వ్యర్థపరచుకోకండి.

దీర్ఘదృష్టితో ముందుచూపుతో ప్రణాళికలు వేసుకున్న పనులు మరింత నిదానంగా సాగవచ్చు. తొందరపడవద్దు– ఆందోళన చెందవద్దు. సంతానపు చదువు మరింత ప్రోత్సాహకరంగానూ ఆనందదాయకంగానూ ఉండే కారణంగా మీ సంతోషానికి హద్దులుండవు.

తీసుకున్న రుణాల గురించి న్యాయస్థానంలో ఏవైనా అభియోగాలున్నట్లయితే వాటిని మధ్యవర్తుల ద్వారా పరిష్కారం చేసుకునే దిశగా ప్రయత్నించడం మంచిది తప్ప కాలయాపనకోసం మరేవో ప్రయత్నాలని చేయడం సరికాదు– ప్రయోజనమూ ఉండబోదు. జీవిత భాగస్వామి ఆరోగ్యం పట్ల తగినంత శ్రద్ధతో ఉండాలి. మీ ఆరోగ్యాన్ని కూడా తీవ్ర శరీర శ్రమ కారణంగా దెబ్బతినకుండా ఉండేలా చూసుకుంటూ ఉండాలి. విందులూ వినోదకార్యక్రమాలూ ఉన్న పక్షంలో ఏవి అవసరమో, ముఖ్యమో గమనించుకుని వెళ్లాలి తప్ప, మొగమాటం కోసం అన్నిటికీ వెళ్లాలనుకోవడం పొరపాటే అవుతుంది.

లౌకిక పరిష్కారాలు: న్యాయసంబంధ విషయాలని మధ్యవర్తుల ద్వారా పరిష్కరించుకోండి.

లౌకిక పరిష్కారాలు: గణపత్యథర్వశీర్ష ఉపనిషత్తుని 16 మార్లు పారాయణం చేసుకోండి/ చేయించుకోండి.

వృషభం
(ఏప్రిల్ 20 - మే 20)

ఒకవేళ మీ వల్ల ఏదైనా పొరపాటు జరిగి ఉంటే, నిర్భయంగా దాపరికం లేకుండా పొరపాటుని సగౌరవంగా ఒప్పుకోండి. బొంకడం, మరొకరి మీదికి నింద నెట్టడం... వంటివి వద్దు. ఇలా చేసిన పక్షంలో మీ మీద గౌరవం, మీ నిజాయితీకి గుర్తింపు లభిస్తాయి తప్ప, శిక్షకి పాత్రులు కానే కారు.

అనుకోని ఖర్చు అకస్మాత్తుగా వచ్చే అవకాశం ఉన్నందున, వీలైనంత జాగ్రత్తగా ఖర్చు పెట్టుకుంటూ ఉండండి. ఒక ప్రణాళిక ప్రకారం మీరు ఖర్చు చేసిన పక్షంలో మీకు ఏ తీరు ఖర్చూ గుర్తుంచుకోదగినదిగా అన్పించదు తప్ప, ఆడంబరాలకీ అట్టహాసాలకీ ఇతరులతో పోలికలకే పోయి ఖర్చు మొదలెడితే గట్టి ఇబ్బంది తప్పదు.

కుటుంబ వ్యవహారాల్లో మీ అంత చక్కగా ఆలోచించేవారు ఉండరనేది యదార్థం. అంతమాత్రాన మీకు మీరుగా ఓ నిర్ణయాన్ని చే (సే) సి అమలు చేయకండి. ఇతర సభ్యుల్ని కూడ అడిగి వారి అభిప్రాయాన్ని కూడ వినండి. అందరూ మీ మాటకు తప్పక ఆమోదం తెలుపుతారు కాబట్టి మీ అందరి అభిప్రాయానికీ అనుగుణంగా – అంటూ (నిజానికి ఆలోచన మీదే) అమలుచేయండి. సొంత నిర్ణయం మాత్రమే అమలు చేయాలనుకోవడం – గుంభనతనం అసలు మంచివి కావు.

వాహనాల విషయంలో, భద్రంగా దాచే సందర్భంలో, మరొకరికి ఇచ్చే సందర్భాల్లో – అమ్మే సందర్భాల్లో – ప్రయాణించే సందర్భాల్లో కూడా తగు జాగ్రత్తలని (మొగమాటం అనే దాన్ని విడిచి) పాటించి తీరాల్సిందే! ఏ సందర్భంలోనూ, ఏ పరిస్థితిలోనూ ఈ వారంలో వాహనాల అమ్మకాలు కొనుగోళ్లు వద్దు.

సంతానానికి సంబంధించిన చదువులకై కొంత అధికంగా ఖర్చు అవుతున్న కారణంగా ఎవరైనా మిత్రులు, బంధువులు ఉంటే, అవసరమైన పక్షంలో ఋణాన్ని తీసుకోండి. తిరిగి ఇస్తామన్న కాలానికి తిరిగి ఇచ్చేయాల్సిందేనని గట్టిగా నిశ్చయించుకోండి.

లౌకిక పరిష్కారం - తిరిగి తీర్చే సమయాన్ని గట్టిగా అనుకున్న తర్వాతే ఋణం చేయడం.

అలౌకిక పరిష్కారం - లక్ష్మీ అష్టోత్తర శత నామాలను రోజూ పఠించాలి.

కర్కాటకం
(జూన్ 21 - జూలై 22)

మొదటినుండి మీది ఊగిసలాట మనస్తత్వమే అయిన కారణంగా– ఈ రోజున ఈ పని చేయాల్సిందే– అని అనుకున్నప్పటికీ మరో ముఖ్యమైన పనిగాని మీదపడితే ఈ అనుకున్న పనికి వాయిదా తప్పదన్నమాటే. అధికారి మాటకి విలువనిచ్చే దృక్పథం ఉన్న కారణంగా ఏ పనినీ– సరికాదని అన్పించినా– కాదనలేరు. అందుచేత బాగా దృఢంగా– ఈ పనిని చేయాల్సిందే– అనుకోని పక్షంలో మీ పనులు పూర్తికావు.

ఆదాయం ఎంతుందో దానికి దాదాపు సరిపడినంత వ్యయమూ సిద్ధంగా ఉంటుంది. మీకున్న అన్ని ఆదాయమార్గాలనీ వినియోగించుకోగలిగిన శక్తి మీకుంటుంది. జీవితభాగస్వామి సహకారం అంతంత మాత్రంగానే ఉండే కారణంగా సంపూర్ణ ఫలితాన్ని పొంద(లే)కపోవచ్చు.

ఇళ్ల మరమ్మతులూ, కొనుగోళ్లూ అమ్మకాలూ వంటి అతి ముఖ్యమైన పనులు కూడ వాయిదాపడే అవకాశం ఉంది. కాబట్టి, వ్యాపారం, ఉద్యోగం వృత్తి అనే వాటిని కొంతకాలం పాటు తప్పించుకుని అతి ముఖ్యమైన పనులని ఒక గాడిలో పెట్టి ఆ మీదట నిత్యజీవితానికి సంబంధించిన వ్యవహారాన్ని కొనసాగించడం సరైన పని. లేని పక్షంలోఒక రూపాయితో ముగిసిపోయే పని పది రూపాయలని కోరుతుంది. చిరుగు పెద్దది కాకుండా ఎండాలంటే పాలంలో సూదీదారానికి పని చెప్పాల్సిందే కదా!

సంతానం కోసం తలపెట్టే అన్ని కార్యాలూ శుభావహంగా సాగుతాయి. సంతానానికి సంబంధించిన చదువు బాధ్యతని పురుషుడు (భర్త) తీసుకోవడం ఎంతైనా సరి. సాహిత్యం చిత్రలేఖనం క్రీడలూ వంటి సాంస్కృతికరంగాల్లో మీకు నైపుణ్యం ఉంటే ఆ రంగంలో పూర్తిగా మునిగి తేలుతూ, పిల్లల చదువునీ భాగస్వామినీ నిర్లక్ష్యం చేయకున్నా– పట్టించుకోవడం లేదనే భావన దంపతిలో ఒకరికి ఏర్పడవచ్చు. జాగ్రత్త వహించండి.

లౌకిక పరిష్కారాలు: కుటుంబ సభ్యుల్ని కొంత వినోద/ విహార యాత్రలకి అప్పుడప్పుడు తీసుకుపోతూ ఉండాలి.

అలౌకిక పరిష్కారాలు: నిత్య శివారాధనం అభిషేకపూర్వకంగా చేసుకోవడం అవసరం.

కన్య
(ఆగస్ట్ 23 - సెప్టెంబర్ 22)

బాగా ఆలోచించి ఓ నిర్ణయానికంటూ వచ్చేసి, పనిని కొంత ప్రారంభించి చేశాక, ఇతరుల సూచన లేదా అనుభవజ్ఞుల ఆలోచన కారణంగా ఆ పనిని మధ్యలో ఆపివేయకండి. ఈ చంచలత వల్లనే నూతన సమస్య ఏర్పడే అవకాశముంది. ప్రారంభించి చేస్తున్న పని కొంత ఆలస్యంగా పూర్తి కావచ్చేమో కాని, నష్టంతో ముగియదు– మధ్యలో ఆగిపోదు. ధైర్యంగా సాగిపోండి!

ఎవరైనా మిమ్మల్ని ఏదైనా ఒక విషయంలో ఒత్తిడి చేస్తూ మొగమాటపెట్టి తమ పనిని చేయించుకోబోతుంటే, మొగమాటం లేకుండా కచ్చితంగా– చెయ్యను– అని చెప్పెయ్యండి తప్ప, అనిష్టంగా ఉన్న పనికి ఒప్పుకుని, కుదరలేదంటూ అబద్ధమాడి... ఇలాంటి పని వద్దే వద్దు. అలాగని మొగమాటానికి ఇలాంటి పని వద్దే వద్దు. అలాగని మొగమాటానికి ఒప్పుకున్నారో, నష్టపోతారని గమనించండి. ఇలాంటి అనిష్టమైన పనుల విషయంలో తాత్సారం చేయడం, మౌనంగా ఉండడం కూడా సరికాదు. ముఖ్యంగా మీ రాశివారికి.

వాతావరణ కారణంగా గాని మరే కారణంగా గాని అనారోగ్యం తాత్కాలికంగా కలగవచ్చు. ఈ విషయాన్ని ముందుకుముందే గమనించుకుని నివారణ చర్యలని తీసుకోవడం అవసరం. లేనిపక్షంలో వేసుకుని చేసుకుందామనుకున్న ప్రణాళికలు తలకిందులౌతాయి. వాహనాన్ని కొనుక్కుంటారు. తక్కువ మూల్యంలోనే దొరికే వీలుంది.

బంధుమిత్రుల్లో ఎవరికో అనారోగ్యం కారణంగా ముఖ్యమైన పనుల్ని వాయిదా వేసుకోవాల్సి వచ్చే అవకాశం ఉంది కాబట్టి, మీ పనులు చెడిపోకుండా ఉండేందుకై– ఉన్నదున్నట్టు చెప్పి– ఆ మీదికాలంలో పరామర్శ చెయ్యండి తప్ప, ఈ పరామర్శ కోసం వెళ్లి పనుల్ని పాడు చేసుకోవద్దు. దానిక్కారణం ఈ కాలంలో పని కా(లే)ని పక్షంలో మరింత శ్రమకి మీరు గురి కావలసి వస్తుంది కాబట్టి. ఇది అధర్మం అన్యాయమైన పని కానే కాదు. 'తన్నుమాలిన ధర్మం...' అని కదా సామెత!

లౌకిక పరిష్కారాలు: మీ పని ముందు– తర్వాతే ప్రపంచం అని గుర్తుంచుకోండి. మొగమాటం వద్దు.

అలౌకిక పరిష్కారాలు: నిత్యపూజని ఏమాత్రమూ మానద్దు.

...డీ!!!

... తెలుగువాళ్లకి పెద్ద పండగ...
...కాస్త పెద్దగానే జరుపుకుంటాం.
...యే పిండివంటలు చేస్తామా!
...రెలు, రిబ్బన్ పకోడా, సకినాలు,
...రు చేసి, డబ్బాల్లో దాచుదాం.
...డీ అంటూ ప్రేమగా తినిపిద్దాం.



మురుకులు

కావలసినవి: బియ్యప్పిండి – 4 కప్పులు, **పుట్నాల (వేయించిన సెనగపప్పు) పిండి** – కప్పు, **నువ్వులు** – టీ స్పూను, **ఎర్ర కారం** – టీ స్పూను, **ఇంగువ** – అర టీ స్పూను, **కరిగించిన వెన్న** – 3 టేబుల్ స్పూన్లు, **ఉప్పు** – టీ స్పూను, **నూనె** – డీప్ ఫ్రైకి సరిపడా

తయారి: ● రెండు కప్పుల నీళ్లలో ఉప్పు వేసి స్టౌ మీద ఉంచి నీళ్లు మరిగించాలి ● మంట బాగా తగ్గించి, వేడి నీళ్లలో కొద్ది కొద్దిగా బియ్యప్పిండి వేస్తూ ఉండ కట్టకుండా కలపాలి ●పిండి బాగా చల్లారాక పుట్నాల పిండి, నువ్వులు, ఎర్ర కారం, ఇంగువ, కరిగించిన నెయ్యి జత చేసి జంతికల పిండిలా కలపాలి ● బాణలిలో నూనె పోసి కాచాలి ● మురుక్కులు చేసే మౌల్డ్‌లో నక్షత్రంలా ఉండే ప్లేట్ ఉంచి, కలిపి ఉంచుకున్న పిండిని మౌల్డ్‌లో ఉంచి జంతికల మాదిరిగా నూనె పూసిన అరటి ఆకు మీద చుట్టాలి ●సుమారు ఆరేడు ఒత్తిన తరవాత, కాగిన నూనెలో వేసి బంగారు రంగులోకి వచ్చేవరకు వేయించి తీసేయాలి ✎ ఇవి చాలా కాలం నిలవ ఉంటాయి.



మోహన్ లడ్డు

కావలసినవి: పంచదార పొడి – కప్పు, **బొంబాయి రవ్వ** – కప్పు, **ఉప్పు** – అర టీ స్పూను, **నీళ్లు** – కప్పు, **నెయ్యి** – కప్పు, **ఏలకుల పొడి** – టీ స్పూను, **జీడి పప్పులు** – 10

తయారి: ● ఒక పాత్రలో బొంబాయి రవ్వ, ఉప్పు వేసి స్పూనుతో కలపాలి ● కొద్దికొద్దిగా నీళ్లు జత చేస్తూ చపాతీ పిండిలా కలిపి, తడి వస్త్రం కప్పి అర గంట సేపటి తరవాత చిన్న చిన్న ఉండలుగా చేసి, ఒక్కో ఉండను చపాతీ మాదిరిగా కొంచెం మందంగా ఒత్తాలి ● బాణలిలో నూనె కాగాక ఒక్కో పూరీని వేసి దోరగా వేయించి తీసేయాలి ● పూరీలన్నీ వేయించిన తరవాత వాటిని చిన్న చిన్న ముక్కలుగా విరిచి మిక్సీలో వేసి పొడి చేయాలి ● పంచదార పొడి, ఏలకుల పొడి జత చేయాలి ● బాణలిలో నెయ్యి వేసి కరిగించి, జీడిపప్పులు వేసి దోరగా వేయించి, కలిపి ఉంచుకున్న మిశ్రమానికి జత చేసి కలపాలి ● కొద్దికొద్దిగా నెయ్యి జత చేస్తూ లడ్డూ మాదిరిగా చేస్తే మోహన్ లడ్డూ సిద్ధమైనట్లే.



పనస తొనలు

కావలసినవి: మైదాపిండి – అర కేజీ, **పంచదార** – అర కేజీ, **ఉప్పు**– తగినంత, **ఏలకుల పొడి** – చిటికెడు, **నూనె** – డీప్ ఫ్రైకి సరిపడా

తయారి: ● ఒక పాత్రలో మైదా పిండి, ఉప్పు, తగినన్ని నీళ్లు పోసి చపాతీ పిండిలా కలపాలి ● కొద్దిగా నూనె వేసి కలిపి, అరగంట తరవాత చిన్న చిన్న ఉండలు చేసి, చపాతీలా ఒత్తాలి ● చాకుతో మధ్యలోకి నాలుగైదు గీతలు పెట్టి కట్ చేయాలి. (అంచులలో కట్ చేయకూడదు) ● పనసతొన మాదిరిగా మడవాలి ● పెద్ద పాత్రలో పంచదార, నీళ్లు, ఏలకుల పొడి వేసి స్టౌ మీద ఉంచి తీగ పాకం వచ్చాక దింపేసి, తయారుచేసి ఉంచుకున్న పనస తొనల మీద పంచదార పాకం అద్దుకునేలా కలపాలి ● చల్లారాక డబ్బాలో నిల్వ చేసుకోవాలి.

మంగళూరు బన్స్

కావలసినవి: అరటిపండ్లు – 2 (మీడియం సైజువి), **పంచదార** – మూడు టేబుల్ స్పూన్లు, **జీలకర్ర పొడి** – అర టీ స్పూను, **ఉప్పు** – చిటికెడు, **బేకింగ్ సోడా** – రెండు చిటికెలు, **పెరుగు** – 2 టేబుల్ స్పూన్లు, **గోధుమ పిండి** – ఒకటిన్నర కప్పులు, **నెయ్యి** – టీ స్పూను, **నూనె** – డీప్ ఫ్రైకి సరిపడా

తయారి: ● ఒక పాత్రలో అరటిపండు తొక్క తీసి మెత్తగా అయ్యేవరకు మెదపాలి ● పంచదార జత చేసి మరోమారు మెత్తగా అయ్యేవరకు కలపాలి ● గోధుమపిండి, పెరుగు, ఉప్పు, నెయ్యి, బేకింగ్ సోడా, జీలకర్ర పొడి జత చేసి చపాతీ పిండిలా కలపాలి ● పిండి చేతికి అంటుతున్నట్లుగా ఉంటే కొద్దిగా నూనె జత చేసి, రాత్రంతా ఫ్రిజ్‌లో ఉంచాలి ● మరుసటి రోజు ఫ్రిజ్‌లో నుంచి బయటకు తీసి, మూడు గంటలు ఉంచాలి ● పిండిని చిన్న చిన్న ఉండలుగా చేసి, ఒక్కో ఉండను పూరీలా ఒత్తాలి ● బాణలిలో నూనె కాగిన తరవాత ఒక్కో మంగళూరు బన్స్‌ని వేసి వేయించాలి ● బాగా పొంగిన తరవాత పేపర్ నాప్‌కిన్స్ మీదకు తీసుకోవాలి ● ఇవి వారం రోజుల వరకు నిలవ ఉంటాయి.



...నాలు

...సినవి: కొత్త బియ్యం – కప్పు, వాము – ...స్పూను, **నువ్వులు** – పావు కప్పు, **ఉప్పు** – తగి... ...నె – డీప్ ఫ్రైకి సరిపడా

...రి: ● ముందు రోజు రాత్రి బియ్యాన్ని నాన... మరుసటి రోజు ఉదయం నీరు ఒంపేసి, ...మిక్సీలో వేసి పొడి చేసి, జల్లెడ పట్టాలి ● ...నువ్వులు, ఉప్పు, తగినన్ని నీళ్లు జత చేసి ...కి అంటకుండా జంతికల పిండిలా కలుపుకో... ...ద్దికొద్దిగా పిండి చేతిలోకి తీసుకుని, శుభ్ర... ...మీద గుండ్రంగా నాలుగు రౌండ్లు వచ్చే... ...ద్దికొద్దిగా పిండి వదులుతూ తిప్పాలి ● ...పావు గంట సేపు వీటిని ఆరనివ్వాలి ● బాణ... ...కాగాక తయారుచేసి ఉంచుకున్న సకినా... ...తో తీసి, నూనెలో వేసి బంగారురంగులోకి ...వేయించి తీయాలి.



అరిసెలు

కావలసినవి: పాత బియ్యం – 2 కేజీలు, **అచ్చు బెల్లం** – 2 కేజీల 800 గ్రా, **నువ్వులు** – 100 గ్రా., **నూనె లేదా నెయ్యి** – డీప్ ఫ్రైకి సరిపడా

తయారి: ● బియ్యాన్ని రెండు రోజులు నానిన తరవాత రోజూ నీళ్లు మార్చాలి. లేదంటే బియ్యం వాసన వస్తాయి) బియ్యంలో నీళ్లు ఒంపేసి, నీడలో, పొడి వస్త్రం మీద సుమారు పది నిమిషాలు ఆరబోయాలి ● నీళ్లన్నీ పోయి, బియ్యం కొద్దిగా తడిగా ఉండగానే మిక్సీలో వేసి బియ్యం మెత్తగా చేసి, జల్లించాలి. (పిండిమరలో పట్టించగలిగితే బాగుంటుంది. రోకళ్లతో దంచినా కూడా బాగుంటుంది) ● బెల్లంలో తగినన్ని నీళ్లు జత చేసి స్టౌ మీద ఉంచి, ఉండ పాకం వచ్చేవరకు బాగా కలుపుతుండాలి ● చిన్న పాత్రలో కొద్దిగా నీళ్లు పోసి, అందులో బెల్లం పాకం వేసి ఉండలాగ అయ్యిందో లేదో పరిశీలించుకోవాలి ● పాకం తయారయిందనిపించగానే స్టౌ మీద నుంచి దింపేసి, 2 టీ స్పూన్ల నెయ్యి, నువ్వులు వేసి కలపాలి ● బియ్యప్పిండి కొద్దికొద్దిగా వేస్తూ దగ్గరపడేవరకు కలుపుతుండాలి ● స్టౌ మీద బాణలిలో నూనె కాచాలి ● బియ్యప్పిండి మిశ్రమాన్ని చిన్న చిన్న ఉండలుగా చేసుకోవాలి ● ప్లాస్టిక్ కవర్‌కి నూనె పూసి, దాని మీద ఒక్కో ఉండను చేతితో కొద్దిగా పల్చగా ఒత్తి, కాగిన నూనెలో వేసి గోధుమరంగులోకి వచ్చేవరకు వేయించి తీసేయాలి ● అరిసెల చట్రం మీద ఉంచి, గట్టిగా ఒత్తి నూనె తీసేయాలి ● ఈ విధంగా అరిసెలన్నీ తయారుచేసుకుని, చల్లారిన తరవాత డబ్బాలో నిల్వ చేసుకోవాలి ● అరిసెలు ఎన్ని రోజులైనా నిలవ ఉంటాయి.



బూందీ లడ్డు

కావలసినవి: సెనగ పిండి – 100 గ్రా., **నీళ్లు** – 110. మి.లీ., **నూనె** – అర టేబుల్ స్పూను

పాకం కోసం: **పంచదార** – 150 గ్రా., **నీళ్లు** – 100 మి.లీ., **ఏలకుల పొడి** – అర టీ స్పూను, **పచ్చ కర్పూరం** – కొద్దిగా, **కుంకుమ పువ్వు లేదా పసుపు** – చిటికెడు, **పంచదార** – పావు టీ స్పూను, **జీడి పప్పులు** – 10, **కిస్‌మిస్** – 10, **నూనె** – డీప్ ఫ్రైకి సరిపడా, **నెయ్యి** – 2 టేబుల్ స్పూన్లు

తయారి: ● ముందుగా సెనగపిండిని జల్లించాలి ● పెద్ద పాత్రలో సెనగ పిండి, నీళ్లు వేసి గరిటె జారుగా వచ్చేలా పిండి కలుపుకోవాలి ● అర టేబుల్ స్పూను నూనె జత చేసి మరోమారు కలిపి, మూత పెట్టి అరగంట సేపు పక్కన ఉంచాలి ● ఏలకుల పొడి, పచ్చ కర్పూరం, కుంకుమ పువ్వు లేదా పసుపు, పావు టీ స్పూను పంచదారలను కలిపి పొడి చేసి పక్కన ఉంచాలి ● బాణలిలో నూనె వేసి కాగాక... కలిపి ఉంచుకున్న సెనగపిండిని బూందీ చట్రంలో వేసి నూనెలోకి పడేలా నెమ్మదిగా దూయాలి. ఈ విధంగా మొత్తం బూందీ తయారుచేసుకోవాలి ● జీడిపప్పులు, కిస్‌మిస్‌లను కరిగిన నెయ్యిలో దోరగా వేయించి తీసేయాలి ● ఒక పాత్రలో నీళ్లు, పంచదార వేసి, స్టౌ మీద ఉంచి, సన్నటి సెగ మీద తీగ పాకం వచ్చేవరకు కలిపి దింపేయాలి ● జీడిపప్పు, కిస్‌మిస్, ఏలకుల పొడి మిశ్రమం, బూందీలను పాకంలో వేసి బాగా కలపాలి ● వేడిగా ఉండగానే బూందీ మిశ్రమం కొద్దికొద్దిగా చేతిలోకి తీసుకుంటూ లడ్డూలు తయారు చేయాలి ● గంట సేపటి తరవాత డబ్బాలో నిల్వ చేసుకోవాలి.



పాశుర ప్రభాతం



22వ పాశురం

అంగుణ్ మాఞల త్తరశర్, అభిమాన
బఙ్గమాయ్ వన్దు నిన్ పళ్ళిక్కట్టిల్ కీళే,
శంగు మిరుప్పార్ పోల్ వన్దు తలై ప్పెయ్‌దోమ్,
కింగిణి వాయ్‌చ్చెయ్‌ద తామరై ప్పూప్పోలే,
శెంగుణ్ శిఱిచ్చిఱిదేమ్మేల్ విళియావో,
తింగళు మాదిత్తియను మెళున్దాఱ్పోల్,
అంగు ణిఱణ్డుం కొండు ఎంగుళ్ మేల్ నోక్కుదియేల్,
ఎంగుళ్ మేల్ శాప మిళిన్దేలో రెమ్బావాయ్.

భావం: సుందరమైన, విశాలమైన భూభాగాన్ని అంతటిని పరిపాలించే మహారాజులు కూడా తమకంటె గొప్పవారు లేరు అనే అహంకారాన్ని వదిలి ఓ శ్రీ కృష్ణా! నీ సింహాసనం కిందకు గుంపులు గుంపులుగా వచ్చి చేరినట్లు, మేము కూడా మా అభిమానాన్ని వదిలి గుంపులు గుంపులుగా వచ్చి నిన్ను చేరినాము. సగం విచ్చుకొని, సగం విచ్చుకొనక నున్న, తామరపూవు వలెనున్న నీ ఎర్రటి కన్నులను మెలమెల్లగా వికసింపజేసి, మాపై ప్రసరింపజేయుము. ఆకాశమధ్యంలో సూర్యచంద్రులిద్దరూ ఒకేసారి ఉదయించునట్లు నీ సుందరమైన నేత్రాలను రెండింటిని మావైపు తిప్పి, నీ దయాదృష్టితో మమ్ములను చూడు. అప్పుడు మేము తప్పక అనుభవించాల్సిన కర్మ కూడా మమ్ములను వదిలిపోతుంది. అప్పుడు మేము ఆనందాన్ని పొందుతాము అంటూ గోపికలు శ్రీకృష్ణుని కోరుతున్నారు. ఈ పాశురంలో శ్రీ కృష్ణుని కటాక్షంవల్ల శాపంవంటి దుష్కృతం కూడా తొలగిపోతుంది అని చెప్పబడింది.

- ఎస్. శ్రీప్రియ

ముగ్గు-ముచ్చట



16 చుక్కలు
4 వరసలు
4 వచ్చేవరకు



వి. రామనాగ రత్నప్రభ
కైలాసపురం, వైజాగ్



21 చుక్కలు
1 వచ్చే వరకు
మధ్య చుక్క



బొడ్డు రుూన్సీ
చౌటుప్పల్, యాదాద్రి

ముగ్గులకు ఆహ్వానం

ముగ్గు-ముచ్చట, సాక్షి ఫ్యామిలీ, 6-3-249/1, సాక్షి టవర్స్, రోడ్ నెం.1, బంజారాహిల్స్, హైదరాబాద్-34. muggulu.sakshi@gmail.com

తుల
(సెప్టెంబర్ 23 - అక్టోబర్ 22)

LIBRA

మిత్రులూ బంధువులూ తల్లిదండ్రులూ కలిసి మొత్తానికి ఓ పనిని సాధించడంలో కృతకృత్యులు కాగలుగుతారు. మీరాశించినంత ఫలితం దానివల్ల ఉండకపోవచ్చునేమో గాని, ఫలితమంటూ ఉండి తీరుతుంది. 'మాట పట్టింపు మీకు మరీ ఎక్కువైన కారణంగా ఇంత శ్రమని పడవలసి వచ్చిందేమో' అనే దిశగా ఒక్కసారి ఆలోచించడమే కాకుండా, ఇలా ఈ శ్రమకీ మానసిక ఆందోళనకీ సిద్ధపడి ఉండని పక్షంలో సుఖంగా ఉండే వాడినా?/దానినా? అని ఓ క్షణం ఆలోచించుకుంటే మీకు అర్థమౌతుంది జీవితం విలువైన సమయాన్ని నష్టపరుచుకున్నదీ!

మీరిచ్చిన రుణం తిరిగివచ్చే అవకాశం తక్కువ. ఇంట్లో సోదర/సోదరిలకు శుభకార్యాలకై తగు ప్రయత్నాలు మీరు చేయవచ్చునేమో గాని, కుటుంబం గురించిన వ్యతిరేక ప్రచారం బాగా సాగిన కారణంగా మీలో నిజాయితీ/ ధర్మం ఉన్నా కూడా అంతగా వివాహాది శుభకార్యాలకి ముందుకొచ్చే పరిస్థితులు ఉండవు ప్రస్తుతానికి. అయినప్పటికీ మీ కుటుంబానికున్న గౌరవ ప్రతిష్ఠలేమాత్రమూ తీసివేయదగినవి కావు.

స్థాన చలనం చేసి ఉద్యోగమో వ్యాపారమో లేక ఓ సంస్థని ప్రారంభించాలనో ఆలోచిస్తారు. అయితే తగిన సమయాన్ని దానికి కేటాయించ(లే)ని కారణంగా ప్రారంభించిన ఉద్యోగ వ్యాపార వృత్తులు అంత ప్రోత్సాహకరంగానూ ఆదాయ మార్గాలుగానూ అనిపించవు. నమ్మకంగా మిమ్మల్ని ముగ్గులోకి దించి – నూనె పూసుకున్న దొంగలా – సరైన అదనులో జారిపోయే వ్యక్తులున్నారు. జాగ్రత్తగా ఉండండి.

సంతానానికి సంబంధించిన చదువుల్ని మీకున్న పనుల ఒత్తిడి కారణంగా పట్టించుకో(లే)క విసుగూ చిరాకూలతో ఉండే అవకాశముంది. బాల్యంలో ఉన్న పిల్లలకి మీ ప్రవర్తన మానసికంగా భయంతో జీవించేలా చేయవచ్చు. నియంత్రించుకోండి.

లౌకిక పరిష్కారం: పట్టుదల వల్ల ఎంత విలువైన జీవితాన్ని కోల్పోతున్నదీ గమనించుకోవాలి.

అలౌకిక పరిష్కారం: దుర్గాదేవి స్తోత్రాన్ని పఠిస్తూ ఉండడం మంచిది.

ధనుస్సు
(నవంబర్ 22 - డిసెంబర్ 21)

SAGITTARIUS

మీరు ఏ ఉద్యోగంలో చేరినా వ్యాపారంలో ఉన్నా ఏ వృత్తిని చేపట్టినా మీదైన ఓ శైలిలో మీ పైఅధికారులనీ ప్రభుత్వాధికారులనీ కింది సిబ్బందినీ మీకు సహకరించేలాను, అనుకున్న పనిని సకాలంలో నాణ్యమైన తీరులో పూర్తి అయ్యేలానూ చేసుకోగలుగుతారు. ఇందరి సహకారం కారణంగా బహుమతిని సంపాదించుకోగలుగుతారు తక్కువ కాలంలోనే. అయితే ఈ ఉద్యోగ వృత్తి వ్యాపార శైలితో కుటుంబం మాత్రం ఇబ్బందిపడుతూ ఉంటుంది. భార్య/భర్త మధ్య సమన్వయం అంతంత మాత్రంగా ఉండడానిక్కారణం – మీరేపనినైనా చక్కగా చేయగలనని మీకున్న అహంకారమే. ఇల్లు వేరు వృత్తి వ్యాపార ఉద్యోగాలు వేరనే ఆలోచనని దృఢంగా కలిగేవరకూ మీ జీవిత స్థితిలో మార్పుండదు.

మీ నైపుణ్యం కారణంగా గౌరవం ఎక్కువౌతూ, శత్రువులు దూరమౌతుంటే కూడా మీలో స్వాభిమానం, మాట పడ(లే)ని తనం, ఏ మాటని మంచి ఉద్దేశ్యంతో అన్నా 'దెప్పుతున్నారేమోననే దిశగా ఆలోచించడం' వంటివి పెరుగుతాయి. భోగభాగ్యాలూ సిరిసంపదలూ అత్తామామల తల్లిదండ్రుల అండదండలూ అందిద్దామని అందరూ అనుకున్నా, 'అధికార ప్రదర్శన ధోరణి' మీ నుండి తొందరగా తొలగదు. ఆలోచించుకోవాలి. వధూవరుల మధ్య తెర తీసేస్తే తప్ప పరస్పరం దర్శించుకో వీలు కాదు.

మీ ఆలోచనలని కుటుంబ సభ్యులతో పంచుకోవడం వల్ల, మీరు పదిమంది మధ్య ఏ అరమరికలూ లేకుండా సంచరించడం వల్ల, చుట్టాలు ముఖ్యంగా అత్తామామలొచ్చిన రోజున కూడా ఉద్యోగం వ్యాపారమంటూ వెళ్లకుండా వారితో గడపడం వల్ల మీకు మనఃశ్శాంతీ అండదండలూ మరింతగా పెరుగుతాయి.

సంప్రదాయం, సంస్కృతి పెద్దల యెడ గౌరవమనేవి ఒకప్పుడున్నా ఈ అధికారం, అహంకారం కారణంగా అవి అప్పుడప్పుడు గుర్తుకొస్తుంటాయి మీకు. ఈ ధోరణిని మార్చుకోండి. ఇల్లూ వీధీ ఒకటి కాదు. అయినవాళ్లు పరాయివాళ్ల కంటె ఎంత ఎక్కువో తెలిసేలా ప్రవర్తించుకోవద్దు. పరిస్థితిని తెచ్చుకోవద్దు.

లౌకిక పరిష్కారం: అహంకారం, అధికార దర్పం ఏకాంతంగా ఉండాలనుకోవడం వద్దే వద్దు.

అలౌకిక పరిష్కారం: సరైన ఆలోచన కలగడం కోసం ఆదిత్య హృదయ స్తోత్రాన్ని పఠిస్తూ ఉండాలి.

కుంభం
(జనవరి 20 - ఫిబ్రవరి 18)

AQUARIUS

కుటుంబమంతటికీ అదృష్టకాలం. దీర్ఘకాలంగా పడి ఉన్న సమస్యలకి పరిష్కారపు దిశగా ప్రణాళిక వేసుకుంటే ఫలించే కాలం ఇది. ముఖ్యంగా మీరు స్వయంగా పర్యవేక్షించుకోవడానికి సమయమో ధనమో వ్యక్తి సహాయమో తక్కువ అయితే, వెంటనే అవన్నీ సమకూరే సమయం కాబట్టి ప్రయత్నించండి చాలు – శుభావహంగా పనులు నెరవేరుతాయి.

పిత్రార్జితమైన ధనమో ఆస్తో మీరెవరూ వాటాని అడుగకుండానే వచ్చే అవకాశముంది. గంభీరంగా ఉండండి తప్ప అనవసరమైన పేచీలకి దిగకండి. ఎక్కువ తక్కువలు కాకుండా చూస్తుంది మీకు అనుకూలమైన కాలం. 'కాలం కలిసిరావడ'మంటే మరేదో కాదు – మనకి అన్యాయం జరగబోతుంటే భగవంతుడే నివారించి న్యాయాన్ని చేసి చూపడమే.

ఇంత సులభంగా జరుగుతున్న సమయంలో విదేశీ అవకాశం వస్తే వెళ్లడం ఎంతవరకు సమంజస?మనే విషయాన్ని కుటుంబ సభ్యులంతా కలిసి ఆలోచించుకోవడం మంచిది. విదేశాలకంటూ వెళితే మీ వ్యవహార శైలీ ప్రతిభా కారణంగా మరో కొంతకాలం అక్కడే ఉండిపోవాల్సిన పరిస్థితి రావచ్చుననే విషయాన్ని కూడా బుద్ధిలో ఉంచుకుని ప్రయాణాన్ని గురించిన నిర్ణయాన్ని తీసుకోవాలి.

రాజకీయ/ వినోద రంగాల నుండి ఆహ్వానం లభించవచ్చు. ఎప్పుడో ఒకసారి తళుక్కుమని మెరిసేందుకై ఇంతటి చక్కని జీవితాన్నీ కుటుంబ సభ్యుల్నీ పక్కకి పెట్టి మీ ఒక్కరికీ కీర్తి ప్రతిష్ఠలు కలగడానికి అటు వైపు వెళ్లాలా? అనేది ఆలోచించుకోండి. ఇదే తీరుగా మీకు అపరిచితమైన రంగం నుండి ఆహ్వానం – ఓ పెద్ద అధికారి పదవికి – లభించవచ్చు. ఇప్పుడు ఓనమాలు దిద్దుకోవడం మొదలెడితే – అనే దృష్టితో దృష్టిని సారించండి! ఏది ఏమైనా మీకు విజయం మాత్రం ధర్మమార్గంలో ప్రయాణించినప్పుడే అని గుర్తుంచుకోండి. న్యాయం ధర్మమనేవి నిదానంగా ప్రయాణించే తాబేలుతో సమానంగా ఉంటాయి. అన్యాయ ధర్మాలనేవి వేగంగా ఆకాశంలో దూసుకుపోయే గుడ్డి గద్ద లాంటివిట. తస్మాత్ జాగ్రత్త!

లౌకిక పరిష్కారం: అత్యాశకిపోయి అధర్మ మార్గానికి వెళ్లకండి. అసత్యమాడకండి.

అలౌకిక పరిష్కారం: నవగ్రహ ప్రదక్షిణలని వారంలో మూడు రోజులైనా చేస్తూ ఉండండి.

వృశ్చికం
(అక్టోబర్ 23 - నవంబర్ 21)

SCORPIO

మాట కఠినం మనసు మెత్తన అయిన మీరు ఎదుటివారిని ఏవిధంగానూ తక్కువగా అంచనా వేయవద్దు. పైగా మీ శత్రువులనీ, ముఖ్యంగా మిమ్మల్ని న్యాయస్థానానికి గాని, పదిమందిలోకి గాని పిలిపించిన ప్రతిపక్షుల పట్ల ఏ మాత్రమూ తక్కువ అంచనాలు వేయడం గాని, కనికరం చూపడం గాని ప్రస్తుతానికి వద్దు. వీపు వెనుక కత్తిని దాచుకుని స్నేహపూర్వకంగా కౌగిలింప వస్తున్నట్లుగానే భావించండి.

అన్నీ తెలిసి ఏమీ తెలియనివారిలా వచ్చి మిమ్మల్ని సలహాలు సూచనలు అడుగుతున్నట్లుగా అమాయకంగా నడిచే వ్యక్తులు గడ్డితో పైభాగాన్ని కప్పిన నూతులవంటివారు. గుర్తించి జాగ్రత్తపడండి. మీలో అభిప్రాయాన్ని తెలుసుకోవడానికొచ్చిన బహిరంగంగా తిరిగే గూఢచారులుగా గుర్తించండి.

భయపడద్దు. భయపడాల్సిన అవసరాలున్నాయని సూచించడం/ హెచ్చరించడం దీని లక్ష్యం కాదు. మీలో ఉన్న సాహసాన్నీ – ధైర్యాన్నీ – నమ్మకుండా ఉండేలా ప్రవర్తించవలసిన అగత్యాన్నీ గుర్తుచేసే రాత మాత్రమే ఇది. కొద్దిగా జాగ్రత్త పాటించవలసిన కాలం సుమా! అని చెప్పడం దీని భావం. విజయం మీదే అయినా యుద్ధం లేకుండా కీర్తి పతాకాన్ని ఎగురవేయబోతున్నా యుద్ధం అన్నాక కత్తిని పట్టుకోవాలి గదా! దాన్ని వివరించే ప్రయత్నమే ఇది! మీ అదృష్టమెంతటిదంటే ఓ పక్క శని భయపెట్టిస్తున్నా ఆదాయానికి ఏమాత్రమూ లోటు రాదు. ఆస్తిపాస్తుల కొనుగోళ్లకి ఏ భయమూ అడ్డురాదు. ఎందరు విఘ్నాలపాలు చేయాలని ఎంతగా ప్రయత్నించినా ఏ అభ్యంతరమూ మిమ్మల్ని ఆప(లే)దు. ఎన్ని చాడీలు చెప్పినా మీ పై అధికారి మీ మాటకే విలువనిస్తూ మిమ్మల్ని ప్రశంసిస్తూ – మీ శత్రువులు మీ గురించి తనకి ఏం చెప్పారో – వాటినన్నింటినీ మీకే చెప్తాడు. నష్టమేముంది? దూసుకెళ్లండి ధర్మబద్ధంగా మాత్రమే.

లౌకిక పరిష్కారం: భయం వద్దు. శత్రువు తలొగ్గినా నమ్మద్దు. మిత్రుడు సూచననిచ్చినా ఆలోచించి పాటించండి.

అలౌకిక పరిష్కారం: మన్యుసూక్తంతో హోమాన్ని నెలకోమారు చేయించుకోవాలి. శని జపం కూడా.

మకరం
(డిసెంబర్ 22 - జనవరి 19)

CAPRICORN

జీవితం కోసం ఏదో ఒక పనిని చేపట్టాక కొంత ముందు వెనుకలు ఇష్టానిష్టాలు మిత్ర శత్రువులూ... ఇవి తప్పవు. అయినా మీ పని గంటల ప్రారంభం నుండి పని గంటల ముగింపు వరకూ ఒళ్లొంచి పనిచేయండి. భార్య/ భర్త సంతానం కోసం చేస్తున్న పని తప్ప, ఆ సంస్థని ఉద్ధరించేందు కోసం చేస్తున్న ఉచిత కార్యక్రమం కాదు మీది. కాబట్టి సకాలంలో వెళ్లడం, కోపాన్ని అదుపు చేసుకుని అదనంగా మరో గంట చేయాల్సి వస్తే చేయటం, మీ అసమ్మతిని ఎవరి దగ్గరా బయటపడకుండా ఉండేలా ప్రవర్తించడమనేవి ఈవారం తప్పనిసరి.

ఎవరో చేసిన పొరపాటు మీ వల్లే జరిగి ఉంటుందన్న తీరులో పరిస్థితి మొత్తమంతా సిద్ధం అవుతుంది. ఏమాత్రమూ భయపడకుండా నిజాన్ని నిర్భయంగా కుండ పగలగొట్టిన చందంగా నలుగురి సమక్షంలోనూ చెప్పండి. అర్థమయ్యేలానూ నిదానంగానూ అవగాహనతోనూ అందరి సమక్షంలోనే చెప్పండి విషయాన్ని. దాంతో నలుగురికీ – మీరు చాటున ఎవరి గురించి ఏమేం చెప్పేశారో – అనే భయం తొలగిపోతుంది. గందరగోళంగా ఉన్న కార్యాలయమంతా ఒకే తాటిపై నడిచే అవకాశముంటుంది.

మీ పుట్టింటినో లేదా జన్మస్థలాన్నో ఓసారి చూసి రావాలనే ఆలోచన కలిగితే, ఒకసారి చూపించండి. మనశ్శాంతి లభిస్తుంది. జీవితంలో ఏదీ సాధించలేకపోయాననే ఏదో తెలియని ఆలోచన ఆగిపోతుంది.

నిరుత్సాహానికి గురికాకుండా, గురి కానీయకుండ – ఆమెని/ ఆయనని కొద్దిగా ప్రశంసిస్తూ ఉండటం మంచిది. దాన ధర్మాలకీ తీర్థయాత్రలకీ ఇది సమయం కాదు కాబట్టి, మీ సంస్థలో పరిస్థితులన్నీ చక్కబడ్డాక తీర్థానికో క్షేత్రానికో వెళ్లడం మంచిది.

లౌకిక పరిష్కారం: సమస్యని పరిష్కరించుకోగల శక్తి ఉండీ, మౌనంగా ఉండడమంటే, గొడుగు చేతిలో ఉండి కూడా తడిసిపోవడం లాంటిది.

అలౌకిక పరిష్కారం: ఏదైనా సరే ఆంజనేయుని స్తోత్రాన్ని తీసుకుని, రోజుకి ముమ్మారైనా చదువుతూ ఉండండి.

మీనం
(ఫిబ్రవరి 19 - మార్చి 20)

PISCES

మీరు చేసుకుంటున్న వ్యాపారమేదో దాన్ని మీరు మాత్రమే చేసుకుంటూ ఉండండి తప్ప, మీ అభివృద్ధిని గమనించిన మిత్ర బంధు ఆప్త జనులెవ్వరో వచ్చి కొంత పెట్టుబడి పెడతామన్నా అంగీకరించవద్దు. వ్యాపారంలో మీ పెట్టుబడి మీద మీకు చక్కని లాభం వస్తుంది. ఒకవేళ లాభంలో కొంత తగ్గినా మీకు అసంతృప్తి ఉండదు. అదే మరొకరి సొమ్మైనప్పుడు ఎదుటివారికి లాభంలో కొంత తక్కువదనం రాగానే మీ మీద మరో తీరు ఆలోచన కలిగి బాంధవ్యం మైత్రీ దెబ్బతినవచ్చు.

ధాన్యం లేదా ముడివస్తువులు మీరు పంపగానే ఆశించిన ధనం శీఘ్రంగా చేతికొస్తుంది. అత్యాశకి పోయి నిలువచేసుకోవడం కంటే ఈ వస్తువుని పంపి ధనాన్ని చేతికి తెచ్చుకుని ముఖ్యమైన స్థిరమైన ఆస్తిపై నిలువ చేసుకోవడం మంచిది. ప్రతికూల పరిస్థితులేమీ లేని కారణంగా ముందుకి సాగిపోండి. ఉద్యోగస్థులైతే అధర్మార్జనని పొరపాటున కూడా ఆశించకండి! మీ అభివృద్ధిని గమనించి ఎవరో శత్రువులు అనవసర విషయాన్ని ఎత్తుకుని వాగ్వివాదానికీ లేదా మనసు నొప్పించే మాటలకీ పాల్పడుతారు. మీ విలువైన సమయాన్ని ఆ మాటలకి తిరుగు సమాధానం చెప్పేందుకూ, దాని గురించి ఆలోచించేందుకూ వ్యర్థం చేసుకోకండి. సమయమనేది ధనం కంటే గొప్పది.

మీ రంగంలో మీరు అత్యంత ప్రతిభావంతులయినప్పటికీ, మీ కంటే తక్కువవారికి పురస్కారాలు లభిస్తే అసూయ పడకండి – మానసికంగా కుంగిపోకండి. బహుమతులు కాదు జీవితానికీ జీవిత గమనంలో గొప్పదనానికీ గుర్తులూ – సూచికలూ. కుటుంబ సభ్యుల ఐకమత్యం ఆనందం ఎంతవరకూ ఉందనేది మాత్రమే జీవిత గమన పరీక్షలో ముఖ్యం.

బంధు మిత్రుల ప్రోత్సాహం మీద అనవసర వస్తువుల్ని కొంటారు – అదనపు వ్యయాన్ని చేయవలసి వస్తారు. జాగ్రత్త!

లౌకిక పరిష్కారం: వాగ్వివాదాలు వద్దు. ముఖ్యమైన – అనుకూల కాలంలో పనులకి ప్రాధాన్యమివ్వండి.

అలౌకిక పరిష్కారం: మీ ఇష్ట దైవానికి చేస్తున్న నిత్యపూజని మానకుండా చేస్తూ ఉండండి.

వైఎస్ఆర్ జిల్లా
శనివారం
6-1-2018

అఖిల్.. రానా.. ప్రభాస్... ఓ సినిమా!

ఇంకా ఫోర్ డేస్ టైమ్ ఉంది. ఎందుకు? అంటే... హీరో అఖిల్ కొత్త సినిమా ఎనౌన్స్‌మెంట్‌కి. రీసెంట్‌గా జరిగిన ప్రెస్‌మీట్‌లో నెక్స్ట్ సినిమాను జనవరి 10లోపు ఎనౌన్స్ చేస్తానని అఖిల్ చెప్పారు. కానీ అఖిల్ కంటే ముందే ఫిల్మ్‌నగర్‌లో ఓ ఎనౌన్స్‌మెంట్ స్ట్రాంగ్‌గా వినిపిస్తోంది. అదేంటంటే.. దర్శకుడు రవిరాజా పినిశెట్టి పెద్ద కుమారుడు సత్యప్రభాస్ పినిశెట్టి దర్శకత్వంలో అఖిల్ తన నెక్స్ట్ సినిమా చేయబోతున్నారట. అంతేకాదు హీరో రానా ఈ సినిమాకు నిర్మాతగా వ్యవహరిస్తారట. తమిళంలో 'యాగవరాయినుమ్ నా కాక్క' సినిమాను డైరెక్ట్ చేశారు సత్యప్రభాస్. తెలుగులో 'మలుపు' టైటిల్‌తో ఈ సినిమా రిలీజైంది. ఇందులో సత్య ప్రభాస్ తమ్ముడు అదేనండి.. రవిరాజా పినిశెట్టి చిన్న కుమారుడు ఆది పినిశెట్టి హీరోగా నటించారు. 'మలుపు' తర్వాత సత్యప్రభాస్ స్క్రిప్ట్ రెడీ చేసే పనిలో బిజీ అయ్యారట. ఆ కథతోనే అక్కినేని కాంపౌండ్‌ని అప్రోచ్ అయ్యారని సమాచారం. మరి.. అఖిల్ హీరోగా ప్రభాస్ దర్శకత్వంలో రానా నిర్మాతగా సినిమా ఉంటుందా? వెయిట్ అండ్ సీ.


అఖిల్


రానా


నాని

చిత్రలహరి... ఇది టీవీ ప్రోగ్రామ్ కాదు

'చిత్రలహరి'... కేబుల్ టీవీ రాకముందు దూరదర్శన్ ప్రేక్షకులకు పరిచయం అవసరం లేని ప్రోగ్రామ్. ప్రతి శుక్రవారం పసందైన పాటలతో టీవీలకు కళ్లప్పగించేలా చేసిన ఈ ప్రోగ్రామ్ పేరు మళ్లీ సీన్లోకొచ్చింది. అయితే చిన్నితెరపై కాదు.. ఈసారి పెద్ద తెరకొచ్చింది. 'నేను శైలజ', 'ఉన్నది ఒక్కటే జిందగీ' వంటి హార్ట్ టచింగ్ మూవీస్ తెరకెక్కించిన కిశోర్ తిరుమల దర్శకత్వంలో నాని హీరోగా ఓ సినిమా రూపొందనున్న విషయం తెలిసిందే. ఆ సినిమాకు 'చిత్రలహరి' అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నట్టు ఫిల్మ్‌నగర్ సమాచారం. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ ఎర్నేని, మోహన్ చెరుకూరి, రవిశంకర్ ఈ సినిమాను నిర్మించనున్నారు. ఫిబ్రవరి చివరి వారంలో ఈ సినిమా సెట్స్‌కు వెళ్లనుందట. ప్రస్తుతం నాని 'కృష్ణార్జున యుద్ధం' సినిమా షూటింగ్‌లో పాల్గొంటున్నారు. ఈ సినిమా ఏప్రిల్‌లో విడుదల కానుంది. అలాగే శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వంలో నాగార్జునతో చేయనున్న మల్టీస్టారర్ సినిమా షూటింగ్‌ను ఫిబ్రవరి మొదటి వారంలో మొదలు పెట్టనున్నారు నాని. ఇలా సినిమా తర్వాత సినిమాలు ఒప్పేసుకుంటూ మోస్ట్ బిజీగా ఉన్నారీ సక్సెస్‌ఫుల్ హీరో.


ఫస్ట్ డే షూటింగ్ స్పాట్‌లో...

సెల్ఫీతో సందడి

ఫ్రమ్ ఏ టూ సి... ఏ సెంటరైనా రవితేజకు ఫ్యాన్స్ ఉన్నారు. జస్ట్ రెండే సినిమాల (సోగ్గాడే చిన్నినాయనా, రారండోయ్ వేడుక చూద్దాం)తో యూత్, ఫ్యామిలీస్‌కి దగ్గరయ్యారు దర్శకుడు కల్యాణ్ కృష్ణ. మాస్ హీరో రవితేజతో ఈ యంగ్ డైరెక్టర్ చేస్తోన్న సినిమా శుక్రవారం ప్రారంభమైంది. ఎస్ఆర్‌టీ ఎంటర్‌టైన్మెంట్స్ పతాకంపై రామ్ తాళ్లూరి నిర్మిస్తున్న ఈ సినిమాలో మాళవికా శర్మ కథానాయిక. "రెగ్యులర్ షూట్‌ను స్టార్ట్ చేశాం. సక్సెస్‌లో ఉన్న రవితేజ, కల్యాణ్ కృష్ణ కాంబినేషన్‌లో మా బ్యానర్‌పై సినిమా నిర్మిస్తున్నందుకు ఆనందంగా ఉంది. ఈ సినిమా గురించి ఆల్రెడీ ఇండస్ట్రీలో బజ్ స్టార్ట్ అయ్యింది. ముకేశ్ కెమెరామెన్‌గా వర్క్ చేస్తున్నారు" అన్నారు రామ్ తాళ్లూరి. ఫస్ట్ డే షూటింగ్ స్పాట్‌లో యూనిట్ మెంబర్స్‌తో రవితేజ సరదాగా సెల్ఫీ దిగి, సందడి చేశారు.

సూర్యతో జోడీ కుదిరింది

ప్రస్తుతం ముంబైలో బిజీగా ఉన్నారు రకుల్ ప్రీత్‌సింగ్. ఏం చేస్తున్నారంటే ఈ నెల 26న రిలీజ్ కానున్న హిందీ సినిమా 'అయ్యారీ'ని ప్రమోట్ చేస్తున్నారామె. సిద్ధార్థ్ మల్హోత్రా, మనోజ్ బాజ్‌పేయి, రకుల్ ప్రీత్‌సింగ్ లీడ్ రోల్స్ చేసిన ఈ సినిమాకు నీరజ్ పాండే దర్శకుడు. 'అయ్యారీ' రిలీజ్ తర్వాత.. రకుల్ నెక్స్ట్ ఏంటీ? అంటే.. ఆ విషయం గురించే ఇప్పుడు చెన్నై కోడంబాక్కమ్ వర్గాల్లో ఓ హాట్ న్యూస్ చక్కర్లు కొడుతోంది. సింగమ్.. అదేనండీ సూర్య సరసన రకుల్ చాన్స్ కొట్టేశారట. సూర్య హీరోగా సెల్వరాఘవన్ దర్శకత్వంలో రూపొందనున్న ఈ సినిమాలో ముందు సాయి పల్లవిని హీరోయిన్‌గా తీసుకున్న సంగతి తెలిసిందే. అయితే స్క్రిప్ట్ పరంగా మరో హీరోయిన్‌కు చాన్స్ ఉండటంతో రకుల్‌ను కన్ఫార్మ్ చేశారట. ఈ సంగతి ఇలా ఉంచితే. సూర్య తమ్ముడు కార్తీ సరసన ఆల్రెడీ 'ఖాకీ'లో నటించిన రకుల్ నెక్స్ట్ మరో మూవీలో కూడా చేయనున్నారు. సో.. అన్నదమ్ముల సినిమాలతో ఈ బ్యూటీ బిజీగా ఉండబోతున్నారు.


రకుల్


కీర్తీ సురేష్

ఎ టు ఎ

అమీర్‌పేట నుంచి ఎన్నో ఆశలతో అమెరికాలో అడుగుపెట్టాలనుకునే యువత ఆశయాలు ఏంటి? అమెరికా వెళ్లడానికి ఎలాంటి తిప్పలు పడ్డారు? అనే కథాంశంతో తెరకెక్కిన చిత్రం 'ఎ టు ఎ'(అమీర్‌పేట టు అమెరికా). బ్రహ్మానందం, తనికెళ్ల, వేణు మాధవ్, వైవా హర్ష తదితరులు నటించారు. భానుకిరణ్ చల్లా దర్శకత్వంలో మదన్ కొమండూరి, పద్మజ కొమండూరి నిర్మించిన ఈ సినిమా త్వరలో విడుదల కానుంది. ఈ చిత్రానికి కర్త, కర్మ, క్రియ అయిన రామ్మోహన్ కొమండూరి మాట్లాడుతూ– "యూత్‌ఫుల్ లవ్ అండ్ కామెడీ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన చిత్రమిది. ప్రీ ప్రొడక్షన్ నుంచి పోస్ట్ ప్రొడక్షన్ వరకూ నేను సహకారం అందించడంవల్ల కర్త, కర్మ, క్రియ అన్నాం. 80 శాతం చిత్రీకరణ అమెరికాలో జరిపాం. తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా ఈ చిత్రంలో బోనాల పాట తీశాం. త్వరలో ప్రీ-రిలీజ్ ఫంక్షన్ నిర్వహిస్తాం" అన్నారు. ఈ చిత్రానికి సమర్పణ: స్వప్న కొమండూరి, కెమెరా: అరుణ్, జి.ఎల్.బాబు, సంగీతం: కార్తీక్ కొడగండ్ల.



చాలెంజ్ గెలిచా

"చిన్నప్పుడు మా అమ్మతో ఓ చాలెంజ్ చేశాను. అది ఇప్పటికి గెలిచాను" అంటున్నారు కీర్తీ సురేష్. నటి మేనక కుమార్తె కీర్తీ సురేష్ అని తెలిసిన విషయమే. ఇంతకీ చిన్నప్పుడు వాళ్ల అమ్మతో కీర్తి ఏమని చాలెంజ్ చేసి ఉంటారు? అంటే.. "నేను చిన్నప్పుడు సూర్యగారికి పెద్ద అభిమానిని. మా అమ్మగారు అప్పటికే సూర్య వాళ్ల నాన్న శివకుమార్‌తో మూడు చిత్రాల్లో కలిసి నటించారు. ఏదో ఒక రోజు వాళ్ల అబ్బాయి సూర్యతో కలిసి నటిస్తాను అని మా అమ్మగారితో చాలెంజ్ చేశాను. అన్నట్టుగానే ఇప్పుడు చాలెంజ్ గెలిచాను. విఘ్నేష్ శివన్ దర్శకత్వంలో వస్తున్న 'తానా సేంద కూట్టమ్' (తెలుగులో 'గ్యాంగ్') చిత్రంలో సూర్య సరసన తొలిసారి యాక్ట్ చేశాను. ఈ సినిమాలో సంప్రదాయమైన బ్రాహ్మణ అమ్మాయి పాత్రలో కనిపిస్తాను" అని పేర్కొన్నారు కీర్తీ సురేష్. తమిళంలో స్టార్ హీరోల సరసన నటిస్తోన్న కీర్తి విజయ్‌తో 'భైరవ' సినిమా చేసిన విషయం తెలిసిందే. తాజాగా మురుగదాస్ దర్శకత్వంలో విజయ్ హీరోగా రూపొందనున్న చిత్రంలో హీరోయిన్‌గా నటించనున్నారామె.


'మదారి'లో ఓ దృశ్యం

మల్టీప్లెక్స్ మూవీ

ఆడించినవాళ్లను ఆడించినవాడు

మదారి

ప్రజల సంగతి చూడటం ప్రభుత్వాల పని.

కాని– ప్రజల పని పట్టడమే ప్రభుత్వాల పని అయినప్పుడు ఏం చేయాలి?

దేశంలో జరిగిన పెద్ద ఘటనల లిస్ట్ తీస్తే నెల రోజుల క్రితం ముంబైలో ఒక వంతెన కూలిన ఘటన బయటకొస్తుంది. ఆ ఘటనలో కిడ్నాపర్ కొడుక్కి ఏమైంది?

● ❖ ●

ప్రజలు సుఖంగా ఉన్నారనుకున్నప్పుడు సుంకం పెంచుతారు. ప్రజలు సౌకర్యంగా ప్రయాణాలు చేస్తున్నారనుకున్నప్పుడు పెట్రోలు ధర పెంచుతారు. రైతు నాలుగు డబ్బులు చూస్తాడనుకున్నప్పుడు గిట్టుబాటు ధర తగ్గిస్తారు. స్త్రీలు దాచుకున్న డబ్బుతో చీర కొనుక్కుంటారని అనుమానం వస్తే గ్యాస్ పెంచుతారు. ఇల్లు కట్టుకుందామంటే సిమెంటు పిరిం. హాస్పిటల్‌కు వెళ్దామంటే మందులు పిరిం. చదువుకు పంపుదామంటే సీటు పిరిం.

కామన్‌మేన్‌కు నోరు లేదని ప్రభుత్వాలకు ధైర్యం.

కామన్‌మేన్ జూలు విదిల్చితే ఈ ప్రభుత్వాలే మళ్లీ గడగడ వణుకుతాయి.

● ❖ ●

గతంలో ప్రభుత్వంలో ఉన్న అవినీతి మీద శంకర్ 'భారతీయుడు' తీశాడు. అందులో ఒక కామన్‌మేనే వ్యవస్థ మీద తిరగబడతాడు. ఆ తర్వాత నసీరుద్దీన్ షా 'వెడ్‌నెస్ డే' వచ్చింది. అందులో కూడా ఒక కామన్‌మేనే టెర్రరిజమ్ మీద తిరగబడతాడు. 'మదారి' కూడా అలా తిరగబడిన సినిమానే. ప్రభుత్వాలు అవినీతిని ఎలా వ్యవస్థాగతం చేశాయో ఈ సినిమా చూపిస్తుంది.

● ❖ ●

ఈ సినిమాలో హోమ్ మినిస్టర్ కుమారుడు కిడ్నాప్ అవుతాడు. పదేళ్ల పిల్లవాడు స్కూల్ హాస్టల్ నుంచి కిడ్నాప్ అవడం ఇతరుల విషయంలో ఓకేగానీ ఆ పిల్లవాడు సాక్షాత్తూ హోమ్ మినిస్టర్ ఒక్కగానొక్క కొడుకు కావడంతో విచారణ సంస్థల గొంతు మీదకు వస్తుంది. ఫస్ట్ పాయింట్ హోమ్ మినిస్టర్ కొడుక్కే గ్యారంటీ లేనప్పుడు సామాన్య ప్రజలకు ఏం గ్యారంటీ అనే ప్రశ్న వస్తుందని ఈ విషయాన్ని బహిర్గతం చేయకుండా దాచిపెట్టాల్సి వస్తుంది. రెండో పాయింట్ ఈ విషయం గురించి ఏ మాత్రం హడావిడి చేసినా కిడ్నాప్ చేసినవాళ్లు పిల్లవాడి ప్రాణాలకు హాని తలపెట్టవచ్చు. ఈ రెండు షరతుల మధ్య విచారణ అధికారి రంగంలో దిగి కిడ్నాపర్ హంట్ మొదలుపెడతాడు.

కాని ఏ క్లూ కూడా దొరకదు.

ఇంతకీ పిల్లవాణ్ణి ఎవరు కిడ్నాప్ చేసినట్టు?

● ❖ ●

ఒక మనిషి ఒక పదేళ్ల పిల్లవాణ్ణి పట్టుకొని రాజస్థాన్ ప్రాంతంలో రైళ్లలో తిరుగుతుంటాడు. ఎక్కడా ఆగడు. తిరగడమే పని. ఈ రైలెక్కి ఆ రైలు దిగడం ఆ రైలెక్కి ఈ రైలు దిగడం. అతడి దగ్గర ఒక ట్యాబ్ ఉంటుంది. బోలెడన్ని సిమ్‌కార్డులుంటాయి. వృత్తిరీత్యా ఇంటర్నెట్ టెక్నాలజీ తెలిసినవాడు కాబట్టి అతడు చేసిన ఫోన్ ఎక్కడ నుంచి వస్తున్నది అనేది కనిపెట్టడం కష్టం. ఆ పిల్లవాడికి తాను కిడ్నాప్ అయిన విషయం తెలుసు. తనను కిడ్నాప్ చేసింది మరీ ప్రమాదకరమైన అంకుల్ కాదని కూడా తెలుస్తుంది. ఆ పిల్లవాడు అంకుల్‌తో కొద్దో గొప్పో మాటలు కలుపుతుంటాడు. కిడ్నాప్ ఎందుకు చేశాడో తెలుసుకునే ప్రయత్నం చేస్తుంటాడు. కిడ్నాపర్ ఒక రోజు ఢిల్లీకి మెసేజ్ పంపుతాడు. నేను కిడ్నాప్ చేసింది డబ్బు కోసం కాదు, మరో కారణం కోసం కాదు, నా కొడుకు మిస్సయ్యాడు... వాణ్ణి వెతికి పెట్టండి... మీ అబ్బాయిని వదిలేస్తాను అంటాడు. కిడ్నాపర్ ఎవడు... అతడి కొడుక్కు ఏమైంది అనేది ఇప్పుడు విచారణ అధికారుల సమస్య అవుతుంది. కొన్నిరోజులకు మళ్లీ హింట్ ఇస్తాడు. ఇటీవల జరిగిన ఒక దుర్మార్గంలో నా కొడుకు తప్పిపోయాడు... వాణ్ణి వెతకండి అంటాడు. విచారణ అధికారి చాలా సిన్సియర్. ఏదో ప్రభుత్వ ఘటనలో కిడ్నాపర్ కొడుక్కి ప్రమాదం సంభవించింది అని గ్రహిస్తాడు. దేశంలో జరిగిన పెద్ద ఘటనల లిస్ట్ తీస్తే నెల రోజుల క్రితం ముంబైలో ఒక వంతెన కూలిన ఘటన బయటకొస్తుంది. ఆ ఘటనలో కిడ్నాపర్ కొడుక్కి ఏమైంది?

● ❖ ●

రోజులు గడుస్తుంటాయి. కిడ్నాపర్ మంత్రి కొడుకుతో దేశమంతా తిరుగుతూనే ఉంటాడు. తట్టుకోలేకపోయిన మంత్రి భార్య యూ ట్యూబ్‌లో తన కొడుకును విడిచిపెట్టమని వీడియో పోస్ట్ చేస్తుంది. ఆ వీడియోలో పిల్లవాడి ఫోటో బయటపడే సరికి కిడ్నాపర్‌కు బయట తిరగడం కష్టమవుతుంది. ఇక అతడు ముంబైలోని తన ఇంటికే హోమ్ మంత్రిని రమ్మంటాడు. అలాగే ప్రభుత్వ దళారీని రమ్మంటాడు. ఆ తర్వాత బ్రిడ్జి కట్టిన ఇంజనీర్‌నీ, కాంట్రాక్టర్‌నీ రమ్మంటాడు. ఒక చానెల్ వాళ్లకు ఫోన్ చేసి లైవ్ షో చేయమంటాడు. పిల్లవాడి ప్రాణాల కోసం అందరూ వస్తారు. అందరికీ కిడ్నాపర్ వేసేది ఒకే ప్రశ్న– వంతెన ఎందుకు కూలిపోయింది అని? అందరూ అవినీతిలో తమకు ఎంత షేర్ దక్కిందో చెప్తారు. వాళ్ల షేర్ వాళ్లు చూసుకున్నారుగానీ నాసిరకం వంతెన వల్ల పదేళ్ల తన కుమారుడు చనిపోయినదానికి ఎవరు బదులు చెల్లిస్తారు అని కిడ్నాపర్ అడుగుతాడు. దానికి సమాధానం ఉండదు. కాని మంత్రి ఒక మాట అంటాడు– నువ్వు ఇంత చేసినా మమ్మల్ని ఇంత ఎక్స్‌పోజ్ చేసినా ఏమీ మారదు. మీరంతా కులాలు, మతాలు, ప్రాంతాలు అంటూ విభజించబడి ఉన్నారు. మీరు ఐక్యం అయ్యే సమస్యే లేదు. మాకు ప్రమాదం వచ్చే అవకాశం లేదు అంటాడు. దానికి కిడ్నాపర్– ఏమో... ఇప్పుడే చైతన్యం మొదలైంది కదా ఒక పదీ పదిహేనేళ్లకైనా అంతా మారుతుందేమో అంటాడు. కాని కిడ్నాప్ అయిన పిల్లవాడు ఇదంతా విని, చివర్లో కిడ్నాపర్‌ను హగ్ చేసుకుని– అన్ని రోజులు అక్కర్లేదు... అంతా మారుతుంది అని గొప్ప ఆశ కల్పిస్తాడు. సినిమా ముగుస్తుంది.

● ❖ ●

మదారి అంటే తోలుబొమ్మలవాడు అని అర్థం. మనకు బొమ్మలే కనిపిస్తుంటాయి. ఆడించే చేతులు కావు. వ్యవస్థను ఆడించే చేతులు సక్రమంగా ఉంటే వ్యవస్థ సక్రమంగా ఉంటుంది. అవి దుర్మార్గంగా వ్యవహరిస్తే వారిని ఆడించడానికి సామాన్యులు ముందుకు రాకతప్పదు అని ఈ సినిమా. ఇర్ఫాన్ ఖాన్ కిడ్నాపర్‌గా నటించిన ఈ సినిమా పంటి బిగువుతో చూసేంత గ్రిప్పింగ్‌గా కుతూహలం రేపే విధంగా ఉంటుంది. మానవోద్వేగాలు ఎన్నో కలుగుతూ ఉంటాయి. వ్యవస్థ మీద అసహ్యం కూడా వేస్తూ ఉంటుంది.

ఈ సినిమా అయ్యాక మనం కొంచెం మారతాం.

కాని– విషయం ఏమిటంటే– మారాల్సినవాళ్లు కదా మారాలి.

2016లో విడుదలైన ఈ సినిమా యూట్యూబ్‌లో ఉంది చూడండి.

– కె

సాక్షి ఫ్యామిలీ
వైఎస్సార్ జిల్లా
శనివారం
6-1-2018

లవ్ డాక్టర్ నన్నడగొద్దు ప్లీజ్


ప్రియదర్శిని రామ్
లవ్ డాక్టర్

[illegible]

'సార్.. శివ లవ్ గొప్పదే సార్.. హి విల్ వెయిట్ సార్!!'

ప్రేమ, ఆకర్షణ, టీనేజ్ అనుబంధాల్లోని అయోమయం మిమ్మల్ని గందరగోళపరుస్తుంటే ప్లీజ్ ఈ అడ్రస్‌కు మాత్రం అస్సలు రాయకండి.
లవ్ డాక్టర్, సాక్షి ఫ్యామిలీ, సాక్షి టవర్స్, రోడ్ నంబరు 1, బంజారాహిల్స్, హైదరాబాద్-34. lovedoctorram@sakshi.com

కాస్త నిలవండీ!!!

సంక్రాంతి... తెలుగువాళ్లకి పెద్ద పండగ... కాస్త పెద్దగానే జరుపుకుంటాం. అందుకే ఈ పండగకి నోట్లో వేసుకోగానే కరిగిపోయే పిండివంటలు చేస్తామా! అరిశలు, పనసతొనలు, గులాబీ గుత్తులు, కొబ్బరి బూరెలు, రిబ్బన్ పకోడా, సకినాలు, మురుకులు లాంటి దక్షిణాది పిండివంటలను ఓపిగ్గా తయారు చేసి, డబ్బాల్లో దాచుదాం. పండక్కే కాదు, పండగ వెళ్లిపోయిన తర్వాత కూడా అందరినీ కాస్త నిలవండీ అంటూ ప్రేమగా తినిపిద్దాం.



బాదం పూరీ

కావలసినవి: మైదాపిండి – కప్పు, బియ్యప్పిండి – అర కప్పు, బాదం పప్పులు – 20, పాలు – అర కప్పు, నెయ్యి – 3 టీ స్పూన్లు, నూనె – డీప్ ఫ్రైకి సరిపడా, పంచదార – కప్పు, ఏలకుల పొడి – అర టీ స్పూను, లవంగాలు – తగినన్ని, మిఠాయి రంగు – చిటికెడు

తయారి: ● బాదం పప్పులను గంటసేపు నీళ్లలో నానబెట్టి, పొట్టు తీసి, మిక్సీలో వేసి మెత్తగా చేయాలి ● ఒక పాత్రలో మైదాపిండి, బియ్యప్పిండి, బాదం పప్పుల ముద్ద వేసి బాగా కలపాలి ● మిఠాయి రంగును టీ స్పూను నీళ్లలో కలిపి, జత చేయాలి ● తగినన్ని పాలు జత చేసి చపాతీ పిండిలా కలిపి సుమారు అరగంటసేపు పక్కన ఉంచాలి ● చిన్నచిన్న ఉండలుగా చేసి, పల్చని చపాతీలా ఒత్తి, పైన నెయ్యి పూయాలి ● మధ్యకు మడతపెట్టి, మరోమారు నెయ్యి పూసి త్రికోణాకారంలో మడత పెట్టి, లవంగాన్ని మధ్యలో గుచ్చాలి ● బాణలిలో నూనె కాగాక తయారుచేసి ఉంచుకున్న బాదం పూరీలను ఒక్కొక్కటిగా వేసి వేయించి, తీసి పక్కన ఉంచుకోవాలి ● పంచదారకు తగినంత నీరు జత చేసి బాణలిలో వేసి, స్టౌ మీద ఉంచి పంచదార కరిగి తీగ పాకం రాగానే దించేయాలి ● ఏలకుల పొడి జత చేసి బాగా కలపాలి ● తయారుచేసి ఉంచుకున్న బాదం పూరీలను ఇందులో వేసి ఐదు నిమిషాల తరవాత తీసేయాలి.



కాయి హోళిగే

కావలసినవి: పూర్ణం కోసం: ఎండు కొబ్బరి తురుము – 2 కప్పులు, బెల్లం పొడి – ఒకటిన్నర కప్పులు, ఏలకుల పొడి – టీ స్పూను; పోలి తయారీ కోసం: మైదా పిండి – 2 కప్పులు, నువ్వుల నూనె – 3 టేబుల్ స్పూన్లు, పసుపు – అర టీ స్పూను

తయారి: ● ఒక పాత్రలో జల్లించిన మైదా పిండి, పసుపు వేసి బాగా కలపాలి ● స్టౌ మీద బాణలిలో బెల్లం పొడి, ఏలకుల పొడి, అరకప్పు నీళ్లు పోసి తీగపాకం వచ్చేవరకు కలపాలి ● కొబ్బరి తురుము జత చేసి బాగా ఉడికి దగ్గర పడే వరకు కలిపి, దింపి చల్లారనివ్వాలి ● ఈ మిశ్రమాన్ని చిన్న చిన్న ఉండలుగా చేసి పక్కన ఉంచాలి ● కలిపి ఉంచుకున్న మైదాపిండిని కూడా చిన్న చిన్న ఉండలుగా చేసి, ఒక్కో ఉండను చేతితో పల్చగా ఒత్తి, కొబ్బరి పూర్ణం అందులో ఉంచి, చపాతీకర్రతో పల్చగా ఒత్తుతూ కొద్దిగా పొడి పిండి అద్దుతుండాలి. (పూర్ణం బయటకు రాకుండా జాగ్రత్తగా ఒత్తాలి) ● స్టౌ మీద పెనం వేడయ్యాక, ఒత్తి ఉంచుకున్న కాయి హోళిగలను పెనం మీద వేసి కొద్దికొద్దిగా నూనె వేస్తూ బంగారు రంగులోకి వచ్చే వరకు కాల్చి తీసేయాలి ● నెయ్యి జత చేసి వడ్డిస్తే రుచిగా ఉంటాయి ● ఇవి మూడు నాలుగు రోజులు నిల్వ ఉంటాయి.



పనస తొనలు

కావలసినవి: మైదాపిండి – అర కేజీ, పంచదార – అర కేజీ, ఉప్పు– తగినంత, ఏలకుల పొడి – చిటికెడు, నూనె – డీప్ ఫ్రైకి సరిపడా

తయారి: ● ఒక పాత్రలో మైదా పిండి, ఉప్పు, తగినన్ని నీళ్లు పోసి చపాతీ పిండిలా కలపాలి ● కొద్దిగా నూనె వేసి కలిపి, అరగంట తరవాత చిన్న చిన్న ఉండలు చేసి, చపాతీలా ఒత్తాలి ● చాకుతో మధ్యలోకి నాలుగైదు గీతలు పెట్టి కట్ చేయాలి. (అంచులలో కట్ చేయకూడదు) ● పనసతొన మాదిరిగా మడవాలి ● పెద్ద పాత్రలో పంచదార, నీళ్లు, ఏలకుల పొడి వేసి స్టౌ మీద ఉంచి తీగ పాకం వచ్చాక దింపేసి, తయారుచేసి ఉంచుకున్న పనస తొనల మీద పంచదార పాకం అద్దుకునేలా కలపాలి ● చల్లారాక డబ్బాలో నిల్వ చేసుకోవాలి.



మురుకులు

కావలసినవి: బియ్యప్పిండి – 4 కప్పులు, పుట్నాల (వేయించిన సెనగపప్పు) పిండి – కప్పు, నువ్వులు – టీ స్పూను, ఎర్ర కారం – టీ స్పూను, ఇంగువ – అర టీ స్పూను, కరిగించిన వెన్న – 3 టేబుల్ స్పూన్లు, ఉప్పు – టీ స్పూను, నూనె – డీప్ ఫ్రైకి సరిపడా

తయారి: ● రెండు కప్పుల నీళ్లలో ఉప్పు వేసి స్టౌ మీద ఉంచి నీళ్లు మరిగించాలి ● మంట బాగా తగ్గించి, వేడి నీళ్లలో కొద్దికొద్దిగా బియ్యప్పిండి వేస్తూ ఉండ కట్టకుండా కలపాలి ● పిండి బాగా చల్లారాక పుట్నాల పిండి, నువ్వులు, ఎర్ర కారం, ఇంగువ, కరిగించిన నెయ్యి జత చేసి జంతికల పిండిలా కలపాలి ● బాణలిలో నూనె పోసి కాచాలి ● మురుక్కులు చేసే మౌల్డ్‌లో నక్షత్రంలా ఉండే ప్లేట్ ఉంచి, కలిపి ఉంచుకున్న పిండిని మౌల్డ్‌లో ఉంచి జంతికల మాదిరిగా నూనె పూసిన అరటి ఆకు మీద చుట్టాలి ● సుమారు ఆరేడు ఒత్తిన తరవాత, కాగిన నూనెలో వేసి బంగారు రంగులోకి వచ్చేవరకు వేయించి తీసేయాలి ✎ ఇవి చాలా కాలం నిలవ ఉంటాయి.



మంగళూరు బన్స్

కావలసినవి: అరటిపండ్లు – 2 (మీడియం సైజువి), పంచదార – మూడు టేబుల్ స్పూన్లు, జీలకర్ర పొడి – అర టీ స్పూను, ఉప్పు – చిటికెడు, బేకింగ్ సోడా – రెండు చిటికెలు, పెరుగు – 2 టేబుల్ స్పూన్లు, గోధుమ పిండి – ఒకటిన్నర కప్పులు, నెయ్యి – టీ స్పూను, నూనె – డీప్ ఫ్రైకి సరిపడా

తయారి: ● ఒక పాత్రలో అరటిపండు తొక్క తీసి మెత్తగా అయ్యేవరకు మెదపాలి ● పంచదార జత చేసి మరోమారు మెత్తగా అయ్యేవరకు కలపాలి ● గోధుమపిండి, పెరుగు, ఉప్పు, నెయ్యి, బేకింగ్ సోడా, జీలకర్ర పొడి జత చేసి చపాతీ పిండిలా కలపాలి ● పిండి చేతికి అంటుతున్నట్లుగా ఉంటే కొద్దిగా నూనె జత చేసి, రాత్రంతా ఫ్రిజ్‌లో ఉంచాలి ● మరుసటి రోజు ఫ్రిజ్‌లో నుంచి బయటకు తీసి, మూడు గంటలు ఉంచాలి ● పిండిని చిన్న చిన్న ఉండలుగా చేసి, ఒక్కో ఉండను పూరీలా ఒత్తాలి ● బాణలిలో నూనె కాగిన తరవాత ఒక్కో మంగళూరు బన్స్‌ని వేసి వేయించాలి ● బాగా పొంగిన తరవాత పేపర్ నాప్‌కిన్స్ మీదకు తీసుకోవాలి ● ఇవి వారం రోజుల వరకు నిలవ ఉంటాయి.



మోహన్ లడ్డు

కావలసినవి: పంచదార పొడి – కప్పు, బొంబాయి రవ్వ – కప్పు, ఉప్పు – అర టీ స్పూను, నీళ్లు – కప్పు, నెయ్యి – కప్పు, ఏలకుల పొడి – టీ స్పూను, జీడి పప్పులు – 10

తయారి: ● ఒక పాత్రలో బొంబాయి రవ్వ, ఉప్పు వేసి స్పూనుతో కలపాలి ● కొద్దికొద్దిగా నీళ్లు జత చేస్తూ చపాతీ పిండిలా కలిపి, తడి వస్త్రం కప్పి అర గంట సేపటి తరవాత చిన్న చిన్న ఉండలుగా చేసి, ఒక్కో ఉండను చపాతీ మాదిరిగా కొంచెం మందంగా ఒత్తాలి ● బాణలిలో నూనె కాగాక ఒక్కో పూరీని వేసి దోరగా వేయించి తీసేయాలి ● పూరీలన్నీ వేయించిన తరవాత వాటిని చిన్న చిన్న ముక్కలుగా విరిచి మిక్సీలో వేసి పొడి చేయాలి ● పంచదార పొడి, ఏలకుల పొడి జత చేయాలి ● బాణలిలో నెయ్యి వేసి కరిగించి, జీడిపప్పులు వేసి దోరగా వేయించి, కలిపి ఉంచుకున్న మిశ్రమానికి జత చేసి కలపాలి ● కొద్దికొద్దిగా నెయ్యి జత చేస్తూ లడ్డూ మాదిరిగా చేస్తే మోహన్ లడ్డూ సిద్ధమైనట్లే.

పాశుర ప్రభాతం



22వ పాశురం

అంగణ్ మాఞాల త్తరశర్, అభిమాన
బఙ్గమాయ్ వన్దు నిన్ పళ్ళిక్కట్టిల్ కీళే,
శంగు మిరుప్పార్ పోల్ వన్దు తలై ప్పెయ్‌దోమ్,
కింగిణి వాయ్‌చ్చెయ్‌ద తామరై ప్పూప్పోలే,
శెంగణ్ శిఱిచ్చిఱిదేమ్మేల్ విళియావో,
తింగళు మాదిత్తియను మెళున్దాఱ్పోల్,
అంగు ఇణ్ణిరణ్డుం కొండు ఎంగళ్ మేల్ నోక్కుదియేల్,
ఎంగళ్ మేల్ శాప మిళిన్దేలో రెమ్బావాయ్.

భావం: సుందరమైన, విశాలమైన భూభాగాన్ని అంతటిని పరిపాలించే మహారాజులు కూడా తమకంటె గొప్పవారు లేరు అనే అహంకారాన్ని వదిలి ఓ శ్రీ కృష్ణా! నీ సింహాసనం కిందకు గుంపులు గుంపులుగా వచ్చి చేరినట్లు, మేము కూడా మా అభిమానాన్ని వదిలి గుంపులు గుంపులుగా వచ్చి నిన్ను చేరినాము. సగం విచ్చుకొని, సగం విచ్చుకొనక నున్న, తామరపూవు వలెనున్న నీ ఎర్రటి కన్నులను మెలమెల్లగా వికసింపజేసి, మాపై ప్రసరింపజేయుము. ఆకాశమధ్యంలో సూర్యచంద్రులిద్దరూ ఒకేసారి ఉదయించునట్లు నీ సుందరమైన నేత్రాలను రెండింటిని మావైపు తిప్పి, నీ దయాదృష్టితో మమ్ములను చూడు. అప్పుడు మేము తప్పక అనుభవించాల్సిన కర్మ కూడా మమ్ములను వదిలిపోతుంది. అప్పుడు మేము ఆనందాన్ని పొందుతాము అంటూ గోపికలు శ్రీకృష్ణుని కోరుతున్నారు. ఈ పాశురంలో శ్రీ కృష్ణుని కటాక్షంవల్ల శాపంవంటి దుష్కృతం కూడా తొలగిపోతుంది అని చెప్పబడింది.

– ఎస్. శ్రీప్రియ

ముగ్గు-ముచ్చట



16 చుక్కలు
4 వరసలు
4 వచ్చేవరకు


వి. రామనాగ రత్నప్రభ
కైలాసపురం, వైజాగ్



21 చుక్కలు
1 వచ్చే వరకు
మధ్య చుక్క


బొడ్డు రూన్సీ
చౌటుప్పల్, యాదాద్రి


ముగ్గులకు ఆహ్వానం
ముగ్గు-ముచ్చట, సాక్షి ఫ్యామిలీ, 6-3-249/1, సాక్షి టవర్స్, రోడ్ నెం.1, బంజారాహిల్స్, హైదరాబాద్-34. muggulu.sakshi@gmail.com

కాకురో సుడోకు

	6					3		2
9		8		1		4		
2	4						1	
3		7	6	4		2	8	9
5				2				4
4	8	2		7	9	6		5
	7						4	3
1		5		3		7		6
8		4					2	

నిబంధనలు: ప్రతి వరుసలో 1 నుంచి 9 అంకెలు నింపండి (అడ్డంగా,నిలువుగా). ఒక వరుసలో ఒక అంకెను ఒకసారి మాత్రమే వాడాలి. ప్రతి 3X3 చదరం లోనూ 1 నుంచి 9 అంకెలు రావాలి.

నిన్నటి జవాబు



గులాబీ గుత్తులు

కావలసినవి: మైదా పిండి – కప్పు, బియ్యప్పిండి – రెండు కప్పులకు కొద్దిగా తక్కువ, పంచదార – ముప్పావు కప్పు, నీళ్లు లేదా కొబ్బరి పాలు – తగినన్ని, ఏలకుల పొడి – టీ స్పూను, ఉప్పు – కొద్దిగా, నూనె – డీప్ ఫ్రైకి సరిపడా

తయారి: ● పదార్థాలన్నిటినీ ఒక పాత్రలో వేసి తగినన్ని నీళ్లు జత చేసి దోసెల పిండి మాదిరిగా కలిపి 20 నిమిషాల పాటు పక్కన ఉంచాలి ● బాణలిలో నూనె కాగాక గులాబీ గుత్తుల మౌల్డ్‌ను నూనెలో ఉంచి వేడి చేయాలి ● గులాబీ గుత్తిని పిండిలో ముంచి తీసి, నూనెలో మునిగేలా ఉంచి, జాగ్రత్తగా చెంచాతో గుత్తి నుండి విడివడేలా చేయాలి ● ఈ విధంగా అన్నీ తయారుచేసుకుని డబ్బాలో నిల్వ చేసుకోవాలి.



కొబ్బరి బూరెలు

కావలసినవి: బెల్లం పొడి – పావుకేజీ, తడిగా ఉన్న బియ్యప్పిండి – అరకేజీ (బియ్యాన్ని ముందు రోజు రాత్రి నానబెట్టి, మరుసటి రోజు నీరు ఒంపేసి, పొడి వస్త్రం మీద ఆరబోసి, బియ్యం కొద్దిగా తడిగా ఉండగానే మిక్సీలో వేసి మెత్తగా పొడి చేయాలి. జల్లించి మెత్తగా ఉన్న పిండిని తడిగా ఉండగానే వాడుకోవాలి); కొబ్బరి తురుము – అర కప్పు, నువ్వులు – పావు కప్పు, నూనె – డీప్ ఫ్రై చేయడానికి తగినంత


తయారి: ● బెల్లం పొడికి గ్లాసుడు నీరు జత చేసి బాగా కలిపి స్టౌ మీద ఉంచి, ఉండ పాకం వచ్చేవరకు కలిపి దించేయాలి ● రెండు టేబుల్ స్పూన్ల నూనె, కొబ్బరి తురుము జత చేసి బాగా కలపాలి ● నువ్వులు జత చేసి మరోమారు కలపాలి ● బియ్యప్పిండి కొద్దికొద్దిగా వేస్తూ ఉండ కట్టకుండా కలుపుతుంటే బూరెల చలిమిడి తయారవుతుంది ● చిన్న చిన్న ఉండలు చేసి పక్కన ఉంచాలి ● బాణలిలో నూనె కాచాలి ● అరటి ఆకు మీద లేదా ప్లాస్టిక్ కాగితం మీద కొద్దిగా నూనె పూసి, ఒక్కో ఉండను మందంగా ఒత్తి కాగిన నూనెలో వేయాలి ● గోధుమరంగులోకి మారి బూరెల మాదిరిగా పొంగిన తరవాత చట్రంతో పేపర్ నాప్‌కిన్ మీదకు తీసుకోవాలి ● చల్లారాక డబ్బాలో నిల్వ చేయాలి. ఇవి వారం రోజుల వరకు నిలవ ఉంటాయి.



రిబ్బన్ పకోడా

కావలసినవి: బాయిల్డ్ రైస్ – 2 కప్పులు, ఎండు మిర్చి – 10, వెల్లుల్లి ముద్ద – టీ స్పూను, ఉప్పు – తగినంత, సెనగ పిండి లేదా పుట్నాల పిండి – అర కేజీ, ఇంగువ – పావు టీ స్పూను, వేడి నూనె – 3 టేబుల్ స్పూన్లు, నూనె – డీప్ ఫ్రైకి సరిపడా

తయారి: ● బియ్యాన్ని రెండు గంటల సేపు నానబెట్టి, నీళ్లు పూర్తిగా ఒంపేసి, తడి ఆరాక, గ్రైండర్‌లో వేసి మెత్తగా చేసి, ఒక పాత్రలోకి తీసుకోవాలి ● సెనగ పిండి లేదా పుట్నాల పిండి, ఇంగువ, వెల్లుల్లి ముద్ద, 3 టేబుల్ స్పూన్ల వేడి నూనె జత చేసి జంతికల పిండిలా కలుపుకోవాలి ● జంతికల గొట్టంలో రిబ్బన్లు తయారు చేసే ప్లేట్ ఉంచి, గొట్టంలో పట్టినంత రిబ్బన్ల పిండి ఉంచాలి ● బాణలిలో నూనె కాగాక, మౌల్డ్ ఒత్తుతూ నూనెలోకి రిబ్బన్లు వేయాలి.



సకినాలు

కావలసినవి: కొత్త బియ్యం – కప్పు, వాము – టేబుల్ స్పూను, నువ్వులు – పావు కప్పు, ఉప్పు – తగినంత, నూనె – డీప్ ఫ్రైకి సరిపడా

తయారి: ● ముందు రోజు రాత్రి బియ్యాన్ని నానబెట్టాలి ● మరుసటి రోజు ఉదయం నీరు ఒంపేసి, బియ్యం మిక్సీలో వేసి పొడి చేసి, జల్లెడ పట్టాలి ● వాము, నువ్వులు, ఉప్పు, తగినన్ని నీళ్లు జత చేసి పిండి చేతికి అంటకుండా జంతికల పిండిలా కలుపుకోవాలి ● కొద్దికొద్దిగా పిండి చేతిలోకి తీసుకుని, శుభ్రమైన వస్త్రం మీద గుండ్రంగా నాలుగు రౌండ్లు వచ్చే వరకు కొద్దికొద్దిగా పిండి వదులుతూ తిప్పాలి ● సుమారు పావు గంట సేపు వీటిని ఆరనివ్వాలి ● బాణలిలో నూనె కాగాక తయారుచేసి ఉంచుకున్న సకినాలను గరిటెతో తీసి, నూనెలో వేసి బంగారురంగులోకి వచ్చేవరకు వేయించి తీయాలి.



అరిసెలు

కావలసినవి: పాత బియ్యం – 2 కేజీలు, అచ్చు బెల్లం – 2 కేజీల 800 గ్రా., నువ్వులు – 100 గ్రా., నూనె లేదా నెయ్యి – డీప్ ఫ్రైకి సరిపడా

తయారి: ● బియ్యాన్ని రెండు రోజులు నానిన తరవాత రోజూ నీళ్లు మార్చాలి. లేదంటే బియ్యం వాసన వస్తాయి) బియ్యంలో నీళ్లు ఒంపేసి, నీడలో, పొడి వస్త్రం మీద సుమారు పది నిమిషాలు ఆరబోయాలి ● నీళ్లన్నీ పోయి, బియ్యం కొద్దిగా తడిగా ఉండగానే మిక్సీలో వేసి బియ్యం మెత్తగా చేసి, జల్లించాలి. (పిండిమరలో పట్టించగలిగితే బాగుంటుంది. రోకళ్లతో దంచినా కూడా బాగుంటుంది) ● బెల్లంలో తగినన్ని నీళ్లు జత చేసి స్టౌ మీద ఉంచి, ఉండ పాకం వచ్చేవరకు బాగా కలుపుతుండాలి ● చిన్న పాత్రలో కొద్దిగా నీళ్లు పోసి, అందులో బెల్లం పాకం వేసి ఉండలాగ అయ్యిందో లేదో పరిశీలించుకోవాలి ● పాకం తయారయిందనిపించగానే స్టౌ మీద నుంచి దింపేసి, 2 టీ స్పూన్ల నెయ్యి, నువ్వులు వేసి కలపాలి ● బియ్యప్పిండి కొద్దికొద్దిగా వేస్తూ దగ్గరపడేవరకు కలుపుతుండాలి ● స్టౌ మీద బాణలిలో నూనె కాచాలి ● బియ్యప్పిండి మిశ్రమాన్ని చిన్న చిన్న ఉండలుగా చేసుకోవాలి ● ప్లాస్టిక్ కవర్‌కి నూనె పూసి, దాని మీద ఒక్కో ఉండను చేతితో కొద్దిగా పల్చగా ఒత్తి, కాగిన నూనెలో వేసి గోధుమరంగులోకి వచ్చేవరకు వేయించి తీసేయాలి ● అరిసెల చట్రం మీద ఉంచి, గట్టిగా ఒత్తి నూనె తీసేయాలి ● ఈ విధంగా అరిసెలన్నీ తయారుచేసుకుని, చల్లారిన తరవాత డబ్బాలో నిల్వ చేసుకోవాలి ● అరిసెలు ఎన్ని రోజులైనా నిలవ ఉంటాయి.



బూందీ లడ్డు

కావలసినవి: సెనగ పిండి – 100 గ్రా., నీళ్లు – 110. మి.లీ., నూనె – అర టేబుల్ స్పూను
పాకం కోసం: పంచదార – 150 గ్రా., నీళ్లు – 100 మి.లీ., ఏలకుల పొడి – అర టీ స్పూను, పచ్చ కర్పూరం – కొద్దిగా, కుంకుమ పువ్వు లేదా పసుపు – చిటికెడు, పంచదార – పావు టీ స్పూను, జీడి పప్పులు – 10, కిస్‌మిస్ – 10, నూనె – డీప్ ఫ్రైకి సరిపడా, నెయ్యి – 2 టేబుల్ స్పూన్లు

తయారి: ● ముందుగా సెనగపిండిని జల్లించాలి ● పెద్ద పాత్రలో సెనగ పిండి, నీళ్లు వేసి గరిటె జారుగా వచ్చేలా పిండి కలుపుకోవాలి ● అర టేబుల్ స్పూను నూనె జత చేసి మరోమారు కలిపి, మూత పెట్టి అరగంట సేపు పక్కన ఉంచాలి ● ఏలకుల పొడి, పచ్చ కర్పూరం, కుంకుమ పువ్వు లేదా పసుపు, పావు టీ స్పూను పంచదారలను కలిపి పొడి చేసి పక్కన ఉంచాలి ● బాణలిలో నూనె వేసి కాగాక... కలిపి ఉంచుకున్న సెనగపిండిని బూందీ చట్రంలో వేసి నూనెలోకి పడేలా నెమ్మదిగా దూయాలి. ఈ విధంగా మొత్తం బూందీ తయారుచేసుకోవాలి ● జీడిపప్పులు, కిస్‌మిస్‌లను కరిగిన నెయ్యిలో దోరగా వేయించి తీసేయాలి ● ఒక పాత్రలో నీళ్లు, పంచదార వేసి, స్టౌ మీద ఉంచి, సన్నటి సెగ మీద తీగ పాకం వచ్చేవరకు కలిపి దింపేయాలి ● జీడిపప్పు, కిస్‌మిస్, ఏలకుల పొడి మిశ్రమం, బూందీలను పాకంలో వేసి బాగా కలపాలి ● వేడిగా ఉండగానే బూందీ మిశ్రమం కొద్దికొద్దిగా చేతిలోకి తీసుకుంటూ లడ్డూలు తయారు చేయాలి ● గంట సేపటి తరవాత డబ్బాలో నిల్వ చేసుకోవాలి.



రాశి ఫలాలు (సౌరమానం)

జన్మనక్షత్రం తెలియదా?
నో ప్రాబ్లమ్! మీ పుట్టినరోజు తెలుసా?
మీ పుట్టిన తేదీని బట్టి ఈవారం
(జనవరి 6 నుంచి 12 వరకు)
మీ రాశి ఫలితాలు



డా॥ మైలవరపు శ్రీనివాసరావు
జ్యోతిష్య పండితులు

మేషం
(మార్చి 21 - ఏప్రిల్ 19)

నిచ్చెనని ఎక్కేటప్పుడు పక్కకీ, చెట్టెక్కేటప్పుడు కిందికీ చూడద్దని పెద్దలంటారు. చక్కని ఉత్సాహకరమైన ఆనందప్రదమైన ఈ కాలంలో... మీ శత్రువులు మీ గురించి అనుకుంటున్న మాటల్నీ, ఎవరి పనుల్నో భుజాన వేసుకుని వాటి సాధన కోసం కావలసిన ఆలోచనల్నీ చేస్తుంటూ వెళ్తే – ఆలస్యాదమృతం విషం... అన్నట్లుగా మీ పనుల్ని ముగించుకోగల కాలం అయిపోయే ప్రమాదముంది. ప్రతి క్షణాన్నీ విలువైనదిగా భావించి కర్తవ్యోన్ముఖులు కండి!

మిడతంభొట్లు జాతకంలాగ, మీరు ఏ పని చేసినా అది ఎందుకో పెద్ద అధికారుల దృష్టికెళ్లి మంచి ప్రశంసలకి పాత్రమౌతుంది. వర్షం రాబోతోందన్నప్పుడు ఖాళీ బిందెలని సిద్ధంగా ఉంచుకున్నట్లు, మంచి దశ నడుస్తున్న ఈ కాలంలో ఎదగడానికి కావలసిన ప్రణాళికలను ముందుకు ముందే సిద్ధం చేసుకుని ప్రయత్నాల్లో తీరిక లేకుండా ఉండండి. జాతకదశ సరిలేనప్పుడు ఇలాంటి అతి ముఖ్యకాలంలో అనారోగ్యం ఓ అశనిపాతంలో కొందరికొస్తుంది. మీ రాశికి అలాంటిదేమీ లేదు. కాబట్టి అనుకున్నది సాధింపబడ(డం) లేదంటే అది స్వయంకృతాపరాధమే. అవివాహితులకి అప్రయత్నంగానూ ఏ విధమైన సూచనలు లేకుండా వివాహాలు కుదిరే అవకాశముంది. అదే తీరుగా నిరుద్యోగులకి ఉద్యోగావకాశాలు – ఉద్యోగస్థులకి వేతనాభివృద్ధి లభిస్తుంది. సొంతంగా పెట్టుబడి పెట్టి వ్యాపారాన్ని ప్రారంభించడం మంచిది కాదు. భాగస్వామ్య వ్యాపారం సరైనది. లోహ వర్తకులకు, ముద్రణ రంగం వారికి, అపరాల వ్యాపారులకి కలిసొస్తుంది.

మీ మీది నమ్మకంతో పెట్టుబడి పెడతామని తమంత తాముగా ఆర్థికస్థితిపరులొచ్చే అవకాశముంది. బాగా బాగా ఆలోచించి మాత్రమే అంగీకరించవలసి ఉంది. ఇప్పటికే చేస్తున్న భాగస్వామ్య వ్యాపారం మంచిది తప్ప– కొత్తగా భాగస్వామిని చేర్చుకోవడమంటే సరి కాదు.

లౌకిక పరిష్కారం - కాలాన్ని సద్వినియోగపరచుకోవాలి. కాలక్షేపం చేయడం పనికిరాదు.
అలౌకిక పరిష్కారం - శంకరునికి చెఱకురసంతో మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం చేయించుకోవడం మంచిది.

మిథునం
(మే 21 - జూన్ 20)

ఎవరిని ఎంత దూరంలో ఉంచాలో, ఎవరితో ఎంత దూరంలో ఉండాలో తెలుసుకుని ప్రవర్తించడం అత్యవసరం ఈ వారం. ఎంతో చనువుని ఏర్పాటు చేసుకున్న కారణంగా ఒకరో ఇద్దరో మిత్ర సంఖ్య నుండి జారిపోయే అవకాశం ఉంది. అది మీకు మంచిదే. మైత్రిని గౌరవంగా, గంభీరంగా ముగించుకోండి తప్ప, ఘర్షణ కూడా కొనసాగించకండి.

మీరు చేస్తున్న కృషికి తగినంత ఫలితమైతే లభిస్తుంది గాని, ఆ ఫలితం వచ్చిన ఆనందాన్ని పది మందికీ పంచుకునేందుకు ఇష్టం అనిపించదు. దానికి కారణం ఆ ఫలితం పొందడం కోసం పడిన తీవ్రాతితీవ్ర శ్రమ. అవసరాలకి తగినంత ఆదాయం ఏదో ఓ విధంగా లభించినా మళ్లీ ఏదో ఓ అవసరం దృష్ట్యా చేబదులైనా తీసుకోవాల్సిన అవసరం కనిపిస్తోంది కాబట్టి పొదుపు పాటించడం తప్పనిసరి.

సంతానం ఇంకా లేనివారైతే సంతానం కోసం తప్పకుండా ప్రయత్నించాల్సిన సమయమిది. శీఘ్రంగానే ఫలించే అవకాశం ఉంది. దంపతులు వేర్వేరుగా – అంటే – విదేశంలో ఒకరు, స్వదేశంలో ఒకరు ఉన్నట్లయితే, సెలవు పెట్టి కొంతకాలం ఒకచోట ఉండి వెళ్లడం మంచిది. శుభవార్తకి అవకాశం ఉంది కాబట్టి జారవిడుచుకోవద్దు. ప్రయాణం గురించి ఉభయులూ గట్టిగా అనుకోని పక్షంలో వాయిదా పడడమో రద్దు కావడమో జరగచ్చు కాబట్టి ప్రయాణం గురించి దృఢంగా అనుకోండి.

కొంతకాలం పాటు మీరు ఏ కార్యాన్ని చేపట్టదలచినా అనుభవజ్ఞుల్నీ వయసులో పెద్ద అయిన వారినీ విశేషించి కుటుంబ జీవిత భాగస్వామినీ సంప్రదించి మాత్రమే చేయడం తప్పనిసరి. మోసానికి గురికాకుండా ఉండాలంటే స్నేహితులు అందరినీ నమ్మకూడదనేది మీకు తెలియని విషయం కాదు కదా!

లౌకిక పరిష్కారం - ఫలితం రావాలంటే మరింతగా శ్రమ పడాల్సిందేనని భావించుకోండి.
అలౌకిక పరిష్కారం - అష్టోత్తర శత నామాలని పఠిస్తూ... గణపతిని గరికెతో రోజూ పూజించండి.

సింహం
(జూలై 23 - ఆగస్ట్ 22)

రాశి పేరుకు తగ్గట్టుగా ధైర్యంతో ఉంటారు. సంపాదన చెప్పుకోదగినదిగా ఉన్న కారణంగా పెద్ద పెద్ద పనులకి సంబంధించిన ప్రణాళికలని వేస్తుంటారు. అదృష్టదశ నడుస్తోంది కాబట్టి– చేపులు వచ్చిన ఆవు దగ్గరికి కుండని పట్టుకుపోయి పాలని తెచ్చుకున్నట్టుగా – మీకెరిగున్న పెద్దల్నీ శ్రేయోభిలాషుల్నీ కలిసి అవకాశాలని పొంది తగిన ఆదాయాన్ని తెచ్చుకో ప్రయత్నించండి. విజయవంతమౌతుంది ప్రయత్నం.

గృహం వాహనం సమకూరే అవకాశముంది. కొన్ని కొన్ని సందర్భాల్లో భేషజం చూపించుకుంటూ అతిశయంతో మాట్లాడే ధోరణి కనిపిస్తోంది. అది సరికాదు. చిన్న ప్రయత్నాన్ని మీరు చేసినా ఫలితం అద్భుతంగా ఉండబోతోంది. కాబట్టి, అనవసర ప్రయాణాలని పెట్టుకుని విలువైన సమయాన్ని వ్యర్థపరచుకోకండి.

దీర్ఘదృష్టితో ముందుచూపుతో ప్రణాళికలు వేసుకున్న పనులు మరింత నిదానంగా సాగవచ్చు. తొందరపడవద్దు– ఆందోళన చెందవద్దు. సంతానపు చదువు మరింత ప్రోత్సాహకరంగానూ ఆనందదాయకంగానూ ఉండే కారణంగా మీ సంతోషానికి హద్దులుండవు.

తీసుకున్న రుణాల గురించి న్యాయస్థానంలో ఏవైనా అభియోగాలున్నట్లయితే వాటిని మధ్యవర్తుల ద్వారా పరిష్కారం చేసుకునే దిశగా ప్రయత్నించడం మంచిది తప్ప కాలయాపనకోసం మరేవో ప్రయత్నాలని చేయడం సరికాదు– ప్రయోజనమూ ఉండబోదు. జీవిత భాగస్వామి ఆరోగ్యం పట్ల తగినంత శ్రద్ధతో ఉండాలి. మీ ఆరోగ్యాన్ని కూడా తీవ్ర శరీర శ్రమ కారణంగా దెబ్బతినకుండా ఉండేలా చూసుకుంటూ ఉండాలి. విందులూ వినోదకార్యక్రమాలూ ఉన్న పక్షంలో ఏవి అవసరమో, ముఖ్యమో గమనించుకుని వెళ్లాలి తప్ప, మొగమాటం కోసం అన్నిటికీ వెళ్లాలనుకోవడం పొరపాటే అవుతుంది.

లౌకిక పరిష్కారాలు: న్యాయసంబంధ విషయాలని మధ్యవర్తుల ద్వారా పరిష్కరించుకోండి.
లౌకిక పరిష్కారాలు: గణపత్యథర్వశీర్ష ఉపనిషత్తుని 16 మార్లు పారాయణం చేసుకోండి/ చేయించుకోండి.

తుల
(సెప్టెంబర్ 23 - అక్టోబర్ 22)

విజ్ఞులూ బంధువులూ తల్లిదండ్రులూ కలిసి మొత్తానికి ఓ పనిని సాధించడంలో కృతకృత్యులు కాగలుగుతారు. మీరాశించినంత ఫలితం దానివల్ల ఉండకపోవచ్చునేమో గాని, ఫలితమంటూ ఉండి తీరుతుంది. 'మాట పట్టింపు మీకు మరీ ఎక్కువైన కారణంగా ఇంత శ్రమని పడవలసి వచ్చిందేమో' అనే దిశగా ఒక్కసారి ఆలోచించడమే కాకుండా, ఇలా ఈ శ్రమకీ మానసిక ఆందోళనకీ సిద్ధపడి ఉండని పక్షంలో సుఖంగా ఉండే వాడినా?/దానినా? అని ఓ క్షణం ఆలోచించుకుంటే మీకు అర్థమౌతుంది జీవితం విలువైన సమయాన్ని నష్టపరుచుకున్నదీ!

మీరిచ్చిన రుణం తిరిగివచ్చే అవకాశం తక్కువ. ఇంట్లో సోదర/సోదరిలకు శుభకార్యాలకై తగు ప్రయత్నాలు మీరు చేయవచ్చునేమో గాని, కుటుంబం గురించిన వ్యతిరేక ప్రచారం బాగా సాగిన కారణంగా మీలో నిజాయితీ/ ధర్మం ఉన్నా కూడా అంతగా వివాహాది శుభకార్యాలకి ముందుకొచ్చే పరిస్థితులు ఉండవు ప్రస్తుతానికి. అయినప్పటికీ మీ కుటుంబానికున్న గౌరవ ప్రతిష్ఠలేమాత్రమూ తీసివేయదగినవి కావు.

స్థాన చలనం చేసి ఉద్యోగమో వ్యాపారమో లేక ఓ సంస్థని ప్రారంభించాలనో ఆలోచిస్తారు. అయితే తగిన సమయాన్ని దానికి కేటాయించ(లే)ని కారణంగా ప్రారంభించిన ఉద్యోగ వ్యాపార వృత్తులు అంత ప్రోత్సాహకరంగానూ ఆదాయ మార్గాలుగానూ అనిపించవు. నమ్మకంగా మిమ్మల్ని ముగ్గులోకి దించి – నూనె పూసుకున్న దొంగలా – సరైన అదనులో జారిపోయే వ్యక్తులున్నారు. జాగ్రత్తగా ఉండండి.

సంతానానికి సంబంధించిన చదువుల్ని మీకున్న పనుల ఒత్తిడి కారణంగా పట్టించుకో(లే)క విసుగూ చిరాకులతో ఉండే అవకాశముంది. బాల్యంలో ఉన్న పిల్లలకి మీ ప్రవర్తన మానసికంగా భయంతో జీవించేలా చేయవచ్చు. నియంత్రించుకోండి.

లౌకిక పరిష్కారం: పట్టుదల వల్ల ఎంత విలువైన జీవితాన్ని కోల్పోతున్నదీ గమనించుకోవాలి.
అలౌకిక పరిష్కారం: దుర్గాదేవి స్తోత్రాన్ని పఠిస్తూ ఉండడం మంచిది.

ధనుస్సు
(నవంబర్ 22 - డిసెంబర్ 21)

మీరు ఏ ఉద్యోగంలో చేరినా వ్యాపారంలో ఉన్నా ఏ వృత్తిని చేపట్టినా మీదైన ఓ శైలిలో మీ పైఅధికారులనీ ప్రభుత్వాధికారులనీ కింది సిబ్బందినీ మీకు సహకరించేలానూ, అనుకున్న పనిని సకాలంలో నాణ్యమైన తీరులో పూర్తి అయ్యేలానూ చేసుకోగలుగుతారు. ఇందరి సహకారం కారణంగా బహుమతిని సంపాదించుకోగలుగుతారు తక్కువ కాలంలోనే. అయితే ఈ ఉద్యోగ వృత్తి వ్యాపార శైలితో కుటుంబం మాత్రం ఇబ్బందిపడుతూ ఉంటుంది. భార్య/భర్త మధ్య సమన్వయం అంతంత మాత్రంగా ఉండడ నిక్కారణం – మీరేపనినైనా చక్కగా చేయగలనని మీకున్న అహంకారమే. ఇల్లు వేరు వృత్తి వ్యాపార ఉద్యోగాలు వేరనే ఆలోచనని దృఢంగా కలిగేవరకూ మీ జీవిత స్థితిలో మార్పుండదు.

మీ నైపుణ్యం కారణంగా గౌరవం ఎక్కువౌతూ, శత్రువులు దూరమౌతుంటే కూడా మీలో స్వాభిమానం, మాట పడ(లే)ని తనం, ఏ మాటని మంచి ఉద్దేశ్యంతో అన్నా 'దెప్పుతున్నారేమోననే దిశగా ఆలోచించడం' వంటివి పెరుగుతాయి. భోగభాగ్యాలూ సిరిసంపదలూ అత్తామామల తల్లిదండ్రుల అండదండలూ అందిద్దామని అందరూ అనుకున్నా, 'అధికార ప్రదర్శన ధోరణి' మీ నుండి తొందరగా తొలగదు. ఆలోచించుకోవాలి. వధూవరుల మధ్య తెర తీసేస్తే తప్ప పరస్పరం దర్శించుకో వీలు కాదు.

మీ ఆలోచనలని కుటుంబ సభ్యులతో పంచుకోవడం వల్ల, మీరు పదిమంది మధ్య ఏ అరమరికలూ లేకుండా సంచరించడం వల్ల, చుట్టాలు ముఖ్యంగా అత్తామామలొచ్చిన రోజున కూడా ఉద్యోగం వ్యాపారమంటూ వెళ్లకుండా వారితో గడపడం వల్ల మీకు మనఃశ్శాంతీ అండదండలూ మరింతగా పెరుగుతాయి.

సంప్రదాయం, సంస్కృతి పెద్దల యెడ గౌరవమనేవి ఒకప్పుడున్నా ఈ అధికారం, అహంకారం కారణంగా అవి అప్పుడప్పుడు గుర్తుకొస్తుంటాయి మీకు. ఈ ధోరణిని మార్చుకోండి. ఇల్లూ వీధీ ఒకటి కాదు. అయినవాళ్ల పరాయివాళ్ల కంటె ఎంత ఎక్కువో తెలిసేలా ప్రవర్తించుకోవద్దు. పరిస్థితిని తెచ్చుకోవద్దు.

లౌకిక పరిష్కారం: అహంకారం, అధికార దర్పం ఏకాంతంగా ఉండాలనుకోవడం వద్దే వద్దు.
అలౌకిక పరిష్కారం: సరైన ఆలోచన కలగడం కోసం ఆదిత్య హృదయ స్తోత్రాన్ని పఠిస్తూ ఉండాలి.

కుంభం
(జనవరి 20 - ఫిబ్రవరి 18)

కుటుంబమంతటికీ అదృష్టకాలం. దీర్ఘకాలంగా పడి ఉన్న సమస్యలకి పరిష్కారపు దిశగా ప్రణాళిక వేసుకుంటే ఫలించే కాలం ఇది. ముఖ్యంగా మీరు స్వయంగా పర్యవేక్షించుకోవడానికి సమయమో ధనమో వ్యక్తి సహాయమో తక్కువ అయితే, వెంటనే అవన్నీ సమకూరే సమయం కాబట్టి ప్రయత్నించండి చాలు – శుభావహంగా పనులు నెరవేరుతాయి.

పిత్రార్జితమైన ధనమో ఆస్తో మీరెవరూ వాటాని అడుగకుండానే వచ్చే అవకాశముంది. గంభీరంగా ఉండండి తప్ప అనవసరమైన పేచీలకి దిగకండి. ఎక్కువ తక్కువలు కాకుండా చూస్తుంది మీకు అనుకూలమైన కాలం. 'కాలం కలిసిరావడ'మంటే మరేదో కాదు – మనకి అన్యాయం జరగబోతుంటే భగవంతుడే నివారించి న్యాయాన్ని చేసి చూపడమే.

ఇంత సులభంగా జరుగుతున్న సమయంలో విదేశీ అవకాశం వస్తే వెళ్లడం ఎంతవరకు సమంజస?మనే విషయాన్ని కుటుంబ సభ్యులంతా కలిసి ఆలోచించుకోవడం మంచిది. విదేశాలకంటూ వెళితే మీ వ్యవహార శైలీ ప్రతిభా కారణంగా మరో కొంతకాలం అక్కడే ఉండిపోవాల్సిన పరిస్థితి రావచ్చుననే విషయాన్ని కూడా బుద్ధిలో ఉంచుకుని ప్రయాణాన్ని గురించిన నిర్ణయాన్ని తీసుకోవాలి.

రాజకీయ/ వినోద రంగాల నుండి ఆహ్వానం లభించవచ్చు. ఎప్పుడో ఒకసారి తళుక్కుమని మెరిసేందుకై ఇంతటి చక్కని జీవితాన్నీ కుటుంబ సభ్యుల్నీ పక్కకి పెట్టి మీ ఒక్కరికే కీర్తి ప్రతిష్ఠలు కలగడానికి అటువైపు వెళ్లాలా? అనేది ఆలోచించుకోండి. ఇదే తీరుగా మీకు అపరిచితమైన రంగం నుండి ఆహ్వానం – ఓ పెద్ద అధికారి పదవికి – లభించవచ్చు. ఇప్పుడు ఓనమాలు దిద్దుకోవడం మొదలెడితే – అనే దృష్టితో దృష్టిని సారించండి! ఏది ఏమైనా మీకు విజయం మాత్రం ధర్మమార్గంలో ప్రయాణించినప్పుడే అని గుర్తుంచుకోండి. న్యాయం ధర్మమనేవి నిదానంగా ప్రయాణించే తాబేలుతో సమానంగా ఉంటాయి. అన్యాయ ధర్మాలనేవి వేగంగా ఆకాశంలో దూసుకుపోయే గుడ్డి గద్ద లాంటివిట. తస్మాత్ జాగ్రత్త!

లౌకిక పరిష్కారం: అత్యాశకిపోయి అధర్మ మార్గానికి వెళ్లకండి. అసత్యమాడకండి.
అలౌకిక పరిష్కారం: నవగ్రహ ప్రదక్షిణలని వారంలో మూడు రోజులైనా చేస్తూ ఉండండి.

వృషభం
(ఏప్రిల్ 20 - మే 20)

ఒకవేళ మీ వల్ల ఏదైనా పొరపాటు జరిగి ఉంటే, నిర్భయంగా దాపరికం లేకుండా పొరపాటుని సగౌరవంగా ఒప్పుకోండి. బొంకడం, మరొకరి మీదికి నింద నెట్టడం... వంటివి వద్దు. ఇలా చేసిన పక్షంలో మీ మీద గౌరవం, మీ నిజాయితీకి గుర్తింపు లభిస్తాయి తప్ప, శిక్షకి పాత్రులు కానే కారు.

అనుకోని ఖర్చు అకస్మాత్తుగా వచ్చే అవకాశం ఉన్నందున, వీలైనంత జాగ్రత్తగా ఖర్చు పెట్టుకుంటూ ఉండండి. ఒక ప్రణాళిక ప్రకారం మీరు ఖర్చు చేసిన పక్షంలో మీకు ఏ తీరు ఖర్చూ గుర్తుంచుకోదగినదిగా అన్పించదు తప్ప, ఆడంబరాలకీ అట్టహాసాలకీ ఇతరులతో పోలికలకే పోయి ఖర్చు మొదలెడితే గట్టి ఇబ్బంది తప్పదు.

కుటుంబ వ్యవహారాల్లో మీ అంత చక్కగా ఆలోచించేవారు ఉండరనేది యదార్థం. అంతమాత్రాన మీకు మీరుగా ఓ నిర్ణయాన్ని చే (సే) సి అమలు చేయకండి. ఇతర సభ్యుల్ని కూడ అడిగి వారి అభిప్రాయాన్ని కూడ వినండి. అందరూ మీ మాటకు తప్పక ఆమోదం తెలుపుతారు కాబట్టి మీ అందరి అభిప్రాయానికి అనుగుణంగా – అంటూ (నిజానికి ఆలోచన మీదే) అమలుచేయండి. సొంత నిర్ణయం మాత్రమే అమలు చేయాలనుకోవడం – గుంభనతనం అసలు మంచిది కాదు.

వాహనాల విషయంలో, భద్రంగా దాచే సందర్భంలో, మరొకరికి ఇచ్చే సందర్భాల్లో – అమ్మే సందర్భాల్లో – ప్రయాణించే సందర్భాల్లో కూడా తగు జాగ్రత్తలని (మొగమాటం అనే దాన్ని విడిచి) పాటించి తీరాల్సిందే! ఏ సందర్భంలోనూ, ఏ పరిస్థితిలోనూ ఈ వారంలో వాహనాల అమ్మకాలు కొనుగోళ్లు వద్దు.

సంతానానికి సంబంధించిన చదువులకై కొంత అధికంగా ఖర్చు అవుతున్న కారణంగా ఎవరైనా మిత్రులు, బంధువులు ఉంటే, అవసరమైన పక్షంలో ఋణాన్ని తీసుకోండి. తిరిగి ఇస్తామన్న కాలానికి తిరిగి ఇచ్చేయాల్సిందేనని గట్టిగా నిశ్చయించుకోండి.

లౌకిక పరిష్కారం - తిరిగి తీర్చే సమయాన్ని గట్టిగా అనుకున్న తర్వాతే ఋణం చేయడం.
అలౌకిక పరిష్కారం - లక్ష్మీ అష్టోత్తర శత నామాలను రోజూ పఠించాలి.

కర్కాటకం
(జూన్ 21 - జూలై 22)

మొదటినుండి మీది ఊగిసలాట మనస్తత్వమే అయిన కారణంగా– ఈ రోజున ఈ పని చేయాల్సిందే– అని అనుకున్నప్పటికీ మరో ముఖ్యమైన పనిగాని మీదపడితేఊఊఅనుకున్న పనికి వాయిదా తప్పదన్నమాటే. అధికారి మాటకి విలువనిచ్చే దృక్పథం ఉన్న కారణంగా ఏ పనినీ– సరికాదని అన్పించినా– కాదనలేరు. అందుచేత బాగా దృఢంగా– ఈ పనిని చేయాల్సిందే– అనుకోని పక్షంలో మీ పనులు పూర్తికావు.

ఆదాయం ఎంతుందో దానికి దాదాపు సరిపడినంత వ్యయమూ సిద్ధంగా ఉంటుంది. మీకున్న అన్ని ఆదాయమార్గాలనీ వినియోగించుకోగలిగిన శక్తి మీకుంటుంది. జీవితభాగస్వామి సహకారం అంతంత మాత్రంగానే ఉండే కారణంగా సంపూర్ణ ఫలితాన్ని పొంద(లే)కపోవచ్చు.

ఇళ్ల మరమ్మతులూ, కొనుగోళ్లూ అమ్మకాలూ వంటి అతి ముఖ్యమైన పనులు కూడ వాయిదాపడే అవకాశం ఉంది. కాబట్టి, వ్యాపారం, ఉద్యోగం వృత్తి అనే వాటిని కొంతకాలం పాటు తప్పించుకుని అతి ముఖ్యమైన పనులని ఒక గాడిలో పెట్టి ఆ మీదట నిత్యజీవితానికి సంబంధించిన వ్యవహారాన్ని కొనసాగించడం సరైన పని. లేని పక్షంలోఒక రూపాయితో ముగిసిపోయే పని పది రూపాయలని కోరుతుంది. చిరుగు పెద్దది కాకుండా ఎండాలంటే పొలంలో సూదీదారానికి పని చెప్పాల్సిందే కదా!

సంతానం కోసం తలపెట్టే అన్ని కార్యాలూ శుభావహంగా సాగుతాయి. సంతానానికి సంబంధించిన చదువు బాధ్యతని పురుషుడు (భర్త) తీసుకోవడం ఎంతైనా సరి. సాహిత్యం చిత్రలేఖనం క్రీడలూ వంటి సాంస్కృతికరంగాల్లో మీకు నైపుణ్యం ఉంటే ఆ రంగంలో పూర్తిగా మునిగి తేలుతూ, పిల్లల చదువునీ భాగస్వామినీ నిర్లక్ష్యం చేయకున్నా– పట్టించుకోవడం లేదనే భావన దంపతిలో ఒకరికి ఏర్పడవచ్చు. జాగ్రత్త వహించండి.

లౌకిక పరిష్కారాలు: కుటుంబ సభ్యుల్ని కొంత వినోద/ విహార యాత్రలకి అప్పుడప్పుడు తీసుకుపోతూ ఉండాలి.
అలౌకిక పరిష్కారాలు: నిత్య శివారాధనం అభిషేకపూర్వకంగా చేసుకోవడం అవసరం.

కన్య
(ఆగస్ట్ 23 - సెప్టెంబర్ 22)

బాగా ఆలోచించి ఓ నిర్ణయానికంటూ వచ్చేసి, పనిని కొంత ప్రారంభించేశాక, ఇతరుల సూచన లేదా అనుభవజ్ఞుల ఆలోచన కారణంగా ఆ పనిని మధ్యలో ఆపివేయకండి. ఈ చంచలత వల్లనే నూతన సమస్య ఏర్పడే అవకాశముంది. ప్రారంభించి చేస్తున్న పని కొంత ఆలస్యంగా పూర్తి కావచ్చేమో కాని, నష్టంతో ముగియదు– మధ్యలో ఆగిపోదు. ధైర్యంగా సాగిపోండి!

ఎవరైనా మిమ్మల్ని ఏదైనా ఒక విషయంలో ఒత్తిడి చేస్తూ మొగమాట పెట్టి తమ పనిని చేయించుకోబోతుంటే, మొగమాటం లేకుండా కచ్చితంగా– చెయ్యను– అని చెప్పెయ్యండి తప్ప, అనిష్టంగా ఉన్న పనికి ఒప్పుకుని, కుదరలేదంటూ అబద్ధమాడి... ఇలాంటి పని వద్దే వద్దు. అలాగని మొగమాటానికి ఇలాంటి పని వద్దే వద్దు. అలాగని మొగమాటానికి ఒప్పుకున్నారో, నష్టపోతారని గమనించండి. ఇలాంటి అనిష్టమైన పనుల విషయంలో తాత్సారం చేయడం, మౌనంగా ఉండడం కూడా సరికాదు. ముఖ్యంగా మీ రాశివారికి.

వాతావరణ కారణంగా గాని మరే కారణంగా గాని అనారోగ్యం తాత్కాలికంగా కలగవచ్చు. ఈ విషయాన్ని ముందుకుముందే గమనించుకుని నివారణ చర్యలని తీసుకోవడం అవసరం. లేనిపక్షంలో వేసుకుని చేసుకుందామనుకున్న ప్రణాళికలు తలకిందులౌతాయి. వాహనాన్ని కొనుక్కుంటారు. తక్కువ మూల్యంలోనే దొరికే వీలుంది.

బంధుమిత్రుల్లో ఎవరికో అనారోగ్యం కారణంగా ముఖ్యమైన పనుల్ని వాయిదా వేసుకోవాల్సి వచ్చే అవకాశం ఉంది కాబట్టి, మీ పనులు చెడిపోకుండా ఉండేందుకై– ఉన్నదున్నట్టు చెప్పి– ఆ మీదికాలంలో పరామర్శ చెయ్యండి తప్ప, ఈ పరామర్శ కోసం వెళ్లి పనుల్ని పాడు చేసుకోవద్దు. దానిక్కారణం ఈ కాలంలో పని కా(లే)ని పక్షంలో మరింత శ్రమకి మీరు గురి కావలసి వస్తుంది కాబట్టి. ఇది అధర్మం అన్యాయమైన పని కానే కాదు. 'తన్నుమాలిన ధర్మం...' అని కదా సామెత!

లౌకిక పరిష్కారాలు: మీ పని ముందు– తర్వాతే ప్రపంచం అని గుర్తుంచుకోండి. మొగమాటం వద్దు.
అలౌకిక పరిష్కారాలు: నిత్యపూజని ఏమాత్రమూ మానద్దు.

వృశ్చికం
(అక్టోబర్ 23 - నవంబర్ 21)

మాట కఠినం మనసు మెత్తన అయిన మీరు ఎదుటివారిని ఏవిధంగానూ తక్కువగా అంచనా వేయవద్దు. పైగా మీ శత్రువులనీ, ముఖ్యంగా మిమ్మల్ని న్యాయస్థానానికి గాని, పదిమందిలోకి గాని పిలిపించిన ప్రతిపక్షుల పట్ల ఏ మాత్రమూ తక్కువ అంచనాలు వేయడం గాని, కనికరం చూపడం గాని ప్రస్తుతానికి వద్దు. వీపు వెనుక కత్తిని దాచుకుని స్నేహపూర్వకంగా కౌగిలింప వస్తున్నట్లుగానే భావించండి.

అన్నీ తెలిసి ఏమీ తెలియనివారిలా వచ్చి మిమ్మల్ని సలహాలు సూచనలు అడుగుతున్నట్లుగా అమాయకంగా నడిచే వ్యక్తులు గడ్డితో పైభాగాన్ని కప్పిన నూతులవంటివారు. గుర్తించి జాగ్రత్తపడండి. మీలో అభిప్రాయాన్ని తెలుసుకోవడానికొచ్చిన బహిరంగంగా తిరిగే గూఢచారులుగా గుర్తించండి.

భయపడద్దు. భయపడాల్సిన అవసరాలున్నాయని సూచించడం/ హెచ్చరించడం దీని లక్ష్యం కాదు. మీలో ఉన్న సాహసాన్నీ – ధైర్యాన్నీ – నమ్ముకుండా ఉండేలా ప్రవర్తించవలసిన అగత్యాన్నీ గుర్తుచేసే రాత మాత్రమే ఇది. కొద్దిగా జాగ్రత్త పాటించవలసిన కాలం సుమా! అని చెప్పడం దీని భావం. విజయం మీదే అయినా యుద్ధం లేకుండా కీర్తి పతాకాన్ని ఎగురవేయబోతున్నా యుద్ధం అన్నాక కత్తిని పట్టుకోవాలి గదా! దాన్ని వివరించే ప్రయత్నమే ఇది! మీ అదృష్టమెంతటిదంటే ఓ పక్క శని భయపెట్టిస్తున్నా ఆదాయానికి ఏమాత్రమూ లోటు రాదు. ఆస్తిపాస్తుల కొనుగోళ్లకి ఏ భయమూ అడ్డురాదు. ఎందరు విఘ్నాలపాలు చేయాలని ఎంతగా ప్రయత్నించినా ఏ అభ్యంతరమూ మిమ్మల్ని ఆప(లే)దు. ఎన్ని చాడీలు చెప్పినా మీ పై అధికారి మీ మాటకే విలువనిస్తూ మిమ్మల్ని ప్రశంసిస్తూ – మీ శత్రువులు మీ గురించి తనకి ఏం చెప్పారో – వాటినన్నింటినీ మీకే చెప్తాడు. నష్టమేముంది? దూసుకెళ్లండి ధర్మబద్ధంగా మాత్రమే.

లౌకిక పరిష్కారం: భయం వద్దు. శత్రువు తలొగ్గినా నమ్మద్దు. మిత్రుడు సూచనలిచ్చినా ఆలోచించి పాటించండి.
అలౌకిక పరిష్కారం: మన్యుసూక్తంతో హోమాన్ని నెలకోమారు చేయించుకోవాలి. శని జపం కూడా.

మకరం
(డిసెంబర్ 22 - జనవరి 19)

జీవితం కోసం ఏదో ఒక పనిని చేపట్టాక కొంత ముందు వెనుకలు ఇష్టానిష్టాలు మిత్ర శత్రువులూ... ఇవి తప్పవు. అయినా మీ పని గంటల ప్రారంభం నుండి పని గంటల ముగింపు వరకూ ఒళ్లొంచి పనిచేయండి. భార్య/ భర్త సంతానం కోసం చేస్తున్న పని తప్ప, ఆ సంస్థని ఉద్ధరించేందుకోసం చేస్తున్న ఉచిత కార్యక్రమం కాదు మీది. కాబట్టి సకాలంలో వెళ్లడం, కోపాన్ని అదుపు చేసుకుని అదనంగా మరో గంట చేయాల్సి వస్తే చేయటం, మీ అసమ్మతిని ఎవరి దగ్గరా బయటపడకుండా ఉండేలా ప్రవర్తించడమనేవి ఈవారం తప్పనిసరి.

ఎవరో చేసిన పొరపాటు మీ వల్లే జరిగి ఉంటుందన్న తీరులో పరిస్థితి మొత్తమంతా సిద్ధం అవుతుంది. ఏమాత్రమూ భయపడకుండా నిజాన్ని నిర్భయంగా కుండ పగలగొట్టిన చందంగా నలుగురి సమక్షంలోనూ చెప్పండి. అర్థమయ్యేలానూ నిదానంగానూ అవగాహనతోనూ అందరి సమక్షంలోనే చెప్పండి విషయాన్ని. దాంతో నలుగురికీ – మీరు చాటున ఎవరి గురించి ఏమేం చెప్పేశారో – అనే భయం తొలగిపోతుంది. గందరగోళంగా ఉన్న కార్యాలయమంతా ఒకే తాటిపై నడిచే అవకాశముంటుంది.

మీ పుట్టింటినో లేదా జన్మస్థలాన్నో ఓసారి చూసి రావాలనే ఆలోచన కలిగితే, ఒకసారి చూపించండి. మనశ్శాంతి లభిస్తుంది. జీవితంలో ఏదీ సాధించలేకపోయాననే ఏదో తెలియని ఆలోచన ఆగిపోతుంది.

నిరుత్సాహానికి గురికాకుండా, గురి కానీయకుండ – ఆమెని/ ఆయనని కొద్దిగా ప్రశంసిస్తూ ఉండటం మంచిది. దాన ధర్మాలకీ తీర్థయాత్రలకీ ఇది సమయం కాదు కాబట్టి, మీ సంస్థలో పరిస్థితులన్నీ చక్కబడ్డాక తీర్థానికో క్షేత్రానికో వెళ్లడం మంచిది.

లౌకిక పరిష్కారం: సమస్యని పరిష్కరించుకోగల శక్తి ఉండీ, మౌనంగా ఉండడమంటే, గొడుగు చేతిలో ఉండి కూడా తడిసిపోవడం లాంటిది.
అలౌకిక పరిష్కారం: ఏదైనా సరే ఆంజనేయుని స్తోత్రాన్ని తీసుకుని, రోజుకి ముమ్మారైనా చదువుతూ ఉండండి.

మీనం
(ఫిబ్రవరి 19 - మార్చి 20)

మీరు చేసుకుంటున్న వ్యాపారమేదో దాన్ని మీరు మాత్రమే చేసుకుంటూ ఉండండి తప్ప, మీ అభివృద్ధిని గమనించిన మిత్ర బంధు ఆప్త జనులెవ్వరో వచ్చి కొంత పెట్టుబడి పెడతామన్నా అంగీకరించవద్దు. వ్యాపారంలో మీ పెట్టుబడి మీద మీకు చక్కని లాభం వస్తుంది. ఒకవేళ లాభంలో కొంత తగ్గినా మీకు అసంతృప్తి ఉండదు. అదే మరొకరి సామ్యమైనప్పుడు ఎదుటివారికి లాభంలో కొంత తక్కువదనం రాగానే మీ మీద మరో తీరు ఆలోచన కలిగి బాంధవ్యం మైత్రీ దెబ్బతినవచ్చు.

ధాన్యం లేదా ముడివస్తువులు మీరు పంపగానే ఆశించిన ధనం శీఘ్రంగా చేతికొస్తుంది. అత్యాశకి పోయి నిలువచేసుకోవడం కంటే ఈ వస్తువుని పంపి ధనాన్ని చేతికి తెచ్చుకుని ముఖ్యమైన స్థిరమైన ఆస్తిపై నిలువ చేసుకోవడం మంచిది. ప్రతికూల పరిస్థితులేమీ లేని కారణంగా ముందుకి సాగిపోండి. ఉద్యోగస్థులైతే అధర్మార్జనని పొరపాటున కూడా ఆశించకండి! మీ అభివృద్ధిని గమనించి ఎవరో శత్రువులు అనవసర విషయాన్ని ఎత్తుకుని వాగ్వివాదానికి లేదా మనసు నొప్పించే మాటలకీ పాల్పడుతారు. మీ విలువైన సమయాన్ని ఆ మాటలకి తిరుగు సమాధానం చెప్పేందుకూ, దాని గురించి ఆలోచించేందుకూ వ్యర్థం చేసుకోకండి. సమయమనేది ధనం కంటే గొప్పది.

మీ రంగంలో మీరు అత్యంత ప్రతిభావంతులయినప్పటికీ, మీ కంటే తక్కువవారికి పురస్కారాలు లభిస్తే అసూయ పడకండి – మానసికంగా కుంగిపోకండి. బహుమతులు కాదు జీవితానికీ జీవిత గమనంలో గొప్పదనానికీ గుర్తులూ – సూచికలూ. కుటుంబ సభ్యుల ఐకమత్యం ఆనందం ఎంతవరకూ ఉందనేది మాత్రమే జీవిత గమన పరీక్షలో ముఖ్యం.

బంధు మిత్రుల ప్రోత్సాహం మీద అనవసర వస్తువుల్ని కొంటారు – అదనపు వ్యయాన్ని చేయవలసి వస్తారు. జాగ్రత్త!

లౌకిక పరిష్కారం: వాగ్వివాదాలు వద్దు. ముఖ్యమైన – అనుకూల కాలంలో పనులకి ప్రాధాన్యమివ్వండి.
అలౌకిక పరిష్కారం: మీ ఇష్ట దైవానికి చేస్తున్న నిత్యపూజని మానకుండా చేస్తూ ఉండండి.